


వేదాంగాలు

నిఘంటువు

వైద్యక పరిభాష





సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందమును సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 9000000004484

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

వైద్యకపరిభాష

గ్రంథకర్త

పండిత శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారు

ప్రొప్రయిటరు: గంధర్వఫార్మసీ

పబ్లిషర్సు: అద్దేపల్లి అండ్ కో
సరస్వతీ పవర్ ప్రెస్
రాజమహేంద్రవరము

వైద్యక పరిభాష

అ

అంగగౌరవం — ఆమం, కఫం, కొవ్వు ఇత్యాదులు పెరిగి శరీరం బరువుగావుండడం. దీనికి గురుత్వం అనిన్నీ పేరు.
అంగగ్రహం — శరీరం ఎక్కడికక్కడ పట్టుకున్నట్టుండడం. శరీరపీడ.
అంగగ్లాని — శరీరం వాడిపోడం.
అంగతాపం — శరీరం లోపలిస్థితిని బట్టి అయినా, పైవాతావరణాదులను బట్టి అయినా ఉడుకుతో తపించిపోతూ వుండడం.
అంగదరణం — పిత్తం యెక్కువ కావడంవల్ల శరీరానికి కలిగే పీడ.
అంగదాహం — శరీరం అంతా మంటలుగా వుండడం.
అంగమర్దం — శరీరం అంతా నొప్పులుగా వుండడం.
అంగమేజయత్వం — శరీరం వొణకడం.
అంగలాఘవం — శరీరం తేలికగా వుండడం.
అంగలేపం — మంచిగంధం మొదలైన మెయిపూతలు.
అంగశోషణం — శరీరం శుష్కించడం.
అంగసదనం — శరీరం అంతటా పోట్లుపొడిచినట్టుండడం.
అంగసుప్తి — శరీరానికి స్పర్శజ్ఞానం లేనిస్థితి.
అంగహర్షం — శరీరం అంతటా పులకలు పెట్టడం.
అంగరాగం — కుంకుమపువ్వు, అంబరు, కస్తూరి, పచ్చకర్పూరం మొదలైన సుగంధద్రవ్యాలు కలిసిన మంచిగంధం. అంగలేపనం.
అంగారధానిక — కుంపటి.

అంగారధూపం — నిప్పుమీద ఇంగువ, సాంబ్రాణి మొదలైనవి చల్లి వేసే ధూపం.

అంగారపరిపాచితం — అనపకాయ, కాడ, వుల్లి మొదలైన వాటికి గుచ్చి ... కణ లాగే నిప్పు బొగ్గులమీద కాల్చిన ఖాద్యం.

అంగారశకటి — పొయ్యి లేక కుంపటి.

అంగులిత్రోరణం — సుందిగంధం, కుంకుమ మొదలైనవాటితో నుదుట వుంచే అర్ధచంద్రచిహ్నం.

అంగుళిపంచకం — చేతివేళ్ళు. 1. అంగుష్ఠం (బొటనవేలు), 2. తర్జని (చూపుడువేలు), 3. మధ్యమం, 4. అనామిక, 5. కనిష్ఠికం (చిటికనవేలు).

అంగుళిపర్వ — వేలి కణుపు.

అంగుళిమానం — అంగుళంతో యోజనదూరం వరకూ కొలిచే మాన విశేషం, ఎనిమిది యవలు ఒకఅంగుళం. ౨౪ అంగుళాలు ఒక హస్తం. ౪ హస్తాలు ఒకదండం. ౨౦౦౦ దండాలు ఒక క్రోసు. ౪ క్రోసులు ఒక యోజనం.

అంగుళిమోటనం — చిటిక. చిటిక వెయ్యడం.

అంజలి — మానపరిభాష. రెండు ప్రసృతుల పరిమాణం. అంటే ౩౨ తులాల మొత్తం.

అంజనం — అంజనం అంటే కళ్ళకు పెట్టుకునే కాటుక. పుణ్యస్త్రీలకు ఇదొక అలంకారం. వైద్యరీత్యా ఇది మిక్కిలీ గుణకరమున్నూ. సుర్మా అని దీని ఉర్దూపేరు. ఈ అంజనం — సౌవీరాంజనం, రసాంజనం, స్రోతోంజనం, పుష్పాంజనం, నీలాంజనం అని అయిదువిధాలు. వీటిలో సౌవీరాంజనం ధూమ్రవర్ణంగా వుండి రక్తపిత్తం హరిస్తుంది. రసాంజనం విషాలూ, ఎక్కిళ్ళూ, రోగాలూ పోగొడుతుంది. వ్రణాలున్నూ శోధించి మాన్పుత

స్రోతోంజనం పచ్చగా వుంటుంది. పుష్పాంజనం తెల్లగా వుంటుంది. నీలాంజనం నలుపు.

గ్రంథాంతరం:—

సౌవీరాంజనం, జాంబలాంజనం, మయూరతుత్థాంజనం, శ్రీకరాంజనం, దర్వీకాంజనం, మేఘనీలాంజనం — అని ఆరువిధాలు. సౌవీరం పచ్చగానూ, జాంబలం రాయిగానూ, మయూరమూ శ్రీకరమూ రత్నం లాగా, మేఘనీలం తైజసంగానూ వుంటాయి. నెయ్యి, ఆముదం, నూనె — వీటితో దీపం పెట్టి, అది గాలిలేని చోటవుంచి దానిమీద గరిటె బోర్లించి వుంచితే పొగ అంతా కొంతసేపటికి గరిటెలో కొడిగడుతుంది. అది కళ్ళకు పెట్టుకుంటారు. ఇదే దర్వీకాంజనం.

ఇది యెక్కువగా కావలసినప్పుడు, గరిటెకు బదులు దీపంమీద రాగిపళ్ళెం బోర్లించి వుంచడమున్నూ వుంది.

నేత్రాలలో వుండే సకలదోషాలూ తగ్గించి నైర్మల్యమూ, తీక్ష్ణ దృష్టీ కలిగించడమే అంజనం ఉపయోగం.

మొత్తంమీద ఈఅంజనం, ౧. రసం, ౨. వటి, ౩. చూర్ణం అని, మరో మూడువిధాలు. అవి రోపణం, లేఖనం, స్నేహనం అని మళ్ళీ మూడువిధాలు.

క్షారమూ, తీవ్రమూ, అమ్లమూ - ఈరసాలతో వుండేది లేఖనం. ఇది కంటిరెప్పలు, శిరలు, చెవులు, శృంగాటకం - వీటిలో వుండే దోషాలు కరిగించి నోటినుంచీ ముక్కుల్లోనుంచీ, కళ్ళల్లోనుంచీ బైటికి వెడలించేస్తుంది. ఇది కోతకాటుక.

చమురుతో కలిసి వగరుగానూ, చేదుగానూ, వుండేది రోపణం. రోపణం అంటే వ్రణాలూ, గాయాలూ మాన్పేది. ఇది కళ్ళకు బలకరం.

చమురు రూపాన తియ్యగా వుండేది స్నేహనం. ఇది దృష్టి దోషాలన్నీ పోగొడుతుంది.

అంజనత్రయం — } స్రోతోంజనం, రసాంజనం, కాలాంజనం - ఇవి
అంజనత్రితయం — } మూడున్నూ.

మతాంతరం:—

అంజనత్రితయం — కాలాంజనం, పుష్పాంజనం, రసాంజనమున్నూ.

అంజనద్వయం — } స్రోతోంజనమూ, రసాంజనమున్నూ.
అంజనయుగ్మం — }

అంజనాదిగణం — రసాంజనం, ప్రేంకణాలు, జటామాంసి, తామరపువ్వు, నల్లకలువ, యష్టిమధుకం, నాగకేసరాలు - వీటి సమవాయం.

అంతఃకరణం — మనస్సు.

అంతఃకంఠ శల్యావలోకిని — కంఠంలోవుండే శల్యాలు చూడడానికి ఉపయోగపడే ఒకానొక యంత్రం.

అంతఃపదవి — సుషుమ్నానాడి.

అంతఃపరిమార్జనం — ప్రకారాంతర త్రివిధౌషధాలలో ఇదొకటి. శరీరంలో ప్రవేశించి, ఆహారవ్యత్యయంవల్ల సంభవించే వ్యాధులను శమింపజేసి ఆరోగ్యం కలిగించేది.

అంతరాపత్య — గర్భవతి.

అంతరిక్షజలం — ఆకాశజలం.

అంతర్ముఖం — వ్రణాలు చిదిపే ఒకానొక యంత్రం.

అంతర్జఠరం — కోష్ఠం.

అంతర్మహానాదం — శంఖం.

అంతర్వత్ని — గర్భవతి.

అంతశ్శయ్య — మరణం.

అంతస్సత్వ — గర్భిణీస్త్రీ.

అంతేవసాయి — మంగలి.

అంత్రం — పెద్దపేగు. ఎవరిబారను బట్టి వారికి - పురుషుల కిది మూడు న్నరబారలూ, స్త్రీలకు మూడు బారలూ వుంటుంది.

అంత్రకూజనం — పేగులు అరవడం.

అంధకం — బొగ్గు.

అంధకారం — చీకటి.

అంధిక — పొయ్యి.

అంధమూష — ఔషధాలు వండడాని కుపయోగించే మూస. దీనికే వజ్రమూష అని మరోపేరు.

అంబష్ఠుడు — బ్రాహ్మడు వైశ్యకన్యను పెళ్ళిచేసుకుని ఆమె యందు కన్నవాడు. బ్రాహ్మలలో ఒకరకం.

అంబష్ఠాదిగణం — పాఠాదిగణంలో ఇదొకటి. ఇందులో చెప్పబడ్డ మూలికలు - పాఠ, ఆరెపువ్వు, మంజిష్ఠ, కొడిశపట్ట, యష్టి మధుకం, మారేడుపట్ట, జటామాంసి, లొద్దుగు, తెల్లలొద్దుగు, మోదుగుపట్ట, నందిచెట్టు పట్ట పద్మకేసరాలున్నూ.

అంశూదకం — శరదృతువులో పగలు సూర్యకిరణాలూ, రాత్రి చంద్ర కిరణాలూ, తగులుతూవుండేటట్టు ప్రవహించే నదిలోని జలం. ఇది ఆకాశజలంతో సమాన మైనది. బలకరం. రసాయనం. శీతలం. లఘువు. శ్రమతగ్గిస్తుంది. పిత్తం, ఉష్ణం, మంటలు, విదాహం, విషాలు, మూర్ఛలు, రక్తపిత్తం, మదాత్యయం,— ఈవ్యాధులలో మిక్కిలీ హితకరం. అరూక్షం. అనభిష్యంది. దీనికే హంసో దకం అనిన్నీ పేరు.

అకాలజం — అకాలంలోపండిన పంట. ఇది ధాన్యం, కాయలు, పళ్ళు ఇత్యాదులలో ఏదయినా మంచిదికాదు. విరసమైనది. గుణకారి కాదు. దుర్గుణాలు కలిగిస్తుంది.

అకాలభోజనం — ప్రతీవారికీ భోజన సమయం ఒకటి నియమంగా వుండాలి. ప్రతిదినమూ, రెండు పూటలా ఆ నియమితకాలంలోనే భోజనం చేస్తూ వుండాలి. వేళకాకుండానూ, వేళదాటి భోజనం చెయ్యకూడదు. అలా భుజిస్తే తలనొప్పి, అజీర్ణం, శరీరం శుష్కించడం — మొదలైన వ్యాధులు అంకురిస్తాయి. చివరికి మరణమున్నూ తటస్థిస్తుంది. ఇది ఎంతమాత్రమూ మంచిది కాదు.

అకాలశయనం — వేళ కాకుండానూ, వేళదాటీ నిద్రించడం. ఇది ఎన్నో జబ్బులకు కారణం అవుతుంది. ముఖ్యంగా దీనివల్ల శ్లేష్మం ప్రకోపిస్తుంది. పీనస, పడిశం, క్షయ, ఉబ్బు, తలనొప్పి, ఆకలి తగ్గిపోడం — ఇలాంటి బాధలు కలుగుతాయి.

అకృతాఖ్యయూషం — ఉప్పు, కారం, చమురు — ఇవి లేకుండా తయారు చేసిన కందికట్టు, పెసరకట్టు మొదలైనవి. [illegible] లఘుపదార్థం సులభంగా జీర్ణం అవుతుంది.

అక్వథితక్షీరం — అనగా పచ్చిపాలు - కాచనివి, పితుకుతూ పితుకుతూ ఉండగానే పుచ్చుగుంటే అది గుమ్మపాలు అనిపించుకుంటుంది. ఇది కాచకుండా నిలవవుండిన పచ్చిపాలు. ఇది గురుపదార్థం. శ్లేష్మం పెంచుతుంది.

అగదంకారుడు — వైద్యుడు. రోగాలు రాకుండా వుంచేటట్టూ, వస్తే తగ్గిపోయేటట్టూ చేసి ఆరోగ్యం సరిగా కాపాడేవాడు.

అగదతంత్రం — ఆయుర్వేదవైద్యానికి ఎనిమిది తంత్రాలున్నాయి, వాటిలో ఇదొకటి. ఇందులో విషనిదానమూ, విషచికిత్సా సవిస్తరంగా వుంటాయి. తేళ్ళు, పాములు, ఎలుకలు — ఇత్యాది విషజంతువుల విషాలూ, స్థావరవిశేషాలూ తగ్గించే ప్రక్రియలు అన్నీ ఈతంత్రంలో వుంటాయి.

అగదనస్యం - పాములు మొదలైన విషజంతువులుకరచినప్పుడు చేసే నస్య

అగదాంజనం — విషాలవల్ల మూర్ఛ వచ్చినప్పుడు తెలివి రావడానికి కళ్ళలో పెట్టే కాటుక. కలికం అనికూడా చెప్పవచ్చు.

అగాధగంధం — గుప్పు మని వాసనకొట్టే వస్తువు. ఉల్లి, ఇంగువ, వెల్లుల్లి, కస్తూరి, పచ్చకర్పూరం మొదలైనవి.

అగ్ని — అంటే జఠరాగ్ని. మందం, తీక్ష్ణం, విషమం, సమం అని ఇది నాలుగు విధాలు. కఫం యెక్కువగా వుంటే జఠరాగ్ని మందగిస్తుంది. పిత్తం యెక్కువగా వుంటే తీక్ష్ణమూ, వాతం యెక్కువగా వుంటే విషమమూ అవుతుంది. త్రిదోషాలూ సమానస్థితిలో వుంటే సమం అయి తిన్నది చక్కగా జీర్ణింపజేసి, రక్తమాంసాలు పెంచి బలమూ పుష్టీ వుల్లాసమూ ఓజస్సూ కలిగిస్తుంది.

మందాగ్ని కఫవ్యాధులూ, తీక్ష్ణాగ్ని పిత్తవ్యాధులూ, విషమాగ్ని వాతవ్యాధులూ వృద్ధిచేస్తుంది. మందాగ్ని కొద్దిగా తిన్నా జీర్ణింపచెయ్యలేదు. విషమాగ్ని ఒకప్పుడు చక్కగా జీర్ణింపచేస్తుంది. ఒక్కప్పుడు లేశమూ జీర్ణింపచెయ్యలేదు. తీక్ష్ణాగ్ని తినవలసినంత తిన్నా ఎక్కువగా తిన్నా బాగా జీర్ణింపచేస్తుంది.

నాభికి కొంచెం యెడమదిక్కుగా సోమమండలం వుంది. ఆసోమ మండలం మధ్య సూర్యమండలం వుంది. ఆ సూర్యమండలంలో వుంటుంది జఠరాగ్ని. జరాయుమాత్రంచేత కప్పబడివుండి, అది గాజు కుప్పెలో వున్న దీపంలాగ భాసిస్తూ వుంటుంది. ప్రాణికోటి భుజించే సకల పదార్థాలూ అది తన జ్వాలలతో పచనంచేస్తూ వుంటుంది. అది పెద్దపెద్ద శరీరాలు గల జీవకోటికి యవగింజంత వుంటుంది. క్రిమి కీటకాలూ, పక్షులూ, మొదలైనవాటికి చాలా చిన్నదిగా వుంటుంది.

అగ్నికర్మ - అంటే గ్రంథి మొదలైన రోగాలలో, కాల్చిన సలాకతో చేసే దాహకర్మ. ఇది క్షారకర్మకంటే మంచిది, కాని గుణాలలో దానికంటే ఏమంత మంచిది కాదు. రోగాధిష్ఠాన భేదం

వల్ల ఇది వలయం, బిందువు, విలేఖం, గుప్తం అని నాలుగువిధాలు. గ్రీష్మర్తువులోనూ, శరదృతువులోనూ తప్ప ఇది తక్కిన సమస్త రుతువులలోనూ చెయ్యవచ్చు, బాలురకూ, వృద్ధులకూ, దుర్బలులకూ, భయగ్రస్తులకూ ఇది చెయ్యగూడదు.

అగ్నిచతుష్టయం — సమాగ్ని, మందాగ్ని, తీక్ష్ణాగ్ని, విషమాగ్ని.

అగ్నిప్రస్తరం — నిప్పుపుట్టించే రాయి. దీనినే అగ్గిరాయి అంటారు.

అగ్నిసాధ్యం — అగ్నికర్మచేతనే తగ్గే వ్యాధి.

అగ్నిసేవనం — అంటే నిప్పుదగ్గిరా, మంటదగ్గిరా కూచుని కాచుకోడం. దీనివల్ల చలి, వాతవికారాలు, స్తంభం, కంపం, కఫవృద్ధీ తగ్గిపోతాయి. ఆమం పక్వం అవుతుంది. కాని రక్తపిత్త వ్యాధి అంకురిస్తుంది.

అగ్నిస్కంధం — అగ్గిగుండం.

అగ్రం — మానపరిభాష. ఒక పలంయెత్తు.

అగ్రమాంసం — గుండెకాయ.

అచింత్యాత్మ — పరమాత్మ.

అచికిత్స్యుడు — చికిత్స చెయ్యడానికి సాధ్యం కాని స్థితిలో వుండిన రోగి.

అచ్యుతావాసం — రావిచెట్టు.

అజంతుజగ్ధం — పురుగుముట్టని బీజం, మూలిక - ఇత్యాది.

అజనామకం — తేనె.

అజక్షీరనాశం — ఏకుచెట్టు.

అజాతదంతుడు — ఆరుమాసాలు దాటినా దంతాలు అంకురించని శిశువు.

అజాపంచకం — మేకమలం, మేకమూత్రం, మేకపాలు, మేకపెరుగు, మేకనెయ్యి.

అజాపక్వం — కాచిన నేతిలో ఒకరకం.

అట్టం — అన్నం.

అట్టశూల — పూటకూటియిల్లు. (హోటల్)
అట్టాలకం — మేడ.
అట్టాళిక — రాజులు నివసించే సౌధం.
అణుజ్యోతి — చిన్న చూపు.
అతిక్రాంతావేక్షణం — వెనక చెప్పబడ్డది. వెనకచూపున్న.
అతిఘూర్ణత — అతినిద్ర.
అతితర్పణం — మిక్కిలీ తృప్తి.
అతిదాహం — మిక్కిలీ తాపం.
అతిపక్వమాంసం — చిమడవుడికిన మాంసం.
అతిపక్వక్షీరం — ముద్దకట్టేటట్లు కాచినపాలు. ఇది మిక్కిలీ గురుపదార్థం.
అతిభారగం — కంచరగాడిద.
అతిభోజనం — ఎక్కువగా భుజించడం. దీనివల్ల గురుత్వమూ, అలస భావమూ, పోట్లూ, చిక్కిపోడమూ - ఈబాధలు సంభవిస్తాయి.
అతియవం — యవకంటే చిన్నది. యవకంటే తక్కువ.
అతియుక్తం — తరుచుగానూ, ఎక్కువగానూ వాడినది.
అతియోగం — ఎక్కువగా వాడడం.
అతియోగం — శ్రోత్రాదులకూ, శబ్దాదులకూ అధికసంబంధం.
అతియోగం — రోగకారణాలు మూడింటిలో ఇదొకటి. అతితీక్ష్ణమైన కాంతి, ఎండ, అగ్ని మొదలయినవి చూడడం కళ్ళకూ, ఉరుమూ వాద్యాలు మొదలైన భీకరధ్వనులు అతిగా వినడం చెవులకూ, నల్లజీలకర్ర వస కల్లు సారాయి మొదలైన మిక్కిలీ ఘాటుగల వస్తువులు ఎక్కువగా ఆఘ్రాణించడం ముక్కుకీ, మిక్కిలీ మధురమూ కారమూ మొదలైన రసాలు ఎక్కువగా భుజించడం జిహ్వకూ, మిక్కిలీ చల్లనీ, వెచ్చనీ పదార్థాలు తాకడం - అధికవ్యాయామం చెయ్యడం — ఇత్యాదులు శరీరానికి అతియోగం.

అతిరూక్షం — చమురులేనిది. జిడ్డులేనిది.
అతిరోగం — క్షయరోగం.
అతిలంఘితం — ఎక్కువగా లంఘనాలూ, ఉపవాసాలూ చెయ్యడం. దీనివల్ల దేహసంధుల్లో పోటూ, శరీరం అంతటా కూడా పోట్లూ, దగ్గూ, ముఖం శుష్కించడం, ఆకలి తగ్గిపోడం, అరుచి, దప్పిక, మూత్రమందగించడం, చెవులకు గ్రహణశక్తి తగ్గిపోడం, మనస్సుకి సంభ్రమం, తలనొప్పి, కళ్లు చిరతలుకమ్మడం, శరీరం కృశించి పోడం, జీర్ణశక్తితగ్గిపోడం - ఇత్యాది బాధలు కలుగుతాయి.
అతివ్యధ — చికిత్సలో యంత్రా లెక్కువగా వాడడం.
అతివ్యాయామం — అంటే కసరత్తు ఎక్కువగా చెయ్యడం. ఇది మంచిదికాదు. దీనివల్ల దగ్గు, జ్వరం, ఛర్ది, శ్రమ, క్లమ, దప్పిక, క్షయ, ప్రతమకశ్వాస (ఉబ్బసం), రక్తపిత్తం — ఈవ్యాధులు సంభవిస్తాయి.
అతిశృతం — చాలా అధికంగా కాచినది.
అతిశృతక్షీరం — గడ్డ కట్టేటట్టు కాచినపాలు.
అతిసేవనం — ఏదయినా పదార్థం ఎక్కువగా తినడం, ఏపని అయినా ఎక్కువగా చెయ్యడం — ఇత్యాది.
అత్యంతశోణితం — రక్తం ఎక్కువగా వుండడం.
అత్యంబుపానం — మంచినీళ్ళు ఎక్కువగా తాగడం. ఇది చాలా చెడ్డ పని. దీనివల్ల అజీర్తి సంభవిస్తుంది. మంచినీళ్లు మిక్కిలి తక్కువగా పుచ్చుకున్నా యిదే జబ్బు కనక తరచుగా - కొంచెంకొంచెంగా తాగాలి. ఇలాచేస్తే జఠరాగ్ని వృద్ధిఅవుతుంది.
అత్యగ్ని — అతిఆకలి.
అధఃపాతనం — పాదరససంస్కారాలలో ఇదొకటి.
అదృశ్వీన — } ఈనమోపైన ఆవు.
అదృష్టీన — }

అధిపతి — శరీరంలో వుండే మర్మస్థానాలలో ఇది ఒకటి. ఇది శిరస్సున వుంటుంది. సిర లన్నీ అక్కడ కలుస్తాయి. పైగా సుడివుంటుంది.

అధిరూఢ — ప్రౌఢస్త్రీ 32 - 50 ఏళ్ళ మధ్యవయస్సు కలది.

అధిరోహిణి — వెదురుబొంగులతోనూ, మానుకమ్ములతోనూ తయారు చేసిన నిచ్చెన.

అధిశ్రయణి — పొయ్యి.

అధిష్ఠానం — స్థానం. నగరం. గ్రామం.

అధిష్ఠాన దేవతలు — బుద్ధికి బ్రహ్మ, అహంకారాని కీశ్వరుడు, మనస్సుక చంద్రుడు, శ్రోత్రానికి దిక్కులు, త్వక్కుకు వాయువు, నేత్రాలకు సూర్యుడు, జిహ్వకు ఉదకం, ఘ్రాణానికి పృథివి, వాక్కునకు అగ్ని, హస్తాలకు ఇంద్రుడు, పాదాలకు విష్ణువు, గుదానికి మిత్రుడు, ఉపస్థకు (మేహానానికిన్నీ) ప్రజాపతి - అధిష్ఠాన దేవతలు.

అధోంశుకం — కట్టుబట్ట.

అధ్యశనం — అజీర్తిగావుండగా - అంటే తిన్నది జీర్ణం కాకుండా మళ్ళీ భోజనం చెయ్యడం. ఇది చాలా అపాయం కలిగిస్తుంది. అయితే, విశేషవిధి ఒకటి ఉంది. ప్రతీమనిషీ దినానికి రెండుమార్లే భోజనం చెయ్యాలి. అంతకంటే యెక్కువ చెయ్యగూడదు. చేసిన కొంత సేపటికే మళ్ళీ భోజనం చెయ్యడం మరీ తప్పు. అయితే, పగలు తిన్నది జీర్ణం కాకపోయినా రాత్రి యథాకాలంలో మళ్ళీ భోజనం చెయ్యవచ్చు. రాత్రి తిన్నది జీర్ణం కాకుండా ప్రాతఃకాలం మళ్ళీ భుజించడం మాత్రం చాలా తప్పు. ఆ భోజనం విషం అవుతుంది.

సూర్యునివల్ల తామరపువ్వులాగ, పగటిపూట హృదయం చక్కగా వికసించివుంటుంది. దానివల్ల స్రోతస్సు లన్నీ స్ఫుటంగా వుంటాయి. వ్యాయామం చేసినా, దుఃఖించినా, చిత్తవిక్షేపం కలిగినా ధాతువులు క్లిన్నా లయిపోవు. పచ్చిపాలలో మళ్ళీ పాలు పోస్తే

కలపడం దోషం కానట్టు, ప్రాతఃకాలం చేసిన భోజనం జీర్ణం కాకపోయినా రాత్రి మళ్ళీ భోజనం చెయ్యవచ్చు. తప్పులేదు.

రాత్రిపూట హృదయం ముడుచుకుపోయి వుంటుంది. స్రోతస్సులున్నూ అన్నీ సంవృతాలయి వుంటాయి. కోష్ఠమున్నూ ముడుచుకుపోతుంది. అంచేత, ధాతువు లన్నీ పరిక్లిన్నా లయి వుంటాయి. కనక, కాగివుండిన పాలలో మళ్ళీ పచ్చిపాలు కలపడం యెలాగ దోషమో, అలాగ, రాత్రి తిన్నది జీర్ణం కాకుండా పగలు మళ్ళీ భోజనం చెయ్యడం దోషం అవుతుంది. ఇది మిక్కిలీ అపాయకరంగా పరిణమిస్తుంది.

అధ్యక్షం — మానపరిభాష. అర్ధకర్షం.

అధ్యూఢ — పెళ్ళిఅయినయువతి.

అధ్వనిషేవణం — నడక.

అధ్వశోష — ఎక్కువగా నడవడంవల్ల యిది సంభవిస్తుంది. శరీరం అంతా కుళ్ళగొట్టిన ట్టయి రంగున్నూ మారిపోతుంది. క్లోమమూ కంఠమూ ఆర్చుకుపోతాయి. జఠరాగ్ని మందగించి పోతుంది. దాంతో అనేక విధాలైన బాధలు ప్రారంభం అవుతాయి. అతీగా నడవడం మంచిది కాదు.

అనశనం — భోజనం చెయ్యకపోవడం. ఉపవాసం. లంఘనం.

అనాగతార్తవ — రజస్వల కాని పిల్ల.

అనాగతావేక్షణం — భవిష్యత్తును గురించిన ఆలోచన.

అనామిక — చేతివేళ్ళలో నాలుగోది.

అనార్జవం — ఆరోగ్యం చెడిపోయి వుండడం. వ్యాధి.

అనార్తవం — అకాలంలో పుట్టిన, కాయ, పండు, వాన, ఇత్యాది.

అనార్తవజలం — పౌషమాఘుమాల్గున మాసాలలో కురిసే వాన్నక్షి ఇది మంచిది కాదు. త్రిదోషాలూ వృద్ధిచేస్తుంది.

నల్లి, శ్యోనాకమున్నూ.

అనువేల్లితం — వ్రణాలకు కట్టే కట్లలో ఒకరకం.

అనుశస్త్రం — చర్మం, స్ఫటికం, గాజుముక్క, జలగ, అగ్ని, ఉప్పు, గోళ్ళు - ఇలాంటి సాధనాలతో చేసే శస్త్రకర్మ. ఇది పిల్లలకు భయగ్రస్తులకున్నూ చేసేది.

అనూచానం — వేదవేదాంగాలు చదివిన వైద్యుని ధర్మం.

అనూపం — జలభూయిష్ఠమైన ప్రదేశం.

అనూపజం — అనూపదేశంలో పుట్టినది.

అనూపదేశం — జలభూయిష్ఠమైన ప్రదేశం.

అనూపమాంసం — అనూపదేశంలో పుట్టిన జంతువులకీ పక్షులకీన్నీ మాంసం.

అన్నం — వరిబియ్యం, గోధుములు, కొఱ్ఱలు, చామలు, మొదలైన గింజలతో సిద్ధపరిచే భోజనద్రవ్యం. అన్నం చర్వ్యం, చోష్యం, లేహ్యం, పేయం అని నాలుగువిధాలు. కొందరు నిష్పేయం, చర్వణం, చోష్యం, ఖాద్యం అని మరోనాలుగు విధాలున్నూ - అంటే మొత్తం యెనిమిది విధాలని చెప్పారు.

అన్నకాలం — అంటే భోజనం చెయ్యవలసిన సమయం. రసమూ, దోషాలూ, మలాలూ పక్వం అయినప్పుడు ఆకలి అవుతుంది. కాలమా అకాలమా అని యిక విచారణ చెయ్యనక్కర లేదు. అప్పుడు చక్కగా భుజించవచ్చు.

అన్నకోష్ఠం — ధాన్యాదులు నిలవచేసుకునే గాదె.

అన్ననాడి — అన్నం పక్వంచేసే నాడి. ఇది యిరవై మూరలపొడుగు. ఇది కండలతోనూ, పేగులతోనూ నిర్మితం అయివుంటుంది. దీనికి [illegible]ం ముఖం. కిందిభాగం గుదం. కంఠం మొదలు ఆమాశయం [illegible] ఇది అన్ననాడి అనిపించుకుంటుంది. అక్కడ ఆమాశయం

ప్రారంభం అవుతుంది. అది బొప్పుగా వుంటుంది. ఆమాశయం తర వాతి భాగం ఆంత్రికం. అది గ్రహణికీ జఠరాగ్నికీ స్థానం. తర వాతిభాగం పక్వాశయం. అన్నం అక్కడ పక్వం అవుతుంది. తర వాతి భాగమే గుదం. అన్నకిట్టం మలం అయి ఇక్కణ్ణించే బయటికి పోతుంది.

అన్నప్రాశనం – పిల్లలకు ఆరో మాసాన – లేక - ఎనిమిదో మాసాన మొట్టమొదటిసారి భోజనం పెట్టడం.

అన్నమండం – ఇదే అష్టగుణమండం. ఇది ఆకలి పుట్టిస్తుంది. వస్తి శోధనం చేస్తుంది. ప్రాణప్రదం. రక్తవృద్ధికరమున్నూ. మరిన్నీ యిది జ్వరం తగ్గిస్తుంది. కఫమూ పిత్తమూకూడా తగ్గించేస్తుంది, వాతం హరిస్తుంది.

అన్నలిప్స – అన్నం తినాలన్న వాంఛ. ఆకలి.

అన్నవహ – తిన్న పదార్థం ఆమాశయం చేర్చే ధమనీయుగళం. దాని మూలమే ఆమాశయం.

అన్నవాహిస్రోతస్సు – కంఠనాళం.

అన్యథాకామం – అంటే నిషిద్ధమైన కామేచ్ఛ. గురుదార గమ నాదికం. ఇది మిక్కిలీ దూష్యం.

అన్యలోహం – కంచు.

అన్వాశనం – ఔషధాలు తయారుచేసే కర్మశాల.

అన్వాసనం – అనువాసనవస్తి.

అన్వాహికం – దినదినమూ వచ్చేది.

అపక్వం – ఉడకబెట్టనిది. కాచనిది. పచ్చిది.

అపక్వమాంసం – పచ్చిమాంసం.

అపక్వక్షీరం – పచ్చిపాలు.

అపఘాత – అస్వాభావికమరణం.

అపచితం — తగ్గిపోయినది.

అపతర్పణం — తృప్తి లేకపోవడం.

అపతర్పణం — కర్శనం.

అపథ్యం — అహితమైన వస్తువు.

అపగా — జరాయువు.

అపరాహ్ణం — దివసశేషభాగం.

అపరేద్యువు — మర్నాడు.

అపవనం — కృత్రిమమైన వనం.

అపవరకం — గర్భగృహం.

అపసవ్యం — కుడి.

అపస్వరం — సహజం కాని స్వరం.

అపాటవం — వ్యాధి.

అపూపం — పిండి, బెల్లం — వీటితో నేతిలో వండే భక్ష్యవిశేషం. అప్పాలు అని తెనుగుపేరు.

అప్చరాలు — అంటే నీటిలో సంచరించే పిట్టలు. ఇవి — హంస, బెగ్గురు పిట్ట, కలహంస, కొంగ, కన్నెలేసు, నీటికోడి, తెల్లకొక్కెర, వెన్నెలపులుగు, చక్రవాకం, నీటికాకి, క్రౌంచపక్షి — ఇత్యాదులు.

అప్రకంప్యం — స్థిరమైనది.

అభావప్రతినిధి — అంటే, ఔషధయోగంలోపడే వస్తువులలో ఏదయినా లభించకపోతే, దానికి బదులుగా వేసుకునే, అలాంటి రసవీర్యవిపాకాలే కలిగిన మరొకవస్తువు.

౧ తేనెకు — పాతబెల్లం.

౨ పాలకు — పెసరకట్టు. లేక - చిరుసెనగలకట్టు.

3 చక్కెరకు — కలకండ (పటికబెల్లం).

౪ శాలిధాన్యానికి — అరవైదినాల పంట ధాన్యం.

[illegible]

౫ ద్రాక్షపండుకు — గుమ్మడిపండు.

౬ [illegible] — [illegible].

౭ సౌరాష్ట్రమృత్తికకు — పర్పటి - (సుగంధమృత్తిక) లేక - పటిక.

౮ [illegible]నానికి — చెంగల్వకోష్టు. లేక - పిప్పలిమోడి.

లోహానికి — మండూరం.

౯ [illegible] — [illegible].

౧౦ [illegible] — పిప్పలిమోడి.

౧౧ గజపిప్పలికి — పిప్పలిమోడి.

౧౨ ముంజతానికి — తాటిముంజ.

౧౪ కుంకుమపువ్వునకు — పసుపు.

౧౫ ముత్యాలకు — ముత్యపుచిప్పలు.

౧౬ వజ్రానికి — వైక్రాంతం.

౧౭ ధనియాలకు — సదాపవిత్తులు.

౧౮ నేలగుమ్మడుకు — నేలతాడి.

౧౯ బంగారానికి — స్వర్ణమాక్షికం. లేక - ఇనుము.

౨౦ వెండికి — తారమాక్షికం. లేక - ఇనుము.

౨౧ పుష్కరమూలానికి — చెంగల్వకోష్టు.

౨౨ సైంధవలవణానికి — సాముద్రలవణం. లేక - బిడాలవణం.

౨౩ పువ్వులకు — కాయలు.

౨౪ జీడిగింజలకు — రక్తచందనం.

౨౫ సన్నరాస్నకు — బదనిక.

౨౬ జీలకర్రకు — ధనియాలు.

౨౭ పచ్చకర్పూరానికి — తుంగముస్తలు. లేక - మాచిపత్రి.

౨౮ రసాంజనానికి — మానుపసుపు కషాయం.

౨౯ మేదకు — పెన్నేరు.

౩౦ మహామేదకు — సుంగధి.

౩౧ జీవకానికి — తిప్పతీగ.

౩౨ ఋషభకానికి — నేలగుమ్ముడు.

౩౩ ఋద్ధికి — బల.

౩౪ వృద్ధికి — మహాబల.

౩౫ కాకోళికి — } పిల్లితేగలు.
౩౬ క్షీరకాకోళికి — }

౩౭ కస్తూరికి — జవ్వాజి. లేక — తక్కోలాలు. లేక — జాజిపువ్వులు. లేక — జాపత్రి. లేక — గంధకచోరాలు.

౩౮ ములుమోదుగునకు — వేపపట్ట.

౩౯ చాగగడ్డకు — మంజిష్ఠ. లేక — లింగదొండపట్ట.

౪౦ కోలపొన్నకు — ముయ్యాకుపొన్న.

౪౧ మాంసాలకు అన్నింటికీ — పావురం మాంసం. అన్నిటిలోనూ ఇది మిక్కిలీ గుణకరం కనక.

౪౨ మాంసరసానికి — పెసరకట్టు.

౪౩ పాలకు — అన్ని జంతువుల పాలకూ — క్రొత్తగా ఈనిన ఆవుపాలు.

౪౪ తిప్పసత్తుకు — తిప్పతీగ స్వరసం.

౪౫ చిత్రమూలానికి — నేపాళపుక్షారం. లేక — ఉత్తరేణిక్షారం.

౪౬ పెద్దదూలగొండికి — చిన్నదూలగొండి.

౪౭ గ్రంధితగరానికి — చెంగల్వకోష్టు.

౪౮ తేనెకొండెచెట్టుకు — మానకంద.

౪౯ తెల్లనేలములకకు — ముల్లంగి.

౫౦ పొగడపువ్వులకు — ఎర్రకలవ. లేక — నల్లకలవ.

౫౧ నల్లకలవకు - తెల్లకలవ.

౫౨ తామర పువ్వులకు — తామరవిత్తులు.

వైద్యక పరిభాష

౧౩ [illegible] — [illegible].
౧౪ [illegible] — [illegible].
౧౫ [illegible] — [illegible].
౧౬ [illegible] — [illegible].
౧౭ [illegible] — [illegible] గింజలు.
౧౮ [illegible] — పసుపు.
౧౯ [illegible] — [illegible].
౨౦ [illegible] — తాళీసపత్రి. లేక — ములకవేరు.
౨౧ సౌవర్చలవణానికి — కాచలవణం.
౨౨ [illegible] లవణాల కన్నిటికీ — సైంధవలవణం.
౨౩ యష్టిమధుకానికి — ఆరెపువ్వు.
౨౪ వృక్షామ్లానికి — పులిచింతాకు.
౨౫ పులిచింతాకుకు — నిమ్మరసం.
౨౬ నఖంచిప్పలకు — ఏలకిపువ్వు.
౨౭ కుంకుమకు — కుంకుమపువ్వు.
౨౮ చందనానికి — పచ్చకర్పూరం. లేక — రక్తచందనం.
౨౯ తుంగగడ్డలకు - అతివస - లేక - కరక్కాయ.
౩౦ కరక్కాయకు — కర్కాటక శృంగి.
౩౧ నాగకేసరాలకు — పద్మకేసరాలు.
౩౨ జీడిగింజలకు — నదీభల్లాతకం గింజలు.
౩౩ కుశకు — రెల్లు.
౩౪ మత్స్యండికకు — కలకండ.
౩౫ కలకండకు — చక్కెర.
౩౬ వావిలికి — తులసి.
౩౭ తులసికి — వావిలి.

౨౮ [illegible] — తులసి.

౨౯ తెల్లగలిజేరు — ఎర్రగలిజేరు.

౩౦ సన్నరాస్నకు — [illegible]

౩౧ [illegible] — [illegible]

౩౨ కాంతలోహానికి — తీక్ష్ణలోహం.

౩౩ [illegible] — [illegible]

౩౪ రసభస్మానికి-రససిందూరం. [illegible] — [illegible]

౩౫ [illegible] — మేకపాలు.

౩౬ ఆవునేతికి — మేకనెయ్యి.

౩౭ పిల్లితేగలు, నేలగుమ్ముడు, నేలతాడి, [illegible]
దేవదారు — వీటిలో రెండేసి రకాలు ఉన్నాయి. ప్రయోగంలో
నైనా రెండూ చెప్పినప్పుడు అందొకటి దొరకకపోతే రెండోదే
రెండుమాట్లు వేసుకోవచ్చు.

ఆ వస్తువులు:—

చిన్నపిల్లితేగలు — పెద్దపిల్లితేగలు.

నేలగుమ్ముడు — పాలగుమ్ముడు.

చిన్ననేలతాడి — పెద్దనేలతాడి.

నల్లజీలకర్ర — తెల్లజీలకర్ర.

పసుపు — మానుపసుపు.

చిన్నవాము — పెద్దవాము.

స్నిగ్ధదారు — కోష్ఠదారు (దేవదారుజాతి).

తెల్లవాకుడు — నల్లవాకుడు.

కోలపొన్న — ముయ్యాకుపొన్న.

చిన్నసదాప — పెద్దసదాప.

వట్టివేరు — కురువేరు.

౫౩ గోరోచనకు — తెల్లతుమ్మపట్ట.
౫౪ జాపత్రికి — లవంగాలు.
౫౫ జటామాంసాలకు — ఒక్లైజాకులరసం.
౫౬ స్థౌణేయకానికి — చెంగల్వకోష్ఠం.
౫౭ బావంచాలకు — తగిరిస గింజలు.
౫౮ కసూసపసుపునకు — పసుపు.
౫౯ తాళీసపత్రికి — నేలవుసిరిక.
౬౦ గంటుభారంగికి — తాళీసపత్రి. లేక — ములకవేరు.
౬౧ సౌవర్చలవణానికి — కాచలవణం.
౬౨ దక్కిన లవణాల కన్నిటికీ — సైంధవలవణం.
౬౩ యష్టిమధుకానికి — ఆరెపువ్వు.
౬౪ పుల్లప్రబ్బలికి — పులిచింతాకు.
౬౫ పులిచింతాకుకు — నిమ్మరసం.
౬౬ నఖంచిప్పలకు — ఏలకిపువ్వు.
౬౭ కుంకుమకు — కుంకుమపువ్వు.
౬౮ చందనానికి — పచ్చకర్పూరం. లేక - రక్తచందనం.
౬౯ తుంగగడ్డలకు - అతిపస - లేక - కరక్కాయ.
౭౦ కరక్కాయకు — కర్కాటక శృంగి.
౭౧ నాగకేసరాలకు — పద్మకేసరాలు.
౭౨ జీడిగింజలకు — నదీభల్లాతకం గింజలు.
౭౩ కుశకు — రెల్లు.
౭౪ మత్స్యండికకు — కలకండ.
౭౫ కలకండకు — చక్కెర.
౭౬ వావిలికి — తులసి.
౭౭ తులసికి — వావిలి.

౭౮ నల్లగగ్గెరకు — తులసి.
౭౯ తెల్లగిలిజేరుకు — ఎఱ్ఱగలిజేరు.
౮౦ సన్నరాష్ట్రకు — కోలాంజనం.
౮౧ స్వర్ణమాక్షికానికి — స్వర్ణగైరికం.
౮౨ కాంతలోహానికి — తీక్ష్ణలోహం.
౮౩ నవరత్నాలకు — ముత్యాలు.
౮౪ రసభస్మానికి-రససిందూరం. లేక — ఇంగిలీకం.
౮౫ ఆవుపాలకు — మేకపాలు.
౮౬ ఆవునేతికి — మేకనెయ్యి.
౮౭ పిల్లితేగలు, నేలగుమ్ముడు, నేలతాడి, జీలకఱ్ఱ, పసుపు, వాము, దేవదారు — వీటిలో రెండేసి రకా లున్నాయి. ఏయోగంలోనైనా రెండూ చెప్పినప్పుడు అందొకటి దొరకకపోతే రెండోదే రెండుమాట్లు వేసుకోవచ్చు.

ఆ వస్తువులు:—

చిన్నపిల్లితేగలు — పెద్దపిల్లితేగలు.
నేలగుమ్ముడు — పాలగుమ్ముడు.
చిన్ననేలతాడి — పెద్దనేలతాడి.
నల్లజీలకఱ్ఱ — తెల్లజీలకఱ్ఱ.
పసుపు — మానుపసుపు.
చిన్నవాము — పెద్దవాము.
స్నిగ్ధదారు — కోష్ఠదారు (దేవదారుజాతి).
తెల్లవాకుడు — నల్లవాకుడు.
కోలపొన్న — ముయ్యాకుపొన్న.
చిన్నసదాప — పెద్దసదాప.
వట్టివేరు — కురువేరు.

అడవిపెసర — అడవిమినుము.

తక్కోలలు — రెండురకాలు.

రక్తచందనము — నిర్గంధం, సగంధం.

అబ్జభోగం — తామరదుంప.

అభిఘారం — నెయ్యి.

అభిచారం — మంత్రాలతో కూడిన మారణకర్మ.

అభిధ్య — పరుల ఉత్తమగుణాలు చూసి సహించలేకపోవడం.

అభిలాష — రమించే ఇచ్ఛ.

అభిశాపం — బ్రాహ్మలు, గురువులు, వృద్ధులు, సిద్ధులు మొదలైన వారు కోపంవచ్చినప్పుడు విధించే ఘోరశిక్ష. దీనివల్ల జ్వరమున్నూ వస్తుంది.

అభిషంగం — భూతాలూ, పిశాచాలూ, విషాలూ - వీటివల్ల కలిగే పీడ, కామ శోక భయ క్రోధాలవల్ల కలిగే జ్వరమున్నూ.

అభిషవం — కాంజికాలలో ఇదొకటి.

అభిషుతం — ఇదొక కాంజికం.

అభిషువిక్రాంతం — మాధవీసుర.

అభిషేకం —
అభిషేచనం — } స్నానం.

అభిష్యంది — జిడ్డూ, గురుత్వమూ కల పెరుగు మొదలైనవి ఎక్కువగా పుచ్చుకుంటే రసవహాశిరలు రుద్ధాలయి శరీరం బరువెక్కుతుంది. ఇలాంటి గుణంకలిగించే పదార్థం అభిష్యంది. ఇందులో కఫం ప్రకోపించి వుంటుంది.

అభిష్యంది — శ్లేష్మకారి.

అభిసరుడు — రోగికి పరిచర్య చేసేవాడు.

అభీకుడు — కాముకుడు.

అభుక్తం — ఉపవాసం.

అభుగ్నుడు — రోగం లేనివాడు.

అభేద్యం — రత్నం.

అభేషజం — వైపరీత్యం కలిగించే ఔషధం. ఇది బాధనం, సానుబాధనం అని రెండువిధాలు.

అభోజనం — ఉపవాసం.

ఉపవసించేవారు, ముందు తమ శరీరస్థితిగతులు బాగా పరిశీలించుకోవాలి. ఏమంటే ? అజీర్తిగా వున్నప్పుడు భోజనం చేసేవారికీ, తిన్నది బాగా జీర్ణం అయిన తరవాతకూడా భోజనం చెయ్యని వారికీ, రాత్రి భోజనం మానుకునేవారికీ ధాతువులు క్షీణిస్తాయి. దీనివల్ల అనేకవిధాలైన వ్యాధులు సంభవిస్తాయి.

అభ్యంగం — నూనె మొదలైన చమురులు శరీరానికి మర్దనాచేసుకోడం. దీనిపేరే తలంటు.

నూనె మొదలైన చమురులు మర్దనా చేసుకుంటే అది శరీరం అంతటా సంగతం అయి స్రోతస్సులవల్ల బాహువులకు తర్పణం కలిగిస్తుంది. అదీ అభ్యంగం అంటే. మొదట్లో నీళ్లు పోస్తే చెట్లు చిగిరించేటట్లు, నూనెమర్దనా చేసుకున్నవారికి ధాతువులు వృద్ధి పొందుతాయి. శిరాముఖాలవల్లా, రోమకూపాలవల్లా, ధమనులవల్లా, నూనె శరీరం అంతటా ఇనికి తర్పణం కలిగిస్తుంది. ఇలాగ తల అంటుకోడంవల్ల ముసలితనం రాకుండా పోతుంది. శ్రమ హరించిపోతుంది. చూపు బాగుపడుతుంది. పుష్టీ, ఆయుర్వృద్ధీ కలుగుతాయి. కమ్మని నిద్ర కూడా పడుతుంది. చర్మం మృదువై దృఢపడుతుంది.

తలంటు అంటే నూనె శిరస్సునా శరీరం అంతటా మర్దనా చేసుకోడం మాత్రమే కాదు. నూనె చెవుల్లోనూ, శిరస్సునా, పాదా

లకూ బాగా ఇంకాలి. దీనివల్ల వాతం హరిస్తుంది. ధాతుసామ్యం ఏర్పడుతుంది. శిరోజాలకు పుష్టి కలుగుతుంది. జుట్టు నెరియదు. శిరస్సున సమ్మర్దంవల్ల కలిగే దోషాలు పోతాయి.

తలంటుకు నువ్వులనూనె మిక్కిలి శ్రేష్ఠం.

అభ్యంజనం — తలంటు.

అభ్యంతుడు — రోగి.

అభ్యమితుడు — రోగి.

అభ్యవకర్షణం — శల్యాదులు తీసెయ్యడం.

అభ్యవహరణం —
అభ్యవహారం — } భోజనం.

అమనుడు — రోగి.

అమానస్యం — పీడ.

అమృతబంధువు — అశ్వం.

అమృతసహోదరం — అశ్వం.

అమృతాష్టకం — తిప్పతీగ, కొడిశపాలవిత్తులు, వేపపట్ట, చేదుపొట్ల, కటుకరోహిణి, సొంటి, చందనం, తుంగముస్తలు — ఇవి.

అమృతి — ఒకవిధమైన జలపాత్ర.

అమ్లకాంజికం — కాంజికాలలో ఇదొకటి. తరవాణి అని చెప్పవచ్చును.

అమ్లపంచకం — రేగు, దానిమ్మ, చింతపండు, చుక్కకూర, అమ్లవేతసం - ఇదొకవిధం.

నిమ్మ, నారింజ, అమ్లవేతసం, చింతపండు, మాదీఫలం — ఇదొక విధం.

అమ్లవర్గం — పులిచింత, గజనిమ్మ, అమ్లవేతసం, నిమ్మ, మాదీఫలం, నారింజ, దానిమ్మ, వెలగ, పాల, ఉసిరి, తుముకి, రేగు, చింత — ఇదొక విధం.

అమ్లవేతసం, నిమ్మ, మాదీఫలం, పెనగపులుసు, నారింజ, చింత, పులిచింత, దానిమ్మ, ఉసిరి — ఇదొకవిధం.

అమ్లస్కంధం — ఉసిరి, చింత, మాదీఫలం, అమ్లవేతసం, దానిమ్మ, వెండి, మజ్జిగ, శుక్తి, ఈడెపండు, పెరుగు, మామిడి, అంబాళపు కాయ, వెలగకాయ, వాకకాయ — ఇవి.

అమ్లికాపానం — ఇదొక విధమైన పానకం. చింతపండు నీళ్ళలో వేసి బాగా పిసికి, అందులో చక్కెర, మిరియాలపొడి, పచ్చకర్పూరం చేర్చి వడబోసి పుచ్చుకునేది.

అయనం — ఉత్తరాయనం, దక్షిణాయనం అని సంవత్సరానికి రెండు అయనాలు – ఒక్కొక్కదాని పరిమితి ఆరేసి మాసాలు. వీటిలో దక్షిణాయనం వర్షశరద్ధేమంత ఋతువులలో వ్యాపించి వుంటుంది. ఈకాలంలో సూర్యుడు దక్షిణదిక్కుగా ప్రయాణం చేస్తాడు. ఈ సమయాన అమ్లలవణమధురరసాలు బలవత్తరాలవుతాయి. ప్రాణికోటికి బలం వృద్ధి అవుతుంది. ఉత్తరాయనం శిశిరవసంత గ్రీష్మర్తులు వ్యాపించి వుంటుంది. ఈకాలాన సూర్యుడు ఉత్తరదిక్కుగా ప్రయాణం చేస్తాడు. ఈకాలంలో తిక్తకషాయ కటురసాలు బలవత్తరాలవుతాయి. సర్వప్రాణులకూ బలం క్షీణిస్తుంది.

అయోగం — రోగకారణాలు మూడింట ఇదొకటి. చూడవలసినది చూడకపోడం, వినవలసినది వినకపోడం, ఆఘ్రాణించవలసినది ఆఘ్రాణించకపోడం, తినవలసినది తినకపోడం — ఇలాగ ఇంద్రియాలకూ ఇంద్రియార్థాలకూ సంబంధం లేకపోడం అయోగం. అతియోగం ఎంత అపాయకరమో అయోగమూ అంత అపాయకరమే.

అయోవస్తి — వస్తి కర్మలలో ఇదొకటి.

అరతి — వాంఛ లేకపోడం. అదేపనిగా చింతిస్తూవుంటే కలుగుతుంది.

అరణ్యం — ఉద్యానం, మహావనం, ఉపవనం, ప్రమదావనం — అని

యిది నాలుగు విధాలు. ఉద్యానం కాముకులు క్రీడించేది. మహా వనం క్రూరమృగాలతో నిండి వుంటుంది. ఉపవనం అంటే పౌరులు విహరించడానికి పట్నంలో అక్కడక్కడ దొరతనంవారు నిర్మించేది. ప్రమదావనం అంటే రాణులూ వారి చెలికత్తెలూ విహరించడానికి రాజగృహాలకు చేరివుంటుంది.

అరిష్టం — ముఖ్యద్రవ్యాలు పరిమితజలంలో కాచి కషాయంచేసి అందులో ఆకెపువ్వు, బెల్లం, ద్రాక్షపండు, ప్రక్షేప్యం వేసి తయారు చేసే ద్రవరూపమైన ఔషధం. ఇది కాలం గడచినకొద్దీ గుణకారి అవుతుంది. ఎన్నివేల సంవత్సరాలకైనా ఇగిరిపోతే యిగిరిపోవాలి గాని చెడిపోదు. ఎంత పాతదయితే అంతమంచిది.

అరిష్టత్రయం — గుర్రాలకు వచ్చే మూడు రకాల వ్యాధులు. స్వస్థారిష్టం, వేధారిష్టం, కీటారిష్టం అని వాటిపేరు. ఇందులో మొదటి దయిన స్వస్థారిష్టం, మళ్ళీ — భోజనారిష్టం, ఛాయాద్యరిష్టం, దర్శనేంద్రియారిష్టం. శ్రవణేంద్రియారిష్టం, రసనేంద్రియారిష్టం అని అయిదు విధాలు. వీటిలో భోజనారిష్టంలో రోగం లేకపోయినా తిండిమీద ఇచ్ఛ లేకపోడం, శరీరం రంగు మారడం, మనస్సు చెడడం — ఇవి సంభవిస్తాయి. ఛాయాద్యరిష్టంలో, నీడలో వుండ లేకపోడం, వంకరనడక మొదలైనవి సంభవిస్తాయి. దర్శనేంద్రియారిష్టంలో, ముక్కు, మేఢ్రం, గుదం, కళ్ళు — వీటినుంచి హఠాత్తుగా రక్తస్రావం కలుగుతూ వుంటుంది. రసనేంద్రియారిష్టంలో, శ్రవణశక్తి తగ్గడం, నాలుక మొద్దుబారడం, నాలుక స్తంభించడం — ఇలాంటివి సంభవిస్తాయి.

వేధారిష్టం, శరదృతువులో సూర్యతాపంవల్లా, వర్షాకాలంలో సరి అయిన తిండి లేకా వస్తుంది. అప్పుడు జ్వరం వస్తుంది. అధోముఖమై వుండడం, దగ్గు, వగర్పు, శరీరం బిగుసుకుపోవడం — ఇవి

కలుగుతాయి. కీటారిష్టం అంటే, కడుపులో నులిపురుగులూ, పాములూ పుట్టుతాయి. దాంతో అనేకబాధలు సంభవిస్తాయి. శరీరం శుష్కించిపోతుంది.

అరిష్టలక్షణం — అంటే మృత్యులక్షణం. తప్పకుండా చనిపోయే రోగికిది కలుగుతుంది.

అరుంధతి — జిహ్వాగ్రం.

అరోకదంతం — నల్లని దంతాలు.

అర్కాదిగణం — జిల్లేడు, తెల్లజిల్లేడు, కలుగ్రానుగు, గ్రానుగు, నాగదంతి, పాఠ, గంటుభారంగి, లవంగం, గొడ్డు ఆగాకర, పొట్టికాకర, దూలగొండి, పెద్దదూలగొండి, సైంధవలవణం, గారచెక్క — ఇవి.

అర్థం — హృదయం.

అర్ధద్వారకం — అస్త్రవిశేషం. ఛేదనభేదనాలకు ఉపయుక్తం.

అర్థపలం — రెండు కర్షాలు.

అర్థమాత్రకం — నిరూహణాధికారంలో చెప్పబడ్డ ఒకవస్తికర్మ.

అర్థమాసూరి — అస్త్రధారావిశేషం - అంటే కత్తికి పెట్టే ఒకరకమైన పదును. లేఖనకర్మలో ఉపయోగించేది.

అర్ధశక్తి — ఇది వ్యాయామపరిమితి తెలిపే ఒక చిహ్నం. అర్ధశక్తి యేర్పడేటంతవరకే వ్యాయామం చెయ్యాలి. మనుష్యునకు హృదయంలో వుండే ప్రాణాలు కొంతసేపు వ్యాయామం చేసేటప్పటికి కంఠగతాలు అవుతాయి. అంటే సగంబలం తగ్గిపోయి యిక సగం బలమే నిలిచివుం దన్నమాట. అర్ధశక్తి అంటే యిది. అది దాటి వ్యాయామం చేస్తే అపాయం సంభవిస్తుంది. ఇది ఆంతరిక లక్షణం. వ్యాయామం ప్రారంభించిన కొంతసేపటికి ఆమనిషికి నొసటు, ముక్కుమీద, శరీరసంధులలోను, చంకలలోను చెమట పడుతుంది. అర్ధశక్తికి అది బాహ్యలక్షణం. వెంటనే వ్యాయామం

నిరమించా లనడానికి అని గుర్తు. ఎంత బలవంతుడైనా యీ అర్థ శక్తి గుర్తించుకొని వ్యాయామం చేస్తేనే శ్రేయస్సు కలుగుతుంది.

అర్థశరావం — మానపరిభాష. రెండు ప్రసృతులు. అంటే ముప్పాయి రెండు తులాల యెత్తు.

అర్థాపత్తి — స్పష్టంగా చెప్పకపోయినా, అర్థవశాత్తుగా స్ఫురించేది.

అర్థాశనం — సగం సగం భోజనం.

అర్థాంశోషజలం — సగం మిగిలేటట్టు కాచిన జలం.

అర్థోదకక్షీరం — సగం నీళ్లు కలిపి కాచిన పాలు. ఇది పచ్చిపాలకంటె లఘువు.

అర్మణం — మానపరిభాష. ఒక ద్రోణం.

అర్శోఘ్నవర్గం - అంటే మూలశంక వ్యాధి హరించేమూలికల సమూహం. అవి — కొడిశచెక్క, మారేడుపట్ట, చిత్రమూలం, సొంటి, అతివస, కరక్కాయ, దూలగొండి, మానుపసుపు, వస, చవ్యం —

అర్శోయంత్రం — మూలశంక వ్యాధి పరీక్షించడాని కుపయోగపడే యంత్రం. ఇది గోస్తనాకారంగా వుంటుంది.

అలంజరం — పెద్ద మృణ్మయపాత్ర. బాన అని చెప్పవచ్చు.

అలంబోర్ధ్వస్తని — వాలిపోని ఊర్ధ్వముఖాలైన స్తనాలు గలది.

అలాతం — బొగ్గు.

అలాబువిధి — ఆనపకాయ (సొరకాయ) తో రక్తమోక్షణం చేసే విధానం.

అలాబూయంత్రం — ఒకానొక యంత్రం.

అలికమత్స్యం — నూనెలో వేయించిన మాంసం.

అల్పాయువు — మేక.

అవగథం — ప్రాతస్స్నానం.

అవగాహస్వేదం — స్వేదకర్మలలో ఇదొకవిధం. వాతహరద్రవ్యాలతో

కషాయం కాచి, అందులో వాతహరమాంసాల రసం, తైలం, ఘృతం, పాలు తగినంత కలిపి పెద్దతొట్టినిండా పోసి, సుఖోష్ణంగా వున్నప్పుడు రోగిని అందులోదింపి స్నానం చేయిస్తే చక్కగా చెమట పడుతుంది. ఇది అవగాహ స్వేదం. ఇది సర్వాంగవాతం, మూలశంకలు, మూత్రకృచ్ఛ్రం మొదలైన వ్యాధులలో చాలా పనిచేస్తుంది.

అవగుంఠనం — మేలిముసుగు.

అవతానం — వెన్నెల.

అవదళనం — మర్దనక్రియ.

అవపీడం — నస్యకర్మలలో ఇదొకవిధం.

అవపీడకం — ఘృతపాన విశేషం. ప్రాగ్భక్తం, జీర్ణాంతికం అని యిది రెండు విధాలు.

అవపీడనస్యం — సొంటి మొదలైన తీక్ష్ణ ద్రవ్యాలతో కల్కమూ కషాయమూ చేసి వాటితో చేసే నస్యకర్మ యిది. శిరోవిరోచన నస్యం అనిన్నీ దీనికి పేరు.

అవరోహం — మర్రిచెట్టు మొదలైన వృక్షాల ఊడలు.

అవలుంచనం — ముండనం.

అవలేపనం — పూత, మెయిపూత.

అవలేహనం — నాకడం — చప్పరించడం.

అవస్కందం — అవగాహస్నానం.

అవస్కయని — చాలా దినాలకు ఈనిన ఆవు.

అవిపటం — ఉన్నివస్త్రం.

అవిశ్వాస — చిరకాలాని కీనిన ఆవు.

అవిసంవాది — తికమకలు లేనిది. సత్యం.

అవ్యక్తం — మూలప్రకృతి.

అశీశ్వీక — సంతానం లేనిది. బిడ్డలు పుట్టనిది. గొడ్రాలు.
అశ్మఘనస్వేదం — స్వేదకర్మలలో ఇదొకవిధం. మనిషిప్రమాణం గల బండరాతిమీాద వాతహరా లైన చెట్లకట్టెలు పేర్చి అవి పూర్తిగా కాలి బొగ్గులు అయిపోయేదాకా మండించి, ఆ నిప్పంతా దూరంగా తొలగించివేసి, దానిమీాద వేడినీళ్ళు చల్లేది. ఒక్క-క్షణం అయినాక దానిమీాద పట్టుబట్ట అయినా, కంబళి అయినా, పరిచేది. రోగిని, శరీరం అంతా వాతహరతైలం పట్టించి దానిమీాద పడుకోబెట్టి మీాద పట్టుగుడ్డ, నూలుబట్ట, జింకచర్మం, కంబళి — వీటిలో ఒకటి కప్పాలి. కొంతసేపటికి మిక్కిలీ చెమటపట్టి, దోషాలు అన్నీ హరించిపోతాయి. ఇది అశ్మఘనస్వేదం.
అశ్మర్యాహరణయంత్రం — మూత్రాశ్మరీవ్యాధిలో, వస్తిలో వున్న రాళ్ళు తీసివెయ్యడానికి ఉపయోగించే యంత్రం.
అశ్వగోష్ఠం — గుఱ్ఱాలశాల.
అశ్వతరం — కంచరగాడిద.
అశ్వపుటభావన — ముప్ఫయి రెండు పలాల ఔషధద్రవ్యానికి చేసే భావన.
అశ్వవైద్యకం — గుఱ్ఱాలకు సంబంధించిన చికిత్సాప్రక్రియ. దీనికి సంబంధించిన గ్రంథాలు 'శాలిహోత్రుడు, నకులుడు, భోజుడు, జయదత్తుడు మొదలైనవారు రచించివున్నారు.
అష్టకర్మ — పాదరసానికి చెయ్యవలసిన పద్ధెనిమిది సంస్కారాలలోనూ స్వేదనం మొదలు దీపనం దాకా వుండే ఎనిమిది సంస్కారాలకు అష్టకర్మ అనిపేరు. స్వేదనం, మర్దనం, మూర్ఛనం, ఉత్థాపనం, పాతనం, బోధనం, నియామనం, దీపనం — అని వరసగా ఆ యెనిమిది సంస్కారాలకూ పేర్లు.
అష్టగుణమండం — ఎనిమిది భాగాలు బియ్యం, నాలుగు భాగాలు

పెసలు, ఇవి కలిపి, వేయించి, పధ్నాలుగురెట్ల నీళ్ళలో పోసి కాచి ఇంగువ, సైంధవలవణం, ధనియాలు, సొంటి, మిరియాలు పిప్పళ్ళు — వీటిచూర్ణం కలిపి వడబోసి పుచ్చుకునే యవాగువు. ఇది ఆకలి వృద్ధిచేస్తుంది. బలకరం. వస్తిశోధనం.

అష్టధాతువు — బంగారం, వెండి, రాగి, నాగం, ఇత్తడి, వంగం, కాంతం, మాండూరం, ఖడ్గలోహం — ఈలోహాలు.

అష్టధాతుస్థానాలు — రోగనిర్ణయం చెయ్యడానికి వీలయిన నాడులు మనుష్యశరీరంలో ఎనిమిది వున్నాయి. అవి రెండు చేతులలోనూ రెండు. రెండు పాదాలలోనూ రెండు. కంఠాని కిరుపక్కలా రెండు. ముక్కుకి ఇరుదెసలా రెండు. మొత్తం ఎనిమిది.

అష్టపలం — మానపరిభాష. ఒక శరావం. అరవైనాలుగు తులాలు.

అష్టభావం — మనిషికి కలిగే వికారాలు. ఇవి స్తంభం, స్వేదం, రోమాంచం, స్వరభంగం, వైస్వర్యం, కంపం, వైవర్ణ్యం, అశ్రుపాతం - అని యెనిమిది.

అష్టమంగళం — గుర్రాలకు ఉండవలసిన శుభలక్షణాలలో ఇదొకటి. తోక, వక్షస్థలం, మొగం, డెక్కలు, జూలు - ఇవి తెల్లగా వుండడమే ఆ లక్షణం.

అష్టమంగళం — మతాంతరం - బ్రాహ్మణులు, ఆవు, అగ్ని, బంగారం, నెయ్యి, సూర్యుడు, గుర్రం, రాజు - ఈసముదాయమున్న.

అష్టమధుజాతి — తేనె ఎనిమిది విధాలు. వాటి వివరం. ౧ మాక్షికం, ౨ భ్రామరం, ౩ క్షౌద్రం, ౪ పౌత్తికం, ౫ ఛాత్రకం, ౬ అర్ఘ్యం, ౭ ఔద్దాలకం, ౮ దాలకం - అని.

అష్టమానం — మానపరిభాష. రెండు ప్రసృతులు. లేక - అర్థశరావం - నాలుగు పలాలు.

అష్టమిక — మానపరిభాష. అర్థపలం. అంటే నాలుగు తులాలు.

అష్టమూత్రం — ఆవు, మేక, కంబళిమేక, బర్రె, గుర్రం, ఏనుగు, ఒంటె, గాడిద - వీటి మూత్రాలు.

అష్టమూలం — శరీరానికి మూలాలు ఎనిమిది. అవి - చర్మం, మాంసం, శిరలు, స్నాయువులు, ఎముకలు, సంధులు, కోష్ఠం, మర్మస్థానాలు.

అష్టమౌక్తికస్థానం — ముత్యాలు పుట్టే స్థలాలు ఎనిమిది. అవి-శంఖం, ఏనుగు, సర్పం, చేప, మేఘం, వెదురు, అడవిపంది, ముత్యపుచిప్ప—

అష్టలోహకం — ఒక పద్ధతిన లోహాలు ఎనిమిది. అవి - బంగారం, వెండి, రాగి, తగరం, నాగం, కాంతం, మండూరం, లోహం —

అష్టవర్గం — ఎనిమిది మూలికలు. ఆయుర్వేదంలో వీటికి చాలా గొప్ప స్థానం వుంది. అవి - మేద, మహామేద, జీవకం, ఋషభకం, ఋద్ధి, వృద్ధి, కాకోళి, క్షీరకాకోళి—

అష్టవర్గప్రతినిధి — అష్టవర్గంగా నిర్దేశించిన మూలికలు ఎనిమిదీ చాలా గొప్పవి. అయితే, చాలా దినాలుగా అవి యివి అని మొవహూ నిర్ధారణగా చూపించలేకుండా వున్నారు. అంచేత, వాటికి అభావ ప్రతినిధిమూలికలు వాడుకోడమే ఆచారంగా ఏర్పడింది. రస వీర్య విపాకాల ననుసరించి యీ ప్రతినిధిమూలికలు మూలాలకు అనుగుణమైనవే. ఎంతెంత మహావైద్యులూ కూడా ఇవే వాడు తున్నారు. అవి - మేదకు మహామేదకు పిల్లితేగలు, జీవకానికి ఋషభకానికి నేలగుమ్ముడు. కాకోళి క్షీరకాకోళి - వీటికి పెన్నేరు. ఋద్ధి వృద్ధి - వీటికి వారాహికంద (నేలగుమ్ముడులో ఒకరకం).

మతాంతరం:—

మేదకు పెన్నేరు. మహామేదకు సుగంధి. జీవకానికి తిప్పతీగ. ఋషభకానికి తవాక్షీరి. ఋద్ధికి బల. వృద్ధికి మహాబల.

అష్టవిధ నిందితపురుషులు — పురుషులలో ఎనిమిదివిధాలవారు నిందితులు. అతిదీర్ఘుడు (మిక్కిలీ పొడుగైనవాడు.) అతిహ్రస్వుడు (మిక్కిలీ

పొట్టివాడు), అతిలోముడు (శరీరం అంతటా మిక్కిలిగా రోమా లుండేవాడు), అలోముడు (శరీరంమీద రోమాలే లేనివాడు), అతి కృష్ణుడు (కారునలుపుగా వున్నవాడు) అతిగౌరుడు (మిక్కిలీ తెల్లని వాడు), అతిస్థూలుడు (మిక్కిలీ లావుగా, గాడెబుట్టలా వున్నవాడు), అతి కృశుడు (మిక్కిలీ సన్నంగా – కిక్కిసకర్రలా వున్నవాడు).

ఇది భారతదేశానికి సంబంధించిన నిర్ణయం. జపానీయు లందరూ పొట్టిగా వుంటారు ఈసూత్రం అలాంటివారికి అన్వయించదు.

అష్టవిధవీర్యం – ద్రవ్యాలకుండే వీర్యం – మృదు, తీక్ష్ణ, లఘు, గురు, స్నిగ్ధ, రూక్ష, ఉష్ణ, శీతల – అని యెనిమిది విధాలని కొందరు ఆచార్యుల మతం.

అష్టవిధాన్నం – అన్నం ఎనిమిది విధాలు. చర్వ్యం, చోష్యం, లేహ్యం, పేయం, ఖాద్యం, భోజ్యం, భక్ష్యం, నిష్పేయం – అని.

అష్టవిధోదకాలు – నీరు ఎనిమిది విధాలు. అది కౌపం, సారసం, తాటాకం, చౌండ్యం, ప్రాస్రవణం, ఔద్భిదం, వాప్యం, నాదేయం. అని.

అష్టాంగం – ఆయుర్వేదానికి అంగాలు ఎనిమిది. అవి శల్యతంత్రం, శాలాక్యతంత్రం, కాయచికిత్స, భూతవైద్యం, కౌమార భృత్యం, అగదతంత్రం, రసాయనం, వాజీకరణం – అని.

మతాంతరం:–

ద్రవ్యాభిధానం, గదనిశ్చయం, శల్యతంత్రం, కాయచికిత్స, భూత నిగ్రహం, విషనిగ్రహం, రసాయనం, బాలచికిత్స – అని.

అష్టాంగవైద్యకం – శాలాక్య, కాయ, భూత, అగద, బాల, విష, వాజీకర, రసాయనచికిత్సలు.

అష్టాదశధాన్యం – ధాన్యం పద్దెనిమిది విధాలు. అవి – బటాణీలు, గోధుమలు, కందులు, యవలు, జొన్నలు, శాలిధాన్యం, సెనగలు,

చిరిసెనగలు, అవిసెగింజలు, పెసలు, నువ్వులు, ఉలవలు, చామలు, మినుములు, అలచందలు, వస్త్రఅధాన్యం, పచ్చపెసలు, సేంకణాలు, ఇరణీధాన్యం.

అష్టాదశమూలం — అంటే పద్ధెనిమిది విధాలవేళ్ళు. అవి — మారేడు, నెల్లి, దుండిగం, పెగ్గుమ్ముడు, పాఠ, గలిజేరు, ముత్తవపులగం, మాషపర్ణి, జీనకం, ఆముదపుచెట్టు, ఋషభకం, జీవంతి, పిల్లితేగలు, కాశి, వెదురు, చెరుకు, దర్భ, రెల్లు, శాలిధాన్యం — వీటివేళ్ళు.

అష్టస్థానాలు — ఆయుర్వేదశాస్త్రం ఎనిమిది స్థానాలు గలది. అవి — సూత్రస్థానం, నిదానస్థానం, విమానస్థానం, శారీరస్థానం, ఇంద్రియస్థానం, చికిత్సితస్థానం, కల్పస్థానం, సిద్ధిస్థానం —

అష్టౌషధి — ఎనిమిది ఔషధులు. అవి — బ్రహ్మసువర్చల, ఆదిత్యపర్ణి, అశ్వబల, కాష్ఠగోధ, సోమ, పద్మ, అజశృంగి, నీలి — అని. ఈవిషయమై చరకచికిత్సాస్థానంలో ఒకటవ అధ్యాయం చూసుకునేది.

అసనాదిగణం — కొన్ని చెట్ల పట్టలవర్గం. అవి — వేగిసపట్ట, తినిశపట్ట, భుజపత్రిపట్ట, తుద్గిపట్ట, నెమలడుగుచెట్టుపట్ట, చంద్రచావ, తెల్ల చంద్రచావ, దిరిసెనపట్ట, విరుగుడుచెట్టుపట్ట, మేషశృంగి, తెల్ల చందనం, రక్తచందనం, మానుపసుపు, తాళీసపట్ట, మోదుగుపట్ట, అగరుచెక్క, ఈకుపట్ట, ఏపిపట్ట, పచ్చిపోక, నారింజపట్ట, కొడిశపట్ట, సర్జవృక్షంపట్ట, అశ్వకర్ణిపట్ట, — ఈగణం — శ్విత్రం, కుష్టు, పాండువు, మొదలైన రోగాలు పోగొడుతుంది.

అసాత్మ్యం — అసౌఖ్యకరం (భరించనిది).

అసారదధి — వెన్న తీసివేసిన పెరుగు.

అసిక్నిక — అంతఃపురంలో సంచరించే పరిచారకురాలు. విచ్చుకత్తులు ధరించి వుండేది.

అస్థులు — అంటే ఎముకలు. ఇవి చాలా గట్టిగా వుంటాయి. శరీరానికివే ఆధారం.

అస్మంతం — పొయ్యి.

అహంకారం — క్షేత్రజ్ఞపురుషుని చైతన్యం.

అహంకారం — ఇది మహత్తువల్ల పుట్టినది. దానిలాగే సత్వరజస్తమోగుణాత్మకం. ఇది వైకారికం, తైజసం, భూతాది — అని మూడు విధాలు.

అహితద్రవ్యం — సహజంగానే కొన్ని వస్తువులు మంచివికావు. అవి ఆరోగ్యం పాడుచేస్తాయి. వాటిలో — శింబీధాన్యాలలో మినుములు పళ్ళలో లకుచఫలం, కూరలలో ఆవకూర, మాంసాలలో గోమాంసం, వసలలో మహిషవస, పాలలో మేకపాలు, నూనెలలో కుసుమనూనె, చెరుకు సంబంధమైన వాటిలో ఫాణితమున్నూ.

అహితపదార్థం — మనిషికి అపాయంకలిగించేవి రెండు. ఒకటి ప్రభాతకాలంలో నిద్రపోవడం. రెండు వృద్ధస్త్రీతో సంభోగం చెయ్యడం.

అక్షగణం — చెవులు, కళ్ళు మొదలయిన ఇంద్రియాల గణం.

అక్షారలవణం — ఆవుపాలు, ఆవునెయ్యి, ధనియాలు, పెసలు, నువ్వులు, యవలు, సాముద్రలవణం, సైంధవలవణం — వీటికి అక్షారలవణం అని పేరు.

అక్షిపంచకం — కన్ను, చెవి, ముక్కు, చర్మం, నాలుక.

అక్షివిఘూర్ణితం — అపాంగదృష్టి.

ఆ

ఆంతరరోగాలు — కోష్ఠం ఆశ్రయించి పుట్టే ఛర్ది, అతిసారం, శ్వాస కాసలు, ఉదరాలు, జ్వరం, శోఫ, మూలశంకలు, గుల్మం, విసర్పం, విద్రధి — ఈవ్యాధులు.

ఆంతరిక్షజలం — ఆకాశజలం. ఇది ధారం, కారం, తౌషారం, హైమం అని నాలుగు విధాలు. వాననీరు ధారం. వడగళ్లనీరు కారం. మంచునీరు తౌషారం. పొద్దున్న పడే మంచునీరు హైమం. ధారం రెండువిధాలు. సాముద్రం గాంగం అని. స్వాతివిశాఖలలో కురిసే వాననీరు గాంగం. చిత్రలో కురిసేదిన్నీ గాంగమే. మృగశీర్ష, ఆరుద్రలలో కురిసేది సాముద్రం. గాంగం మంచిది. సాముద్రం చెడ్డది.

ఆంధసికుడు — వంటవాడు.

ఆకల్పం — రోగం.

ఆకషం — గీటురాయి.

ఆకాశజలం — అంతరిక్షజలం. వర్షపునీరు.

ఆకాశాత్మకద్రవ్యాలు — మృదు, లఘు, సూక్ష్మ, శ్లక్ష్ణ, శబ్దగుణాలు అధికంగా గలవి.

ఆక్రీడం — ఊరిబైట వుండే ఉద్యానవనం.

ఆగారధూమం — కరిధూపం.

ఆగ్నేయగిరి — వింధ్యపర్వతం ఆగ్నేయగిరి. దానిమీద పుట్టే ఓషధులు అగ్నిగుణ భూయిష్ఠాలయి వుంటాయి.

ఆగ్నేయద్రవ్యాలు — ఉష్ణ, తీక్ష్ణ, సూక్ష్మ, లఘు, రూక్ష, విశద రూపగుణాలు అధికంగాగలవి.

ఆచమనకం — నిష్ఠీవనపాత్ర. ఉమ్ములు వేసే తొట్టి.

ఆచారం — సదాచారం, సత్పురుషులతో మైత్రిగావుండడం, సజ్జనులతో స్నేహం చెయ్యడం, సాధుజనులనే కలుసుకుంటూ వుండడం — ఇత్యాది.

ఆచితం — మానపరిభాష — పదిభారాల పరిమితం.

ఆజానేయం — కులీనాశ్వం.

ఆఢకం. — మానపరిభాష. ఎనిమిది శరావాల పరిమితం.

ఆతపశుష్కం — ఎండలో ఎండినది.

ఆతురుడు — రోగి.

ఆత్మగుణాలు — పరమాత్మకు లింగాలు కావడంవల్ల ఇచ్ఛ, ద్వేషం, సుఖం, దుఃఖం, ప్రయత్నం, బుద్ధి, చేతనం, ధృతి, స్మృతి, అహంకారం — ఈ పదీ ఆత్మగుణాలు.

ఆత్మగుణాలు — శిశువులకు సంక్రమించే గుణాలలో కొన్ని ఆత్మీయాలు. అవి — ఇంద్రియాలు, జ్ఞానం, విజ్ఞానం, ఆయువు, సుఖదుఃఖాలు — ఇత్యాది.

ఆత్మగ్రాహి — కుక్షింభరుడు.

ఆత్మనీనుడు — కొడుకు.

ఆత్మవిజ్ఞానం — యోగాభ్యాసం మొదలైన సాధనాలతో పరమాత్మను తెలుసుకోడం.

ఆత్రేయం — శరీరంలో వుండే రసధాతువు.

ఆదానకాలం — అంటే ఉత్తరాయణం. ఈకాలంలో సూర్యుడు తన తీక్ష్ణతవల్ల ప్రాణులబలం ఆకర్షించు కుంటాడు. అంచేతనే దీనికి ఆదానకాలం అని పేరు.

ఆదిబలప్రవృత్తం — తల్లిదండ్రులవల్ల సంక్రమించే వ్యాధులు. కుష్ఠు, మూలశంకలు మొదలైనవి. వీటిలో కొన్ని తల్లివల్లా కొన్ని తండ్రి వల్లా వస్తాయి. వీటికి ఆధ్యాత్మిక వ్యాధులనిన్నీ పేరు.

ఆదిమ — భూమి.

ఆద్యధాతువు — శరీరంలో వుండే రసధాతువు.

ఆద్యమాషకం — మానపరిభాష. అయిదుగుంజల పరిమాణం.

ఆధి — మనోవ్యాధి.

ఆధిభోగం — ఆవులు, గుర్రాలు మొదలైన సంపత్తి అనుభవించడం.

ఆనందప్రభవం — రేతస్సు.

ఆనువాసనికం — అనువాసనవస్తి.

ఆనూప — జలభూయిష్ఠ ప్రదేశం.

ఆనూపజలం — ఆనూపదేశంలో వుండే నీరు.

ఆనూపవర్గం — ఆనూపదేశంలో వుండే ప్రాణివర్గం. అది అయిదురకాలు. కూలచరాలు, ప్లవాలు. కోశస్థాలు, పాదినులు, మత్స్యాలు — అని. గజగవయాది పశువులు కూలచరాలు. హంసలు, సారసపక్షులు మొదలైనవి ప్లవాలు. వీటికి సంఘాతచారులనిన్నీ పేరు. శంఖాలు, నత్తలు మొదలైనవి కోశస్థాలు. తాబేళ్ళు, కుంభీరాలు మొదలైనవి పాదినులు. నీళ్ళలో సంచరించేవి మత్స్యాలు.

ఆపన్నసత్వ — గర్భవతి.

ఆపాకం — కుమ్మరి కుండలు కాల్చే ఆవ.

ఆపానం — మద్యపానభూమి.

ఆప్తులు — రజోగుణమూ, తమోగుణమూ లేని సాత్వికులు. తపోధనులు. త్రికాలజ్ఞానసంపన్నులు. వీరినే శిష్టు లనీ, బుధు లనిన్నీ పిలుస్తారు. వీరిమాట శిరసావహించడం శ్రేయస్కరం.

ఆప్తోపదేశం — ఆప్తులు చెప్పేమాటే ఆప్తోపదేశం. దీనికే ఆగమం, శాబ్దం అనిన్నీ పేళ్ళు.

ఆప్యద్రవ్యాలు — ద్రవ, స్నిగ్ధ, శీత, మంద, మృదు, పిచ్ఛిల, సర, రసగుణాలు అధికంగా గలవి.

ఆమం — అపక్వమైన అన్నరసం. జఠరాగ్ని తీక్ష్ణంగా లేకపోతే అన్నం రసంగా మాత్రమే తయారయివుండిపోతుంది. రక్తం కాదు. ఆ రసమే ఆమం. అది అనేకవ్యాధులకు మూలం అవుతుంది. మలసంచయమే ఆమ మని కొందరి మతం. 'దీనికేం ఆంబం' అని క్షుద్రజనవ్యవహారం.

ఆమం — పచ్చిది. పండుకాదు. కాయ.

ఆమానుబంధం — ఆనుం ఎప్పుడూ నిండుగా వుండడం.

ఆమిషకరం — రక్తం.

ఆమోదం — దూరంగా వ్యాపించే పరిమళం.

ఆమ్లపంచకం — అయిదు రకాల పుల్లని పళ్లు. అవి — రేగుపండు, దానిమ్మపండు, చింతపండు, పుల్లబచ్చలిపండు, అమ్లవేతస ఫలమునూ్న.

మతాంతరం:—

నారింజ, నిమ్మ, అమ్లవేతసం, చింత, మాదీఫలం అని.

ఆమ్లవర్గం — అమ్లవర్గం (చూడు).

ఆయతనత్రయం — ఆయతనం అంటే రోగకారణం. అర్థానికీ కాలానికీ కర్మకూ అతియోగం, అయోగం, మిథ్యాయోగం—ఇవీ ఆకారణాలు.

ఆయుర్ద్రవ్యం — ఔషధం.

ఆయుర్యోగం — ఔషధం.

ఆయుర్వేదం — ఇది ఋగ్వేదానికి ఉపవేదం. అధర్వవేదానికి ఉపాంగం. ఎనిమిది స్థానాలు గలది. ధన్వంతరి మొదలైన అనేకులు దీనికి సంబంధించిన గ్రంథాలు రచించారు.

ఆయుర్వేది — వైద్యుడు. ఆయుర్వేదసిద్ధాంతం అనుసరించి చికిత్స చేసేవాడు.

ఆయువు — శరీరప్రాణసంయోగం. అంటే, పంచభూతాత్మక మైన శరీరం. చక్షురాది ఇంద్రియాలు, మనస్సు, జ్ఞానసంధానకర్త అయిన ఆత్మ — ఇవన్నీ కలిసి వుండే అవస్థావిశేషం.

ఆయుష్యం — ఆయుస్సు పెంచే ద్రవ్యం.

ఆరగ్వధపంచకం — రేల, కటుకరోహిణి, కరక్కాయ, పిప్పలిమోడి, తుంగముస్తలు — ఇవి.

ఆరగ్వధాదివర్గం — రేల, కొడిశపాలవిత్తులు, కలిగొట్టు, లతాకరంజం,

వేప, తిప్పతీగ, చాగనార, వాకుడు, పాఠ, నేలవేము, సహచరి, చేమపొట్ల, క్రానుగు, కలుక్రానుగు, సప్తపర్ణి, చిత్రమూలం, గొడ్డుఅగాకర, పచ్చిపోక — ఇవి.

ఆరణాలకం — కాంజికాలలో ఇదొకటి.

ఆరణ్యపశువు — అరణ్యాలలో వుండే పశువు.

ఆరణ్యోపలం — పిడకలు.

ఆరామం — ఊరివెలుపల సత్పురుషులు నాటిన తోట.

ఆరోగ్యం — ఏరోగమూ లేకపోవడం.

ఆరోగ్యపంచకం — కరక్కాయ, రేల, కటుకరోహిణి, తెగడ ఉసిరిక పప్పు — ఇవి.

ఆరోగ్యశాల — చికిత్సాశాల.

ఆరోగ్యాంబు — నాలుగు భాగాలలో ఒక్కభాగమే మిగిలేటట్టు కాచిన వేడినీరు.

ఆర్ఘ్యం — తేనెలో ఇదొకరకం. మాళవదేశంలో, జరత్కారుని ఆశ్రమంలో వుండే చెట్ల నిర్యాసం (జిగురు) ఇది. దీనిపేరే ఆర్ఘ్యం.

మతాంతరం:—

తీక్ష్ణాలైన తొండాలతో తుమ్మెద లంతేసి తేనెటీగలు కొన్ని వున్నాయి. వాటికి అర్ఘాలు అని పేరు. అవి కూర్చే తేనెకనక, దీనికి, ఆర్ఘ్యం అనిపేరు.

ఆర్ఘ్యశర్కర — ఇది ఆర్ఘ్యమధువుతో సిద్ధం అవుతుంది. గుణాలుదానివే.

ఆర్ద్రద్రవ్యాలు — ఔషధాలలో వేసుకునేటప్పుడు ఈకింద చెప్పిన మూలికలు పచ్చివే వేసుకోవాలి, కాని రెట్టింపు మాత్రం వేసుకోనక్కరలేదు. అవి — అడ్డసరం, కొడిశపట్ట, గుమ్మడికాయ, పిల్లితేగలు, తిప్పతీగ, గోరింట, ఆముదపుచెట్టు, వెల్లుల్లి, ఖర్జూరపు పండు, తామర తూడు, కామంచిగడ్డి, లఘుపంచమూలాలు, మహా

పంచమూలాలు, తృణ పంచమూలాలు, మాంసం, అల్లం, సుగంధి, కురువేరు, తుంగగడ్డలు, వట్టివేరు, తామరదుంప, పెన్నేరు, సదాప, ప్రసారిణి —

ఆలస్యం — అలసభావం. అంటే, శక్తివుండికూడా పని చెయ్యడానికి ఉత్సాహం లేకపోడం. సుఖస్పర్శ కావాలని వుంటుంది. దుఃఖస్పర్శ అంటే యిష్టంవుండదు. దీంతో కదల్లేకపోవడం తటస్థిస్తుంది. సోమరితనం వంటిది.

ఆలానం — ఏనుగులను కట్టే రాట.

ఆలోచకం — ఇదొక అగ్ని. ఇది కళ్ళలో వుంటుంది. వస్తువులను చూసేశక్తి కలిగిస్తుంది.

ఆశయాలు — స్త్రీ పురుషులకు శరీరంలో ఏడు ఆశయా లుంటాయి. అవి — వాతాశయం, పిత్తాశయం, కఫాశయం, రక్తాశయం, ఆమాశయం, పక్వాశయం, మూత్రాశయమున్నూ. స్త్రీలకు ప్రత్యేకంగా గర్భాశయం అని ఎనిమిదోది కూడా వుంటుంది.

ఆశ్చ్యోతనం — ఒకచేతితో కన్ను తెరిచి, రెండోచేతితో రెండంగుళాల యెత్తునుంచి కషాయం, తేనె, ఆసవం, తైలం, స్నేహద్రవ్యాలు — ఇలాంటి ఔషధాలు కంటిలో వెయ్యడం. దీనిపేరు ఆశ్చ్యోతనం.

ఆశ్వీనం — గుర్రంమీద ఒక్కదినం ప్రయాణం చేసేటంతటి దూరం.

ఆసవం — ప్రక్షేప్యచూర్ణం, బెల్లం, ఆరెపువ్వు, ద్రాక్షపండు, చక్కెర — ఇత్యాదులు పచ్చినీటిలోకలిపి కుండలో చీలఇచ్చి నెలదినాలు ఉంచి తయారు చేసేది.

లక్షణం యిలావున్నా, కషాయాలతో తయారు చేసే ఆసవాలున్నూ అనేకం వున్నాయి. ఇది సామాన్య ధర్మంమాత్రమే.

ఆసీన ప్రచలాయితం — ఇదొకరకమైన నిద్ర. అనగా కూచునేవుండి, నిద్రమత్తుతో వూగడం. సాధారణంగా, దివానిద్ర అలవాటున్న,

వారికి, పరస్థలాలలో అవకాశం లేనప్పుడు ఇది తప్పని సరి అవుతూ వుంటుంది. రెయిలుబళ్ళలో ప్రయాణం చేసేవారి కందరికీ ఇది తప్పనిదే.

ఆసురి — త్రివిధచికిత్సలలో ఇదొకటి. శస్త్రకర్మ ఆసురి.

ఆస్కందితం — గుర్రపునడకలు అయిదు రకాలు. వాటిలో ఇదొకటి.

ఆస్తికమతి — ఉత్తమవైద్యుడు.

ఆస్థాపనం — నిరూహవస్తి.

ఆస్థాపనోపగవర్గం — నిరూహవస్తికర్మ కుపయోగించే కషాయద్రవ్యాలు. అవి — తెగడ, మారేడు, పిప్పళ్లు, చెంగల్వకోష్ఠు, ఆవాలు, వస, కొడిశపాల విత్తులు, సదాప, యష్టిమధుకం, మంగకాయ.

ఆస్పందనం — మిక్కిలీ వొణకడం (అతికంపం).

ఆస్యలోమం — మీసాలు.

ఆస్యవైరస్యం — నోరు విరసంగా వుండడం.

ఆస్యాసవం — చొంగ.

ఆహారం — అంటే భోజనపదార్థం. ఇది ఘనపదార్థం, ద్రవపదార్థం అని రెండువిధాలు. స్వభావగురువు, మాత్రాగురువు, సంస్కార గురువు — అని మళ్ళీ మూడు విధాలు. సహజంగా వస్తుగుణం అనుసరించి గురుత్వం కలది స్వభావగురువు. మోతాదు ఎక్కువ అయితే మాత్రాగురువు. వంటచేసే విధానం అనుసరించి గురుత్వం పొందినది సంస్కారగురువు.

ఆక్షికశీధువు — అక్షం అంటే తానిచెట్టు. ఇదే కరకతాడి వుసిరికల లోని తాడి. ధీనిపట్ట, వరిబియ్యం, ఆరెవువ్వు — వీటితో తయారు చేసిన మద్యం ఆక్షికశీధువు.

ఆక్షీకీశీధువు — పై —

ఇ

ఇంద్రమహాకాముకం — కుక్క.

ఇంద్రాగ్నిధూమం — మంచు.

ఇంద్రియకర్మ — ఇంద్రియాలు చేసేపనులు. అవి — చెవులకు శబ్దగ్రహణం, చర్మానికి స్పర్శగ్రహణం, కళ్ళకు రూపదర్శనం, నాలుకకు రసగ్రహణం, ముక్కులకు గంధగ్రహణం, వాక్కుకి మాట్లాడడం, చేతులకు ఆదానం, పాయువుకు విసర్గం, పాదాలకు గమనం, ఉపస్థకు ఆనందమున్నూ.

ఇంద్రియగ్రామం — అంటే ఇంద్రియసమూహం.

ఇంద్రియజ్ఞానం — ఇంద్రియాల వల్ల కలిగే జ్ఞానం.

ఇంద్రియద్రవ్యాలు — ఆకాశం, వాయువు, తేజస్సు, జలం, భూమి— ఇవి అయిదూ ఇంద్రియద్రవ్యాలు.

ఇంద్రియపంచకం — చక్షుస్సు, శ్రోత్రం, ఘ్రాణం, రసనం, స్పర్శనం—

ఇంద్రియబుద్ధులు — చక్షుర్బుద్ధి, శ్రోత్రబుద్ధి, ఘ్రాణబుద్ధి, రసనబుద్ధి, స్పర్శనబుద్ధి, — ఇవి అయిదూ ఇంద్రియబుద్ధులు.

ఇంద్రియవైకల్యం — ఇంద్రియాలు వికృతి పొందడం.

ఇంద్రియసంతాపం — ఇంద్రియాలకు బాధ కలగడం.

ఇంద్రియస్వాపం — చేష్ట లుడగడం - నిద్ర.

ఇంద్రియాగోచరం — అతీంద్రియ విషయం. ఇంద్రియాలకు అందనిది.

ఇంద్రియాధిష్ఠానాలు — కళ్ళు, చెవులు, ముక్కులు, జిహ్వ, చర్మం - ఇవి అయిదూ ఇంద్రియాధిష్ఠానాలు.

ఇంద్రియార్థాలు — శబ్దం, స్పర్శం, రూపం, రసం, గంధం - ఇవి ఇంద్రియార్థాలు.

ఇంద్రియాలు — మనిషికి కర్మజ్ఞానసాధనాలు. ఇవి పదకొండు. కర్మేంద్రి

యాలు, జ్ఞానేంద్రియాలు, అంతరింద్రియం అని యివి మూడు విధాలు. చెవులు, చర్మం, కళ్లు, నాలుక, ముక్కు - ఇవి జ్ఞానేంద్రియాలు. వీటికే బుద్ధీంద్రియాలు అనిన్నీ పేరు. ఇవి సమస్త విషయాలూ తెలుసుకోడాని కుపయోగిస్తాయి. వాక్కు, పాణి, పాయు, పాదం, ఉపస్థ - ఇవి కర్మేంద్రియాలు. ఇవి పనిచెయ్యడానికి సాధనాలు. మనస్సు ఉభయాత్మకం. ఇదే అంతరింద్రియం.

ఇంద్రోక్తరసాయనం — ఇంద్రుడు చెప్పిన మహారసాయనవర్గం—

ఇంద్రియోత్పత్తి — తైజసాహంకారసాయంతో, వైకారికారికాహంకారంవల్ల, తల్లక్షణాలు గల శ్రోత్రం (చెవులు), త్వక్కు (చర్మం), చక్షుస్సు (కళ్ళు), జిహ్వ (నాలుక), ఘ్రాణం (ముక్కు), వాక్కు (నోరు), హస్తం (చెయ్యి), ఉపస్థ, పాయువు (గుదస్థానం), పాదం (కాలు), మనస్సు - ఈపదకొండు ఇంద్రియాలున్నూ పుట్టాయి.

ఇచ్ఛాపథ్యం — చాలా జబ్బులు మందు పుచ్చుకోకుండా ఆహారవిహారాలవల్లనే పోగొట్టుకోవచ్చు. ప్రతీవ్యాధికీ ఆహారవిహారాల విషయమై విధినిషేధాలున్నాయి. ఈ వివరాల లన్నీ శాస్త్రం వల్ల తెలుసుకోవచ్చు. సమర్థులైన వైద్యులు ప్రతీరోగికీ హితాహార విహారాలు నిక్కచ్చిగా చెబుతూనే వుంటారు. అయినా, రోగులున్నూ కొన్ని స్వయంగా తెలుసుకోవచ్చు. దీనికి సూత్రం— ఏ వస్తువులు తింటే వ్యాధి తగ్గుతుందో - లేక - హెచ్చుతుందో పరిశీలించడం. ఇలాగే, ఏపని చేస్తే వ్యాధి తగ్గుతుందో - లేక - హెచ్చుతుందో గుర్తించడం. ఇలా గుర్తించినందుకు ఫలితం, బాధించే పనులూ, బాధించే వస్తువులూ మానుకోడం. హితకరా లేవో గుర్తించి అవి స్వీకరించడమే ఇచ్ఛాపథ్యం—

ఇష్టకాలయం — అంటే, ఇటుకలతో కట్టిన గృహం. ఇది శీతకాలంలో వెచ్చగానూ, వేసవిలో చల్లగానూ వుంటుంది.

ఇక్షునేత్రం — చెరుకుగడకు కణుపు కణుపునా చిన్న బొటిమ వంటిది వుంటుంది. అదే మొలకవచ్చే స్థానం. దానికే ఇక్షునేత్రం అని పేరు.
ఇక్షుభక్షిక — ఇక్షురసం తీసేయంత్రం. చెరుకుగానుగు.

ఈ

ఈతిబాధలు — ఇవి ఆరు. అతివృష్టి, అనావృష్టి, మిడతలు, ఎలుకలు, చిలకలు, అత్యాసన్నులైన రాజులున్నూ.
ఈక్షణికుడు — చేతిలోవున్న రేఖలుచూసి శుభాశుభఫలాలు చెప్పే వాడు. సాముద్రిక శాస్త్రజ్ఞుడన్నమాట.

ఉ

ఉచ్చాటనం — అభిచారకర్మలు ఆరు. అందులో ఇదొకటి.
ఉచ్ఛాదనం — సుగంధ ద్రవ్యాలతో శరీరానికి సలుగుపెట్టుకోడం.
ఉచ్ఛీర్షకం — తలగడ. దిండు.
ఉత్కర్షణం — కిందిదాన్ని పైకి తియ్యడం.
ఉత్కాక — ఏటాఈనే ఆవు.
ఉత్కారిక — జొన్నపిండి, బియ్యపుపిండి, మినపపిండి, గోధుమపిండి— మొదలైనవాటితో చేసే రొట్టె.
ఉత్కారిక — ఇది స్వేదకర్మకు ఉపయోగించే పదార్థం. యవలు, మినుములు, ఆముదపుగింజలు, అవిసెగింజలు, కుసుమగింజలు — ఇవి సగం ఉడికించి చేసినది.
ఉత్క్లేదం — వమనం.
ఉత్క్లేశం — వమనం వచ్చేటట్టుండడం. కడుపులో తిప్పుతుంది. నోట నీళ్లూరతాయి. అసహ్యంగా వుంటుంది. మాటిమాటికి ఉమ్మివెయ్య వలసి వస్తుంది. హృదయంలో బాధగావుంటుంది. వాంతిమాత్రం కాదు. ఇది ఉత్క్లేశం. ఓకిరింత అని దీనికే పేరు.

ఉత్క్లేశనవస్తి — వస్తికర్మలలో ఇదొకటి. ఆముదపుగింజలు, ఇప్పపట్ట, పిప్పళ్లు, సైంధవలవణం, వస, వెర్రిపుచ్చకాయ, — ఇవన్నీ కలిపి నూరి ఆకల్కంతో వస్తిప్రయోగం చేసేది.

ఉత్తప్తం — ఎండినమాంసం.

ఉత్తమం — గుర్రాలలో ఇదొకమంచిరకం. దీనివేగం మిక్కిలి ఎక్కువ. యుద్ధాలలో దీనిప్రయోజనం హెచ్చుగా వుంటుంది. శరీరంఅంతా తూట్లు పడిపోయినా ఇది తన రౌతుకి అపాయం రాకుండా చూసుకుంటూ వుంటుంది.

ఉత్తమాంగం — అంటే శిరస్సు. ప్రాణమూ, చక్షురాది ఇంద్రియాలూ ఉండడంవల్ల అంగాలన్నిటిలోనూ ఇది మిక్కిలీ ఉత్తమం. కరచరణాది అంగాల కన్నిటికీ పైనివుండడంవల్ల కూడా దీనికీ పేరు వచ్చింది.

ఉత్తమవైద్యుడు—వేదవేదాంగాలు చదివి క్షుణ్ణంగా తెలుసుకున్నవాడు.

ఉత్తరవస్తి — త్రివిధవస్తికర్మలలో ఇదొకటి. నిరూహావస్తికర్మ చేసిన తరవాత యోనిద్వారానా, మూత్రద్వారానా చేసేది.

ఉత్తమవారి — తండులోదకం. అంటే బియ్యపుకడుగు.

ఉత్తరంగం — ద్వారానికి పైభాగాన వుండే అడ్డకమ్మి.

ఉత్తానశాయి — పాలు తాగే శిశువు.

ఉత్తానుడు — వెలికిల పరుండి వుండినవాడు.

ఉత్తాపనం — వెచ్చపెట్టడం.

ఉత్తారం — వమనం.

ఉత్తేజితం — అశ్వగతులు అయిదింటిలో ఇదొకటి. కోపంగా వుండినట్టు నాలుగుకాళ్ళూ ఎగరవేసుకుంటూ పరుగెత్తడం.

ఉత్పలగంధికం — మిక్కిలీ సువాసనగల చందనం.

ఉత్పలదళం — శస్త్రాలలో ఇదొకటి.

ఉత్పలపత్రకం — ఇదిన్నీ ఒక అస్త్రం.

ఉత్పలాదివర్గం — ఇదొకకషాయ ద్రవ్యవర్గం-నల్లకలవ, ఎర్రకలవ, కొద్దిగా ఎర్రగావుండే కలవ, తెల్లకలవ, తెల్లతామరపువ్వు, యష్టిమధుకం— వీటి కషాయం. ఇది తాపం, దప్పిక, హృద్రోగం పోగొడుతుంది.

ఉత్ప్లవనం — ఎగిరిదాటడం.

ఉత్సంగం — ఒడి.

ఉత్సర్జనం — విడిచిపెట్టడం.

ఉత్సర్య — ఈనమోపైన ఆవు.

ఉత్సాదనం — నలుగుపెట్టుగోడం.

ఉత్సింహానం — ముక్కుతో గాలివిల్చడం.

ఉదకప్రక్షేపణం — నీళ్ళు చల్లబరిచే ఉపాయం. ఉదకం నిండివున్న పాత్రమీద నీళ్ళు చల్లుతూవుంటే పాత్రలోని నీళ్లు చల్లబడతాయి.

ఉదన్య — దప్పిక.

ఉదపానం — కూపం.

ఉదమానం — నీటికొలత కుపయోగించే ఆఢకం.

ఉదరపిశాచం — సర్వభక్షకుడు.

ఉదరావర్తం — నాభి.

ఉదరిణి — గర్భవతి.

ఉదర్ద్రప్రశమనవర్గం — ముయ్యాకుపొన్న, కోలపొన్న, ములక, వాకుడు, ఆముదపువేరు, కాకోళ్లి, చందనం, వట్టివేరు, ఏలకులు, యష్టి మధుకం —

ఉదశ్విత్తు — సగం నీరు కలిసిన చల్ల.

ఉదాసీనపరిషత్తు — మూడు విధాల పరిషత్తులలో ఇదొకటి. ఏది యెలా జరిగినా సరే అనీ, ఎవరెలా అయినా సరే అనీ వూరగ వేసుకు పోయేవారి సభ.

ఉదూఖలం — రోలు.
ఉద్గమనీయం — ఉతికిన వస్త్రం.
ఉదారం — త్రేనుపు.
ఉద్గరణం — వమనం.
ఉద్ఘాటనం — నూతిలో నుంచి నీరు తోడడానికి తాడుకట్టిన పాత్ర.
ఉద్వర్తనం — నలుగుపెట్టుకోడం. శరీరం మర్దించుకోడం.
ఉద్ధ్మానం — పొయ్యి.
ఉన్మాథం — మృగాలను పట్టి చంపడానికి ఉపయోగించే ఉచ్చులలో ఒకరకం.
ఉన్మానం — మానపరిభాష. ఒక తులం. ఒక ద్రోణమున్నూ.
ఉపక్రమం — చికిత్స.
ఉపఘాత — రోగం.
ఉపచర్య — చికిత్స. సేవ.
ఉపచితం — వృద్ధిపొందినది.
ఉపతప్త — రోగం.
ఉపతాపం — రోగం.
ఉపదగ్ధం — కొద్దిగా కాలినది.
ఉపధాతువు — మాంసానికి చమురు (వస), మేదస్సుకు చెమట (స్వేదం), అస్థులకు దంతాలు (పళ్లు), మజ్జకు వెంట్రుకలు, శుక్రానికి ఓజస్సు, స్త్రీలకు ప్రత్యేకంగా రసధాతువునకు స్తన్యం, రక్తధాతువునకు ఋతురక్తం ఉపధాతువులు.
ఉపనాహస్వేదం — స్వేదకర్మలలో ఇదొకటి. వస, సురాబీజం, సదాప, దేవదారు - ఇవిగాని — నువ్వులు, అవిసెగింజలు, మినుములు — ఇవిగాని - చెంగల్వకోష్ఠు, అగురుచెక్క, గ్రంథితగరం - ఇత్యాది గంధద్రవ్యాలు గాని - దుంపరాస్న, ఆముదపుగింజలు,

జటామాంసి, మాంసం - ఇగిగాని, లవణం యెక్కువగా చేర్చి చమురు, చుక్రం (పులికడుగు), మజ్జిగ, పాలు - వీటిలో కలిపి దాంతో చెమట పుట్టించడం. దీనికి ఉపనాహస్వేదం అనిపేరు.

ఉపభోగం — మోతాదు మించేటట్టు భోజనం చెయ్యడం.

ఉపమాత — దాది.

ఉపయంత్రం — శల్యాలు తీసే యంత్రాలు పదిహేనువిధాలు. వాటిలో ఇదొకటి.

ఉపయామం — వివాహం.

ఉపలోహం — కంచు, ఇత్తడి మొదలైనవి.

ఉపవస్తం — ఉపవాసం.

ఉపవాసం — లంఘనం.

ఉపవాహ్యం — రాజు ఎక్కే ఏనుగు.

ఉపవిషపంచకం — చెముడుపాలు, జిల్లేడు, కరవీరం (గన్నేరు), పొత్తిదుంప, ఉమ్మెత్త.

ఉపవిషాలు — జిల్లేడుపాలు, జెముడుపాలు, పొత్తిదుంప, గన్నేరు, గురిగింజ, నల్లమందు, ఉమ్మెత్త — ఈ యేడున్నూ ఉపవిషాలు.

ఉపవ్యాఘ్రం — చిరుతపులి.

ఉపశమం — శాంతి.

ఉపశయం — వ్యాధిజ్ఞానహేతువు.

ఉపసరం — మొదటిమాటు గర్భంధరించడం.

ఉపసర్పి — ఒకసంవత్సరంలో ఈనే ఆవు.

ఉపస్తంభం — ప్రధానమైన ఆధారానికి ఉపబలంగావుండేది ఉపస్తంభం. ఈ శాస్త్రంలో ఆయువే ప్రధానాధారం. దానికి ఉపబలాలు — అంటే ఉపస్తంభాలు ఆహారం, నిద్ర, బ్రహ్మచర్యం అని మూడు.

ఉపస్థాత — పరిచారకుడు. రోగికి పరిచర్యచేసే యీ మనిషికి నాలుగు

లక్షణా లుండాలి. అవి ౧ అనురక్తి, ౨ శుచి, ౩ దక్షత, ౪ బుద్ధిమత్వం. ఈ ఉపస్థాత పాదచతుష్టయంలో ఒకపాదం.

ఉపానద్ధారణం — కాలికి చెప్పులు తొడుగుకోడం.

ఉపానం — లంఘనం.

ఉపాసనం — శుశ్రూష. రోగికి పరిచర్య చెయ్యడం.

ఉపోషం — లంఘనం.

ఉపోషణం — లంఘనం.

ఉప్యం — వపనకర్మ చేసే స్థలం.

ఉల్ముకం — మండుతున్న బొగ్గు.

ఉల్లేఖనం — వమనం.

ఉష్ణవారణం — గొడుగు.

ఉష్ణీషం — తలపాగా.

ఉష్ణోదకం — ఎనిమిదో వంతూ, నాలుగోవంతూ, సగమూ మిగిలేటట్టు కాచిన వేడినీరు. సందర్భం అనుసరించి ఈఅంతరువుల ఉపయోగం.

మతాంతరం:—

ఇది పాదహీనం, అర్థహీనం, త్రిభాగహీనం — అని.

వీటిలో పాదహీనం వాతం హరిస్తుంది. అర్థహీనం పిత్తం హరిస్తుంది. త్రిభాగహీనం కఫం తగ్గిస్తుంది.

ఊ

ఊర్జస్వలం — ఉత్సాహకరం.

ఊర్ధ్వజత్రువు — మెడ యెముక పైభాగం.

ఊర్ధ్వనళికాయంత్రం — ఇదే టంకయంత్రం. ఒక కుండలో యుక్త ప్రమాణంగా ప్రక్షేప్యమూ జలమూ పోసి, దానిమీద మరోకుండ బోర్లించి, చీలమన్ను పూసేది. కిందకుండ కంఠానికి కిందుగా ఒక

రంధ్రంచేసి ఆరంధ్రంలో ఒకసన్నని వెదురుగొట్టం ఉంచి, ఆగొట్టం రెండోచివర ఒక సీసాలో పెట్టేది. సీసా ఒకనీళ్ళతొట్టిలో వుంచాలి. అప్పుడు కిందికుండ కింద మంటపెడితే జలం, ప్రక్షేప్యంతో మరిగి ఆవిరి అయి గొట్టంలోనుంచి సీసాలో ప్రవేశించి మళ్ళీ ద్రవం అయి వుంటుంది.

ఊర్ధ్వపాతనం — పాదరససంస్కారాలలో ఇదొకటి.

ఊర్వర — సకలసస్యాలూ పండే భూమి. ఊషరక్షేత్రానికి ప్రతికూల లక్షణాలు కలది.

ఊర్మణం — మానపరిభాష. ఒకద్రోణం.

ఊషకాదిగణం — వృష్యకం, తుత్థకం, ఇంగువ, కాశీసద్వయం సైంధవలవణం, శిలాజిత్తు — ఇవి.

ఊషాపానం — ఎనిమిది ప్రసృతులు — అంటే పదహారు పలాల నీరు సూర్యోదయం కాకముందే పుచ్చుకోడం. దీనివల్ల వాతపిత్తకఫాల ప్రకోపం తగ్గిపోతుంది. శతాయువున్నూ సిద్ధిస్తుంది.

ఊష్మస్వేదం — స్వేదకర్మలలో ఇదొకటి. ఉత్కారిక, మట్టిబెడ్డలు, చిల్లపెంకులు, రాళ్లు, ధూళి, ఆకులు, ధాన్యం, కరీషం (పిడకలు), ఇసుక, ఊక — ఇవి వీలయినన్ని విధాల వెచ్చజేసి రోగి శరీరంమీద పెడుతూ చెమట పుట్టించడం. ఇది ఊష్మస్వేదం.

ఊహిని — చీపురుకట్ట.

ఋ

ఋతుకాలవర్జనీయాలు — అంటే ఋతుమతి అయి వుండిన మూడు దినాలూ స్త్రీలు చెయ్యగూడని పనులు.

ఆమె బ్రహ్మచర్యం అవలంబించి వుండాలి. అంటే అష్టాంగ మైధునరహితురాలై వుండాలి. కళ్ళకు కాటుక పెట్టుకోగూడదు,

పగలు నిద్రపోరాదు. రోదించగూడదు. స్నానమూ, అనులేపమూ, అభ్యంగమూ చెయ్యగూడదు. గోళ్లు తీసుకోరాదు. పరిగెత్త గూడదు. దుమకడం పనికిరాదు. నవ్వడం, మిక్కిలీ చదవడం, గొప్పధ్వనులు వినడం, తలదువ్వుకోడం పనికిరాదు. గాలిలో తిరగరాదు. శ్రమకర మైన పని చెయ్యగూడదు. ఏమంటే? ఆ మూడు దినాలలోనూ, స్త్రీ, పగలు నిద్రపోతే ఎప్పుడూ నిద్ర పోయే స్వభావమూ, కాటుక పెట్టుకుంటే గుడ్డితనమూ, రోదనం చేస్తే వికార మైన చూపూ, స్నానానులేపనాలు చేసుకుంటే ఎప్పుడూ దుఃఖించే స్వభావమూ, అభ్యంగం చేసుకుంటే కుష్టు రోగమూ, గోళ్లు తీసుకుంటే పిప్పిగోళ్ళూ, పరిగెత్తినా, దుమికినా చంచలస్వభావమూ, నవ్వితే దంతాలు పెదవులు దవడలు నాలుక — ఇవి నల్లగా వుండడమూ, అతిసంభాషణ చేస్తే ప్రలాపమూ, గొప్ప శబ్దం వింటే చెవుడూ, తల దువ్వుకుంటే బట్టతలా, గాలిలో తిరిగినా శ్రమకర మైన పనిచేసినా ఉన్మాదమూ — ఇలాంటి దుర్లక్షణాలతో బిడ్డలు పుడతారు. కనక, ఋతుమతి చాలా జాగ్రత్తగా వుండాలి.

ఋతుసంధి — అంటే రెండు ఋతువుల సంధికాలం. ఇది — వెళ్ళి పోయే ఋతువు చివరి యేడు దినాలూ, వచ్చే ఋతువు మొదటి యేడు దినాలూ — వెరశి పధ్నాలుగు దినాలు. ఈసంధికాలంలో పూర్వర్తు ధర్మాలు ఆచరించగూడదు. వచ్చే ఋతువు ధర్మాలే ఆచరించాలి.

ఋతుస్నాన ప్రథమదృష్టి — ఋతుస్నానం చేసిన వెంటనే, స్త్రీ, చక్కగా అలంకరించుకుని ముందుగా భర్తను తప్ప మరే పురుషునీ చూడగూడదు. ఏమంటే? ఆస్థితిలో మొదట ఏ పురుషుని చూస్తే ఆ పురుషుని వంటి కుమారుడు కలుగుతాడు.

ఋతుస్నాన — ఋతుకాలం మూడు దినాలూ గడిపి నాలుగోనాడు

స్నానం చేసిన స్త్రీ. అయితే, స్నానం చెయ్యగానే ఆస్త్రీ ముందు భర్తనే చూడాలి.

ఋతువు — ఋతువులు ఆరు. సూర్యుడు ఒక్కొక్క రాశిలో ప్రవేశించినప్పుడు ఇక్కడ మనుష్యులకు వాతపిత్తకఫాలు చయ ప్రకోప సామ్యావస్థలు పొందుతూ వుంటాయి. అలాంటి రెండేసి రాసుల కాలప్రమాణం ఒక ఋతువు. వాటిపేరు శిశిరం, వసంతం, గ్రీష్మం, వర్షం, శరత్తు, హేమంతం అని.

మాఘఫాల్గునాలు శిశిరం. చైత్రవైశాఖాలు వసంతం. జ్యేష్ఠాషాఢాలు గ్రీష్మం. శ్రావణభాద్రపదాలు వర్షం. ఆశ్వయుజకార్తికాలు శరత్తు. మార్గశిరపౌషాలు హేమంతం.

ఏ

ఏకభక్తవ్రతం — అంటే దినాని కొక్కమాటే భోజనం చెయ్యా లన్న నియమం. ఈనియమం అనుసరించేవారు రాత్రి భుజించకూడదు. పగటిపూట రెండు జాములు దాటాక ఒక్కమాటే భుజించాలి.

ఏకశఫం — ఒక్క డెక్కమాత్రమే కలిగివున్న పశుజాతి. ముఖ్యంగా గుర్రం, గాడిద, కంచరగాడిద, శరభం, చమరమృగం - వీటికి ఒక్కొక్క డెక్కేవుంటుంది.

ఏకహస్తి — అశ్వగతులలో ఇదొకటి.

ఏకాదశేంద్రియం — అంటే పదకొండు ఇంద్రియాలు. ఇవి - శ్రోత్రం, త్వక్కు, చక్షువు, రసన, ఘ్రాణం, వాక్కు, పాణి, పాయువు, ఉపస్థ, పాదం, మనస్సు - వీటిలో మొదటి అయిదూ జ్ఞానేంద్రియాలు. తరవాతి అయిదూ కర్మేంద్రియాలు. మనస్సు ఉభయాత్మకం.

ఏరండాదివర్గం — ఇది వాతపిత్త వికారాలు హరిస్తుంది. ఈగణంలో

ద్రవ్యాలు - [illegible] పసుపుచెట్టువేరు, సుగంధి, ద్రాక్షపండు, దిరిసెనపట్ట, ప్రసారిణి, [illegible], [illegible] సేలగుమ్మడు, మొగలిచన్న - ఇవి.

ఏలాదిగణం -- ఏలకులు మొదలైన ద్రవ్యాలు. ఇవి - చిన్నయేలకులు, పెద్దయేలకులు, [illegible], చెంగల్వకోష్టు, శ్రేంకణాలు, జటామాంసి, కుసుమ[illegible], ధ్యామకం (దీనికి అభావప్రతినిధి వట్టివేరు), స్పృక్క-మొగ్గలు, కర్పూరాలు, దాల్చిని, ఆకుపత్రికం, గ్రంధితగరం, మాచిపత్రి, జాజికాయ, నఖంచిప్పలు, దేవదారు, అగురుచెక్క, సరళనిర్యాసం, కుంకుమపువ్వు, దమనం, గుగ్గిలం, పున్నాగం, నాగకేసరాలు.

ఏలాద్వయం — చిన్నయేలకులు, పెద్దఏలకులున్ను.

ఏషణ — అంటే సాధించడానికి తగిన ఉపాయం. ఇది ప్రాణైషణ, ధనైషణ, పరలోకైషణ అని మూడు విధాలు. మనిషి ఇహపర సుఖం ఆర్జించుకోవాలంటే ఏషణాలు మూడూ సంపాదించుకోవాలి. ఇవి సంపాదించుకోలేనివాడు పురుషాధముడు. ఈషణాలు వేరు.

ఓ

ఓజస్సు — అంటే ఓజోధాతువు. ఇది శుక్రాదిధాతువు లన్నిటికంటే విశిష్టమూ, గొప్పదిన్ని. ఇది హృదయంలో వుంటుంది. ఇది ఎనిమిది బిందువుల పరిమాణం. కొంచెం పసుపూ కొంచెం ఎరుపూ కలిసిన తెలుపురంగుగా వుంటుంది. ఇదినశిస్తే మనిషి తక్షణం చనిపోతాడు.

తుమ్మెదలు పువ్వుల్లోనుంచీ, ఫలాలలోనుంచీ తేనె సంగ్రహించి ఒకచోట చేర్చేటట్టు మనిషి శరీరంలోవుండే రసాది ధాతువుల నుంచి, గుణాలు, వాటిసారం గ్రహించి హృదయంలో చేరుస్తూవుంటాయి. ఆసారమే ఓజస్సు.

ఈ ఓజస్సు ప్రధానం అప్రధానం అని రెండు విధాలు. హృద

యాశ్రితమైన అష్టబింద్వాత్మక ఓజస్సు ప్రధానం. అప్రధానమైనది అంజలిపరిమితమై వుంటుంది. ఇది క్షీణిస్తే మనిషికి బలహీనం కలుగుతుంది. భయం పుడుతుంది. మనస్సు కలతపడుతుంది. శరీరం కాంతిహీనం అవుతుంది. ఆయాసంగా వుంటుంది.

ఓజస్కరం — ఓజోధాతువును పుట్టించేది.

ఓషధి — ఒక్కమాటు ఫలించి నశించిపోయే అరటిచెట్టు, ధనియాల చెట్టు మొదలైనవి ఓషధులు. ఇవి స్థావరాలనీ, జంగమాలనీ రెండు రకాలు. వాటిలో స్థావరాలు, వనస్పతి వృక్షం వీరుత్తు ఓషధి అని మళ్ళీ నాలుగువిధాలు. పూత లేకుండా కాసేది వనస్పతి. పూసి కాసేది వృక్షం. అల్లుకునే తీగ వీరుత్తు. ఒక్కపంటపండి నశించేది ఓషధి. జంగమాలున్నూ - జరాయుజాలు, అండజాలు, స్వేదజాలు, ఉద్భిజ్జాలు అని నాలుగు విధాలు. పశువులు, మనుష్యులు, పులులు — ఇత్యాదులు జరాయుజాలు. పక్షులు, పాములు, సరీసృపాలు — ఇత్యాదులు అండజాలు. కృమికీటకాలు స్వేదజాలు. కప్పలు మొదలైనవి ఉద్భిజ్జాలు.

ఓషధిగణం — అంటే రసాయనానికి సంబంధించిన ఓషధుల గణం. వీటికి మహౌషధు లని పేరు. ఇవి - అజగరి, శ్వేతకాపోతి, కృష్ణకాపోతి, గోనసి, వారాహి, కన్య, ఛత్ర, అతిచ్ఛత్ర, కరేణు, అజ, చక్రక, ఆదిత్యపర్ణిని, బ్రహ్మసువర్చల, శ్రావణి, మహాశ్రావణి, గోలోమి, అజలోమి, మహావేగవతి, అని పద్ధెనిమిది. వీటి వివరాలు గ్రంథాంతరాలవల్ల తెలుసుకునేది. యథాశాస్త్రంగా ఇవి సేవిస్తే ఏవయసువాడైనా పురుషుడు మంచి యువకుడయిపోతాడు. సింహపరాక్రముడూ, చాలా చక్కనివాడూ సకల విద్యలూ నేర్చినవాడున్నూ అవుతాడు. ఆమనిషి రెండువేల సంవత్సరాలు బతుకుతాడు. మహావైభవా లనుభవిస్తాడు.

ఖేచరుడున్నూ అవుతాడు.

ఓష్ఠరంజని - తాంబూలం.

ఔ

ఔఖ్యం — గిన్నెతో వండిన అన్నాదికం.

ఔదనికుడు — వంటలవాడు.

ఔదరికుడు — కుక్షింభరుడు.

ఔద్దాలికం — పుట్టతేనె. ఇది బంగారురంగుగా వుంటుంది.

ఔద్భిదం — భూమిలోనుంచి ధారగా వచ్చే జలం. ఇది చల్లగానూ మధురంగానూ వుంటుంది.

ఔద్భిదచతుష్కం — వనస్పతి, వానస్పత్యం, వీరుధం, లత అని ఔద్భిదాలు నాలుగు విధాలు.

ఔద్భిదాలు — అంటే భూమి బద్దలుచేసుకుంటూ పుట్టుకువచ్చేవి. ఇవి - వేళ్లు, పట్ట, చేవ, బంక, స్వరసం, కాడ, చిగురు, క్షారాలు, పాలు, పళ్లు, పువ్వులు, భస్మం, తైలం, ముళ్లు, ఆకులు, ఊడలు, దుంపలు, అంకురాలు - ఇత్యాదులు.

ఔధస్యం — పశువుల పాలు.

ఔపవస్త్రం — ఉపవాసం.

ఔషధం — రోగాలు హరించే ద్రవ్యం. దీనికి నాలుగు గుణాలుండాలి. ౧ బహుకల్పం, ౨ బహుగుణం, ౩ సంపన్నం, ౪ యోగ్యం — అని. బహుకల్పం అంటే, స్వరసం, చూర్ణం, లేహ్యం, తైలం, ఘృతం, రసౌషధం, ఆసవారిష్టాలు - ఇత్యాదిగా బహువిధాలైనది. బహుగుణం అంటే గురుమందాదియుక్తమై అనేక సుగుణాలు కలిగించగలది. సంపన్నం అంటే ప్రశస్తప్రదేశాల్లో పుట్టిన మూలికాదులతో తయారైనది. వింధ్యపర్వతం మీద పుట్టినవి మంచివి.

అవే గ్రహించేది. అడవుల్లోనూ, చిట్టడవుల్లోనూ పుట్టినవిన్నీ గ్రహించవచ్చు. పుట్టలమీదా, శ్మశానాల్లోనూ పుట్టినవి గ్రహించగూడదు. యోగ్యం అంటే వాడడానికి తగ్గ స్థితిలో వుండేది. ఇలాగ, చతుర్విధ శుభలక్షణయుక్తమైన ఔషధం - శోధనం శమనం అని రెండువిధాలు. వీటిలో వస్తివిరేచనకర్మల కుపయోగించేది శోధనం. ఇది కుపితాలైన దోషాలు పైకివెడలించి రోగాలు తగ్గిస్తుంది. తైలఘృత మధురూపమైనది శమనం. ఇది స్వస్థానంలోనే దోషాలు సామ్యపరుస్తుంది. వాతప్రకోపంలో వస్తికర్మ చెయ్యాలి. పిత్తప్రకోపంలో విరేచనసాధనంచెయ్యాలి. వస్తి అనే సాధనం ద్వారా గుదమార్గాన కషాయం, స్నేహం ఎక్కించడం వస్తికర్మ. నోటిద్వారా ఔషధం పుచ్చుకుంటే గుద ద్వారాన లోపలి దోషాలు బయటికి వెడలించడం విరేచనకర్మ. కఫప్రకోపంలో వమనం చేయించాలి. నోటిదార్వా ఔషధం పుచ్చుకుంటే వాంతిఅయి దోషాలు నోటినుంచే బయటికిపోతాయి. ఇది వమనకర్మ.

ఇక శమనపద్ధతి.

వాతానికి తైలం, పిత్తానికి ఘృతం, కఫానికి తేనె, వాడేది.

ఔషధకాలం — అంటే ఔషధం పుచ్చుకోవలసిన సమయం. నిర్భక్తం, ప్రాగ్భక్తం, అధోభక్తం, మధ్యేభక్తం, అంతరాభక్తం, సభక్తం, సాముద్గం, గ్రాసం, ముహుర్ముహుః, గ్రాసాంతరం, అని యిది పది విధాలు.

నిర్భక్తం, ఎలాంటి ఆహారమూ పుచ్చుకోనప్పుడు — అంటే లంఘనాల సమయాన పుచ్చుకునేది. ప్రాగ్భక్తం భుజించడానికి వెనకటి కాలం. అంటే మందు పుచ్చుకున్న కొంతసేపటికి భుజించడం. అధోభక్తం — భోజనం కాగానే పుచ్చుకునేది.

మధ్యేభక్తం — సగం భోజనం అయిన తరవాత పుచ్చుకుని, తరవాత తక్కిన సగం భోజనమూ చెయ్యడం. అంతరాభక్తం — రెండు భోజనాలకు మధ్య పుచ్చుకునేది. సభక్తం — భోజనం చేస్తూచేస్తూ పుచ్చుకునేది. సాముద్గం — భోజనానికి ముందూ వెనకా పుచ్చుకునేది. గ్రాసం — ముద్దతో కలిపి పుచ్చుకునేది. ముహుర్ముహువు — భోజనం చేసినా చెయ్యకపోయినా మాటిమాటికీ ఔషధం పుచ్చుకోడం. గ్రాసాంతరం — ముద్దకీ ముద్దకీ మధ్య పుచ్చుకునేది.

నిర్భక్తం చాలా పనిచేస్తుంది. ప్రాగ్భక్తం త్వరగా జీర్ణం అవుతుంది. బలమున్నూ చేస్తుంది. అధోభక్తం ఊర్ధ్వకాయాశ్రితాలైన రోగాలు పోగొడుతుంది. బలమున్నూ చేస్తుంది. మధ్యేభక్తం శరీరం మధ్యభాగాన వుండే రోగాలు పోగొడుతుంది. అంతరాభక్తం హృదయానికి బలం చేస్తుంది. మనోబలమున్నూ కలిగిస్తుంది. ఆకలి పుట్టిస్తుంది. సభక్తం దుర్బలులకూ, సబలులకూ, పిల్లలకూ, మంచిపని చేస్తుంది. సాముద్గం మలబంధం పోగొడుతుంది. అగ్నిదీప్తి కలిగిస్తుంది. ముహుర్ముహువు శ్వాసకాసలు, దప్పిక, ఛర్ది తగ్గిస్తుంది. గ్రాసాంతరం కుష్టు, ప్రమేహాలు పోగొడుతుంది.

మతాంతరం:—

కించిత్సూర్యోదయం, దివసభోజనం, సాయంత్రంభోజనం, ముహుర్ముహువు, రాత్రి — అని ఔషధం సేవించవలసిన సమయాలైదు.

కించిత్సూర్యోదయం అంటే ప్రాతఃకాలం. పిత్తమూ కఫమూ ప్రకోపించివున్నప్పుడూ, విరేచనాలకూ వాంతికీ సాధనం చేసుకోవాలన్నా, లేఖనౌషధాలు పుచ్చుకోవాలన్నా, ఔషధం పుచ్చుకోవలసిన సమయం.

దివసభోజనం, పగటిభోజనం, అనగా దినానికి మొదటి భోజనం

చేసే సమయం. అపానవాతం యెక్కువగా వుండినా, అరోచక వ్యాధిఉండినా, ఔషధం భోజనం ప్రారంభించగానే పుచ్చుకోవాలి. సమానవాతం ప్రకోపించివుండినా, అగ్నిమాంద్యం వుండినా, భోజనం సగం అయిన తరవాత ఔషధం పుచ్చుకోవాలి. వ్యాన వాతం ప్రకోపించివుంటే భోజనం కాగానే ఔషధం పుచ్చుకోవాలి. ఎక్కిళ్ళు, ఆక్షేపకవాతం, కంపవాతం — ఈవ్యాధులుంటే భోజనానికి ముందూ వెనకా కూడా ఔషధం పుచ్చుకోవాలి.

సాయంత్రం భోజనం, సాయంకాలం భోజనం చేసే సమయం. అంటే, రెండో భోజనకాలం. ఉదానవాతం ప్రకోపించివుండి, స్వరభంగం మొదలైన వ్యాధులు సంభవించివుండినప్పుడు ముద్ద ముద్దకూ మధ్య ఔషధం పుచ్చుకోవాలి. ప్రాణవాతం ప్రకోపించి వుంటే భోజనం కాగానే పుచ్చుకోవాలి.

ముహుర్ముహువు. అంటే మాటిమాటికీ ఔషధం పుచ్చుకోడం. దప్పిక, ఛర్ది, ఎక్కిళ్ళు, శ్వాస, విషవ్యాపత్తు — ఈబాధలుంటే మాటిమాటికీన్నీ, అన్నంతో కూడానూ ఔషధం పుచ్చుకోవాలి.

రాత్రి అంటె పరుండబోయే సమయం ఊర్ధ్వ జత్రువ్యాధులుండినా, లేఖనౌషధాలూ, బృంహణౌషధాలూ, శమనౌషధాలూ పుచ్చుకోవలసివుండినా ఈసమయంలో పుచ్చుకోవాలి.

ఔషధగంధి — వాసన చూస్తే జ్వరాదికం కలిగించే ఓషధి.

ఔషధవీర్యం — ఉష్ణవీర్యం (వేడిచేస్తుంది), శీతవీర్యం (చలవచేస్తుంది), అని ఇది రెండు విధాలు. మతాంతరం ప్రకారం, ఇది శీతం ఉష్ణం, రూక్షం, స్నిగ్ధం, మృదు, పిచ్ఛిలం, తీవ్రం, విశదం అని యెనిమిది విధాలు.

ఔషధవీర్య హీనకాలం — ఓషధులటి యథారూపంగా వుంటే ఒక్క సంవత్సరం దాటాక వీర్యహీనా లయిపోతాయి. చూర్ణం రెండు

మాసాల అనంతరమూ, వటికలు, గుటికలు, లేహ్యాలు సంవత్సరం తరవాతనూ, ఘృతమూ తైలమూ నాలుగుమాసాల అనంతరమూ లఘుపాకసిద్ధా లైనవి సంవత్సరం తరవాతనూ హీనవీర్యా లయి పోతాయి. ఆసవారిష్టాలు, భస్మాలు, రసౌషధాలు — ఇవి మాత్రం ఎన్నటికీ చెడిపోవు. అంటే ఎంతకాలం వుండినా వీటికి వీర్యహాని సంభవించదు. పైపెచ్చు, పాతగిల్లినకొద్దీ యివి ఎక్కువ పని చేస్తాయి. అందుకు తగ్గట్టు, తయారైన వెంటనే ఇది వాడడం అంత మంచిది కాదు. కొంచె మయినా మాగిన తరవాత వాడితే బాగా పనిచేస్తాయి.

ఔషధాలయం — అంటే చికిత్సాశాల. రోగులకు సకలసౌకర్యాలూ పుష్కలంగా వుండేటట్టు వైద్యుడు ప్రత్యేకగృహం ఏర్పాటు చేసుకోవాలి. ఇది చాలా ముఖ్యమైన విషయం. దీనిని నిర్మించడానికి వాస్తుశాస్త్రం క్షుణ్ణంగా తెలిసిన శిల్పిని ఏర్పాటుచేసుకోవాలి. ఈగృహం చాలా దృఢంగా వుండాలి. ఒక పక్క గాలి లేకుండేటట్టూ, మరొకపక్క గాలి ఎక్కువగా ఉండేటట్టూ ఉండాలి. ఇటూ అటూ తిరగడానికి బాగా విశాలంగా వుండాలి. గాలీ వెలుతురూ అడ్డగించే పెద్ద పెద్ద కట్టడాలు వగైరాలు ఆ ప్రాంతంలో ఎక్కడా వుండగూడదు. పొగ, ఎండ, నీరు, దుమ్ము — వీటివల్ల బాధ వుండగూడదు. అనిష్టం కలిగించే శబ్దస్పర్శరూపరసగంధాలున్నూ ఆప్రాంతంలో వుండరాదు, 'మంచినీరు, పానపాత్రలు, రోళ్లు, రోకళ్లు మొదలైన ఉపకరణాలన్నీ పుష్కలంగా వుండాలి. మలమూత్రవిసర్జనకూ స్నానానికీ ప్రత్యేకస్థలా లుండాలి. వంటశాలకూడా ప్రత్యేకంగా వుండాలి.

ఇలాంటి చోట వైద్యుడు రోగులకు చికిత్సచేయాలి.

ఔషధావస్థలు — ప్రతి ద్రవ్యానికీ మధురాది రసమూ, గురుత్వాది

గుణమూ, ఉష్ణాదివీర్యమూ, మధురాదివిపాకమూ, ప్రభావమూ ఈ అయిదు అవస్థలూ ఉన్నాయి.

ఔషధీపంచామృతం — తిప్పతీగ, పల్లేరు, నేలతాడి, బోడతరం, పిల్లితేగలు — ఇవి అయిదూ ఓషధీరూప పంచామృతం.

క

కంకాళం — అస్థిపంజరం.

కంటకత్రయం — వాకుడు, పెద్దములక, పల్లేరు.

మతాంతరం:—

పెద్దములక, చిన్నములక, దూలగొండి.

కంటకపంచమూలం — వాకచెట్టు, పల్లేరు, ఆదొండ, ములుగోరింట, పిల్లితేగలు, —

మతాంతరం:—

వాక, పల్లేరు, ములుగోరింట, పిల్లితేగలు, గెద్దగోరు.

కంటకారీత్రయం — పెద్దములక, దూలగొండి, తక్కోల,

మతాంతరం:—

పెద్దములక, చిన్నములక, దూలగొండి.

కంటకారీద్వయం — పెద్దములక, వాకుడు.

కంఠకూలిక — వీణ.

కంఠఘ్నం — కంఠానికి చెరుపుచేసేది.

కంఠతలాసిక — గుర్రాలనుకట్టే పగ్గం.

కంఠపాశకం — ఏనుగుమెడకి కట్టే పగ్గం.

కంఠ్యం — కంఠానికి మేలుచేసేది.

కంఠ్యవర్గం — స్వరం సరిచేసే కషాయద్రవ్యాలు. సుగంధి, చెరుకువేళ్లు, యష్టీమధుకం, పిప్పళ్ళు, ద్రాక్షపండు, నేలగుమ్ముడు, పెనువేప,

హంసపాది, పెద్దములక, పాకుడు — ఇవి.

కిండరాలు — చేతులూ కాళ్లూ ముడుచుకోడానికీ చాచుకోడానికీ వీలు కలిగించే లావుపాటి నరాలు.

కండూఘ్నవర్గం — దురదలు పోగొట్టే వస్తువులు. ఇవి — చందనం, వట్టివేరు, ఏల, కానుగు, వేప, కొడిశపాల, ఆవాలు, యష్టిమధుకం, మానుపసుపు, తుంగగడ్డలు.

కండోలం — వెదుళ్లతో నిర్మించిన గాదె.

కందపంచకం — తైలకంద, అహినేత్రకంద, సుకంద, క్రోడకంద, రుదంతీ కంద. ఇది తామ్రమారణాని కుపయోగిస్తుంది. సర్వరోగహారమున్ను.

కందవర్గం — నేలగుమ్ముడు, పిల్లితేగలు, తామరతూడు, నమ్మదుంప, పరికెగడ్డ, సారకంద, మధ్వాలుకం (శిరగడం), హస్త్యాలుకం, కాష్ఠాలుకం (కర్రపెండలం), శంఖాలుకం, రక్తాలుకం (ఎర్రముల్లంగి), కలువదుంప, నల్లకలువదుంప.

మతాంతరం:—

కంద, పెండలం, సారకంద, నీరుల్లి, ఎర్రముల్లంగి, తాంబూల పర్ణకంద (పెండలం), హస్తికంద.

కందవిషం — అంటే విషవ్యాప్తాలయిన దుంపలు కొన్ని వున్నాయి. అవి — కాలకూటం, వత్సనాభం, ఆవాలు, చిత్రమూలం, కర్దమం, వైరాటకం, తుంగముస్తలు, కర్కాటకశృంగి, పుండరీకం, ముల్లంగి, హాలాహలం, మహావిషం, కర్కటకం — ఈ పదమూడు రకాల కందలలో (దుంపలలో) ను విషం వుండు.

కాలకూటకంద విషంవల్ల స్పర్శజ్ఞానం పోతుంది. వణుకు పుడుతుంది. స్తంభమున్నూ సంభవిస్తుంది. వత్సనాభంవల్ల గ్రీవా స్తంభం, కళ్ళూ, మలమూత్రాలూ పచ్చబడడం సంభవిస్తుంది. ఆవదుంపవల్ల వాతవైగుణ్యం, ఆనాహం, గ్రంథులూ పుడతాయి.

చిత్రమూలంవల్ల గ్రీవాదార్బల్యం, వాక్సంగం తటస్థపడతాయి. కర్దమంవల్ల చొంగకారడం, కళ్ళుపచ్చబడడం, విచ్ఛేదం కలుగుతాయి. వైరాటకంవల్ల శరీరం అంతటా పోట్లు, శిరోరోగం పుడతాయి. తుంగముస్తలవల్ల శరీర స్తంభం వొణుకు కలుగుతాయి. కర్కాటకశృంగివల్ల శరీరం శుష్కిస్తుంది. తాపమూ, ఉదరవృద్ధీ కలుగుతాయి. పుండరీకంవల్ల కళ్ళు ఎర్రబడతాయి. కడుపు పెరిగిపోతుంది. ముల్లంగివల్ల వైవర్ణ్యం, ఛర్ది, ఎక్కిళ్ళు, ఉబ్బు, మడ్డితనం సంభవిస్తాయి. హాలాహలంవల్ల శ్వాస సరిగా ఆడకపోడం సంభవిస్తుంది. మహావిషంవల్ల హృదయగ్రంధి, శూల, త్రేనుపులు కలుగుతాయి. కర్కటకంవల్ల గంతులువెయ్యడం, నవ్వడం పళ్ళుకొరకడం కలుగుతాయి.

కందసారాలు — అంటే దుంపలే సారమైన ద్రవ్యాలు. ఈక్రింద చెప్పబోయేవి దుంపలే వాడుకునేది. మంజిష్ఠ, చెంగల్వకోష్టు, కచ్చూరాలు, నేలగుమ్ముడు, పసుపు, పొత్తిదుంప, భద్రముస్తలు, పిల్లితేగలు, సన్నరాస్న, అతివస, సుగంధి, అల్లం, నేలతాడి, వస, తుంగ, అడవికంద, తెగడ, చాగ, పుల్లబచ్చలి, పెన్నేరు, చామ, వేగిస —

కందుపక్వం — అంటే నీరు తగలకుండా చేసిన వంటకాలు. శూద్రులు నీళ్లు కలవకుండా చేసిన తైలపక్వాలు బ్రాహ్మలు తినవచ్చు నని ధర్మశాస్త్రప్రవచనం.

కంధరం — మీగడ పెరుగు చిలికి వెన్న తియ్యని మజ్జిగ.

కంబళవాహ్యం — ఎద్దుబండి.

కంబుగ్రీవం — శంఖాని కున్నట్టు మూడు రేఖలు గల కంఠం. ఇదే కంబుకంఠం.

కంసం — మానపరిభాష ఒక ఆఢకం. అంటే ఎనిమిది శరావాల పరిమితం.

కుంభపుటం — ఔషధాలు వండే పుటాలలో ఇదొకటి. కుండకు అడుగు భాగాన అంగుళ పరిమాణంగల రంధ్రాలు నలభై చెయ్యాలి. కుండలో సగంవరకూ బొగ్గులుపోసి, వాటిమీద ఔషధం వుండిన శరావసంపుటం వుంచి కుండమూసి చీలమన్ను ఇవ్వాలి. తరవాత పైనున్న మూకుడులో నిప్పులువేసి కుండ పొయ్యిమీద వుంచి మంటబెట్టాలి. ఇది మూడు దినాలవంట. తరవాత స్వాంగ శీతలంగా తీసుకుని మందు వాడుకునేది.

కకారపూర్వకద్రవ్యం — అంటే కకారం మొదటగల సంస్కృతశబ్దాలతో వ్యవహరించే ద్రవ్యాలు. అవి — కటకం, కాలశాకం, కూష్మాండం, కర్కటి, కర్కంధు, కర్కోటకం, కళింగం, కరమర్దం, కరీరం, కతకం, కశేరు, కాంజికం — ఇవి రక్తపిత్త వ్యాధిగలవారువర్జించాలి.

కచ్ఛపయంత్రం — వెడల్పయిన బానగ్రహించి, అడుగున బిడాలవణం వేసి, దానిమీద పాదరసం ఉంచి పైని మళ్లీ బిడాలవణం వెయ్యాలి. ఆభాగం మాత్రం మూకుడుతో మూసి ఆప్రాంతం చీలమన్ను పూసి బాననిండా పిడకలుచేర్చి నిప్పుపెట్టి పుటంవేసేది. ఇది రసం గంధకం జారణచెయ్యడానికి ఉపయోగించేది.

కజ్జలధ్వజం — దీపపు శమ్మా.

కటు — కారం. షడ్రసాలలో ఒకటి. ఇది తగలడంతోటే నాలుక మండుతుంది. ఉద్వేగం కలుగుతుంది. నసాళం ఎక్కుతుంది. ముక్కు స్రవిస్తుంది.

కటుకత్రయం — సొంటి, పిప్పలి, మిరియాలు.

కటుకవర్గం — కారపురుచిగల వస్తువుల సమూహం. అవి — మునగ, ఎర్రమునగ, ముల్లంగి, వెల్లుల్లి, అడవిగగ్గెర, సోపు, చెంగల్వకోష్టు, దేవదారు, పర్పాటకం, కారుగచ్చ, అజామోదం, గుగ్గులు, తుంగముస్తలు, పొత్తిదుంప, కసివింద, వరగోగు — ఇత్యాది.

కటుచాతుర్జాతం — దాల్చిని, ఏలకులు, ఆకుపత్రికం, మిరియాలు.
కటుచాతుర్భద్రకం — ఏలకులు, దాల్చిని, ఆకుపత్రికం, మిరియాలున్ను—

మతాంతరం:—

ఏలకులు, దాల్చిని, ఆకుపత్రికం. మిరియాలు.

కటుత్రయం — సొంటి, పిప్పలి, మిరియాలు.

కటుపంచకం — గుర్రాలకు నడకలునేర్పే స్థలాలు అయిదు. అవి — మండలాకారం, చతురస్రం, గోమూత్రం, అర్ధచంద్రం, నాగపాశం.

కటువిపాకం — వస్తువు జీర్ణమయ్యేటప్పుడు కటురసంగా పరిణమించడం.

కట్ఫలాదిపానం — కట్ఫలం, త్రిఫలాలు, దేవదారు, రక్తచందనం, చిట్టీత పండు, కటుకరోహిణి, పద్మకాష్ఠం, వట్టివేళ్ళు — ఇవి సమభాగాలుగా గ్రహించి చేసేకషాయం. ఇది జీర్ణజ్వరంలో మిక్కిలీహితకరం.

కణాదిగణం — పిప్పళ్లు, పిప్పలిమోడి, చవ్యం, చిత్రమూలం, సొంటి, మిరియాలు, ఏలకులు, అజమోదం, కొడిశపాలవిత్తులు, పాఠ, రేణుకలు, జీలకర్ర, గంటుభారంగి, పెనువేప, ఇంగువ, గజపిప్పళ్లు, ఆవాలు, వాయువిళంగాలు, అతివస, చాగ —

కత్తోయం — మద్యం.

కథాప్రసంగుడు — విషవైద్యుడు.

కదుష్ణం — గోరువెచ్చన.

కనిష్ఠ — చిటికెనవేలు. చిన్నది.

కనీయఃపంచమూలం — అంటే లఘుపంచమూలం. ముయ్యాకుపొన్న, కోలపొన్న, వాకుడు, పెద్దములక, పల్లేరు.

కపివిరోధి — మిరియాలు.

కపిశ —
కపిశి —
కపిశిక —
కాపిశాయనం —
} మద్యం.

కపోతపుటం — ఔషధ పుటాలలో ఇదొకటి. చిన్న గోతిలో ఎనిమిది పిడకలతో వేసేది.

కఫప్రకృతి — ఇది కలవారికి చిత్తం స్థిరంగా వుంటుంది. కేశాలు నల్లగా వుంటాయి.

కఫసంశమనవర్గం — కఫం తగ్గించేవి. రూక్షక్షారకషాయతిక్త కటు రసాలు, వ్యాయామం, నిష్ఠీవనం, ధూమపానం, శిరోవిరేచక వమన స్వేదాలు, ఉపవాసం, స్త్రీసేవ, నడక, జాగరణం, జలక్రీడ, మైథునం - ఇలాటి పనులవల్ల కఫం తగ్గిపోతుంది.

కరకాజలం — ఆకాశాన, వాయ్వగ్నిసంయోగంవల్ల నీరు రాయికట్టి, ముక్కలు ముక్కలుగా భూమిమీద పడుతుంది. ఆ ముక్కలే వడగళ్లు. వాటివల్ల పుట్టిన జలం ఇది. ఆకాశజలంలో ఇదొకరకం.

కరంజద్వయం — కానుగుచెట్లలో రెండు రకాలున్నాయి. ఒకటి చిరిబిల్వం. రెండోది కంటకీవిటపికరంజం. చిరిబిల్వానికే పూతికరంజం అని పేరు. కంటకీవిటపికరంజమే నక్తమూలం.

కరణత్రాణం — శిరస్సు.

కరమధ్యం — మానపరిభాష. ఒక కర్షం.

కర్ణపూరణం — చెవిలో నూనె పోసుకోవడం.

కర్ణవ్యధ — ఆభరణాలు ధరించడానికి చెవులు కుట్టడం. ఇది శిశువుకు ఆరోనెలలోనో, ఏడోనెలలోనో చెయ్యాలి.

కర్మ — ఒక కార్యం నెరవేర్చడానికి తగిన ఆంగికాదిచేష్టారూపమైన వ్యాపారం. పని.

కర్మవస్తి — అంటే, వరాసగా ముప్ఫయిమాట్లు చేసే వస్తికర్మ. మొదట ఒక స్నేహవస్తి. తరవాత ఒక అనువాసనవస్తి. దాని తరవాత నిరూహవస్తి. ఒకదాని తరవాత ఒకటి చొప్పున అనువాసనవస్తి నిరూహవస్తి ఇరవైనాలుగుమాట్లు. చివరికి అయిదు

స్నేహవస్తులు - ఇవన్నీ కలిసి కర్మవస్తి.

కర్మసహస్రకృత్తు — అనేక కార్యాలు చేసేది.

కర్మేంద్రియం — పనిచెయ్యడాని కనువైన ఇంద్రియం — ఇవి అయిదు. అవి — వాక్కు, పాణి, పాదం, పాయువు, ఉపస్థ.

కర్మేంద్రియ విషయాలు — కర్మేంద్రియాలు అయిదింటికీ — అనగా, వాక్కునకు సంభాషణ, హస్తానికి గ్రహణం, ఉపస్థకు ఆనందం, గుదానికి మలోత్సర్జనం, పాదానికి గమనం — ఇవి విషయాలు.

కర్షం — మానపరిభాష. రెండు తులాలు.

కర్షార్ధం — మానపరిభాష. ఒక తులం.

కర్షూస్వేదం — స్వేదకర్మలలో ఇదొకటి. మనిషి పొడుగున ఒకగుంట తవ్వాలి. దాని అడుగు వెడల్పుగానూ, పైభాగం సన్నంగానూ వుండాలి. దానినిండా మంచి కట్టెలువేసి నిప్పు పెట్టాలి. కొంత సేపటికి పొగ మంట తగ్గి బొగ్గులు కణకణలాడుతూ వుంటాయి. అప్పుడు ఆగోతిమీద సలకమంచంవేసి రోగిని, శరీరం అంతా వాతహరతైలంపట్టించి దానిమీద పడుకోబెట్టి కిందాపైనీ గుడ్డలు కప్పేది. బాగా చెమటపట్టి దోషాలు తగ్గిపోతాయి. ఇది కర్షూస్వేదం.

కలలు — రసాదిధాతువులకు మధ్యభాగాన ద్రవరూపంగా వుండి, శరీరోష్ణంవల్ల పక్వం అయి వుండేవి కలలు.

కలశ — మానపరిభాష. ఒకద్రోణం పరిమాణం.

కల్లత — చెముడు.

కల్పం — రోగవిముక్తి.

కల్యజగ్ధి — ప్రాతఃకాలభోజనం.

కవచీయంత్రం — ఔషధాలువండే గాజుకుప్పెలలో ఒకరకం.

కవలం — గండూషాలలో ఇదొక రకం. నోరు మెదపడానికి వీలుండేటట్టు నూరిన మూలికల ముద్ద (కల్కం) నోటనుంచుకుని పుక్కి-

కబళించడం కవలం.

కవలగ్రహం — మానపరిభాష. ఒక కర్షం.

కవోష్ణం — గోరువెచ్చన.

కషాయజలం — జువ్వి, రావి, మేడి, దిరిసెన, మర్రిపట్టలతో కాచిన కషాయజలం.

కషాయనిత్యుడు — నిత్యమూ కషాయం ఎక్కువగా సేవించేవాడు.

కషాయపంచకం — కషాయాలు — స్వరసం, కల్కం, శృతం, శీతం, ఫాంటం అని అయిదు విధాలు. ఈకషాయాలలో లవణరసం తప్ప తక్కిన అయిదు రసాలూ ఉత్పత్తి కారణాలయి వుంటాయి. వీటిలో పూర్వ పూర్వం మిక్కిలీ బలాధికం - అనగా, ఫాంటంకంటే శీతమూ, శీతంకంటే శృతమూ, శృతంకంటే కల్కమూ, కల్కంకంటే స్వరసమూ బలమైనవి.

మతాంతరం:—

ఈకషాయపంచకం విషయమై మరొక సిద్ధాంతంకూడా వుంది. దానినిబట్టి పంచకషాయాలూ స్వరసం, కల్కం,క్వాథం, హిమం, ఫాంటం - అని నిర్ధారించబడింది.

కషాయాలు అయిదు కాదు, ఏడు. ఇది చరకసిద్ధాంతం. సేక కషాయం, స్నేహకషాయం, పానకషాయం, వ్రణకషాయం, ఆశ్చ్యోతన కషాయం, గండూషకషాయం, నిరూహకషాయం-అని. వీటిలో, సేకకషాయం సగపాలు మిగిలేటట్టూ, స్నేహకషాయం నాలుగో భాగం మిగిలేటట్టూ, పానకషాయం ఏనిమిదో వంతు మిగిలేటట్టూ, వ్రణకషాయం పదహారో పాలు మిగిలేటట్టూ, ఆశ్చ్యోతనకషాయం అయిదో వంతు మిగిలేటట్టూ, గండూషకషాయం ఆరో భాగం మిగిలేటట్టూ, నిరూహకషాయం ముప్ఫయిరెండో పాలు మిగిలేటట్టూ కాచాలి.

అయితే, కషాయాలు ఏడు అన్న సిద్ధాంతంలోకూడా మతాంతరం వుంది. అవి - పాచనకషాయం, శోధనకషాయం, క్లేదన కషాయం, నావన కషాయం, దీపనకషాయం, తర్పణకషాయం, శోషణకషాయం - అని. వీటిలో పాచనకషాయం భుజించిన ఆహారద్రవ్యాలు పచనం అయేటట్టు చేస్తుంది. ఇది సగం మిగిలేటట్టు కాచాలి. శోధనకషాయం మలాదులను శోధిస్తుంది. ఇదిపన్నెండో వంతు మిగిలేటట్టు కాచాలి. క్లేదనకషాయం ద్రవం పుట్టిస్తుంది. ఇది నాలుగో పాలు మిగిలేటట్టు కాచాలి. నావనకషాయం నస్యాని కుపయోగిస్తుంది. ఇది ఎనిమిదో వంతు మిగిలేటట్టు కాచాలి. దీపనకషాయం అగ్నిదీప్తి కలిగిస్తుంది. ఆరోపాలు మిగిలేటట్టు కాచాలి. తర్పణకషాయం తృప్తి కలిగిస్తుంది. ఇది అయిదోభాగం మిగిలేటట్టు కాచాలి. శోషణకషాయం శోషింప చేస్తుంది. ఇది పదహారో వంతు మిగిలేటట్టు కాచాలి.

కషాయాలు ఏడున్నూ కాదు, పధ్నాలుగు. ఇది భోజుని మతం. అవి - పానకషాయం, గండూషకషాయం, పానీయకషాయం, సేక కషాయం, ఆశ్చ్యోతనకషాయం, వ్రణప్రక్షాళనకషాయం, ముఖ ప్రక్షాళనకషాయం, ఉష్ణోదకకషాయం, ఆస్థాపనకషాయం, వమన కషాయం, విరేచనకషాయం, స్నానకషాయం, యవాగూ కషాయం, స్నేహకషాయం - అని.

ఇవి తయారుచేసే పద్ధతి. పానకషాయానికి - ఔషధద్రవ్యం ఒకపలం. నీరు ఇరవైనాలుగు పలాలు. ఎనిమిదో వంతు మిగిలేటట్టు కాచాలి.

గండూషకషాయానికి — ఔషధద్రవ్యం ఒకవంతు. నీరు నాలుగురెట్లు. అయిదోవంతు మిగిలేటట్టు కాచాలి.

పానీయ కషాయానికి - ఔషధద్రవ్యం కర్షం. నీరు అర్ధప్రస్థం.

నాలుగోవంతు మిగిలేటట్టు కాచాలి.

సేకకషాయానికి, — ఔషధద్రవ్యం ఒకవంతు. నీరు నాలుగురెట్లు ఎనిమిదో వంతు మిగిలేటట్టు కాచాలి.

ఆశ్చ్యోతనకషాయానికి — ఔషధద్రవ్యానికి ఆరురెట్ల నీరుచేర్చి, ఆరోవంతు మిగిలేటట్టు కాచాలి.

వ్రణప్రక్షాళనకషాయానికి — ద్రవ్యానికి మూడురెట్ల నీళ్ళుపోసి, పన్నెండోవంతు మిగిలేటట్టు కాచాలి.

ముఖప్రక్షాళనకషాయానికి — ద్రవ్యానికి ఎనిమిదిరెట్ల నీరుపోసి, తొమ్మిదోవంతు మిగిలేటట్టు కాచాలి.

ఉష్ణోదకకషాయానికి — మూడోవంతు మిగిలేటట్టు కాచాలి.

ఆస్థాపనకషాయానికి — ద్రవ్యానికి ఆరురెట్ల నీరు. ఏడోవంతు మిగిలేటట్టు కాచాలి.

వమనకషాయానికి — ద్రవ్యానికి మూడురెట్ల నీరు. సగం మిగిలేటట్టు కాచాలి.

విరేచనకషాయానికి — ద్రవ్యానికి ఆరురెట్ల నీరు. ఎనిమిదో వంతు మిగిలేటట్టు కాచాలి.

స్నానకషాయానికి — ద్రవ్యానికి అరవైనాలుగురెట్ల నీరు. సగం మిగిలేటట్టు కాచాలి.

యవాగూకషాయానికి — ద్రవ్యానికి అరవైనాలుగురెట్ల నీరు. ఎనిమిదోవంతు మిగిలేటట్టు కాచాలి.

స్నేహాకషాయానికి — ద్రవ్యానికి నాలుగురెట్ల నీరు. నాలుగో వంతు మిగిలేటట్టు కాచాలి.

కషాయపాత్ర — కషాయాలు కాచడానికి బంగారపుపాత్ర మిక్కిలి శ్రేష్ఠం. ఇది విషంహరిస్తుంది. వెండిపాత్ర మధ్యమం. ఇది బలం కలిగిస్తుంది.

రాగిపాత్ర నిషిద్ధం. మట్టిపాత్ర నింద్యంకాదు. వాడవచ్చు.

కషాయయోని — అంటే కషాయజాతి. ఇది మధురకషాయం, ఆమ్ల కషాయం, కటుకషాయం, తిక్తకషాయం, కషాయకషాయం — అని అయిదు విధాలు.

కషాయవర్గం — కషాయరసంగల ద్రవ్యాల సమూహం. అవి త్రిఫలాలు, ఏపిచెట్టుపట్ట, నేరేడు, మామిడి, పొగడ, తిందుకం, న్యగ్రోధాదులు, అంబష్ఠాదులు, ప్రియంగ్వాదులు, లోధ్రాదులు, శాలిసారాదులు, ఇండుగుచెట్టు, కొండపిండిచెట్టు, కురవకం, కోవిదారం, జీవంతి, పాలంకి, సునిషణ్ణాదులు, సీవారాదులు, పెసలున్నూ.

కక్షాంతరం — గర్భగృహం.

కక్షాపటం — కౌపీనం. గోచి.

కాంచి — మొలనూలు. ఒకపోగుదారంతో తయారుచేస్తే కాంచి. ఎనిమిది పోగులతో అయితే మేఖల. పదహారు పోగులది రసన. ఇరవైఅయిదు పోగులది కలాపం.

కాండపటం — తెర.

కాంస్యపాత్ర — మానపరిభాష. ఆఢకపరిమాణం.

కాకనిద్ర — అల్పనిద్ర.

కాకవంధ్య — ఒక్క సంతానమే కన్న స్త్రీ.

కాచభాజనం — గాజుపాత్ర.

కాదంబరం — నానావస్తువులతోనూ తయారుచేసిన మద్యం.

కాదంబరి — పై -

కాపిశాయనం — మద్యం.

కామయాన — గర్భిణి.

కామమలోలుపుడు — సద్వైద్యుడు.

కాయం — శరీరం. ఇది సాత్వికం, రాజసం, తామసం అని మూడువిధాలు,

వాటిలో, సాత్త్వికం — బ్రాహ్మణం, మాహేంద్రం, నాగణం, కౌబేరం, గాంధర్వ్యం, యామ్యం, ఋష్యం - అని ఏడువిధాలు.

రాజసం — ఆసురం, సార్పం. శాకునం, రాక్షసం, పైశాచం, ప్రేతం — అని ఆరు విధాలు.

తామసం — పాశవం, మాత్స్యం, వానస్పత్యం అని మూడువిధాలు.

కాయచికిత్స — చికిత్సాశాస్త్రానికి సంబంధించిన అష్టాంగాలలో ఇదొకటి. సర్వాంగవ్యాధులూ — అంటే, జ్వరం, అతిసారం, రక్తపిత్తం, శోష, ఉన్మాదం, అపస్మారం, కుష్ఠు, ప్రమేహం — ఇత్యాదులకు సంబంధించిన చికిత్సాక్రమం ఈభాగంలో వుంటుంది.

కారణం — రోగహేతువు. ఇది సన్నికృష్టం, విప్రకృష్టం అని రెండు విధాలు. వాతప్రకోపం మొదలైనది సన్నికృష్టం, విరుద్ధాహారాదికం విప్రకృష్టం.

కార్యద్వేషం — అలసభావం. సోమరితనం.

కార్షాపణం — మానపరిభాష. ఒక కర్షం.

కార్షికం — మానపరిభాష. ఒక కర్షం.

కాలచక్రం — నిమిషాలు మొదలు మహాయుగాలవరకూ గల కాలం ఎల్లప్పుడూ చక్రంలాగ పరివర్తనం చెందుతూ వుంటుంది. అంటే తిరుగుతూ వుంటుంది. కనక, దానికి కాలచక్రం అనిపేరు. లేక, ఆరు ఋతువుల రూపమైన - అంటే, వసంత, గ్రీష్మ, వర్ష, శరత్, హేమంత, శిశిర ఋతురూప మైన సంవత్సరం. ఋతువులు సంవత్సరం అనే చక్రానికి ఆకులన్న మాట.

కాలజబలం — త్రివిధబలాలలో ఇదొకటి. ఋతుధర్మాల ననుసరించీ వయోవస్థల ననుసరించీ కలిగే బలం కాలజం.

కాలత్రయం — భూత భవిష్యద్వర్తమానాలు.

కాలప్రభాతం — శరదృతువు.

కాలబలప్రవృత్తం — ఆధిదైవికరోగం. అది శీతోష్ణవాత వర్షాదులవల్ల వస్తుంది. వ్యాపన్నర్తుకృతం, అవ్యాపన్నర్తుకృతం అని అది రెండు విధాలు.

కాలమానం — కాలసంబంధమైన పరిమాణం. ౧౮ నిమిషాలొక కాష్ఠ. ౩౦ కాష్ఠ లొక కల. ౨౦ కల లొక క్షణం. ౧౨ క్షణా లొక ముహూర్తం. ౩౦ ముహూర్తా లొక దినం. అంటే రాత్రిం బగళ్లు. ౧౫ దినా లొక పక్షం. ౨ పక్షా లొక మాసం. ౨ మాసా లొక ఋతువు. ౬ ఋతువు లొక సంవత్సరం. ఇత్యాది.

కాలవస్తి — వర్షాది ఋతువులలో వాతాద్యుపశమనం కోసం చేసే వస్తికర్మ. మొదట ఒక స్నేహవస్తి చేసేది. తరవాత ఒక నిరూహ వస్తి చేసేది. మళ్ళీ స్నేహవస్తి, మళ్ళీ నిరూహావస్తి. ఇలాగ ఒకటి తరవాత ఒకటిగా స్నేహవస్తీ నిరూహావస్తీ మొత్తం పన్నెండు చేసేది. చివర వరాసగా మూడు స్నేహవస్తులు చేసేది. చివరికి వస్తుల సంఖ్య పదిహేను. ఇవన్నీ కలిసినదానికే కాలవస్తి అని పేరు.

కాలశేయం — ఒకపాలు నీళ్లు, మూడు పాళ్ళు పెరుగున్నూ కలిపి చేసిన మజ్జిగ.

కాలసంకర్ష — తొమ్మిది సంవత్సరాల వయస్సుగల కన్య.

కాలాంతరప్రాణహరమర్మలు — ఇవి వక్షోమర్మలు, సీమంతాలు, తల హృదయాలు, క్షిప్రాలు, ఇంద్రవస్తులు, కటీకతరుణాలు, పార్శ్వ సంధులు, బృహతులు, నితంబాలు — అని ముప్ఫయిమూడు. వీటిమీద దెబ్బ తగిలితే మెల్లిగా కాలాంతరాన ప్రాణాపాయం సంభవిస్తుంది.

కాళింగమానం — ఔషధాలు తయారుచెయ్యడానికీ, వాడడానికీ కళింగ దేశంలో వాడుకలో వుండిన మానం. ఇది ౧౨ ఆవాలు ఒక యవ. ౨౦ యవ లొక గుంజ. ౩ గుంజ లొక వల్లం. ౮ గుంజ లొక

మాషం. ౪ మాషా లొక శాణం. లేక, నిష్కం. లేక, టంకం. ౬ మాషా లొక గద్యాణం. ౧౦ మాషా లొక కర్షం. ౪ కర్షా లొక పలం.

సర్షపాదిపానం:—

౮ ఆవా లొక యవ. ౨ యవ లొక రక్తి. ౨ రక్తు లొక వల్లం. ౪ వల్లా లొక మాషం. ౪ మాషా లొక శాణం. ౨ శాణా లొక కర్షం. ౨ కర్షా లొక శుక్తి. ౨ శుక్తు లొక పలం. ౨ పలా లొక ప్రసృతి. ౨ ప్రసృతు లొక కుడవం. ౨ కుడవా లొక మానిక. ౨ మానిక లొక ప్రస్థం. ౪ ప్రస్థా లొక అఢకం. ౪ ఆఢకా లొక ద్రోణం. ౨ ద్రోణా లొక శూర్పం. ౨ శూర్పా లొక ఖారిక. ౧౦౦ పలా లొక తుల. ౨౦ తుల లొక భారం.

పరమాణ్వాదిమానం:—

30 పరమాణువు లొక త్రసరేణువు. ౬ త్రసరేణువు లొక మరీచి. ౬ మరీచు లొక రాజిక. 3 రాజిక లొక సర్షపం (ఆవగింజ). ౮ ఆవా లొక యవ. ౪ యవ లొక గుంజ. ౫ గుంజ లొక పణం. ౬ గుంజ లొక మాషం. ౪ మాష లొక శాణం (అరతులం). ౨ శాణాలొక కోలం. అంటే ఒక తులం. ౨ కోలా లొక కర్షం. ౨ కర్షాలు అర్థపలం. ౪ కర్షాలొక పలం. ౨ పలా లొక ప్రసృతి. ౨ ప్రసృతు లొక కుడవం. ౨ కుడవాలొక మానిక. ౨ మానిక లొక ప్రస్థం. ౪ ప్రస్థా లొక ఆఢకం. ౪ ఆఢకా లొక కలశం. ౨ కలశ లొక శూర్పం. ౨ శూర్పాలొక ద్రోణం. ౪ ద్రోణా లొక ఖారి. ౧౦౦ పలా లొక తుల. ౨౦౦౦ పలా లొక భారం.

వ్రీహ్యాదిమానం:—

౪ వ్రీహులు ఒక గుంజ. ౫ గుంజ లొక పణం. ౮ పణా లొక

ధరణం. ౨ ధరణాలొక కర్షం. ౪ కర్షాలొక పలం. ౧౦౦ పలాలొక తులం. ౨౦ తుల లొక భారం.

కాశి — ధన్వంతరి తండ్రి సుహోత్రుడు.

కాశికాప్రియుడు — దివోదాసుడైన ధన్వంతరి.

కాశీరాజు — ధన్వంతరి.

కాశ్మీరజం — కుంకుమపువ్వు.

కాష్ఠ — కాలపరిమాణం - ౩౦ కలలు.

కాష్ఠమయి — శవదహనస్థానం. శ్మశానం.

కాష్ఠమల్లం — శవయానం.

కాసఘ్నధూపం — అయిదురకాల ధూమపానాలలో ఇదొకటి. ఇది పీలిస్తే కాస తగ్గిపోతుంది. ఇందులో పడే వస్తువులు పెద్దములక, వాకుడు, సొంటి, పిప్పళ్లు, మిరియాలు, కసింతాకు, ఇంగువ, గారపట్ట, మణిశిల. ఇవి కల్కంచేసి వర్తిచేసి ధూమపానవిధిగా ఉపయోగించేది.

కాసమర్దగుటిక — సంభారంచూడు.

కాసహరవర్గం — ద్రాక్షపండు, కరక్కాయ, ఉసిరికపప్పు, పిప్పళ్లు, దూలగొండి, కర్కాటకశృంగి, వాకుడు, తెల్లగలిజేరు, గలిజేరు, నేలఉసిరిక.

కాసీసత్రితయం — కాసీసం, ధాతుకాసీసం, పుష్పకాసీసం.

కాసీసద్వయం — ధాతుకాసీసం, పుష్పకాసీసమున్నూ.

కించిత్తు — నాలుగోవంతు.

కించిత్పాణి — మానపరిభాష. ఒకకర్షం.

కింశుకాదిగణం — త్రిదోషాలూ హరించే వస్తుగణం. మోదుగు, పెద్దమ్మడు, సొంటి, కూరనెల్లి, పల్లేరు, శ్యోనాకం, శాలిపర్ణి, సింహపుచ్ఛిద్వయం, పాటల, వాకుడు, మారేడు, పెద్దములక, మాషపర్ణి.

కిట్టవర్జితం — శుక్రం.
కుండలిక — పాముచుట్టలాగ వుండే సింఢిచంట. జిలేబీ.
కుంభసర్పి — నూటపదకొండు సంవత్సరముల నాటి నెయ్యి.
కుంభీపుటం — గజపుటం.
కుంభీస్వేదం — వాతహరద్రవ్యాలతో కషాయంచేసి ఒకకుండ నిండించి మూడోవంతుభాగం పైకి ఉండేటట్టు భూమిలో పాతిపెట్టాలి. దాని మీద నులకమంచంవేసి, పల్చని పక్కవేసి, రోగిని శరీరం అంతటా వాతహరతైలం పట్టించి దానిమీద పడుకోబెట్టి పైని బట్టలుకట్టాలి. తరవాత, ఇనపగుళ్ళయినా, రాతిముక్కలయినా ఎర్రగా కాల్చి కుండలో వేస్తూవుండాలి. దాంతో ఉక్కబయలుదేరి రోగికి చక్కగా చెమటపడుతుంది. ఇది కుండతోచేసేది కనక, కుంభీస్వేదం.
కుక్కుటపుటం — ఔషధపుటాలలో ఇదొకటి. మూరెడు గోతిలో పది ఏరుపిడకలలో వేసేది. ఆరు ఘన అంగుళాలలో వేసేపుటం అని మతాంతరం.
కుక్కుటపుటభావన — రెండుపలాల ద్రవద్రవ్యంతో నూరి కుక్కుట పుటం వేసేది.
కుక్కుటాండకపాలం — కోడిగుడ్డు డొలక.
కుటీప్రావేశికం — రసాయనచికిత్సలో కుటీప్రావేశికమనీ, వాతాతపికం అనీ రెండువిధాలున్నాయి. అయితే, వాతాతపికం కంటే కుటీప్రావేశికం గొప్పది. వాతాతపికం సామాన్యం.
పట్టణం బయట, ఉత్తరదిక్కున గాలి తక్కువగా వుండేచోట, భయంలేనిచోట ఒక మేడ కట్టుకోవాలి. అది త్రిగర్భగా వుండాలి. అంటే, మొదట ఒక గృహం. దానిలో మరో గృహం. అందులో ఇంకో గృహం. వాటికి కిటికీలు చాలా చిన్నవిగా వుండాలి. ఘాగ, ఎండ, దుమ్ము, పాములు, మూర్ఖులు — వీటి

కది దూరంగా వుండాలి. వైద్యోపకరణాలన్నీ అందులో సమృద్ధిగా వుండాలి. అలికి ముగ్గులు తీర్పించుకుని రోగి అందులో ప్రవేశించి చికిత్స పొందాలి.

కుటీస్వేదం — కుటి అంటే గుడిసె. దాని గోడలు దళసరిగా ఎత్తుగా వుండాలి. ఒక్కటే ద్వారం ఉండాలి. కిటికీ లుండగూడదు. గోడలకు లోభాగాన, చెంగల్వకోష్ఠు సుగంధద్రవ్యాలూ నూరి వెల్లవేసినట్టు పూసి వుంచుకోవాలి. గుడిసెమధ్యగా దుప్పటి, జింకతోలు, పట్టుబట్టలు, కంబళ్ళు, వీటితో శయ్య సిద్ధం చేసుకోవాలి. పొగలేకుండా కణకణలాడే నిప్పు బొగ్గులతో నిండివున్న కుంపట్లు పక్కచుట్టూ వుంచాలి. తరవాత శరీరం అంతటా వాతహరతైలంపూసి రోగిని ఆపక్కమీద పడుకోబెట్టి బట్ట కప్పాలి. దాంతో సుఖంగా చెమటపట్టి వ్యాధి తగ్గిపోతుంది.

కుడవం — మానపరిభాష. 3_౨ తులాల పరిమితి.

కుణపగంధం — శవంవాసన.

కుతపకాలం — మధ్యాహ్నం.

కుధాన్యం — అంటే క్షుద్రధాన్యం. ఇదొక వర్గం. కోర, దూషక, శ్యామాక, నీవార, శాంతను, తువరక, ఉద్దాలక, ప్రియంగు, మధులిక, నందీముఖి, కురువింద, గవేధుక, వరుక, ఉదపర్ణి, ముకుంద, వేణుజ — ఇవి ఈవర్గంలోవి.

కుపథ్యం — అపథ్యం.

కుప్యశాల — ధాతుద్రవ్య నిర్మాణశాల.

కుల్య — మానపరిభాష. ఎనిమిది ద్రోణాలు.

కుశద్వయం — స్థూలదర్భ, సూక్ష్మదర్భ.

కుష్టఘ్నవర్గం — కుష్టు పోగొట్టే ఓషధుల వర్గం. ఓషధులు — చంద్ర, కరక్కాయ, ఉసిరికాయలు, పసుపు, నల్లజీడిగింజలు, సప్తపర్ణి

రేల, కరవీరం, వాయువిడంగాలు, జాజిచిగుళ్లున్ను.

కుసుమవతి — రజస్వల అయిన స్త్రీ.

కూలేచరం — జలప్రాంతంలో సంచరించే జంతువర్గం. ఇవి బులాయ, గండ, వరాహ, చమరీ, వారణ అని అయిదు రకాలు. సుశ్రుతుడు చెప్పిన కూలేచరాలు వేరు. అవి గజ, గవయ, మహిష, రురు, చమర, సృమర, రోహిత, వరాహ, ఖంగి, గోకర్ణ, కాలపుచ్ఛ, ఉద్ర, న్యంకు, వనగవయ — ఇత్యాదులు.

కూపస్వేదం — మంచమంత వైశాల్యం, అంతకు రెట్టింపులోతు ఉండేటట్టు గొయ్యి తవ్వి, శుభ్రపరచి, గుర్రం, ఆవు, గాడిద, లొట్టిపిట్ట — వీటి లద్దెలతో నింపి, దానికి నిప్పుపెట్టి, పొగ మంట తగ్గిపోయిన తరవాత ఒక నులకమంచం గోతిమీద వేసి, దానిమీద కొద్దిపాటి పక్క వేసేది. తరవాత, రోగిని శరీరం అంతటా వాతహర తైలం పూసి దానిమీద పడుకోబెట్టి పైని బట్టకప్పి వుంచేది. చక్కగా చెమటపట్టి వ్యాధి తగ్గిపోతుంది. నూతివంటి గోతిమీద చేసే క్రియ కనక ఇది కూపస్వేదం.

కృచ్ఛ్రసాధ్యం — అసాధ్యంలో లెక్క. చాలా కష్టంమీద తగ్గితే తగ్గవచ్చు. రోగికీ, చికిత్సకునకూ కూడా చాలా దీక్ష వుండాలి.

కృతాన్నం — లడ్డు మొదలైన పిండివంటలు.

కృష్ణాదిగణం — పిప్పళ్ళు, చిత్రమూలం, పిప్పలిమూలం, అడ్డసరం, మంజిష్ఠ, తుంగముస్తలు, గ్రంథికం, ఏలకులు, అతివస, రేణుకలు, సొంటి, పిప్పళ్ళు, మిరియాలు, వాము, ద్రాక్షపండు, జిల్లేడు, మారేడు, నేలవేము, చందనం, గంటుభారంగి, సుగంధి, కరక్కాయ, ఉసిరికపప్పు, తాడికాయ, చాగగడ్డ, జీలకర్ర — ఇవి.

కృసరం — నువ్వులూ వరిబియ్యమూ సమంగా కలిపి వండిన అన్నం.

మతాంతరం:—

నువ్వులు, మినపపప్పు, నెయ్యి — ఈమూడూ చేర్చివండిన పులగం.

కేశచ్ఛిత్తు — మంగలి.

కేశయంత్రం — ఉపవిషాదులు శోధించే యంత్రం.

కైశోరం — పదకొండు — పదిహేను సంవత్సరాల మధ్య వయస్సు.

కోటవి — నగ్నస్త్రీ.

కోశాగ్ని — ఆమాశయంలోవుండే అన్నద్రవ్యం పచనంచేసే జఠరాగ్ని. ఇదే పాచకాగ్ని.

కోలం — మానపరిభాష. ఒక తులం.

కోష్ఠం — కంఠంమొదలు ఆమాశయపక్వాశయాల నంటి గుదస్థానం వరకూ ఉండే పెద్దపేగు.

కోష్ఠచతుష్కం — మృదుకోష్ఠం, మధ్యకోష్ఠం, క్రూరకోష్ఠం, సమకోష్ఠం అని కోష్ఠం నాలుగువిధాలు.

కోష్ఠయంత్రం — కమ్మరి కొలిమి.

కోష్ఠికయంత్రం — తిత్తి.

కోష్ఠిక — మూస.

కోష్ణం — గోరువెచ్చన.

కౌతుకం — భోజనకాలం.

కౌపం — ఇంద్రనీలమణుల రంగుతో విమలమై తియ్యగావుండే నూతినీరు.

కౌమారభృత్యం — చంటిపిల్లలకుచేసే చికిత్సావిధానం. ఆయుర్వేద శాస్త్రంలో ఇదొక ప్రత్యేకభాగం.

కౌస్తం — పదేళ్ళనాటి నెయ్యి.

క్రశిమ — కార్శ్యం. చిక్కిపోవడం.

క్రిమిఘ్నవర్గం — మునగ, మిరియాలు, గండీరం, కేమకకంద (ఇది ఉత్తరదేశ ప్రసిద్ధం), వాయువిడంగాలు, నల్లవావిలి, ఉత్తరేణి,

వస్త్రేసు, గంటుభారంగి, ఎలుకచెవిఆకు —

క్రిమిశైలం — పుట్ట.

క్రియ — చికిత్స. అంకురించినవ్యాధిని తగ్గించేదీ, మరో వ్యాధి పుట్టకుండా చేసేదీనీ.

క్రియాక్రమం — చికిత్సాక్రమం.

క్రియాతియోగం — వైద్యుని పొరపాటువల్ల వాంతి, విరేచనాలు మొదలైనవి ఎక్కువగా కావడం.

క్రియావస్తి — వమనాది పంచకర్మలలో చెయ్యాల్సిన వస్తి.

క్రీడారత్నం — మైథునం.

క్రోధం — కోపం. క్రోధమూ శోకమూ వాతపిత్తాలను ప్రకోపింపచేస్తాయి. రక్తమున్నూ ఉడుకెత్తిస్తాయి.

క్రోధమూర్ఛితుడు — మిక్కిలీ క్రోధం గలవాడు.

క్రోశం — ౮౦౦౦ హస్తాల పరిమాణం.

క్లమం — ఆయాసమూ వగర్పూ లేని శ్రమ. శబ్దస్పర్శాదిజ్ఞానం వుండదు. బడలిక హెచ్చుగా వుంటుంది. ఇది ఇంద్రియార్థాలను బాధిస్తుంది.

క్లేదనం — కఫవిశేషం. దీనిస్థానం ఆమాశయం. దీని పని అన్నం పచనంచెయ్యడం.

క్లైబ్యం — అంటే నపుంసకత్వం. ఇది మానసజం. ధాతుక్షయజం, శుక్రక్షయజం, ఉపఘాతజం, సహజం, స్థిరశుక్రజం అని ఆరువిధాలు. ద్వేష్య స్త్రీ సంయోగంవల్ల వచ్చేది మానసజం. కట్వామ్ల లవణ రసాలు ఎక్కువగా వాడడంవల్ల సౌమ్యధాతువు క్షీణించగా తటస్థించేది ధాతుక్షయజం. వాజీకరౌషధాలు సేవించకుండా స్త్రీలతో ఎక్కువగా క్రీడించడంవల్ల వచ్చేది శుక్రక్షయజం. వీర్యవాహిశిరలు తెగిపోడంవల్ల వచ్చేది ఉపఘాతజం. పుట్టుకతో వచ్చేది సహజం. అతిబలిష్ఠమైన మదనవికారం బ్రహ్మచర్యానులక్షల్ల అణచుకోడం

వల్ల వచ్చేది స్థిరశుక్రజం. వీటిలో ఉపఘాతజమూ, సహజమూ అసాధ్యాలు. తక్కినవి సరియైన చికిత్సకు లొంగుతాయి.

మతాంతరం:— ఇది బీజోపఘాతం, ధ్వజభంగం, ముసలితనం, శుక్రక్షయం — అని నాలుగు విధాలు.

క్వథనం — క్వాథ సిద్ధంచెయ్యడం.

క్వథిక — క్వాథ.

క్వథితం — సిద్ధమైన క్వాథ.

క్వథితశీతలం — కాచి చల్లార్చినది.

క్వాథం — అంటే కషాయం. ఇది పాచనం, శోధనం, క్లేదనం, శమనం, దీపనం, తర్పణం, శోషణం, అని యేడువిధాలు. సగంనీరు మిగిలేటట్టు కాచింది పాచనం. పన్నెండోభాగం మిగిలేటట్టు కాచింది శోధనం. నాలుగోవంతు మిగిల్చింది క్లేదనం. ఎనిమిదోవంతు మిగిల్చింది శమనం. ఆరోవంతు మిగిల్చింది దీపనం. అయిదోవంతు మిగిల్చింది తర్పణం. పదహారోవంతు మిగిల్చింది శోషణం.

పాచనం దోషాలను పచనం చేస్తుంది. దీపనం అగ్నిదీప్తి కలిగిస్తుంది. శోధనం మలాలను శోధిస్తుంది. శమనం రోగాల నుశమింప చేస్తుంది. తర్పణం ధాతువులకు తృప్తి కలిగిస్తుంది. క్లేదనం హృదయానికి క్లేదనం కలిగిస్తుంది. శోషణం శోషింపచేస్తుంది.

శమన కషాయం పూర్వాహ్ణంలో యివ్వాలి. దీపనం అపరాహ్ణ కాలంలోనూ, తర్పణమూ క్లేదనమూ ప్రాతఃకాలంలోనూ. శోషణం అర్థరాత్రీ, శోధనం సూర్యోదయా త్పూర్వమూ ఇవ్వాలి.

రాగిపాత్రలో కాచిన కషాయం విషం కంటే అపాయకరం. చల్లబడ్డ కషాయం మళ్ళీ కాస్తే అదిన్నీ విషమే. వమనం చేయించే కషాయం మాత్రం రాగిపాత్రలో కాచాలి. కషాయం సన్ననిమంట మీద కాచాలి, గాని ఎప్పుడూ పెద్దమంటమీద కాచకూడదు.

ఖ

ఖజలం — అంటే ఆకాశజలం. వర్షాకాలంలో మేఘాలతో కలిసి మహా సర్పాలూ, కీటలూ తాలూ తిరుగుతూ వుంటాయి. కనక, ఆకాశ జలం — అంటే మేఘాలు వర్షించే జలం అగస్త్యోదయం అయేదాకా పానయోగ్యం కాదు.

ఖట్వా — మంచం. దీనిమీాద పడుకుంటే వాతంచేస్తుంది.

ఖనయిత్రి — గునపం.

ఖరకుటి — మంగలి క్షౌరశాల.

ఖరదండం — తామరపద్మం.

ఖరపల్లవం — టేకుచెట్టు.

ఖరపాచ్యం — వెలగచెట్టు.

ఖరాగ్ని — అర్కాలు తయారు చెయ్యడానికీ, వంటఔషధాలు తయారు చెయ్యడానికీ వాడే మూడు అగ్నులలో ఒకటి.

ఖస్తని — భూమి.

ఖాద్యం — ఎనిమిది విధాలైన ఆహారద్రవ్యాలలో ఒకరకం.

ఖారి — మానపరిభాష — నాలుగు ద్రోణాల పరిమితి. నాలుగు ఆఢకా లొక ద్రోణం. నాలుగు ద్రోణా లొక ఖారి.

ఖార్జూరసుర — ఖర్జూరపండు, ఆరెపువ్వు — వీటితో తయారుచేసిన సురావిశేషం.

ఖురసానా — కురాసానివాము.

గ

గండకుసుమం — ఏనుగుమదం.

గండదూర్వ — నీటిమీాద పెరిగే గరికగడ్డి.

గండూషం — అంటే చముగులు, పాలు, కషాయాది ద్రవాలు

నోటినిండా వుంచుకుని పుక్కిలించడం. మోతాదు — ద్రవద్రవ్యం అయితే పలంఅంటే ౪ తులాలు. చూర్ణం అయితే తులం.

గండూషచతుష్టయం — స్నిగ్ధగండూషం, శమనగండూషం, శోధన గండూషం, రోపణగండూషం — అని గండూషం నాలుగురకాలు.

గంధగ్రాహి — నాశిక, ముక్కు.

గంధతూర్యం — ఇది యుద్ధాలలో వాడే గొప్ప వాద్య విశేషం.

గంధద్రవ్యం — తైలానికి సువాసన కలగడానికి వేసేవస్తువులు. అవి — ఏలకులు, చందనం, కుంకుమపువ్వు, అగరుచెక్క, మురా మాంసి, కంకోలం, జటామాంసి, కచ్చూరాలు, శ్రీవాసం (సరళ నిర్యాసం) గ్రంథిపర్ణి, పచ్చకర్పూరం, వట్టివేరు, కస్తూరి, నఖం చిప్పలు, బావంచాలు, తుంగముస్తలు, మెంతులు, లవంగాలున్ను. ఇవి మెత్తగా చూర్ణించి తైలపాకం పూర్తి అయిన తరవాత దింప డానికి ముందు దానిలో వేసి బాగా కలిపి వస్త్రగాలితం చేసుకునేది.

గంధధూళి — కస్తూరి.

గంధనాళిక — ముక్కు.

గంధపిండిక — రసం ఒకపలం, గంధకం ఒకకర్షం మెత్తగానూరి కల్వం లోనే దేవదాళిరసంపోసి చేతివేలితో కలిపితే ముద్దఅవుతుంది. ఇది గంధక జారణ మారణాల కుపయోగిస్తుంది.

గంధపిశాచిక — ధూపం.

గంధమార్జాలవీర్యం — కస్తూరి.

గంధమైథునం — వృషభం.

గంధశేఖరం — కస్తూరి.

గంధాష్టకం — అంటే ఎనిమిది సుగంధద్రవ్యాలు. ఇది అనేక విధాలు. వాటిలో ఇక్కడ అయిదు విధాలు చూపబడుతున్నాయి.

మాంసయూషం వగైరా సువాసింపచెయ్యడానికి వాడే గంధా

ష్టకం - జాపత్రి, లవంగాలు, దాల్చిని, ఏలకులు, ఆకుపత్రికం, నాగకేసరాలు, మిరియాలు, కస్తూరిన్ని.

దేవీప్రీతికరాలు — చందనం, అగురుచెక్క, పచ్చకర్పూరం, చోరకం, కుంకుమపువ్వు, గోరోచనం, జటామాంసి, ఆమ్రాతకం —

శివప్రీతికరాలు — చందనం, అగురుచెక్క, పచ్చకర్పూరం, తాళీసపత్రి, కురువేరు, కుంకుమపువ్వు, రక్తచందనం, చెంగల్వకోష్టు —

గణపతి ప్రీతికరాలు — చందనం, అగురుచెక్క, పచ్చకర్పూరం, గోరోచనం, కుంకుమపువ్వు, కస్తూరి, చందనం, కురువేరు —

దేవతాప్రీతికరాలు — చదనం, పచ్చకర్పూరం, నాగకేసరాలు, కురువేరు, తుంగముస్తలు, దేవదారు, గోరోచనం, కుంకుమపువ్వు —

గంధోత్తమ — మదిర. సురావిశేషం.

గగనధ్వజం — మేఘం.

గజచక్షువు — వికృతనేత్రాలు.

గజదఘ్నం — ఏనుగీత లోతునీరు.

గజదానం — ఏనుగుమదం.

గజపుటం — గజంలోతూ, గజంకైవారమూ వుండేటట్టు గొయ్యితవ్వి మూడువంతులలోతు పిడకలతో పూడ్చి, వాటిమీాద ఔషధంవున్న మూకుళ్ళుంచి వాటిపైని గొయ్యినిండేదాకా, మళ్ళీ పిడకలు పేర్చి, నిప్పుపెట్టి, సాంగశీతలాన తీసుకునేది.

గజముక్త — ఏనుగుల గండస్థలంలో పుట్టే ముత్యం.

గజలండం — ఏనుగులద్ది.

గజవైద్యకం — ఏనుగులకు చేసే వైద్యక్రియలు తెలిపే గ్రంథం.

గణవతీసుతుడు — దివోదాసుడు.

గతశోకం — అశోకవృక్షం.

గతసన్నకం — మదం క్షీణించిన ఏనుగు.

గదాగదులు — అశ్వినీకుమారులు.
గదాగ్రణి — క్షయరోగం.
గది — రోగి.
గద్యాణం — కాళింగమానపరిభాష. ఆరుమాషాల పరిమితి.
గర్భం — తేజస్సంయోగంవల్ల శుక్రం తరళీభూతమై, జారి, యోని ముఖానపడి, వాయుసంయోగాన ఋతురక్తంలో కలిసి గర్భం అనిపించుకుంటుంది. తరవాత అగ్నిసోమసంయోగంవల్ల అది గర్భాశయం చేరుకుంటుంది. ఋతురక్తం అధికంగావుంటే కన్య, శుక్రం యెక్కువగావుంటే, పుత్రుడూ, రెండూ సమంగా వుంటేమాత్రం నపుంసకుడూ పుడతాడు. ఇంకా వివరాలు శారీరస్థానంలో చూసుకునేది.
గర్భచర్య — గర్భోపచారం.
గర్భచ్యుతి — గర్భస్రావం.
గర్భయంత్రం — ఇది అర్కాదులు తయారుచెయ్యడానికి ఉపయోగించే యంత్రం. ఒకపెద్దకుండలో ఒక యిటుకవుంచి దానిమీద ఔషధ ద్రవ్యంతో నిండిన గిన్నె నుంచాలి. ఆకుండమీద మరోకుండ ఊర్ధ్వముఖంగావుంచి కిందికుండ మూతికీ పైకుండ అడుగుభాగానికీ చీలయిచ్చి, పైకుండలో నీరుపోసి కిందికుండకింద సన్నని మంట పెట్టేది. పైకుండలోని నీరు వేడెక్కితే అది తీసేసి చల్లని నీరు పోస్తూ వుండాలి. ఇలా కొంతసేపు చేస్తే గిన్నెలో తైలాదులు స్రవిస్తాయి. అప్పుడు యుక్తిగా తీసుకునేది.
గర్భవతి — చూలింతరాలు. ఈమె ఎప్పుడూ సంతోషంగా వుండాలి. శుచిగానూ, చక్కగా అలంకరించుకునీ వుండాలి. తెల్లని బట్టలు కట్టుకుని శాంతంగా వుండాలి. గురుదేవబ్రాహ్మణభక్తిపరురాలై మంగళకృత్యాలు చేస్తూవుండాలి. మలినంగానూ, వికారంగానూ

వుండే హీనులను ముట్టుకోరాదు. చూడకూడనివి చూడకూడదు. దుర్గంధం ఆఘ్రాణించకూడదు. ఉద్వేగం కలిగించే కథలు మాటలు వినరాదు. ఆరిపోయీ, నిలవవుండీ, పాచిపోయీ వుండిన అన్నం భుజించకూడదు. బయట తిరగరాదు. పాడుపడ్డ యిళ్ళు, చైత్యాలు, శ్మశానం, తోటలూ, భయంకరాలూ చూడకూడదు. గట్టిగా మాట్లాడరాదు. తరుచుగా తైలాభ్యంగం, నలుగుపెట్టుకోడం పనికిరాదు. ఎత్తుగా వుండేచోట పడుకోరాదు. కుర్చీల మీద కూచోకూడదు. స్నిగ్ధమూ, మధురమూ, దీపనీయ సంస్కృతమూ అయిన అన్నం భుజించాలి.

గర్భస్థాపనం — గర్భరక్షణం.

గర్భాగారం — శయనగృహం. అంతర్గృహమున్ను.

గర్భాధానం — ప్రథమఋతుస్నానం అయిన తరివాత, స్త్రీకి, చెయ్య వలసిన పది సంస్కారాలలోనూ మొదటిది. అయితే, ఆమెకి పదహారేళ్లు నిండనిదే యీసంస్కారం చెయ్యకూడదు. పురుషునకు పాతిక యేళ్లుండాలి. అంతకి చిన్నవయస్సులో అయితే, గర్భం ఏర్పడితే, అది నిలవనే నిలవదు. నిలిస్తే గర్భంలోనే శిశువు మరణిస్తుంది, మరణించకపోతే దుర్బలంగా పుడుతుంది. పుట్టినా చిరకాలం జీవించదు. కనక, ఎలాంటి కారణాలవల్లా గూడా పదహారేళ్లు నిండకుండా స్త్రీకి గర్భాధానం చెయ్యకూడదు.

గర్భాష్టమం — గర్భం యేర్పడినది మొదలు ఎనిమిదో మాసం. ఎనిమిదో సంవత్సరమున్ను.

గర్భిణి — గర్భవతి అయిన స్త్రీ. గర్భిణికి స్తనాగ్రాలు నల్లబడతాయి. కడుపుమీద రోమరాజి స్ఫుటం అవుతుంది. కనురెప్పలు తరుచు మూతలుపడుతూ వుంటాయి. ఛర్ది పుడుతుంది. ఆహారవస్తువుల వాసన తగిలితేనే డోకు వస్తుంది. నోట నీరూరుతూ వుంటుంది.

గర్భిణీవర్జనీయాలు — గర్భవతి అయిన స్త్రీ శ్రమకరాలైన పనులూ, వ్యాయామం, సంభోగం, సగంసగం భుజించడం, ఎక్కువగా భుజించడం, పగలు నిద్రించడం, రాత్రి మేలుకోడం, శోకించడం, వాహనాలు ఎక్కి తిరగడం, భయపడడం, ఒకటస్థలాలలో కూచోడం - ఇత్యాది కృత్యాలు చెయ్యకూడదు.

గర్భిణ్యావేక్షణం — కుమారభృత్యం. అంటే గర్భిణీపరిచర్య.

గళభంగం — స్వరభంగం.

గవ్యూతి — రెండు క్రోసుల దూరం.

గాత్రఘర్షణం - శరీరం తోముకోడం.

గాత్రమార్జని — స్నానంచేసి శరీరంతుడుచుకునే అంగవస్త్రం. తువ్వాలు.

గాత్రానులేపని — శరీరానికి నలుగుపెట్టుకోడానికి సుగంధ ద్రవ్యాలతో తయారుచేసిన పిండిముద్ద.

గాలనం — వస్త్రగాలితం చెయ్యడం.

గ్రామ్యధర్మం — సంభోగం.

గ్రామ్యపశువు — పధ్నాలుగు విధాల పశువులలో ఇదొక రకం. ఇవి ఏడు రకాలు. గోరం, విరజం, అశ్వం, అశ్వతరం, గర్దభం, మనిషి - ఇవి గ్రామ్యపశువులు.

గ్రామ్యాతియోగం — అతిమైథునం.

గ్రాసం — రసశుద్ధులలో ఒకటి.

గ్రాహివస్తి —నిరూహవస్తులలో ఒకటి.

గ్రాహి — స్తంభనకారి, అంటే విరేచనాదులు కట్టేది.

గ్రాహ్యౌషధం — అంటే స్తంభనకరద్రవ్యాలు. ఇవి సొంటి, గజపిప్పళ్లు, జీలకర్ర, మొదలైనవి. ఉష్ణవీర్యాలు కనక అగ్నిని ఉద్దీపింపచేస్తాయి. ఆహారం పక్వంచేస్తాయి. ద్రవం ఇంకేటట్టు చేస్తాయి. ఇవి గ్రాహిఔషధాలని పేరు.

గ్లాని — ఓజస్సు క్షీణించడంవల్ల కలిగే వ్యాధి. నోరుతియ్యగావుంటుంది. కునికిపాట్లు వస్తూంటాయి. రొమ్ము ఈడ్చేటట్టుంటుంది. అన్నం తినాలని వుండదు. ఈ అవస్థ గ్లాని.

గిరిమాలపంచకం — రేల, గ్రంథికం, తుంగముస్తలు, నేలవేము, కరక్కాయ.

గ్రీష్మం — షడృతువులలో ఒకటి.

గుంఫం — గడ్డం మీసాలు.

గుటికాంజనం — మూడురకాల అంజనాలలో ఒకటి.

గుడం — చెరుకురసం వండి తయారుచేసే మధురపదార్థం. ఇది ధౌతం, అధౌతం, పురాణం, నవం అని నాలుగు విధాలు. ధౌతం నాతి శ్లేష్మలం. మలానులోమనమున్ను, అధౌతం క్రిములు పుట్టిస్తుంది. మజ్జ, రక్తం, క్రొవ్వు, మాంసం - ఇవి వృద్ధిచేస్తుంది. పురాణం హృద్యం; స్వాస్థ్యహితమున్ను, నవం శ్లేష్మం పెంచుతుంది. అగ్ని మాంద్యమున్నూ కలిగిస్తుంది.

గుడపాకం — బెల్లం పాకం సిద్ధంఅయినప్పుడు పూసినట్టు గరిటెకు పట్టు కుంటుంది. తీగలు సాగుతుంది. కొంచెం తీసి నీళ్లున్న పాత్రలో వేస్తే కరిగిపోదు. గట్టిపడుతుంది.

గుడసూక్తం — బెల్లం, నీళ్ళు, నూనె, కందమూల ఫలాలు — ఇవన్నీ ఒకకుండలోపోసి చీలయిచ్చి నెలదినాలుంచితే అది పులుస్తుంది. అదే గుడసూక్తం.

గుడూచ్యాదిగణం — తిప్పతీగ, పద్మకాష్ఠం, వేపపట్ట, ధనియాలు, రక్త చందనమున్ను.

గుణత్రయం — సత్వగుణం, రజోగుణం, తమోగుణమున్ను. వీటిలో సత్వగుణమే శ్లేష్మం. రజోగుణం పిత్తం, తమోగుణం వాతం.

గుణాలు — ద్రవ్యగుణాలు, గురుత్వం (బరువు), మందత్వం, హిమం

(చల్లదనం), స్నిగ్ధం (జిడ్డు), శ్లక్ష్ణం (నునుపు), సాంద్రం (చిక్కన), మృదుత్వం (మెత్తన), స్థిరత్వం (నిలకడ), సూక్ష్మం, విశదం అని గుణాలు పది. గురుత్వానికి లఘుత్వం, మందతకు తీక్ష్ణత, హిమానికి ఉష్ణం, స్నిగ్ధానికి రూక్షం, శ్లక్ష్ణానికి ఖరం (గరగర), సాంద్రతకు ద్రవత్వం, మృదుత్వానికి కాఠిన్యం, స్థిరత్వానికి సరత్వం (శీఘ్రంగా వ్యాపించేది), సూక్ష్మానికి స్థూలం. విశదానికి పిచ్ఛిలం, అని మొత్తం గుణాలు యిరవై.

గురుత్వం — అంటే శరీరం భారంగా వుండడం. శరీరంఅంతా తడిచర్మం కప్పినట్టు జడంగావుంటుంది. శిరస్సు మిక్కిలీ బరువుగా వుంటుంది. ఇదే గురుత్వం.

గురుపంచమూలాలు — ఇవే బృహత్పంచమూలాలు. మారేడు, దుండిగము, గుమ్ముడు, కలిగొట్టు, తక్కిల.

గురువు — అలఘుద్రవ్యం. సులభంగా జీర్ణం కానిది. పృథివీసోమగుణభూయిష్ఠం. ఇది స్వభావగురువు, మాత్రాగురువు, సంస్కారగురువు అని మూడు విధాలు. మినుములు మొదలైనవి స్వభావగురుద్రవ్యాలు. పెసలు మొదలైనవి మాత్రాగురువులు. పిండిమొదలైనవి సంస్కార గురువులు.

గుర్వర్చనం — గురువులను, దేవతలను, బ్రాహ్మణులను అర్చించడం. ఇది స్వర్గసౌఖ్యం, యశస్సు, ఆయుర్వృద్ధి కలిగిస్తుంది. దౌర్భాగ్యం పోగొడుతుంది. ధనధాన్యసంపత్తి కలిగిస్తుంది.

గుర్విణి — గర్భవతి.

గృష్టిక్షీరం — అరుదుగా ఈనే ఆవుపాలు.

గృహాశ్మ — సన్నెకల్లు.

గోగృష్టి — అరుదుగా ఈనే ఆవు.

గోచరవిభ్రమం — చూపు సరిగా ఆనకపోడం.

గోణి — మానపరిభాష. ఒక ద్రోణం.

గోవరం — ఆవుల శాలలలో, ఆవులడెక్కలతో నలిగిన గోమయచూర్ణం.

గోవరపుటం — గోతిలో ఏరుపిడకల చూర్ణంపోసి, దానిమధ్య శరావ సంపుటంవుంచి, అదిమి, నిప్పుపెట్టి చల్లబడ్డ తరవాత తీసుకునేది.

గోక్షురాదిగణం — ఇది లోహమారణాని కుపయోగిస్తుంది. మూలికలు — పల్లేరు, గాలిమిడి, వాకుడు, సింహాపుచ్ఛి, కుశింబిక —

గోక్షురాది పంచమూలం — పల్లేరు, రేగు, కొడిశ, కసివింద, ఆవాలున్నూ.

గారీయంత్రం — ఎనిమిది అంగుళాలు పొడవు వెడల్పు గల ఇటుక గ్రహించి మధ్యభాగాన మూకుడులాగ గుంటచేసి, అది సున్నం మొదలైనవాటితో నున్నగానుండేటట్టు చెయ్యాలి. తరవాత ఆ గుంటలో జారణచెయ్యవలసిన ద్రవ్యానికి నాలుగోభాగం గంధకం గ్రహించి చూర్ణించి సగం ఆగుంటలోపోసి, దానిమీద జారణ చెయ్యవలసిన బంగారం, వెండి, అభ్రకం ఇత్యాదులుంచి దానిమీద గంధకశేషంపోసి ఒకమూకుడుమూసి చీలయిచ్చి చిన్నచిన్న ఏరు పిడకలతో పుటంపెట్టుకునేది. ఇది గారీయంత్రం. ఇది జారణాని కుపయోగిస్తుంది.

ఘ

ఘటం — మానపరిభాష. ఒక ద్రోణం.

ఘటకం — పువ్వులు లేకుండా కాసేచెట్టు.

ఘనాగ్నిసహం — ఉత్తమమైన కంచులోహం.

ఘనాత్యయం — శరదృతువు.

ఘరట్టం — రుబ్బురోలు.

ఘర్మదోషం — మిక్కిలీ చెమటపట్టడం.

ఘర్మాంతం — వర్షాకాలం.

ఘర్మణాలం — రుబ్బుపాత్రం - రోకలి.
ఘ్రాణం — ముక్కు. కర్మేంద్రియాలలో ఒకటి.
ఘ్రాణోదకం — నిశీథకాలానా, ప్రాతఃకాలానా ముక్కురంధ్రాలద్వారా నీరు తాగడం. దీనివల్ల గృధ్రదృష్టి, సూక్ష్మబుద్ధి, శరీరానికి మంచి తేజస్సు సిద్ధిస్తాయి. శిరోరోగాలు హరిస్తాయి. వలీపలితాలు సంభవించవు.
ఘృతకోష్ఠం — ఇదొక స్వేదకర్మ. అవగాహన స్వేదంలో ఉపయోగించే తొట్టి కషాయంతో కాక గోరువెచ్చని నేతితో నింపాలి. ఇంతే భేదం.
ఘృతాభ్యంగం — నేతితో తల అంటుకోడం.

చ

చంక్రమణం — అంటే తిరగడం. అదేపనిగా తిరగడం చాలా చెడ్డది. అది అనాయుష్యమూ, అనారోగ్యకరమున్నూ. కళ్ళకున్నూ హాని కలిగిస్తుంది. అయితే, కాళ్ళకు చెప్పులు తొడుగుకుని, శరీరానికి ఆయాసం కలగకుండా మితంగా తిరగడం చాలా అగత్యం. దాని వల్ల ఆయువు పెరుగుతుంది. దేహబలమూ, బుద్ధిబలమూ, జఠర దీప్తీ కలుగుతాయి. ఇంద్రియ బోధనమున్నూ కలుగుతుంది. క్రొవ్వూ, కఫమూ, స్థౌల్యమూ తగ్గిపోతాయి. వాటితోబాటు సౌకుమార్యమున్నూ కొంత క్షీణించి పోతుంది.
చంద్రచందనం — కుంకుమపువ్వూ, అగురుచెక్క, చందనమున్నూ.
చందనద్వయం — చందనం, రక్తచందనమున్నూ.
చందనాదిగణం — ఇవి ఏడు సుగంధిద్రవ్యాలు. చందనం, రక్తచందనం, వట్టివేరు, పచ్చకర్పూరం, ఏలకులు, తిప్పతీగ, లతాకస్తూరిన్నీ.
చంద్రశాల — చాలా ఎత్తయిన మేడ మీది అంతస్థు.
చక్రగండువు — గుండ్రని దిండు.
చక్రతైలం — అప్పుడు గానుగ ఆడిన నువ్వుల నూనె.

చక్రధారం — సగభాగం పదునుగల శస్త్రవిశేషం.

చక్రభేదిని — రాత్రి.

చక్రముఖం — పంది.

చక్రయంత్రం — ఔషధపుటాలలో ఇదొకటి. ముందు పెద్దగొయ్యి తీసేది. దానిలో మళ్ళీ చిన్నగొయ్యి తీసేది. ఆచిన్నగోతిలో శరావసంపుటం ఉంచి పెద్దగోతిలో పిడకలతో పుటంపెట్టేది.

చతుర్గతి — తాబేలు.

చతురమ్లం— అమ్లచతుష్టయం.దానిమ్మ, అమ్లవేతసం, రేగు, చింతపండున్ను - మతాంతరం:— అమ్లవేతసం, ఆమ్రాతకం, దబ్బ, నిమ్మ.

చతుర్జాతం — దాల్చిని, ఏలకులు, ఆకుపత్రికం, నాగకేసరాలున్ను.

చతుర్థిక — మానపరిభాష, ఒకపలం. అంటే పొనిమిదితులాలు.

చతుర్బీజం — మెంతులు, చంద్రశూరం, నల్లజీలకర్ర, వాముస్నూ.

చతురూషణం — సొంటి, పిప్పలి, మిరియాలు, పిప్పలిమోడిస్నీ.

చతుర్థమదం — మద్యపానంవల్ల కలిగేనాలుగు మదాలలో ఇదొకటి. చివరిదిన్ని. మద్యం అధికంగా తాగి ఈనాలుగోమదంపొందిన మనిషి మొదలునరికిన చెట్టులాగ నేలమీద పడిపోతాడు. మృతునిలాగ వుంటాడు. ఇది ప్రాణికోటికి, క్రూరమృగసంకీర్ణమైన గాఢారణ్యంలో ప్రవేశించడం వంటిది.

చతుర్భద్రం — తుంగముస్తలు, అతివస, తిప్పతీగ, సొంటిస్నీ.

చతుర్విధకవలం — స్నైహికం, శమనం, శోధనం రోపణం అని కవలం నాలుగు విధాలు.

చతుర్విధ గండూషాలు — స్నైహికం, శమనం, శోధనం, రోపణం అని గండూషమున్నూ నాలుగువిధాలు.

చతుర్విధస్నేహాలు — స్నేహంఅంటే చమురు. ఇది నెయ్యి, నూనె, వస, కొవ్వు — అని నాలుగువిధాలు.

చతుర్విధ స్వేదాలు — తాపస్వేదం, ఉపనాహ స్నేహం, ఊష్మ స్వేదం, ద్రవస్వేదం అని స్వేదకర్మ నాలుగు విధాలు.

చతుర్విధాన్నం — చవ్యం, చోష్యం, లేహ్యం, పేయమున్ను.

చతుష్క-వలయం — కలవకాడ, కలవదుంప, కలవఆకు, కలవపువ్వు కేసరాలు.

చతుష్పాటి — నది.

చతుష్పాద — చికిత్సాపాద చతుష్టయం. అవి — వైద్యుడు, రోగి, ద్రవ్యాలు, ఉపస్థాత.

చయం — వాతాది దోషాలు తమతమ స్థానాలలోనే వృద్ధిపొందడం.

చయకృత్ — త్రిదోషకరం.

చర్మపుటకం — తోలుతో చేసిన దొప్ప.

చర్మప్రసేవకం — తిత్తి.

చర్మసారం — శరీరంలో వుండే రసధాతువు.

చర్వణం — అష్టవిధాన్నాలలో వొకటి.

చర్వితం — పళ్ళతో నమలినది.

చర్వ్యం — చతుర్విధాన్నాలలో వొకటి.

చలుకం — మానపరిభాష. ప్రసృతి.

చషకం — సురాపాన పాత్ర.

చక్షుష్యం — కళ్ళకు హితకరం.

చాతుర్జాతం — దాల్చిని, ఏలకులు, ఆకుపత్రికం, నాగకేసరాలు.

చాతుర్భద్రకం — సొంటి, అతివస, తుంగముస్తలు, తిప్పతీగ — ఇవి కలిసి చాతుర్భద్రకం.

చారవాయువు — చల్లని సుగంధవాయువు.

చాలని — జల్లెడ.

చికిత్స — రోగం నిర్ణయించి రకరకాల ఔషధాలు వాడి అది

పోగొట్టడం. ఏమిచేస్తే శరీరంలోవుండే వాతపిత్తకఫాలు సమస్థితికి వస్తాయో అది చికిత్స. వైద్యుడు చేసేపని. ఇది ఆసురి, మానుషి, దైవి అని మూడువిధాలు. చికిత్సచేస్తే ఒకచోట ధర్మం సిద్ధిస్తుంది. ఒకచోట మైత్రి ఏర్పడుతుంది. ఒకచోట ద్రవ్యం లభిస్తుంది. ఒక చోట యశస్సువస్తుంది. ఒకచోట చికిత్సలో నైపుణ్యం కలుగుతుంది. కనక, చికిత్స ఎన్నడూ నిష్ఫలంకాదు.

చికిత్సకుడు — వైద్యుడు. ఈవైద్యుడు ప్రాణాభిసరుడు, రోగాభిసరుడు అని రెండు విధాలు. ప్రాణాభిసరుడు రోగాలు పోగొట్టి ప్రాణాలు నిలిపేవాడు. రోగాభిసరుడు అంటే ప్రాణాలు తీసేవాడు.

చికిత్సాంగం — చికిత్సకు ఏడు అంగాలు. అవి — రోగి, దూతి, వైద్యుడు, ఆయుర్దాయం, ద్రవ్యం, సేవకుడు, మంచిఔషధమున్ను.

చికిత్సాప్రాభృతుడు — వైద్యుడు. ప్రాభృతం అంటే కానుక. చికిత్స చేసి కానుకలు సంపాదించేవాడు.

చికిత్సాసంభారం — రోగికి చికిత్స చేసేటప్పుడు వైద్యుడు తన చికిత్సాలయంలోసమకూర్చి వుంచుకోవలసిన వస్తుసామగ్రి.

౧. పరిచారకులు. వీరు పరిచర్య చేయడంలో కుశలులై వుండాలి. మంచి నడవడి, పరిశుద్ధత, రోగుల యెడల ప్రీతి, అభిమానం, అను కూల్యం కలవారున్నూ అయివుండాలి. సకలకృత్యాలూ చెయ్య గలిగిన్నీ వుండాలి. ఆహారసామగ్రి సిద్ధపరచడంలోనూ సమర్థులై వుండాలి. స్నానం చేయించడం, ఒడలు పిసకడం, రోగులను లేవ తియ్యడం, పడుకోబెట్టడం, ఔషధాలు తయారుచెయ్యడం — వీటిలో సమర్థులూ, హితచింతకులున్నూ అయివుండాలి.

౨. వైద్యుని చెంత కొందరు సభ్యు లుండాలి. వారిలో జంత్రగాత్రా లతో చక్కగా పాడగలవారూ, చక్కని వాద్యగాళ్ళూ, శ్లోకాలకు అర్థం విప్పిచెప్పగలవారూ, మనస్సున కుల్లాసం కలిగేటట్టు

మాట్లాడగలవారూ, పురాణేతిహాసాలు చెప్పగలవారూ, ఇంగిత జ్ఞానం కలవారూ, దేశకాలపరిజ్ఞానం కలవారున్నూ అయివుండాలి.

3. అక్కడ వివిధపక్షులూ, జంతువులున్నూ ఉండాలి. వాటిలో లకుముకిపిట్టలూ, కపింజలములూ, కుందేళ్ళూ, జింకలూ, లేళ్ళూ, నల్లని తోకలతో జింకలూ, పెద్దపెద్ద కడుపులు గల జింకలూ, పొట్టేళ్ళూ సమృద్ధిగా ఉండాలి. రోగాలు లేక, జీవద్వత్సాలై సమృద్ధిగా పాలిచ్చు ఆవులున్నూ అనేకంగా వుండాలి. వాటికి మంచిమేత నీరు సమృద్ధిగా వుండాలి.

4. అక్కడ, నీళ్ళు నిలవ ఉంచుకోడానికీ, తాగడానికీ, చేతులూ, కాళ్ళూ, మొగాలూ కడుక్కోడానికీ, చక్కనిపాత్రలూ, కుండలూ, చెంబులూ, బానలూ, కడవలూ, ఇనుపసామాను, కొయ్య సామాను, మూకుళ్ళు, కవ్వాలూ, చర్మాలూ, గుడ్డలూ, దారాలూ, పత్తీ, ఊలు, మొదలైనవిన్నీ సమృద్ధిగావుండాలి.

5. మంచాలూ, బల్లలూ, కూజాలూ, పరుపులూ, దుప్పట్లూ, దిండ్లూ, రోగుల మలమూత్రాదులు పట్టడానికి తగిన పాత్రలూ, స్వేదం, స్నేహం, అభ్యంగం, ప్రదేహం, పరిషేకం, అనులేపం, వమనం, విరేచనం, ఆస్థాపనవస్తి, అనువాసనవస్తి, నస్యకర్మ - వీటికి కావలసిన ఉపకరణాలూ, రకరకాల కల్వాలూ, శస్త్రాలూ, ధూమనేత్రాలూ, వస్తినేత్రాలూ, చీపుళ్ళూ, త్రాసులూ, మజ్జా, తేనే, బెల్లమూ, లవణమూ, కట్టెలూ, మద్యమూ, సారాయీ, ఇంకా అనేకరకాల సురలూ, కాంజికాలూ, తుషోదకాలూ, మేదకమూ, పెరుగుమీది మీగడా, పులిగంజీ, గోమూత్రమూ ఇత్యాదులున్నూ సర్వసమృద్ధిగా వుండాలి. రకరకాల ధాన్యాలు, పెసలు, మినుములు, కందులు, నువ్వులు, ఉలవలు, రేగుపళ్ళు, ద్రాక్షపండు, నేలగుమ్ముడుపళ్ళు, చిట్టీతపళ్ళు, కరక్కాయలు,

ఉసిరికకాయలు, తాడికాయలు - ఇవిన్నీ సిద్ధంగా వుండాలి. నానా విధాలైన ఔషధాలున్నూ సమృద్ధిగా వుండాలి.

చికిత్స్యుడు — చికిత్స చెయ్యవలసిన రోగి. ఇతను నిజప్రకృతివర్ణాలు చెడనివాడూ, సత్వవంతుడూ, వైద్యభక్తుడూ, జితేంద్రియుడూ ఈలక్షణాలు కలవాడయివుండాలి.

చికిరం — నదీతీరాన, ఇసుకతిప్పలలో ఊరేనీరు.

చిత్రిణి — స్త్రీజాతులు పద్మిన్యాదులు నాలుగు. వాటిలో ఇదొకజాతిస్త్రీ.

చిరటి — ఋతుమతి అయివున్న స్త్రీ.

చిరసుత — చిరకాలానికి ఈనిన ఆవు.

చుంబనం — అంటే ముద్దు. ముద్దుపెట్టుకోదగిన స్థానాలు పది. అవి - మొగం, స్తనాలు, లలాటం, కంఠం, నేత్రాలు, చెక్కిలి, చెవులు, కక్ష, ఊరువులు, భగం, తల —

చులుకం — మానపరిభాష. ఒక ప్రసృతి.

చుల్లి — వంటచేసే పొయ్యి.

చూర్ణం — వస్తువులు మెత్తగాదంచి వస్త్రగాలితం చేసిన గుండ. రెండు మాసాలు దాటితే యిది గుణహీనం అవుతుంది.

చూర్ణాంజనం — మూడు రకాల అంజనాలలో ఇదొకటి.

చూర్ణోదకం — అయిదు శరావాల నీళ్ళలో నాలుగు కర్షాల చూర్ణం కలిపి, రెండుజాములు నిలవ ఉంచి తేరిన నీళ్ళు తీసుకోవాలి. అదీ చూర్ణోదకం.

చేతనాధిష్ఠానం — హృదయం.

చేతనావృత్తి — ఆయువు.

చేష్ట — వాఙ్మనశ్శరీర ప్రవృత్తి.

చైత్యముఖం — కమండలం.

చోష్యం — ఎనిమిది రకాల అన్నంలో ఇదొక రకం.

చాండోద్యోదకం — కొండలమధ్య నిలవవుండి రకరకాల తీగలతో నిండి వుండేది చాండోద్యోదకం.

ఛచ్ఛిక — వెన్నతో కలిసిన మజ్జిగ.

ఛురిక — గొడ్డుఆవు.

ఛోటిక — చిటిక.

జ

జంగమవిషాశ్రయాలు — సర్పాదుల - దృష్టి, శ్వాస, కోరలు, గోళ్లు, మూత్రం, మలం, శుక్రం, చొంగ, స్పర్శ, కాటు, ఋతురక్తం, రాపిడి, గుదం, ఎముక, పిత్తం, శూక (తోక) మొదలైన చోట్ల వుండే ముల్లు - ఈస్థలాలు జంగమవిషం వుండేవి.

జగదున్మాదకం — మద్యం.

జటామాంస్యాదిగణం — ఇదొక సుగంధద్రవ్యగణం. అవి - జటామాంసి, నఖంచిప్పలు, ఆకుపత్రికం, లవంగాలు, గ్రంథిపర్ణం, శైలేయం, గంధపాషాణమున్ను.

జఠరాగ్ని — కోష్ఠాగ్ని.

జలం — నీరు. ఇది అనేకవిధాలు. అన్నీ యిక్కడ రాస్తే గ్రంథ విస్తరం అవుతుంది. కనక, కొద్దిగామాత్రమే రాస్తాను. జలానికి - స్పర్శ, రూప, రస, గంధ, వీర్య, విపాకాలు అని ఏడు దోషాలున్నాయి. స్పర్శదోషం - ఖరత్వం, పైచ్ఛిల్యం, ఉష్ణత్వమున్ను. రూపదోషం - బురద, ఇసక, నాచు, రంగురంగులు - ఇవి ఉండడం. రసదోషం - రుచిగా లేకపోవడం. గంధదోషం- దుర్వాసన. వీర్యదోషం - దప్పిక మొదలైన అనేక వ్యాధులు సంభవిస్తాయి. విపాకదోషం — మలబంధాదికం. నీరు తేరుకోడానికి ఏడు ఉపాయాలున్నాయి. అవి - ఇండుపుగింజ, గోమేధికమణి,

తామరతూళ్లు, నాచు, వస్త్రం, ముత్యం, మణి - ఇవి.

జలయంత్రం — పైని నీరు, కింద మంట, మధ్య రసగంధకాదులు. జలయంత్రస్వరూప మిది. వివరాలు - లోహంతో ఒక పెద్దబాన సిద్ధం చేసుకోవాలి. లోహశరావసంపుటిలో స్వర్ణ రసగంధకాదు లుంచి మేకరక్తంతో లోహకిట్టం నూరి దానితో ఆ శరావసంపుటానికి చీల యిచ్చేది. ఇది చాలామాట్లు చెయ్యాలి. ఇటుక చూర్ణం తుమ్మ చెక్కరసంతో నూరి దానితోనున్నూ చీల యిచ్చేది. ఇది కూడా చాలామాట్లు చెయ్యాలి. అప్పటికి దానికి నీటివల్ల కరిగిపోకుండా వుండే గట్టితనం వస్తుంది. అయినా, శుద్ధ లోహకిట్టం, ఉప్పు — ఇవి బర్రెపాలతో నూరి దానితోకూడా చీలయిచ్చేది. అప్పుడు ఆ శరావసంపుటి లోహబానలో వుంచి నిండా నీళ్ళు పోసి పొయిమీద వుంచి మంటపెట్టేది. ఇది జలయంత్రం.

జాంగమద్రవ్యం — జంగమాల వల్ల లభించిన ద్రవ్యాలు. అవి — తేనె, గోమూత్రం, చేదుకట్టు, వస, మూలుగు, రక్తం, మాంసం, మలం, మూత్రం, తోలు, రేతస్సు, ఎముకలు, స్నాయువులు, శంఖాలు, గోళ్లు, డెక్కలు, వెంద్రుకలు, గోరోజనమున్నూ.

జాంగలదేశం — నీరు తక్కువగా ఉండే ప్రదేశం. అక్కడ చెట్లున్నూ, అల్పంగానేవుంటాయి. పిత్తరక్తవ్యాధు లక్కడఎక్కువగావుంటాయి.

జాడ్యం — శరీరం జడంగా వుండడం. అంటే అలసభావం. జాడ్యం అంటే వ్యాధి పర్యాయమున్నూ.

జాతీద్వయం — జాజికాయ, జాపత్రిన్ని.

జ్ఞానవతి — రెండు విధాలైన పరిషత్తులలో ఇదొకటి. జ్ఞానవంతులున్న పరిషత్తుకి ఈపేరు.

జిహ్వానిర్లేఖని — పళ్ళు తోముకున్నప్పుడు నాలుక గీసుకునే బద్ద. ఇది బంగారం, వెండి, ఇత్తడి — వీటిలో దేనితో నైనా చేయించుకో

వచ్చు. పొడుగు పన్నెండు అంగుళా లుండాలి. అంచులు మృదువు గానున్నూ వుండాలి.

జీరకద్వయం — తెల్లజీలకర్ర, నల్లజీలకర్ర.

జీవకాదిపంచమూలం — జీవకం,ఋషభకం, మేద, మేహామేద,జీవంతిన్నీ.

జీర్ణాంతికం—నిన్న భుజించినఆహారం జీర్ణంఅయినతరవాతచేసే ఘృతపానం.

జీర్ణాహారం — ఆహారం జీర్ణం అవుతున్న అవస్థ.

జీవంత్యాదివర్గం — ఇదే జీవనీయవర్గం.

జీవద్వంద్వం — జీవకం, ఋషభకమున్ను.

జీవనం — ఆవులు మొదలైన పశుధనం.

జీవనం — ఓజోవృద్ధికరం.

జీవనార్హం — పాలు.

జీవనీయం — నెయ్యి.

జీవనం — ఓజస్సు వృద్ధిచేసేది.

జీవనపంచమూలం — పిల్లి తేగలు, పెగ్గుమ్ముడు, పాలకూర, జీవకం, ఋషభకమున్ను.

జీవనీదశకం — జీవనీయగణంలో చెప్పిన ౧౦ వస్తువులున్ను.

జీవనీయగణం — పాలకూర, కాకోళి, క్షీరకాకోళి, మేద, మహామేద, ముద్గపర్ణి, మాషపర్ణి, జీవకం, ఋషభకం, యష్టిమధుకమున్ను.

జీవమందిరం — శరీరం.

జీవవత్స — బ్రతికివున్న బిడ్డలు కలస్త్రీ.

జీవశోణితం — జీవపోషక మైన శుద్ధరక్తం. శుద్ధరక్తమో రక్తపిత్త సంబంధ మైన రక్తమో తెలుసుకోవా లంటే, అది నూలుగుడ్డమీాద వేసి కడిగేది. గుడ్డ ఎర్రగానే వుంటే అది జీవరక్తం. అది అన్నంలో నయినా పిండిలోనైనా కలిపిపెడితే కుక్కలు తింటాయి. ఆవిధంగా కూడా శుద్ధరక్తం తెలుసుకోవచ్చు.

జీవాదానం — జీవరక్తం ఎండిపోడం.

జీవాపగమం — షడ్ధాతువులు విడిపోడం. మృత్యువు.

జీవితం — ఆయువు.

జీవితాభిసరుడు — జీవనరక్షకుడు. అంటే వైద్యుడు.

జృంభ — ఆవులింత. నోటితో గాలి లోపలికి పీల్చి నోరుబాగా విప్పి మళ్ళీ ఆ గాలి విడిచిపెట్టడం. అప్పుడు కన్నీళ్లు వస్తాయి.

జేంతాకస్వేదం — స్వేదకర్మలలో ఇదొకటి. జేంతాకం.అంటే చుట్టు గుడిసె. ఊరికి తూర్పునఅయినా, ఉత్తరానఅయినా అది నిర్మించుకోవాలి. అక్కడి మట్టి నల్లనిది, లేక బంగారు ఛాయకలది అయి వుండాలి. చెట్లూ చేమలూ అక్కడ దిట్టంగా వుండాలి. జలాశయమున్నా ఒకటి వుండాలి. ఆ జలాశయానికా గుడిసె అభిముఖంగా, అంటే దాని ద్వారం నీటి కేడెనిమిది మూరల దూరాన ఉండేటట్టు జలాశయానికి పడమట నైనా, దక్షిణాన అయినా వుండాలి. దాని ఎత్తు పదహారు మూరలు. దాని చుట్టుకొలత కూడా పదహారు మూర లుండాలి. దానికి చుట్టూ గవాక్షా లుండాలి. గోడలూ నేలా అంతా మట్టితో పూతపెట్టాలి. అందులో గోడకు చేర్చి ఇటూ అటూ ద్వారం దాకా చుట్టూ ఒక అరుగుకట్టాలి. దాని వెడల్పూ ఎత్తూకూడా మూరెడేసి వుండాలి. ఆగుడిసెమధ్య నాలుగు మూరల అడ్డుకొలతగల ఒక కుండు కట్టాలి. అది మనిషి యెత్తున పొగ పోడానికి తగిన ఏర్పాటుతో వుండాలి. దానికి చుట్టూ అనేక రంధ్రాలుండాలి. ఆకుండు చంద్రకట్టెలతో నైనా, ఏపికట్టెలతో నైనా నింపి నిప్పుపెట్టాలి. ఆకర్రలు బాగామండి, పొగా, మంటా తగ్గిపోయాక —

రోగిని వాతహరతైలం శరీరం అంతటా పట్టించి పైని బట్టలు కప్పి, అందులో ప్రవేశపెట్టాలి.

రోగి, లోపలవున్న చుట్టుతిన్నెమీద ఉండుండి పక్క మార్చు కుంటూ పడుకోవాలి. మిక్కిలీ చెమట పట్టడంవల్ల మూర్ఛ వస్తున్నట్టుండవచ్చు. అయినా అరుగు విడిచిపెట్టగూడదు. అరుగు దిగనే కూడదు. కొంతసేపటికి శరీరంలోవుండే మలాలన్నీ చెమట రూపాన బయటికి వెళ్ళిపోతాయి. స్రోతస్సు లన్నీ తెరుచు కుంటాయి. శరీరం తేలిక అవుతుంది. స్తంభం, సుప్తి, గురుత్వం – ఇలాంటి వన్నీ తొలగిన్నీ పోతాయి. అప్పటికి స్వేదకర్మ ముగిసిం దన్నమాట.

అప్పుడు రోగి అరుగుమీదుగానే ద్వారంచేరి మెల్లిగా బయటికి రావాలి. కాని వెంటనే చల్లని నీళ్ళలో స్నానం చెయ్యగూడదు. తాకనే కూడదు. అప్పుడు శరీరానికి చల్లని నీళ్ళు తగిలితే శరీ రంలో వుండే వేడి చర్రున నెత్తికెక్కి కళ్ళు చెడిపోతాయి. కొంత సేపటికి ఉక్క, చెమటబాధ తగ్గిపోతాయి. మరొక క్షణం వేచి వుండి అప్పుడు సుఖోష్ణమైన నీళ్ళతో చక్కగా స్నానంచేసి విధ్యుక్తప్రకారం భోజనం చెయ్యాలి. ఇది జేంతాకస్వేదం.

జ్ఞానేంద్రియం – నేత్రాది బుద్ధీంద్రియాలు. అంటే, శ్రోత్రం, త్వక్కు, చక్షుస్సు, జిహ్వా, ఘ్రాణమున్ను.

జ్ఞానేంద్రియ విషయాలు – జ్ఞానేంద్రియాలు అయిదింటికీ విషయాలు. అవి – శ్రోత్రానికి శబ్దం. త్వక్కుకు స్పర్శ. చక్షుస్సుకు రూపం. జిహ్వాకు రసం. ఘ్రాణానికి గంధమున్ను.

జ్యోత్స్నావృక్షం – దీపవృశమ్యా.

జ్వరఘ్నవర్గం – సుగంధి, చక్కెర, పాఠ, మంజిష్ఠ, ద్రాక్ష, గోగు, చిట్టీత, కరక, ఉసిరి, తాడిన్నీ.

జ్వరాగ్ని – జ్వరంవల్ల కలిగే సంతాపం.

జ్వరాధిష్ఠానం – శరీరం. మనస్సున్నూ.

ట

టంకం — మానపరిభాష. ఒక ధరణం.

టంకయంత్రం — ఇదే ఊర్ధ్వనళికాయంత్రం.

డ

డమరుయంత్రం — ఔషధాలు వండడానికి ఉపయోగించే యంత్రాలలో ఇదొకటి.

డోలాయంత్రం — రససంస్కారానికి ముఖ్యంగా ఉపకరించే ఒక యంత్రం. ఇతర ఔషధాలు కొన్ని స్విన్నం చెయ్యడానికిన్నీ ఇది ఉపయోగిస్తుంది.

త

తండులధావనం — బియ్యపు కడుగు.

తండులోదకం — బియ్యాని కెనిమిది రెట్లు నీళ్ళు పోసి, బాగా పిసికి ఉంచి తేరిన నీరు తీసుకునేది. దీనికే కలి అనిన్నీ పేరు.

తంత్రకారులు — వీరు వైద్యశాస్త్రీయాలైన ముఖ్యగ్రంథాలు రచించిన వారు. వీరు — అగ్నివేశుడు, భేలుడు, జతూకర్ణుడు, పరాశరుడు, హారీతుడు, క్షారపాణి — ఇత్యాదులు.

తంత్రయుక్తి — పరదుర్వాదం ఖండించి, స్వకీయవాదం పోషించుకునే శాస్త్రీయమైన యుక్తి.

తంద్ర — నిద్రలో వున్నప్పుడు లాగే శబ్దస్పర్శాది ఇంద్రియ పరిజ్ఞానం వుండదు. శరీరం బరువుగా వుంటుంది. ఆవలింతలు వస్తాయి. బడలిక యెక్కువగా వుంటుంది. ఆస్థితి పేరు తంద్ర.

తక్రం — అంటే చల్ల - మజ్జిగ. ఇది మస్తు, మథితం, ఉదశ్విత్తు, ఘోలం అని నాలుగు రకాలు.

రెండు రెట్లు నీళ్లుకలిపి చిలికినది మస్తు. నీళ్ళుకలపకుండా చిలికి వస్త్రంతో వడపోసినది మథితం. సగం నీళ్లు కలిపి చిలికినది ఉద శ్విత్తు. నాలుగోవంతు నీళ్లు కలిపి చిలికి, వెన్న తియ్యకుండా వుంచేసినది ఘోలం. మరిన్నీ యీమజ్జిగ, ఉద్ధృతం, అనుద్ధృతం, స్వల్పోద్ధృతం-అని మరిమూడు విధాలుగా వుంటుంది. వెన్న తీసేసినది ఉద్ధృతం. తీసివెయ్యనిది అనుద్ధృతం. కొంచెంమాత్రమే తీసినది స్వల్పోద్ధృతం.

తక్రకూర్చిక — పాలలో మజ్జిగ కలిపి కాచితే విరిగిపోయి సారం అంతా ముద్దగానూ, ద్రవం అంతా నీరుగానూ విడిపోతుంది. ఇదే తక్ర కూర్చిక.

తక్రపిండం — పాలలో మజ్జిగ కలిపి కాచితే విరిగిపోయి ముద్దగా విడి పోయినది తక్రపిండం.

తటాకం — ప్రశస్తమైన భూమిలో తవ్విన చెరువు.

తన్మాత్రలు — తామసాహంకారంవల్ల తల్లక్షణాలయిన తన్మాత్రలు పుట్టాయి. ఇవి శబ్దతన్మాత్ర, స్పర్శతన్మాత్ర, రూపతన్మాత్ర, రస తన్మాత్ర, గంధతన్మాత్ర — అని అయిదు.

తన్మాత్రవిశేషాలు — శబ్దం, స్పర్శ, రూపం, రసం, గంధం — ఇవి తన్మాత్రవిశేషాలు. ఇవి స్థూలంగా సుఖదుఃఖాలకు కారణం అవుతాయి.

తరుణదధి — పశువు ఈనిన తరవాత పదిహేను దినాలు గడిచాక సిద్ధం చేసిన పెరుగు.

తరుణి — ౧౬ - ౩౨ ఏళ్ళ వయసుగల స్త్రీ.

తర్పణం — తృప్తికరం.

తర్పణకషాయం — అయిదు రెట్లు నీళ్ళు పోసి, ఒక భాగం మిగిలేటట్టు కాచిన కషాయం.

తాటాకోదకం — తటాకం అంటే చెరువు. ఆ చెరువులో ఎన్నాళ్లు ఉండినా చెడిపోక కషాయమధురంగా వుండే జలం తాటాకోదకం.

తాపస్వేదం — స్వేదకర్మలలో ఇదొకటి. వస్త్రం, ఫాలం - (అంటే యినపకారు) అరిచెయ్యి - ఇవీ, ఇలాంటివీ నిప్పుమీద వెచ్చచేసి రోగి శరీరం తాకితే చెమట పుడుతుంది. ఇదీ తాపస్వేదం.

తామసగుణాలు — ఎప్పుడూ దుఃఖిస్తూవుండడం, నాస్తికత, అధర్మ శీలత్వం, బుద్ధిమాంద్యం, అజ్ఞానం, దుర్బుద్ధి, సోమరితనం, నిద్ర మత్తు - ఇవి తామసగుణాలు.

తిక్తవర్గం — చేదురుచి కల ద్రవ్యాలు. ఇవి - సరస్వతీతీగ, వెదురుబోడు, పసుపు, మానుపసుపు, కొడిశపాలవిత్తులు, ఉలిమిరి, కాంద్రేగు, సప్తపర్ణి, వాకుడు, పెద్దములక, చోరపుష్పిక, ఎలుకచెవి ఆకు, తెగడ, చేదుబీర, కాకర, వాకుడు, జాపత్రి, శంఖపుష్పి, ఉత్త రేణి, కానుగు, కోకరోహిణి, జయంతి, సువర్చల, గలిజేరు, వృశ్చికాలి, జ్యోతిష్మతిన్నీ.

తిక్తాద్వయం — తిక్త, కాకతిక్త.

తిరస్కరిణి — తెర.

తిర్యక్పాతనం — రసశుద్ధిక్రియలలో ఇదొకటి.

తిర్యగ్యంత్రం — పాదరసశుద్ధి చేసే టప్పుడు తిర్యక్పాతన క్రియకు ఉప యోగించే యంత్రం.

తిలచూర్ణం — నెయ్యి మొదలైన చమురులతోనూ, పాణితంతోనూ కలిసిన నువ్వులపిండి.

తిలపిష్టకం — తెలకపిండి.

తీక్ష్ణాగ్ని — జఠరాగ్నులు నాలుగింటిలోనూ ఒకటి.

తుండాహతదష్టకం — పళ్ళతో కాటు వెయ్యి నక్కరలేదు. కొన్ని జంతువుల చొంగపడితే చాలు, శరీరంమీద ఆభాగాన దంశం కన

పడుతుంది. ఇది అది.

తుల — మానపరిభాష. నూరు పలాలు. ఎనిమిదివందల తులాలెత్తు.

తులసిచెట్టు — ఇది క్షుద్రపత్రతులసి, గంధతులసి, కృష్ణతులసి, బిల్వ గంధతులసి, శ్వేతతులసి, బర్బరీతులసి - అని ఆరు విధాలు.

తులాబీజం — గురివింతగింజ.

తులాయంత్రం — గుండ్రని రెండు మూసలు. వాటికి ఒక్కొక్క రంధ్రం. ఒకదానిలో గంధకచూర్ణం, మరోదానిలో పాదరసమూ ఉంచి రెండూ ఒక సన్నని గొట్టంతో. కలిపి, గొట్టం కలిసినచోట చీలమన్ను పూసి వాలుకాయంత్రంలో వుంచి గంధకం వున్న మూసకింద మంటపెట్టేది. ఇది తాళకం, గంధకం, లోహం - వీటి జారణం కోసం ఏర్పడినది.

తుష్టి — చిత్తపరితోషం.

తూలవతి — దూది పరుపు.

తృణపంచమూలం — పంచమూలాలలో ఇదొక రకం. అవి — కుశదర్భ, రెల్లుదర్భ, కాకివెదురు, దర్భ, చెరుకున్నూ.

తృణరాజవర్గం — పోకచెట్టు, తాడిచెట్టు, హింతాలవృక్షం, తాలవృక్షం, మొగలిచెట్టు, ఖర్జూరవృక్షం, కొబ్బరిచెట్టున్నూ.

తృణవృక్షాలు — తృణరాజవర్గంలోని చెట్లు.

తృణసంజ్ఞకం — తృణపంచమూలాలు.

తృణౌకం — గడ్డియిల్లు.

తృతీయత్రిఫలం — జాజికాయ, ఏలకులు, లవంగాలున్నూ. వీటికే సుగంధి త్రిఫలాలనిన్నీ పేరు.

తృతీయమదం — మద్యపానంవల్ల కలిగే అవస్థలకే మదాలని పేరు. ఇవి నాలుగు. ఇది మూడో మదం. ఈ మదం వచ్చేదాకా మద్యపానం చేసినవాడు - అగమ్యాలకు వెరవడు. గురుదార

గమనానికూడా జంకడు. అభక్ష్యాలు విడిచిపెట్టడు. తన రహస్య విషయాలన్నీ పైకి చెప్పేస్తాడు. కృత్యాకృత్య వివేక శూన్యుడై అస్వతంత్రుడయిపోతాడు.

తృప్తిఘ్నవర్గం — కఫం ప్రకోపించి కడుపు నిండివున్నట్టుండే అవస్థను తొలగించే వస్తువులు. అంటే, కఫహరద్రవ్యాలు. అవి - సొంటి, చవ్యం, చిత్రమూలం, వాయువిడంగాలు, చాగనార, తిప్పతీగ, వస, తుంగముస్తలు, పిప్పళ్ళు, పాదిరిన్నీ.

తృష్ణానిగ్రహవర్గం — దప్పిక అడగించే వస్తువులు. అవి — సొంటి, దూలగొండి, తుంగగడ్డలు, పర్పాటకం, చందనం, నేలవేము, తిప్పతీగ, కురువేరు, ధనియాలు, చేదుపొట్ల.

తేజోయంత్రం — దీనికే లంబికాయంత్రం అనీ, అర్కయంత్రం అనిన్నీ పేరు. ద్రావకం తీయవలసిన వస్తువులు ఒక పెద్దకుండలో సగం వరకూ చేర్చి యుక్తప్రమాణం నీళ్ళుపోసేది. దాని ముఖాన కింది కుండకు సంబంధం గల ఒకగొట్టమూ, బయటికి సంబంధంగల ఒక గొట్టమూ ఏర్పాటుచేసివున్న యంత్రం బిగించి చీలయిచ్చేది. పై యంత్రంలో చన్నీళ్లుపోసి అవి వేడెక్కితే తీసివేసి మళ్ళీ చన్నీళ్ళు పోస్తూవుండాలి. కింది కుండకింద మంట పెడితే మూలికలు ఉడికి ఆవిరి, కిందిగొట్టములోనుంచి బయట అమర్చిన సీసాలో ప్రవేశించి ద్రావకం అయిపోతుంది.

తైజసం — త్రివిధ అహంకారాలలో ఇదొకటి. ఇదిరాజసం.

తైలం — అంటే నూనె. ఇది పద్ధెనిమిది రకాలు. అవి — నువ్వులనూనె, ఆవనూనె, కుసుమనూనె, అవిశనూనె, ధనియాలనూనె, ఆముదం, కానుగనూనె, ఇంగుదీనూనె, నిమ్మనూనె, తానికాయనూనె, వాఖిలినూనె, జ్యోతిష్మతీనూనె, కరకనూనె, ఇప్పనూనె, కోశామ్రనూనె, చిత్రానూనె, కర్పూరతైలం, ములుదోస నూనె — అని,

తైలకిట్టం — తెలకపిండి.

తైలద్రోణి — అంటే నూనెతో నిండిన కఱ్ఱతొట్టె. ఇది మనిషి పొడుగునా వుంటుంది. ఓషధులు వేసి తయారుచేసిన నూనె ఇందులో నింపుతారు. అందు రోగిని పడుకోబెడతారు. ఇదొక చికిత్సాపద్ధతి. ఇది మళయాళ దేశంలో ఎక్కువగా వాడుకలో వున్నట్టు తెలుస్తుంది.

తైలమూర్ఛ — ఔషధాలలో వాడేనూనెకి ముందు మూర్ఛనసంస్కారం చేసి మరీ వాడాలి. అలాచేస్తే దుర్గంధంపోయి పరిమిళం వస్తుంది. గుణకారిన్నీ అవుతుంది.

తోదనం — సూదులతో గుచ్చుతున్నట్టూ, కత్తితో కోస్తున్నట్టూ కలిగే బాధ.

తోలకం — మానపరిభాష. ఒక తులం.

త్రయోదశస్వేదాలు — చరకమతంలో స్వేదకర్మ పదమూడు విధాలు. అవి - సంకరస్వేదం, ప్రస్తరస్వేదం, నాడీస్వేదం, పరిషేకస్వేదం, అవగాహస్వేదం, జేంతాకస్వేదం, అశ్మఘనస్వేదం, కర్షూస్వేదం, కుటీస్వేదం, భూస్వేదం, కుంభికాస్వేదం, కూపస్వేదం, హోలకస్వేదమున్ను.

త్రసరేణువు — మానపరిభాష. ముప్ఫయి పరమాణువులు ఒక త్రసరేణువు.

త్రింశపత్రం — కలవపువ్వు. ముప్ఫయి రేకలు కలది.

త్రికంటకం — వాకుడు, దూలగొండి, పల్లేరున్ను.

మతాంతరం:— పెద్దములక, చిన్నములక, దూలగొండిన్ని.

త్రికటుకం — సొంటి, పిప్పలి, మిరియాలున్ను.

త్రికత్రయం — త్రికటుకాలు, త్రిఫలాలు, త్రిమదాలు — వీటి సమభాగాలు.

త్రికర్షికం — సొంటి, అతివస, తుంగముస్తలున్ను.

త్రిగంధం — దాల్చిని, ఆకుపత్రికం, ఏలకులున్ను.

త్రిగుణాలు — సత్వ రజ స్తమోగుణాలు.
త్రిజాతకం — దాల్చిని, ఏలకులు, ఆకుపత్రికమున్ను.
త్రిదీప్యం — వాము, కురాసానివాము, అజామోదమున్ను.
త్రిదోషం — వాత పిత్త కఫాలు.
త్రిదోషసమం — వాతపిత్తకఫాలు ఎచ్చుతక్కువలు లేకుండా సమస్థితిలో వుండడం. ఇది ఆరోగ్యస్థితి.
త్రిపటు — బిడాలవణం, సైంధవలవణం, కాచలవణమున్ను.
త్రిఫల — కరక తాడి ఉసిరికలు.
త్రిఫల — మహాత్రిఫల, లఘుత్రిఫల, సుగంధత్రిఫల, మధురత్రిఫల అని నాలుగు విధాలు. కరక తాడి ఉసిరికలకే మహాత్రిఫల అనిన్నీ పేరు. పెగ్గుముగ్దు, ఖర్జూరం, చిట్టీతపండు — ఇది లఘుత్రిఫల. ద్రాక్షపండు, ఖర్జూరపండు, దానిమ్మపండు — ఇది మధురత్రిఫల. జాజికాయ, ఏలకులు, లవంగాలు — ఇది సుగంధత్రిఫల. జాజికాయ, పోక, లవంగం — ఇది మతాంతర సుగంధత్రిఫల.
త్రిబల — పచ్చపువ్వులబల, నాగబల, తెల్లపువ్వులబల.
త్రిమదం — వాయువిడంగాలు, తుంగముస్తలు, చిత్రమూలం.
త్రిమదద్వితయం — త్రిమదాలూ, త్రిఫలాలూ కలిసినది.
త్రిమధు — తేనె, నెయ్యి, చక్కెర.
త్రిమధురం — నెయ్యి, చక్కెర, తేనె. దీనికే మధురత్రయమనిన్నీ పేరు.
త్రిలవణం — సౌవర్చలవణం, సైంధవలవణం, బిడాలవణమున్ను.
త్రిలోహం — బంగారం, వెండి, రాగిన్ని.
త్రిలోహకం — పైది చూడు.
త్రివర్గం — త్రికటుకాలు, త్రిఫలాలు, త్రిమదాలున్ను.
త్రివర్గం — ధర్మం, అర్థం, కామమున్ను.
త్రివర్గద్వితయం — త్రిఫలాలు, త్రిమదాలున్ను.

త్రివర్ణకం — త్రికటుకాలు, త్రిఫలాలు, త్రిజాతకాలున్ను.

త్రివిధాయతనం — రోగకారణాలు మూడు. అవి — ఇంద్రియార్థాతియోగం, కర్మాతియోగం, కాలాతియోగమున్ను. ఇంద్రియములకూ, ఇంద్రియార్థాలైన శబ్దస్పర్శరూపరసగంధాలనే ఇంద్రియాలకూ అతియోగం ఇంద్రియార్థాతియోగం. శరీరానికీ వాక్కులకూ మనస్సుకూ సంబంధించిన వ్యాపారరూపమైన కర్మకు అతియోగం కర్మాతియోగం. శీతోష్ణరూపమైన కాలానికి అతియోగం కాలాతియోగం.

త్రివిధద్రవ్యాలు — జంగమాలు, పార్థివాలు, ఔద్భిదాలు అని ద్రవ్యాలు మూడు విధాలు.

త్రివిధనస్యాలు — విరేచననస్యం, బృంహణనస్యం, శమననస్యం - అని నస్యకర్మ మూడు విధాలు.

త్రివిధబలం — సహజం, కాలజం, యుక్తికృతం అని బలం మూడు విధాలు.

త్రివిధరోగమార్గాలు — రోగమార్గాలు మూడు. అవి — శాఖలు, మర్మాస్థిసంధులు, కోష్ఠమున్ను.

త్రివిధరోగాలు — నిజరోగాలు, ఆగంతురోగాలు, మానసికరోగాలు అని రోగాలు మూడు విధాలు.

త్రివిధవస్తికర్మలు — చికిత్స ప్రారంభించడానికి ముందు వస్తికర్మ తప్పకుండా చెయ్యాలి. అది నిరూహవస్తి అనువాసనవస్తి, ఉత్తరవస్తి — అని మూడు విధాలు.

త్రివిధవైద్యులు — వేషధారి, సిద్ధసాధితుడు, వైద్యగుణయుక్తుడు — అని వైద్యులు మూడు రకాలు.

త్రివిధౌషధాలు — దైవవ్యపాశ్రయం, యుక్తివ్యపాశ్రయం, సత్వావజయం — అని ఔషధాలు మూడు రకాలు.

త్రివృతస్నేహం — నెయ్యి, నూనె, మజ్జ (మూలుగు), వస (క్రొవ్వు) మొదలైన చమురు దినుసులలో ఏ మూడైనా కలిస్తే దానికి త్రివృత స్నేహం అని పేరు.

త్రివృతాదిగణం — తెగడ, సుగంధి, నేపాళాలు, ద్రవంతి, సప్తల, శంఖిని, విషాణిక, కవాక్షి, ఛగలాంత్రి, స్నుక్కు, సువర్ణక్షీరి, చిత్రమూలం, కిణిహి, కుశ, కాశ, తిల్వకం, కంపిల్లకం, పాటల, పోక, హరీతకి, ఆమలకం, తాడికాయ, నీలిని, చతురంగుళం, ఆముదం, కానుగు, మహావృక్షం, సప్తపర్ణి, జిల్లేడు, జ్యోతిష్మతిన్నీ.

త్రివేణి — గంగ, యమున, సరస్వతి - ఈమూడు నదులూ సంగమించే స్థలం.

త్రిశర్కర — గుడోత్పన్న, హిమోత్పన్న, మధుర — అని శర్కర మూడు విధాలు.

త్రిసమం — కరక, సొంటి, తిప్పతీగ —

త్రిసవనం — ప్రాత్రస్సంధ్య, మాధ్యాహ్నికసంధ్య, సాయంసంధ్య - ఈ త్రికాలాలలోనూ చేసిన స్నానం.

త్రిసుగంధం — దాల్చిని, ఏలకులు, ఆకుపత్రికమున్నూ.

త్రిసూత్రం — హేతు లింగ ఔషధజ్ఞానం.

త్రిస్కంధం — హేతు లింగ ఔషధజ్ఞానం.

త్రిహిమం — చందనం, రక్తచందనం, పీతచందనమున్నూ.

త్రిక్షారం — యవక్షారం, సర్జిక్షారం, టంకణ (వెలిగారం) క్షారమున్నూ.

త్రుటీద్వయం — పిన్నఏలకులు, పెద్దఏలకులున్నూ.

త్ర్యంజనం — కాలాంజనం, పుష్పాంజనం, రసాంజనమున్నూ.

త్ర్యూషణం — సొంటి, పిప్పళ్ళు, మిరియాలున్నూ.

త్వక్పంచకం — మర్రి, మేడి, రావి, జువ్వి, వేతస పట్టలు.

త్వక్శూన్యత — స్పర్శజ్ఞానం లేకపోవడం.

త్వక్సారాలు — తెగడ, సన్నరాస్న, చిత్రమూలం, నీలి, సుగంధిన్ని, ఇత్యాదులు.

త్వచ్యం — చర్మానికి హితకరం.

ద

దండాహతం — ఒకపాలు నీళ్ళు, మూడు పాళ్లు పెరుగున్నూ కలిపి చిలికిన చల్ల.

దంతధావనకాష్ఠం — ఇది ౧౨ అంగుళాల పొడుగు ఉండాలి. చిటికెన వేలంత లావుగా వుండాలి. సాఫుగా - కణుపులు లేకుండా పురుగు నాకనిదిగా వుండాలి. వేప, చండ్ర, యష్టిమధుకం, కానుగు, జిల్లేడు, మద్ది - ఇత్యాది చెట్ల చిగురురొబ్బలు వాడవచ్చు. కరవీరం, చింత, పొగడ, వేగిసపుల్లలున్నూ వాడవచ్చునని ముళ్ళు గలవి అన్నీ వాడవచ్చుననిన్నీ మతాంతరం. ఏపుల్లలైనా వగరు, తీపి, చేదు, కారం - ఈరసాలు గలవి శ్రేష్ఠం. వగరుగల వాటిలో చండ్ర, చేదున్నవాటిలో వేప, తీపిగలవాటిలో యష్టిమధుకం, కారపువాటిలో కానుగు చాలా మంచివి. కాని, పోక, తాల, హింతాల, ఖర్జూర, మొగలి, కొబ్బరి, తాడి, ఈచెట్ల ఈనెలతో మాత్రం ఎప్పుడూ పళ్ళు తోముకోగూడదు.

దధి — అంటే పెరుగు. ఇది మందకదధి, మధురదధి, మధురామ్లదధి, అమ్లదధి, అత్యమ్లదధి - అని అయిదు రకాలు.

దధికూర్చిక — పెరుగుకలిపి కాచినపాలు. విరిగిపోయి సారంఅంతా ముద్దగానూ, ద్రవంఅంతా నీరుగానూ విడిపోతుంది. అదే దధికూర్చిక.

దధిచారం — కవ్వం.

దధిద్రప్సం — పలచని పెరుగు.

దధిమండం — మజ్జిగతేట.

దధిమండశాకం — పెరుగుమీాది తేట.

దధిసరం — పెరుగుమీాద కట్టిన మీాగడ.

దధిసక్తులు — పెరుగులో నానబెట్టిన అటుకులు.

దధిస్నేహం — మీాగడ.

దధిస్వేదం — చల్ల.

దశమూత్రకం — ఏనుగు, దున్నపోతు, లొట్టిపిట్ట, ఆవు, మేక, మేషం, గుర్రం, గాడిద, నర, నారి — మూత్రం.

దశమూలం — మారేడు, దుండిగం, పెగ్గుమ్ముడు, కలిగొట్టు, తక్కెల, ముయ్యాకుపొన్న, కోలపొన్న, వాకుడు, పెద్దములక, పల్లేరున్ను.

దశశాకం — పట్ట, ఆకు, వేరు, పండు, కాడ, మొలక, పువ్వు, కపికచ్ఛు, పర్పటకం, కలబంద - ఇవి.

దక్షిణాయనం — సూర్యుడు కర్కటకరాశిలో ప్రవేశించినది మొదలు మకరంలో ప్రవేశించేదాకా వుండినకాలం.

దానం — చెట్టుతొర్రలో పుట్టిన తేనె.

దారకర్మ — వివాహం.

దారుణకర్మ — మెత్తని కురుపులను గట్టిపరచడం.

దాలం — ఎనిమిది రకాల తేనెలలో ఇదొకటి.

దాహప్రశమనవర్గం — వరిపేలాలు, చందనం, నేలగుమ్ముడు, యష్టిమధుకం, చక్కెర, నల్లకలువ, నట్టివేరు, సుగంధిపాల, తిప్పతీగ, కురువేరున్ను.

దాక్షిణాత్యం — కొబ్బరిచెట్టు — ఇది దక్షిణదేశీయవృక్షం.

దినచర్య — పగటిపూట చెయ్యవలసిన కార్యక్రమం. వివరాలు - బ్రాహ్మముహూర్తంలో నిద్ర మేలుకోవాలి. ఇష్ట దేవతాపూజ చేసుకోవాలి. పెరుగు, నెయ్యి, అద్దం, మారేడు, గోరోచనం - ఇత్యాదులు చూడాలి. తాకాలి. నేతిలో తనముఖం చూసుకోవాలి.

దంతధావనం, నాలుక గీసుకోవడం, మొగం కడుక్కోవడం, తైలాభ్యంగం, స్నానం, భోజనం — ఇత్యాదులున్నూ.

దివసభోజనం — అంటే పగటి భోజనసమం. ఔషధం పుచ్చుకోవలసిన సమయాలలో ఇదొకటి. అపానవాతం ఎక్కువగా వుండినా, అరోచకం వుండినా భోజనం ప్రారంభించగానే ఔషధం పుచ్చుకోవాలి. సమానవాతం ప్రకోపించివుండినా, అగ్నిమాంద్యం వుండినా భోజనం సగం అయిన తరవాత ఔషధం పుచ్చుకోవాలి. వ్యానవాతం ప్రకోపించివుంటే భోజనం కాగానే ఔషధం పుచ్చుకోవాలి. ఎక్కిళ్ళు, ఆక్షేపకవాతం, కంపవాతం — ఇవి ఉంటే భోజనానికి ముందూ వెనకా కూడా ఔషధం పుచ్చుకోవాలి.

దివాస్వాపం — అంటే పగటినిద్ర. ఒక్క గ్రీష్మకాలంలోతప్ప తక్కిన సర్వకాలాల యందూ ఇది నిషిద్ధం. అయితే, దేశకాలాల ననుసరించి కొందరికి పగటినిద్ర అలవాటయి వుంటుంది. వారికీ, రాత్రి చాలాసేపు మేలుకున్నవారికీ మాత్రం పగటినిద్ర నిషేధం కాదు. ఇంతే కాక — స్త్రీలంపటులు, ఎక్కువగా నడిచేవారు, వాహనాలెక్కి తిరిగేవారు, అతిసారరోగులు, దప్పికకలవారు, శ్రమపడ్డవారు, శూల, శ్వాసవ్యాధి, ఎక్కిళ్ళు, వాతవ్యాధులున్నూ కలవారు, క్షీణించివుండినవారు, కఫం క్షీణించినవారు, పిల్లలు, మత్తులు, వృద్ధులు, రసాజీర్ణం కలవారు, భోజనం చెయ్యనివారు — వీరికిన్నీ పగటినిద్ర నిషిద్ధం కాదు.

దివ్యపంచామృతం — సమభాగాలుగా గ్రహించిన ఆవునెయ్యి, ఆవుపెరుగు, ఆవుపాలు, తేనె, చక్కెరలు.

దివ్యోదకం — ఆకాశజలం.

దీనారం — మానపరిభాష. నాలుగు మాషాల యెత్తు.

దీపనం — రసనంస్కారాలలో వొకటి.

దీపనం — ఆరో భాగం మిగిలేటట్టు కాచిన కషాయం.

దీపనం — అగ్నిదీప్తికరం. ఆకలిపుట్టించేది.

దీపనవస్తి — తేనె, నెయ్యి, పాలు, నూనె — ఇవి ఒక్కొక్కటి రెండేసి పలాలు. బోడతరం, సైంధవలవణం — ఇవి ఒక్కొక్క కర్షం - వీటితో చేసేది దీపనవస్తి. దీనికి యాపనవస్తి అనిన్నీ పేరు.

దీపనీయం — అగ్నిదీపికరం.

దీపనీయవర్గం — అంటే అగ్నిదీప్తికర ద్రవ్యాలు. అవి — పిప్పళ్ళు, పిప్పలిమోడి, చవ్యం, చిత్రమూలం సొంటి, అమ్లవేతసం, మిరియాలు, అజామోదం, నల్లజీడిగింజల పప్పు, ఇంగువ —

దీపనీయౌషధం — అగ్నివృద్ధి కరౌషధం

దీపనౌషధం — తిన్నది జీర్ణంకాకుండానే మళ్ళీ ఆకలి పుట్టించే సదాప మొదలైనవి దీపనౌషధాలు.

దీర్ఘిక — మూడువందల ధనుస్సుల పరిమాణం గల చెరువు.

దుఃఖత్రయం — ఆధ్యాత్మికం, ఆధిభౌతికం, ఆధిదైవికం అని దుఃఖం మూడు విధాలు.

దుగ్ధకందగణం — అంటే దుగ్ధప్రధానాలైన దుంపలు. అవి — పెన్నేరు నేలతాడి, నేలగుమ్ముడు, పిల్లితేగలు, పాలగుమ్ముడున్నూ.

దుగ్ధత్రయం — ఆవుపాలు, బఱ్ఱెపాలు, మేకపాలున్నూ.

దుగ్ధక్షీరిక — పాలు, బియ్యం, నెయ్యి, చక్కెర చేర్చి చేసిన పాయసం.

దుర్దినం — ఆకాశం అంతా మబ్బుకమ్మిన దినం.

దుశ్చికిత్స్యుడు — చికిత్సకు లొంగని జబ్బుగల రోగి.

దూత — రోగినిమిత్తం వైద్యులను పిలుచుకురావడానికి వెళ్ళే మనిషి.

దూర్వాదివర్గం — దూర్వలు, సుగంధి, వేప, అడ్డసరం, దూలగొండి, దర్భ, పిల్లితేగలు, కాకోళ్ళి, ప్రేంకణాలున్నూ.

దూష్యజలం — మల మూత్రాలు కలిసినది. ఎఱ్ఱబడ్డది, నీలికగలది,

చిక్కనిది, నురగవచ్చేది, పళ్ళుబిగిసేటంత చల్లనిది, ఉప్పగాఉన్నది, నాచుకప్పినది, పురుగు లున్నది, చెత్తాచెదారంతో కుళ్ళినది, ఎండా, వెన్నెలా తగలనిది — ఇవి దుష్టజలాలు.

దృగ్విపర్యయం — శాస్త్రనిషిద్ధ దృష్టి.

దృఢరజస్క — ప్రౌఢాంగన.

దృష్టరజస్క — మధ్యమాంగన.

దృష్టిదూషణం — కళ్ళకు చెరుపుచేసేది.

దేవకర్దమం — అంటే అయిదు సుగంధిద్రవ్యాలు. అవి — శ్రీఖండం (పచ్చచందనం), చందనం, అగురుచెక్క, పచ్చకర్పూరం, కుంకుమ పువ్వూన్నూ.

దేవఖాతకం — కృత్రిమం కాని — స్వాభావసిద్ధమైన పెద్ద జలాశయం. మడుగు వంటిది.

దేవగిరి — హిమాలయ పర్వతం.

దేవమాతృకం — వర్షాధారంవల్ల పంటలు పండే భూమి.

దేవమాసం — గర్భాష్టమ మాసం.

దేవసృష్ట — మద్యవిశేషం.

దేవానాంప్రియ — మేక.

దేశం — అనూపం, జాంగలం, మిశ్రం అని దేశం మూడు విధాలు.

దేహం — శరీరం. స్థూలం, కృశం, మధ్యమం, అని యిది మూడు విధాలు. ఏపని చెయ్యాలన్నా దేహధారికి బలం ప్రధానం. కనక, వైద్యుడు కృశించినవారిని బలిపించాలి. స్థూలంగా వున్నవారిని కృశింప చెయ్యాలి. మధ్యములను ఆస్థితి చెడకుండా కాపాడుతూ వుండాలి. ఒక్కొక్కచోట కృశించివుండినవారు బలవంతులూ, పుష్టిగా వుండినవారు దుర్బలులున్నూ అయివుంటారు. ఎలాగయినా శరీరం బలపడి వుండడం అగత్యం.

దేహకోశం — చర్మం.
దేహత్వక్కు — చర్మం.
దేహధారకం — ఎముకలు.
దేహధారకం — ఆహారం.
దేహధృక్కు — వాయువు.
దేహయాత్ర — మృత్యువు.
దేహయాత్ర — అన్నం.
దేహవల్కలం — వస.
దేహసారం — మజ్జ (మూలుగు).
దేహక్షయం — రోగం.
దైన్యం — అసామర్థ్యం.
దైవం — పురాకృతకర్మ.
దైవవ్యపాశ్రయం — ఇది త్రివిధౌషధాలలో వొకటి. మణిమంత్రాలు, పూజలు, హోమాలు, ప్రాయశ్చిత్తాలు, సూర్యనమస్కారాలు, మొక్కులు — ఇలాంటివాటితో దైవానుగ్రహం సంపాదించుకుని తద్వారా ఆరోగ్యభాగ్యం అనుభవించడం.
దైవి — త్రివిధచికిత్సలలో ఇదొకటి. పాదరసం ప్రధానంగాగల చికిత్సదైవి.
దోగ్ధ్రి — పాలిచ్చే ఆవు.
దోషం — వాతం, పిత్తం, కఫం, అని యిది మూడు విధాలు. వీటికే ధాతువులనీ మలాలనిన్నీ పేరు. ధాతువులూ మలాలూ యీవాతపిత్త కఫాలవల్ల దూషితాలవుతాయి; కనక వీటికిన్నీ దోషాలని పేరు. దేహధారణం చేస్తాయి కనక అవి ధాతువులు. రసాదులకు మలినీభావం (కరణం) కలిగిస్తాయి కనక అవి మలాలు. శరీరం దోష ధాతు మలమూలం. ప్రస్పందనం, ఉద్వహనం, పూరణం, వివేకం, ధారణం అని వాయువు అయిదుగా విభక్తమై శరీరధారణం చేస్తుంది.

సంధి సంశ్లేషణ, స్నేహన, రోపణ, పూరణ, బలస్థైర్యకృత్ – అని శ్లేష్మం అయిదుగా విభక్తమై ఉదకకర్మతో అనుగ్రహం కలిగిస్తుంది. రాగ, పక్తి, ఓజస్సు, తేజస్సు, మేధోష్మకృత్ – అని పిత్తమున్నూ అయిదుగా విభక్తం అయి అగ్నికర్మతో అనుగ్రహం కలిగిస్తుంది. కనక, వీటిని, జాగ్రత్తగా కాపాడుకుంటూ వుండాలి.

దోషజ్ఞుడు – వైద్యుడు.

దోషత్రయం – వాతమూ, పిత్తమూ, కఫమున్నూ.

దోషలం – దోషప్రకోపం కలిగించేది.

దోషహరవస్తి – వస్తికర్మలలో ఇదొకటి. పిల్లితేగలు, యష్టిమధుకం, మారేడుపండు, కొడిశపాలవండు, ఇవి సమభాగాలుగా చేర్చి కాంజికంతో మెత్తగా నూరి, గోమూత్రంకూడా కలిపి, వస్తిప్రయోగం చేసేది. ఇది దోషహరవస్తి.

దోహదం – గర్భిణీ దోహదం.

దోహదవతి – గర్భవతి.

దోహనం – స్తనాలనుంచి పాలు తియ్యడం.

దౌహృద – గర్భవతి.

దౌహృదం – గర్భం.

దౌహృదవాంఛలు – గర్భవతి అయివున్న స్త్రీహృదయానికీ, గర్భంలో వున్న శిశువు హృదయానికీ సంబంధం వుంది. అంచేతనే గర్భవతులు అనేకరకాల కోరికలు కోరతారు. ఆకోరికలన్నీ తీర్చవలసినవే. లేకపోతే, శిశువులకు అనేకవికారా లేర్పడతాయి.

దౌహృదిని – రెండుహృదయాలు కలది. గర్భవతి.

ద్రంక్షణం – మానపరిభాష. రెండు టంకాల యెత్తు.

ద్రవస్వేదం – స్వేదకర్మలలో ఇదొకటి. మునగపట్ట, వట్టివేరు, చిట్టాముదపు ఆకులు, కానుగు ఆకులు, తులసి ఆకులు, గగ్గిర

ఆకులు, దిరిసెన ఆకులు, అడ్డసరపాకులు, వెదురాకులు, జిల్లేడాకులు, జాజిఆకులు, పెదమాను ఆకులు, వచాదిగణంలో చెప్పిన ద్రవ్యాలు, ఆనూపజంతువుల మాంసం, జలజంతువుల మాంసం, దశమూలాలు - ఇవి వేరువేరుగా అయినా, ఏ రెండయినా, అన్నీ అయినా, ఆయాదోషాలు హరించే ఘృతం మొదలైన చమురు దినుసులలో ఒకదానిలో కలిపి, దానిలో సుర, శుక్తం, జలం, పాలు - వీటిలో ఒకటికూడా కలిపి కషాయం కాచాలి. అది వడబోసి ఒక కుండలో వుంచుకునేది. రోగి శరీరంమీద బట్టకప్పి, వెచ్చ వెచ్చని ఆ కషాయంతో ఆబట్ట తడుపుతూ వుంటే చెమట పుడుతుంది. ఇది ద్రవస్వేదం.

ద్రవ్యం — ఇది షడ్రసయుక్తం. శమనం, కోపనం, స్వస్థహితం అని ద్రవ్యం మూడు విధాలు.

ద్రవీకరణం — కరిగేటట్టు చెయ్యడం.

ద్రవ్యత్రైవిధ్యం — దోషప్రశమనం, దోషదూషణం, స్వస్థహితం అని ద్రవ్యం మూడువిధాలు — ఇది మతాంతరం.

ద్రావకపంచకం — ద్రవించే వస్తువులు. ఇవి అయిదు. గుంజ, వెలిగారం, తేనె, నెయ్యి, బెల్లమున్ను.

ద్రావకవర్గం — ద్రావకపంచకం చూడు.

ద్రాక్షం — ద్రాక్షపండుతో చేసిన మద్యం.

ద్రుతమాంసం — చెవుల పిల్లులు, జింకలు మొదలైనవి మిక్కిలీ వడిగా నడిచే జంతువులు. వాటిమాంసం ద్రుతమాంసం.

ద్రుమగం — స్వల్పజలప్రదేశం.

ద్రోణం — ౪౦౦ ధనుస్సుల పరిమాణం గల జలాశయం.

ద్రోణం — మానపరిభాష. ౪ ఆఢకాల పరిమితి.

ద్వంద్వజం — రెండు దోషాలవల్ల పుట్టిన వ్యాధి.

ద్వికటుకం — పిప్పళ్ళు, మిరియాలున్ను.
ద్వికాకోలీ — కాకోలి, క్షీరకాకోళిన్ని.
ద్విచిత్రకం — తెల్లచిత్రమూలం, ఎర్రచిత్రమూలం.
ద్విజభక్తుడు — వైద్యుని యెడల భక్తిగల రోగి.
ద్వితిక్త — కటుకరోహిణి, కానుగున్ను.
ద్వితీయత్రిఫల — ద్రాక్షపండు, ఖర్జూరపుపండు, గంభారిన్ని.

మతాంతరం:— ద్రాక్షపండు, ఖర్జూరపుపండు, పెగ్గుమ్మడున్ను. వీటికే స్వాదుత్రిఫలా లనిన్నీ పేరు.

ద్వితీయమదం — మద్యపానంవల్ల కలిగే అవస్థలలో ఇది రెండోది. ఈఅవస్థ వచ్చేటట్టు మద్యపానం చేసినవాని మాటలు, బుద్ధి, స్మృతి అస్పష్టంగా వుంటాయి. పిచ్చివాడిలా ప్రవర్తిస్తాడు. ఉంటే శాంతం — లేకపోతే కోపమున్నూ వుంటుంది. అలసభావమూ, నిద్రమత్తూ వుంటాయి.

ద్వినిశ — పసుపు, మానుపసుపున్ను.
ద్విపంచమూలం — అంటే దశమూలాలు.
ద్విపర్ణి — శాలిపర్ణి, పృశ్నిపర్ణి.
ద్విపాఠ — రెండు రకాల పాఠలు.
ద్విపునర్నవం — తెల్లగలిజేరు, ఎర్రగలిజేరున్ను.
ద్విబృహతి — వాకుడు, పెద్దములక.
ద్విబ్రాహ్మి — సరస్వతీతీగ, పొట్టిది పొడుగుదిన్ని.
ద్విమధుకం — యష్టిమధుకం, జలయష్టిమధుకమున్ను.
ద్విమాషం — ముద్గపర్ణి, మాషపర్ణి.
ద్విరజని — పసుపు, మానుపసుపు.
ద్వివార్తాకి — వాకుడు, పెద్దములక.
ద్వివిధవీర్యం — ద్రవ్యాలకు గల వీర్యం, ఉష్ణవీర్యం (వేడిచేసేది), శీత

వీర్యం (చలవచేసేది) అని రెండు రకా లని కొందరు చెప్పారు.
ద్వివిషం — అతివస — ఇది తెలుపు నలుపు అని రెండు రకాలు.
ద్విహారిద్ర — పసుపు, మానుపసుపు.
ద్విహృదయ — గర్భవతి.
ద్విక్షారం — సర్జిక్షారం, యవక్షారమున్ను.
ద్విక్షీరం — ఆవుపాలు, మేకపాలున్ను.

ధ

ధనపిశాచి — ఆశ.
ధనైషణ — మూడు ఏషణలలో వొకటి. ధనం ఆర్జించేసాధనం. మనిషికి ప్రాణం తరవాత ధనమున్ను అతి అగత్యం. ఆరోగ్యానికి భోగానికీన్నీ మాత్రమే కాక, పరలోకసాధనకున్ను ధనం కావాలి. ఆధనం లేనివాడికి దీర్ఘకాలజీవితంకంటే బాధాకరమైనది మరొకటి లేదు. కాని, ప్రాణంకాపాడుకుంటూ, ఆవెంటవెంటనే ప్రతీవాడూ ధనార్జన కూడా అవశ్యమూ చేసుకోవాలి. దీనికి మార్గాలు — వ్యవసాయం, పశుధనం, వాణిజ్యం, రాజసేవ — ఇవి ముఖ్యాలు. సజ్జనులు గర్హించని యితరపద్ధతులున్ను అవలంబించవచ్చును. అలా చేసిన వాడు సుఖవంతుడే కాక గౌరవ్యుడున్నూ అయివుంటాడు.
ధన్వంతరి — ఆయుర్వేద శాస్త్రప్రణేత.
ధన్వమాంసం — నిర్జనప్రదేశంలో వుండే పశువులమాంసం.
ధన్వామిషం — ధన్వమాంసం.
ధమని — శిరావికారమే ధమని. ఇది నాభిమొదలు శరీరంఅంతటా వుండి వాతం వ్యాపింపచేసే బోలునరాలు.
ధరణం — మానపరిభాష. నాలుగుమాషాల యెత్తు.
ధవిత్రం — మృగచర్మంతో చేసిన వీవన.

ధాతుగ్రసనం — శరీరంలో వుండే రసధాతువు.
ధాతుచేతనకరం — పాలు.
ధాతుపాకం — రసాది ధాతువుల క్షీణత.
ధాతువాది — ఖనిజశాస్త్రజ్ఞుడు.
ధాతువు — వాత పిత్త కఫ రూపాలైన దోషం.
ధాతువు — గైరికం, మణిశిల, ఇత్యాది ఖనిజాలు.
ధాతువు — రసం, రక్తం, మాంసం, మేదస్సు, అస్థి, మజ్జ, శుక్రం — అనే శరీర ధాతువులు.
ధాతువు — ఖనిజాలైన స్వర్ణాదులు. సప్తవిధాలూ, అష్ట విధాలూ, నవవిధాలూ అయిన లోహాలు. స్వర్ణం, రజతం, రాగి, వంగం, సత్తు, సీసం, లోహం — ఇవి సప్తధాతువులు. బంగారం, వెండి, రాగి, కంచు, ఇత్తడి, నాగం, వంగం, లోహం - ఇవి అష్టలోహాలు. స్వర్ణం, రజతం, ఇత్తడి, రాగి, వంగం, లోహం, కాంస్యం, కాంతం, మాండూరం — ఇవి నవధాతువులు. వీటిలో బంగారం మూడు రకాలు. రజతం ఎనిమిది రకాలు. రాగి అయిదురకాలు. వంగం రెండు రకాలు. సత్తు మూడు రకాలు. నాగం ఆరురకాలు. లోహం ఎనిమిది రకాలు.
ధాతువైషమ్యం — వాతపిత్తకఫాలు విషమంగావుండడం. అంటే వ్యాధి.
ధాతుసామ్యం — వాతపిత్తకఫాలు సమంగా — ఉండవలసిన ట్టుండడం. అంటే ఆరోగ్యం.
ధాన్యపంచకం — ధనియాలు, సొంటి, తుంగముస్తలు, కురువేరు, మారేడున్ను - వీటికషాయం ఆమశూలహరం.
ధాన్యామ్లం — రసస్వేదనకర్మలో ఉపయోగించే కాంజికం.
ధార — నీటిలో ఇదొకరకం. ధారఅంటే వర్షోదకం. ఆకాశమునుంచి ధారగాపడే జలం. రాతిమీదనో, నేలమీదనోపడే యీజలం

స్వీకరించి, తెల్లనిబట్టతో వడబోసుకుని, స్వర్ణం, వెండి, స్ఫటికం — వీటితో చేసిన పాత్రలలో ఉంచుకునేది.

ధారాంకురం — స్వల్పవర్షం.

ధారాయంత్రం — నీళ్లు చల్లేపాత్ర.

ధారి — ఆయువు.

ధారోష్ణాలు — పితికేటప్పుడు పాలు వెచ్చగా వుంటాయి. ఇవి మిక్కిలీ మంచివి. వీటికే గుమ్మపాలు అనిపేరు.

ధూమనేత్రం — అంటే ధూమపానం చెయ్యడాని కుపయోగించే గొట్టం. ఎవరు ధూమపానం చేస్తారో వారి అంగుళాల కొలతతో ఈగొట్టం — శిరోవిరేచనధూమపానాని కయితే ఇరవైనాలు గంగుళాల పొడుగూ, స్నైహికధూమపానాని కయితే ముప్పయిరెండంగుళాల పొడుగూ వుండాలి. ఇది వంకరగా వుండగూడదు. దీనికి మూడే గణుపులుండాలి. చివరి రంధ్రం రేగుగింజ దూరేటంత వుండాలి. ఇది వస్తియంత్రం తయారుచేసే వస్తువులతోనే తయారు చేసుకోవచ్చు.

ధూమపానం — ప్రాయోగికం, స్నైహికం, వైరేచనికం అని యిది మూడు విధాలు.

ధూమమహిషి — మంచు.

ధూమవర్తి — ధూమపానద్రవ్యాలు మెత్తగా నూరి, ఆ ముద్ద, బొటనవేలంత లావూ, ఎనిమిది అంగుళాల పొడుగూ ఉండేటట్టు సన్నని రెల్లుపుల్లకు పట్టించేది. రంధ్రంచెడకుండా ఆపుల్ల తీసివేసి ఎండించేది. ఇది, ధూమపానవర్తి. ఇది ధూమపానయంత్రంలోవుంచి కొనను నెయ్యి పూసి, నిప్పంటించి పొగ పీల్చేది.

ధూలిధ్వజం — గాలి.

ధేనుయంత్రం — నూనె తీసేయంత్రం.

ధ్వాంసి — మానపరిభాష. త్రసరేణువు.
ధ్వజప్రహారణం — గాలి.
ధ్వనిగ్రహం — చెవి.

న

నక్తాంధ్యం — రేచీకటి.

నఖచ్ఛేదనం — గోళ్లు కత్తిరించుకోడం. ఇది చాలా అగత్యం. దీని వల్ల పుష్టి, బలం, ఆయుష్యం, శుచి, సౌందర్యం కలుగుతాయి. మీసమూ గడ్డమూ తీసివేసుకోడంవల్లనూ ఇవన్నీ కలుగుతాయి.

నఖాయుధం — గోళ్ళతో పీడించే సింహం, పులి, కోడి మొదలైనవి.

నదీజలం — తూర్పుదిక్కుగా ప్రవహించే అన్ని నదుల నీరూ గురుత్వ విశిష్టంగానూ, పశ్చిమాభిముఖంగా ప్రవహించే అన్ని నదుల నీరూ లఘుత్వవిశిష్టంగానూవుంటుంది. దేశ స్థల విశేషాలను బట్టిన్నీ కొన్ని నదుల నీటికి ఈగురుత్వ లఘుత్వాలు సంక్రమిస్తూ వుంటాయి. వింధ్యగిరిమీదపుట్టీ తూర్పుగా ప్రవహించే నదుల నీరు వాతాటోపం కలిగిస్తుంది. పశ్చిమంగా ప్రవహించే నదుల జలం పిత్తశ్లేష్మాలు తగ్గిస్తుంది. దక్షిణాభిముఖంగా ప్రవహించే నదుల ఉదకం పిత్తోద్రేకం కలిగిస్తుంది. ఉత్తరాభిముఖంగా ప్రవహించే నదుల జలం పథ్యపాకం చేస్తుంది. హిమవద్వింధ్యమలయ సహ్యాద్రులమీద పుట్టిననదులు శిరోరోగాదులు పుట్టిస్తాయి. పారియాత్ర పర్వతంమీద పుట్టిన నదులు శిరోరోగాదులు పోగొడతాయి.

సామాన్యంగా నదీజలగుణం — స్వచ్ఛం, లఘువు, పాచనం, దీపనం, రుచ్యం, తృష్ణాఘ్నం, పథ్యం, మధురం, ఈషదుష్ణమున్ను.

కాలభేదం అనుసరించి నదీజలగుణం — వర్షాకాలపు నదీజలం పుచ్చుకుంటే పీనస, కఫం, శ్వాసకాసలు పుడతాయి. శరదృతు

కాలీన నదీజలం పథ్యం, వాతకఫఘ్నమున్ను. హేమంతనదీజలం బుద్ధిప్రదం. శిశిర వసంతకాలీన నదీజలం సంతాపశమనమూ, తృష్ణా, దాహ, వమి, శ్రమప్రశమనమున్ను. గ్రీష్మనదీజలం సద్గుణాలే కలిగిస్తుంది.

పాషాణనదీజలగుణం — కొన్ని నదులు రాళ్ళమీద ప్రవహిస్తాయి. వాటిజలం లఘువు, శీతలం, నాత్యుష్ణం ఘనమున్ను. వాత పిత్తాలు హరిస్తుంది. కఫకారి.

ఇసుకతిప్పలు గల నదుల జలం — విమలం, అఘనం, గురువు, శ్లేష్మకారి, పిత్తశమనం, మధురం, కించిదుష్ణం, కషాయం, వాత జనకం, శోషమూర్ఛాహరమున్ను.

ఉత్తరాభిముఖంగా ప్రవహించే నదుల జలం — వాతపిత్తహరం, త్రిదోషఘ్నం, శ్రమగ్లానిహరం, వృష్యమున్ను.

పశ్చిమాభిముఖంగా ప్రవహించేనదులజలం - ఘనం, పిత్తఘ్నం, కఫకారి. వాతహరం. హృద్యం, కండూకుష్ఠ నాశకమున్ను.

గోదావరీజలం — శీతం, కఫవాతవికారాలు పోగొడుతుంది. పిత్తప్రకోపి, శమనం, బల్యం, మూత్రదోషహరమున్ను.

నదీమాతృకం — నదుల జలంతో పంటలుపండే ప్రదేశం.

నందనజం — చందనం.

నభఃకేతువు — ధూళి.

నభోరేణువు — మంచు.

నభోలయం — ధూమం, పొగ.

నమస్కారం — విషవిశేషం.

నయనచింతకుడు — దృష్టివిజ్ఞాన కుశలుడు.

నయనోర్ధ్వాగరోమరాజి — కనుబొమలు.

నరనామిక — మీసాలుగల ఆడది.

నరమానిని — మీసాలుగల ఆడది.

నరవల్లభం — పావురం.

నర్కుటకం — ముక్కు.

నర్తనప్రియం — నెమిలి.

నల్వాణం — మానపరిభాష. ఒకద్రోణం.

నవనీతం—వెన్న. ఇదిగవ్యం, మాహిషం, ఆజం, ఆవికం, గర్దభజం, ఔష్ట్రం, ఐణకం, హాస్తికం, మానుష్యం, అశ్వీజం అని యిది పదిరకాలు.

నవయౌవన — యువతి.

నవరత్నం. — వజ్రం, మౌక్తికం, మాణిక్యం, నీలం, మరకతం, గోమేధికం, పద్మరాగం, వైడూర్యం, ప్రవాళమున్ను.

నవవిధాన్నం — సూపశాకవ్యంజన మిష్టౌదనోపదంశ వితర్దిశ సంధాన రోచనాలు.

నవవిధోపవిషాలు — ఉపవిషాలు తొమ్మిది అని మతాంతరం:— అవి - జెముడుపాలు, జిల్లేడుపాలు, పొత్తిదుంప, గురివింతగింజ, గన్నేరు, విషముష్టి, నేపాళం, ఉమ్మెత్త, నల్లమందున్ను.

నవోద్ధృతం — అప్పుడు తరిచిన వెన్న.

నశ్యత్ప్రసూతిక — పిల్లలు బతకని స్త్రీ.

నశ్యకర్మ — నశ్యం ముక్కుతో పీల్చవలసిన ఔషధం. నస్యం, రేచనం, స్నేహనం అని రెండు విధాలు. రేచనం కర్షనం. స్నేహనం బృంహణం. మరిన్ని. ఇది ప్రతిమర్షం, అవపీడం, నశ్యం, ప్రధమనం, శిరోవిరేచనం అని అయిదు విధాలనిన్నీ చెప్పబడ్డది. ఇది తొమిమిదేళ్ల వయస్సు నిండకపూర్వమూ, ఎనభై సంవత్సరాలు దాటాకా వాడగూడదు.

నక్షత్రకాంతి విస్తారం — తెల్లజొన్నలు.

నక్షత్రవృక్షాలు — ఇవి ఇరవైయేడు వృక్షాలు. వీటికి వరాసగా అశ్వి

న్యాది నక్షత్రాలు అధిదేవతలు. అంచేతనే వీటికి నక్షత్ర వృక్షాలని పేరు. వివరాలు — విషముష్టికి అశ్విని అధిదేవత. ఇదే క్రమాన — ఉసిరికకు భరణి. అత్తికి కృత్తిక. నేరేడుకు రోహిణి. చండ్రకు మృగశీర్ష. కృష్ణాగురుకు ఆర్ద్ర. వెదురునకు పునర్వసు. అశ్వత్థానికి పుష్య. సంపంగికి ఆశ్లేష. మర్రిచెట్టుకు మఘ. మోదుగు చెట్టుకు పూర్వఫల్గుని. జువ్వికి ఉత్తరఫల్గుని. జాజికి హస్త. మారేడుకు చిత్త. మద్దికి స్వాతి. పుల్లవెలగకు విశాఖ. పొగడ చెట్టుకు అనూరాధ. లొద్దుగుచెట్టుకు జ్యేష్ఠ. సర్జవృక్షానికి మూల. అశోకానికి పూర్వాషాఢ. నీటి ప్రబ్బలికి ఉత్తరాషాఢ. జిల్లేడుకు శ్రవణం. జమ్మికి ధనిష్ఠ. కడిమిచెట్టుకు శతభిషం. మామిడికి పూర్వాభాద్ర. వేపచెట్టుకి ఉత్తరాభాద్ర. విప్పచెట్టుకు రేవతి.

నాకులిద్వయం — రాస్న, గంధరాస్న.

నాగజీవనశత్రువు — నాగజీవనం అంటే వంగం. దీనికి శత్రువు తాళకం.

నాగపుటభావన — పదహారు పలాలతో భావనచెయ్యడం.

నాడింధముడు — స్వర్ణకారుడు.

నాడీస్వేదం — ఇది స్వేదకర్మలలో ఒకటి. రెల్లుబద్దలు, వెదురుబద్దలు, గానుగు ఆకులు, జిల్లేడాకులు — వీటిలో ఏది దొరికితే దాంతో ఒక గొట్టం తయారు చేసుకోవాలి. అది ఏనుగు తొండంలాగ ఆదోకగా వుండాలి. దాని పొడుగు బారెడు, లేక, సగం వుండాలి. దాని రంధ్రాలు ఒక వైపుది మూరెడు వెడల్పూ, రెండోవైపుది జానెడు వెడల్పూ వుండాలి; వాతహారాలైన ఆకులతో ఆ రంధ్రాలు కప్పాలి. అది నిదానంగా వుండక, రెండు మూడు తిప్పులు తిరిగి వుండాలి. ఇది నాడి. ఇక ద్రవ్యాలు, వేళ్లు, కాయలు, ఆకులు, ఊడలు, మృగాల మాంసం, పక్షుల మాంసం, వాటి తలలూ కాళ్లు — ఇవి ఉష్ణవీర్యాలు కలవై ఉండాలి. వీటిలో ఏదయినా

పుల్లని గంజి, ఉప్పు, చమురులు, మూత్రాలు, పాలు — వీటిలో ఒకదానిలో వేసి ఆవిరి బైటికిపోకుండా కషాయంకాచాలి. ఇదిక్వాథం.

తరవాత, రోగికి శరీరం అంతా వాతహరతైలం పట్టించాలి. ఉడుకుతున్న క్వాథం గల కుండ మూతికి ఆనాడిఅతికి దాని రెండో రంధ్రమునుంచి వచ్చే ఆవిరి రోగి శరీరానికి తగిలేటట్టు చేస్తే బాగా చెమటపట్టి, వ్యాధి తగ్గిస్తుంది.

నాథహారి — పశువు.

లాష — అనిచ్ఛ.

నాభ్యభ్యంగం — నాభిలో తైలం యింకించడం.

నారాయణప్రియం — పచ్చని చందనం.

నారికేళజం — మద్యవిశేషం.

నార్యతిక్తం — నేలవేము.

నావనం — నశ్యకర్మ.

నాసత్యులు — అశ్వినీకుమారులు. దేవవైద్యులు.

నాసికంధముడు — ముక్కుతో గాలి పీల్చుకునేవాడు.

నాసికంధయుడు — ద్రవపదార్థాలు ముక్కుతో పానం చేసేవాడు.

నింబపంచకం — వేపచెట్టు ఆకు, పట్ట, పువ్వు, కాయ, వేరున్ను.

నికషం — ఒరపిడిరాయి.

నికారణం — మారణం.

నిఖర్వుడు — పొట్టివాడు.

నిగరణం — భోజనం.

నిగారం — భక్షణం.

నిగ్రహం — చికిత్స.

నిగ్రహస్థానం — భిషక్కులకు వాదమార్గ జ్ఞానార్థాదిగంతవ్యపదం.

నిఘసం — భక్షణం.

నిచికి — ఉత్తమగోవు.

నిత్యగం — ఆయువు.

నిత్యగతి — వాయువు.

నిదానం — రోగలక్షణం.

నిదానం — రోగనిర్ణయం.

నిదానం — రోగకారణం. ఇది సన్నికృష్టం, విప్రకృష్టం - అని రెండు విధాలు. సన్నికృష్టం - వాతప్రకోపాదికం. విప్రకృష్టం - విరుద్ధాహారాదికం.

నిదానార్థకరం — రోగజనకం.

నిదిగ్ధికాగణం — అంటే స్వల్పపంచమూలాలు. అవి — ముయ్యాకుపొన్న, కోలపొన్న, వాకుడు, పెద్దములక, పల్లేరున్ను.

నిద్రాభేదాలు — నిద్ర ఆరు రకాలు. ఇవి — ౧ తమోగుణాధిక్యంవల్ల కలిగేది. ౨ శ్లేష్మప్రకోపంవల్ల వచ్చేది. ౩ శ్రమవల్ల సంభవించేది. ౪ దెబ్బలు, గాయాలు మొదలైన ఆగంతుక కారణాలవల్ల సంభవించేది. ౫ జ్వరాది వ్యాధులవల్ల వచ్చేది. ౬ సహజంగానే రాత్రివచ్చేది. సుశ్రుతమతానుసారంగా తామసి, స్వాభావికి వైకారికి అని నిద్ర మూడు విధాలు. యథాకాలంలోనిద్ర లెస్సగా అనుభవిస్తే ధాతుసామ్యం ఏర్పడుతుంది. తంద్ర తగ్గిపోతుంది. పుష్టి, శరీరానికి మంచి రంగు, బలం, ఉత్సాహం, అగ్నిదీప్తి- ఇవి కలుగుతాయి.

నిద్రాగౌరవం — నిద్రాబాహుళ్యం.

నిద్రాసంజననం — శ్లేష్మం.

నిధువనం — సురతం.

నిధ్యానం — దర్శనం.

నినందువు — పిల్లలు బతకని స్త్రీ.

నిపానం — పాలుపితికే చెంబు.

నిపానం — నూతి దగ్గిర రాతితో కట్టిన నీటితొట్టి.

నిపుణుడు — చికిత్సకుడు.

నిపాలనం — దర్శనం.

నిబంధనం — హేతువు.

నిభాలనం — దర్శనం.

నిమజ్జనం — అవగాహస్నానం.

నియోగం — ఇలా చెయ్యుమని ఆదేశించడం.

నియోద్ధ — కోడి.

నిరగ్నికస్వేదకర్మలు — అగ్నిసంబంధంలేకుండా స్వేదం పుట్టించే పనులు. అవి - వ్యాయామం, దళసరిగోడలతో గవాక్షాలు లేనియిల్లు, కంబళ్ళు కప్పుకోడం, ఆకలి, అతిమద్యపానం, భయం, క్రోధం, కట్టుకట్టడం, ఎండ, మల్లయుద్ధమున్ను.

నిరన్నత — ఉపవాసం.

నిరశనం — అభోజనం.

నిరసనం — నిష్ఠీవనం.

నిరాతంకుడు — రోగముక్తుడు.

నిరాపశాలి — మెట్టపంట ధాన్యం.

నిరామయం — ఆరోగ్యం.

నిరింద్రియుడు — ఇంద్రియశూన్యుడు.

నిరీహుడు — నిర్వ్యాపారుడు.

నిరుత్థీకరణం — మృతలోహానికి మిత్రపంచకంతో పాకంచేసి మారణం కలిగించడం.

నిరూహవస్తి — కషాయం, పాలు, తైలం — వీటితో చేసేది.

నిరోధం — మరణం.

నిర్గంధపుష్పి — బూరుగుచెట్టు.
నిర్ఘాతనం — అటూ యిటూ కెలికి శల్యోద్ధరణం చెయ్యడం.
నిర్ఝరం — కొండవాగు.
నిర్ణేజనం — కడగడం.
నిర్దిగ్ధుడు — కొవ్వివున్న వాడు.
నిర్దేశం — విస్తరవచనం.
నిర్భక్తం — ఔషధం పుచ్చుకోవలసిన కాలంలో ఇదొకటి. ఎలాంటి ఆహారమూ పుచ్చుగోకుండా — అంటే లంఘనం చేస్తూ ఔషధం పుచ్చుకునే కాలం పేరు నిర్భక్తం.
నిర్మలోపలం — స్ఫటికం.
నిర్మాల్యం — శివనిర్మాల్యం. అంటే శివునకు నివేదించినది. శివోచ్ఛిష్టం - పూలదండలు - ఇత్యాది.
నిర్యాతనం — మారణం.
నిర్యాసం — చెట్టుపాలు. ఇదే జిగురు. బంక.
నిర్యాససారాలు — కొన్ని చెట్ల జిగురులే ఔషధాలలో వాడుకోవాలి. ఆచెట్లు — స్థౌణేయకం, సర్జి, దేవదారు, దేవధూపం, తురుష్కం, మోదుగు, బూరుగు, గుగ్గిలంచెట్టు, వేప, గారచెట్టున్ను.
నిర్వచనం — నిరుక్తి.
నిర్హారం — మలమూత్రాలు విడిచే ఇల్లు.
నిర్హారగృహం — శల్యాలు తీసేస్థానం.
నిర్హారి — చాలాదూరానికి వ్యాపించే పరిమళం.
నిలింప — పాలుపితికే పాత్ర.
నివాతం — గాలి లేకపోవడం.
నివాతం — గాలిచొరని యిల్లు.
నిశాకరం — కోడి.

నిశాణశిల — కత్తులు మొదలైనవాటికి పదును వచ్చేటట్టు నూరడాని కుపయోగించే రాయి.

నిశాద్వయం — పసుపు, మానుపసుపున్ను.

నిశాంతం — ప్రాతఃకాలం.

నిశాపుష్పం — కలువపువ్వు.

నిశామృగం — నక్క.

నిశావేది — కోడి.

నిశాహాసం — కలువపువ్వు.

నిశిక్రందం — పిల్లలు రాత్రిళ్లు చాలా చాలా యేడుస్తారు. అదొకవ్యాధి.

నిశుంభనం — మారణం.

నిష్కం — మానపరిభాష. నాలుగు మాషాలు.

నిష్కలుడు — వీర్యహీనుడు.

నిష్కల — వృద్ధ స్త్రీ.

నిష్ఠ — చికిత్స.

నిష్ఠీవనం — ఉమ్మివేయడం.

నిష్ప్రత్యనీకం — ఉపచారయోగ్యం.

నిస్తర్హణం — మారణం.

నిస్త్వక్కులు — సొంటి, తిప్పతీగ, మారేడు, తక్కెల, దుందిలం, గుమ్ముడు, కలిగొట్టు, పిల్లిపీచర, పసుపు — ఇవి పైతోలుతీసి ఉప యోగించవలసినవి.

నీచభోజ్యం — నీరుల్లి.

నీలకంఠం — ముల్లంగి.

నీలకంఠాక్షం — రుద్రాక్ష.

నీలపీతం — మహావిషం గల తేలు.

నీలాంజనం — రసాంజనం.

నీలోదరం — మహావిషం గల తేలు.

నేత్రకర్మ — అంటే నేత్రోపచారం. ఇది సేకం, ఆశ్చ్యోతనం, సంపిండి, బిడాలం, తర్పణం, పుటపాకం, అంజనం అని యేడు విధాలు.

నేత్రపిండం — పిల్లి.

నేత్రరంజనం — కాటుక.

నేత్ర్యవర్గం — నేత్రాలకు హితకరాలైన ద్రవ్యాలు. ఇవి — రసాంజనం, త్రిఫలాలు, లొద్దుగు, కలబంద, విమల.

నైదానికుడు — రోగనిదానంలో చాలాకౌశలం గలవాడు.

న్యగ్రోధపరిమండల — అందగత్తె అయిన స్త్రీ.

న్యగ్రోధాదిగణం — మర్రి, రావి, మేడి, లొద్దుగుచెక్క, రాజనేరేడు, కాకినేరేడు, తెల్లమద్ది, దిరిసెన, తెల్లచంద్ర, జువ్వి, మామిడి, ప్రబ్బలి, మొరళి, మోదుగు, నందీవృక్షం, రేగు, కడిమి, తిందుకం, యష్టిమధుకం, ఇప్పపువ్వున్ను.

న్యాదం — భోజనం.

న్యూనపంచాశద్భావం — పుట్టినదాది ఉన్మాదుడైనవాడు.

ప

పంచకద్వయం — జీవనపంచ మూలమూ, హ్రస్వపంచమూలమున్ను.

పంచకపిత్థం — వెలగచెట్టు తాలూకు వేరు, పట్ట, ఆకులు, పువ్వు, పండున్ను.

పంచకర్మలు — వమనం, విరేచకం, నశ్యం, నిరూహావస్తి, అనువాసన వస్తిన్ని. శరీరంలోవుండే మలాదులు బయటికి వెడలించి శరీరం పరిశుద్ధం అయేటట్టు చేసేక్రియలు ఇవి.

పంచకర్మేంద్రియం — హస్త పాద పాయూపస్థజిహ్వాలు.

పంచకషాయం — వస, అడ్డసరం, చేదుపొట్ల, ప్రేంకణం, వేప — ఇవి.

పంచకషాయాలు — కషాయం అయిదు రకాలు. స్వరసం, కల్కం, శృతం, శీతం, ఫాంటం అని.

మతాంతరం:— స్వరసం, కల్కం, క్వాథం, హిమం, ఫాంటం అని.

పంచకోలం — అయిదు ద్రవ్యాలతో చేసిన కషాయం. ఆద్రవ్యాలు — పిప్పళ్లు, పిప్పలిమూలం, చవ్యం, చిత్రమూలం, సొంటిన్ని. ఇవి ఒక్కొక్క కోలప్రమాణంగా గ్రహించి కషాయంచెయ్యాలి. అంచేతనే దీనికి పంచకోలకషాయం అనిపేరు.

పంచగణం — నేలగుమ్ముడు, పెద్దములక, కోలపొన్న, వాకుడు, పల్లేరున్ను.

పంచగవ్యం — గోమూత్రం, గోమయం, ఆవుపాలు, ఆవుపెరుగు, ఆవు నెయ్యిన్ని. వీటిలో పాలు ఒకపలం. గోమూత్రం ఒకపలం. నెయ్యి ఒకపలం. గోమయం మూడుతులాలు. పెరుగు ప్రసృతపరిమాణం గ్రహించేది. మరిన్నీ, బంగారపురంగుగల ఆవుపాలు, తెల్లని ఆవు గోమయం, ఎర్రని ఆవు మూత్రం, నీలవర్ణపు ఆవు నెయ్యి, నల్లని ఆవు పెరుగున్ను గ్రహించేది.

పంచగుప్తం — తాబేలు.

పంచజట — అంటే పంచమూలాలు. ఇవి తొమ్మిది రకాలు. ఒక్కొక్క దానిలో అయిదేసి మూలిక లుంటాయి.

పంచజ్ఞానేంద్రియం — స్పర్శనం, రసనం, ఘ్రాణం, దర్శనం, శ్రవణం అని.

పంచతత్వం — పృథివి, ఆపం, తేజస్సు, వాయువు, ఆకాశమున్ను.

పంచతత్వం — తాంత్రికుల పంచతత్వాలు. అవి — మద్యం, మాంసం, మత్స్యం, ముద్ర, మైథునమున్ను. వీటికి పంచముద్ర లనిన్నీ పేరు.

పంచతిక్తం — అయిదురకాల చేదువస్తువులు. అవి — రెండురకాలు. ఒకటి — వాకుడు, తిప్పతీగ, సొంటి, చెంగల్వకోష్టు, నేలవేమున్ను. రెండోది — వేపవేరుపట్ట, చేదుపొట్ల ఆకు, అడ్డసరపుపట్ట, వాకుడు, తిప్పతీగ.

పంచతృణం — కుశ, కాశ, శర, దర్భ, ఇక్షులు. తృణపంచమూలమనిన్నీ దీనికి పేరు. శాలి, ఇక్షు, కుశ, కాశ, శర-ఇది మతాంతర పంచతృణం.

పంచత్వం — మృత్యువు.

పంచదీర్ఘం — మనిషికి అయిదు అవయవాలు దీర్ఘంగావుంటే అది శుభలక్షణం. అవి - చేతులు, నేత్రాలు, కుక్షి, ముక్కు, స్తనాల మధ్యభాగమున్నూ.

పంచనఖం — అయిదేసి గోళ్లుగల జంతువులు. అవి - వ్యాఘ్రం, శరభం, శార్దూలం, ఉడుము, తాబేలు, శరటం, సింహమున్నూ. ఇవి కాక భక్ష్యపంచనఖాలు వేరు. అవి కుందేలు, శల్లకం, ఉడుము, ఖంగీ కూర్మమున్నూ.

పంచనింబం — వేపచెట్టుకు సంబంధించిన అయిదు భాగాలు. అవి, పట్ట, ఆకులు, పువ్వు, పళ్ళు, వేరున్నూ.

పంచనిదానం — రోగనిర్ణయం చెయ్యడానికి అయిదు ఉపాయాలు. అవి — నిదానం, పూర్వరూపం, రూపం, ఉపశమం, సంప్రాప్తిన్ని.

పంచపటు — అయిదు లవణాలు.

పంచపల్లవం — మామిడి, నేరేడు, వెలగ, మాదీఫలం, మారేడు — వీటిచిగుళ్లు. ఇవి గంధకర్మలో ఉపయోగించతగ్గవి.

పంచపిత్తం — పంది, మహిషం, చేప, నెమిలి, మేక - వీటి చేదుకట్లు.

పంచప్రాణాలు — ప్రాణం, అపానం, వ్యానం, ఉదానం, సమానమున్నూ.

పంచబల — అయిదు రకాల బలలు. అవి — బల, అతిబల, నాగబల, రాజబల, మహాబల అని.

పంచబీజం — దోస, ములుదోస, దానిమ్మ, తామర, దూలగొండి - వీటి గింజలు.

మతాంతరం:— తెల్లఆవాలు, అజామోదం, జీలకర్ర, నువ్వు, వట్టివేరుగింజలున్నూ.

పంచబుద్ధేంద్రియం — చెవులు, ముక్కులు, కళ్లు, నాలుక, త్వక్కున్ను.

పంచభద్రం — తిప్పతీగ, పర్పాటకం, తుంగముస్తలు, నేలవేము, సొంటిన్ని.

పంచభూతం — పృథివ్యప్తేజోవాయురాకాశాలు.

పంచభృంగం — దేవతాళం, జమ్మి, భంగ, తాళీసం, వావిలిన్ని.

పంచమకారం — మద్యం, మాంసం, మత్స్యం, ముద్ర, మైథునమున్ను.

పంచమహావిషాలు — శృంగి, కాలకూటం. ముస్తకం, వత్సనాభం, సక్తుకమున్ను.

పంచమూత్రం — మూత్ర పంచకం. గాడిద, ఆవు, మేక, ఛాగం, మహిషం — వీటి మూత్రాలు.

పంచమూలం — అయిదు రకాల మూలికల వేళ్లు. ఇవి తొమ్మిది రకాలు. ౧ బృహత్పంచ మూలం, ౨ స్వల్పపంచ మూలం, 3 తృణపంచమూలం, ౪ శతావర్యాది పంచమూలం, ౫ జీవకాది పంచమూలం, ౬ బలాదిపంచ మూలం, ౭ గోక్షురాది పంచ మూలం, ౮ వల్లీపంచమూలం, ౯ కంటకపంచమూలం — అని.

పంచరత్నం — బంగారం, రత్నం, నీలం, పద్మరాగం, ముత్యమున్ను.

పంచలవణం — కాచలవణం, సౌవర్చలవణం, సైంధవలవణం, సాముద్ర లవణం, బిడాలవణమున్ను.

పంచలక్షణం — వ్యాధిలక్షణా లయిదు. అవి - వాత, పిత్త, కఫ, సన్నిపాత, ఆగంతుకాలు.

పంచలోహం — బంగారం, వెండి, తామ్రం, వంగం, నాగమున్ను.

పంచలోహం — ఇది గ్రహాంగ పంచలోహం. అవి — బంగారం, వెండి, రాగి, వంగం, తీక్ష్ణలోహమున్ను.

పంచవటి — మర్రిజాతికి చెందిన అయిదు వృక్షాలు. మారేడు, రావి, మర్రి, అశోకం, మేడిచెట్టున్ను.

పంచవల్కలం — అయిదు రకాల పట్టలు. అవి - మఱ్ఱిపట్ట, రావిపట్ట, మేడిపట్ట, జువ్విపట్ట, ప్రబ్బలిపట్ట.

పంచవిధమర్మలు — శరీరంలో వున్న మర్మస్థానాలు. ఇవి అయిదు రకాలు. అవి, - సద్యః ప్రాణహరమర్మలు, కాలాంతర ప్రాణ హరమర్మలు, విశల్యఘ్నమర్మలు, వైకల్యకరమర్మలు, రుజాకర మర్మలున్ను.

పంచవేతసం — పంచవల్కలమే పంచవేతసం.

పంచశస్యం — ధనియాలు, నువ్వులు, పెసలు, యవలు, తెల్లఆవాలున్ను.

పంచశిరీషం — దిరిసినచెట్టు తాలూకు, ఆకు, పువ్వు, కాయ, పట్ట, వేరున్ను.

పంచశూరణం — కంద అయిదురకాలు. అవి - అత్యమ్లపర్ణి, కాండీరం, మాలాకంద, కంద, అడవికంద.

పంచశైరేషం — పంచశిరీషం.

పంచసిద్ధౌషధి — సిద్ధౌషధి చూడు.

పంచసుగంధికం — అయిదు సుగంధద్రవ్యాలు. అవి - పచ్చకర్పూరం, తక్కోలాలు, లవంగాలు, జాజికాయ, పోకచెక్క.

పంచక్షారం — యవక్షారం, పలాశక్షారం, తిలక్షారం, ముష్కకక్షారం, సర్జక్షారమున్ను.

పంచక్షీరివృక్షం — పాలు కారే చెట్లు అయిదు. అవి - మఱ్ఱి, రావి, మేడి, జువ్వి, ప్రబ్బలిన్ని.

పంచాంగం — ఏదయినా ఒక వృక్షం తాలూకు అయిదు అంగాలు. అవి - పట్ట, ఆకులు, పువ్వు, పండు, వేరున్ను.

పంచాంగికపంచగణం — బృహత్పంచమూలాలు, లఘుపంచమూలాలు, తృణపంచమూలాలు, వల్లీపంచమూలాలు, కంటకపంచమూలాలున్ను.

పంచాజ్యం — మేక తాలూకు పాలు, పెరుగు, నెయ్యి, మూత్రం, పురీషమున్ను.

పంచాత్మ — శరీరాంతర్గతవాయువులు. అవి ప్రాణం, అపానం, వ్యానం ఉదానం, సమానమున్ను.

పంచామృతం — ఇది పూజాదికానికి సంబంధించిన దొకటి, ఔషధ రూపం వొకటిన్ని. వీటిలో ఔషధంపంచామృతం - తిప్పతీగ, పల్లేరు, నేలతాడి, బోడతరం, పిల్లితేగలున్ను. ఇవి సమభాగాలు గ్రహించుకోవాలి.

పంచామ్రం — రావి, వేప, మఱ్ఱి, దానిమ్మ, మాదీఫలమున్ను.

పంచామ్లం — రేగు, దానిమ్మ, చింతపండు, చుక్కకూర, అమ్లవేతసమున్ను.

మతాంతరం :— నిమ్మ, నారింజ, అమ్లవేతసం, చింతపండు, మాదీఫలమున్ను.

పంచారవిందం — తామరదుంప, తామరతూడు, తామరాకు, తామర పువ్వు, కింజల్కాలున్ను.

పంచావికం — మేక తాలూకు పాలు, పెరుగు, నెయ్యి, మూత్రం, పురీషమున్ను.

పంచేంద్రియం — వాక్పాణి పాదపాయూపస్థలు.

పంచోషణం — పిప్పళ్ళు, పిప్పలిమోడి, చవ్యం, చిత్రమూలం, సొంటిన్ని. ఇదే పంచకోలం.

పంచోపవిషం — జెముడుపాలు, జిల్లేడుపాలు, కరవీరం, పొత్తిదుంప, ముషిణి.

పంచోష్మలు — శరీరంలోవున్న పంచవిధ పాచకాగ్నులు. అవి — భౌమం, ఆప్యం, ఆగ్నేయం, వాయవ్యం, నాభసమున్ను.

పక్త — స్వయంగా ఔషధాలు వండేవాడు.

పక్వం — ఉడికినది. పండినది. కాగినది.

పక్వరసం — మద్యం.

పక్వాన్నం — నెయ్యి మొదలైనవాటితో సిద్ధమైన అన్నం.
పక్వాశయం — ఇది నాభికి పైనీ, ఆమాశయానికి కిందా వుంటుంది.
పచనం — పాకం.
పటుత్రయం — మూడు లవణాలు. అవి బిడాలవణం, సైంధవలవణం, సౌవర్చలవణమున్నూ.
పటుపంచకం — అయిదు రకాల ఉప్పులు. అవి — కాచలవణం, సౌవర్చలవణం, బిడాలవణం, సైంధవలవణం, సాముద్రలవణమున్నూ.
పటూత్తమం — ఉప్పులలో ఉత్తమ మైనది. ఇది సైంధవలవణం.
పతికావేరం — ఇత్తడి.
పత్రయావనం — చికురుటాకు.
పత్రవిషం — నేపాళపుగింజలలోని ఆకు, చేదు ఆనపాకు, వరదారుకం, కరంభం, మహాకరంభమున్నూ.
పత్రశాకం — ఆకుకూరలు. కాకమాచి, కసివింత, గలిజేరు, పూతిక, చేదుపొట్లఆకు, మేఘనాదం, శాలి, హిలమోచిక, బచ్చలి, సుని షణ్ణకమున్నూ.
పత్రసారాలు — గుంటకలగర, తెల్లజిల్లేడు, దూలగొండి, మణుగుదామర, కుప్పింట, ఇలివెంద, ఉపానదంష్ట్రి, ఉమ్మెత్త, కాకర, పొట్ల, వావిలి, పొన్నగంటి, బోడతరం, ఉప్పి, అడ్డసరం, దుండిగం, ఊడుగు, తంగేడు, జిల్లేడు, మోదుగు, తక్కిల, కూరనెల్లి, పులి చింత, గినియ, తెల్లగలిజేరు, ఎఱ్రగలిజేరు, సరస్వతి, గోరింట, త్రేంకణం, సహదేవి, విష్ణుక్రాంతం, బుద్ధి, వృద్ధి, పాల, గరుక, బావంచి, చెంచలి, సదాప, ఎలుకచెవిఆకు, పుచ్చ, వేప — వీటి ఆకుల్లోనే సారం వుంది. ఔషధయోగాలలో వీటి ఆకులే వాడాలి.
పత్రసూచి — ముల్లు.
పత్రోల్లాసం — పువ్వు తాలూకు మొగ్గ.

పథ్యం — హితభోజనం.

పథ్యాపథ్యం — రోగాలలో హితమూ అహితమూ అయిన ద్రవ్యం.

పదరథి — పాదుకలు.

పదార్థం — ద్రవ్యగత రస వీర్యాదులు. ఇవి అయిదు. అవి — రసం, వీర్యం, విపాకం, గుణం, శక్తిన్ని.

పద్మమధువు — తామరపువ్వులలో పుట్టిన తేనె. ఇది అరుదుగా దొరుకుతుంది.

పద్మాలయ — లవంగతీగ.

పన్నద్ధ — చర్మంతో చేసిన చెప్పులు.

పయఃపాలిని — కురువేరు.

పయఃపేటి — కొబ్బరికాయ.

పయఃప్రసాదం — నీరు శుభ్రపరచేది. ఇండుపుకాయ.

పయస్సాత్మ్యం — మజ్జిగ.

పయస్విని — పాలున్నది.

పయోగతం — వడగళ్ళు.

పయోఘనం — వడగళ్ళు.

పయోహేతువు — పెరుగు.

పరపుష్టమహోత్సవం — మామిడిచెట్టు.

పరమాణువు — కిటికీలోనుంచి వచ్చే సూర్యకాంతిలో మెరిసే సూక్ష్మ ధూళిలో ముప్ఫయ్యోభాగం.

పరమాన్నం — పాయసం.

పరమాయువు — నూటయిరవై సంవత్సరాల అయిదు రాత్రులు. నరులకూ, ఏనుగులకూ ఇది సమానం.

పరమృత్యువు — కాకి.

పరమేశ్వరం — పాదరసం.

పరలోకైషణ — ఏషణాత్రయంలో ఇదొకటి. పరలోకైషణ అంటే ఈజన్మ విడిచినతరవాత పరలోకాలలో ఉత్తమమైనది సంపాదించుకోడానికి చేసే సాధన అన్నమాట. ఇందుకు మార్గం — శుశ్రూష చేసి గురువుల అనుగ్రహం సంపాదించుకోవాలి. వేదవేదాంగాలు క్షుణ్ణంగా చదువుకోవాలి. శాస్త్ర విహితాలైన వ్రతాలు చెయ్యాలి. బ్రహ్మచర్యం సక్రమంగా ముగించుకుని, తరవాత వివాహంచేసుకుని తన ధర్మపత్నియందు కొడుకులను కనాలి. తన పరివారం పోషించాలి. అతిథులను పూజించాలి. శక్తివంచన లేకుండా దానధర్మాలు చెయ్యాలి. పరద్రవ్యం ఆశించకూడదు. తపస్సు చెయ్యాలి. అసూయ, ఈర్ష్య — ఇవి దగ్గిరికి రాకుండా చూసుకోవాలి. శాస్త్రీయాలైన కాయిక వాచిక మానసికకర్మలు దీక్షగా నిర్వహిస్తూవుండాలి. ప్రతీదినము తనప్రవర్తనం పరీక్షించుకుంటూ ఉండాలి. మనస్సు స్వాధీనంలో వుంచుకోవాలి. ఏకాగ్రత చెరుపుకోరాదు. పెద్దలు చెప్పిన యితర సత్కార్యాలున్నూ చేస్తూవుండాలి. ధనవృద్ధినిగురించి చాలా జాగ్రత్తగా వుండాలి. ఇలాచేస్తే ఈలోకంలో మంచికీర్తి లభిస్తుంది. పరలోకం సిద్ధిస్తుంది.

పరాచీనుడు — పరాఙ్ముఖుడు.

పరాదిగుణాలు — పరం, అపరం, యుక్తి, సంఖ్య, సంయోగం, విభాగం, పృథక్త్వం, పరిమాణం, సంస్కారం, అభ్యాసమున్నూ. ఇవి పంచభూత సామాన్యంతో చేరినా అంతగా ఉపయుక్తంకానివి.

పరానస — ఔషధప్రయోగం. అంటే చికిత్స.

పరామృతం — వడగళ్లు.

పరార్ధం — చందనం, కుంకుమపువ్వు ఇవి సమభాగాలుగా కలుపుకుంటే పరార్ధం అనిపేరు.

పరికర్మ — అభ్యంగం, తలంటు.

పరికర్మి — సకలవిధాలా ఉపచారాలు చేసే పరిచారకుడు.

పరిగ్రహరూపమాత్ర — ఔషధమాత్ర రెండువిధాలు. అందులో ఇదొకటి. మొత్తం ఆహారంలో వుండే వ్యంజనాదుల షడ్రసాల పరిమాణం పరిగ్రహరూపమాత్ర.

పరిచరుడు — సేవకుడు.

పరిచర్య — సేవ.

పరిచ్ఛదం — కట్టుబట్ట.

పరిణామం — పరిపాకం.

పరిణాహం — విస్తారం.

పరితాపం — రోగం.

పరిమోక్షం — మలోత్సర్గ.

పరివాపం — ముండనం.

పరివేషకుడు — రాజులకు వంటచేసి వడ్డించేవాడు. ఈమనిషి చక్కగా స్నానంచేసి గంధం పూసుకుని వుండాలి. మంచిబట్టలు కట్టుకోవాలి. పూలదండలు ధరించివుండాలి. ప్రసన్నముఖుడై వుండాలి. ప్రసన్నహృదయుడూ, స్పష్టాత్ముడూ అయివుండాలి. శ్రీహరి పూజాపరాయణుడూ, యజమానియెడల అనురక్తుడూ, వంటలలో నిపుణుడూ, వదాన్యుడూ, శుచీ, విప్రుడూ, కులీనుడున్నూ అయివుండాలి.

పరివేషణం — అన్నాదులు వడ్డించడం.

పరిశుష్కం — పక్వమాంసవిశేషం. చాలా యెక్కువగా నెయ్యిపోసి మాంసం వేయించాలి. మాటిమాటికీ దానిమీద నీళ్ళు చల్లుతూ, వుండాలి. జీలకర్ర మొదలైనవి చేర్చాలి. దీనిపేరు పరిశుష్కం.

పరిశ్రుతం — సుర.

పరిషత్తు — సభ. జ్ఞానవతీ, మూఢపరిషత్తు అని యిది రెండు విధాలు. సుహృత్పరిషత్తు, ఉదాసీనపరిషత్తు, ప్రతినివిష్టపరిషత్తు అని యిది

మరో మూడు విధాలున్నై.

పరిషేకం — స్నానం. శిరస్సున ధారగా నీళ్లు పోసుకోడం.

పరిషేకం — వ్రణబాధ ఉపశమించడానికి దానిమీద ధారగా ఉష్ణ కషాయం పోసుకుంటూ వుండడం.

పరిషేకస్వేదం — స్వేదకర్మలలో ఇదొకటి. వాతహరాలూ, వాత ప్రధానమైన కఫం హరించేవీ అయిన ద్రవ్యాలతో క్వాథం తయారు చేసి అది, సుఖోష్ణంగా వున్నప్పుడు వార్షులికలోనూ, వెదురు గొట్టంవంటి దానిలోనూ పోసి, రోగికి వాతహరతైలంతో శరీరం అంతా మర్దనా చేసి గుడ్డ కప్పి, ఆకషాయం బాధగల చోట పడే టట్టు పోస్తే చెమటపట్టుతుంది. ఇది పరిషేకస్వేదం.

పరిస్రావం — వమన విరేచన వ్యాపద్విశేషం.

పరిస్రుతదధి — వస్త్రగాలితం చేసిన పెరుగు.

పరిశ్రుత — ద్రాక్షపళ్ళతో చేసిన మద్యం.

పరీష్టి — పరిచర్య.

పరుషం — కఠినవాక్కు.

పర్ణభోజనం — మేక.

పర్ణినీద్వయం — శాలిపర్ణి, పృశ్నిపర్ణి.

పర్ణచతుష్కం — శాలిపర్ణి, పృశ్నిపర్ణి, ముద్గపర్ణి, మాషపర్ణినీ.

పర్దనం — అపానవాయువు విడిచిపెట్టడం.

పర్యయం — క్రమోల్లంఘనం. వ్యతిక్రమం.

పర్యస్తిక — మంచం.

పర్యాప్తి — తుష్టి.

పర్యాయం — అనుక్రమం.

పర్యుషితం — పాసిపోయినది. ఒకపూట వండి మరోపూటకి నిలవచేసిన అన్నాదికం.

పర్యుషితాన్నం — నీళ్ళలో వేసివుంచిన నిన్నటిఅన్నం. అంటే తరవాణీ అన్నం.

పర్వ — వేలి కణుపు.

పలం — మానపరిభాష. ఎనిమిది తులాలు. ౪ తులా లని కొందరు.

పలం — మాంసం.

పలంకారం — రక్తం.

పలాగ్ని — పిత్తం.

పలార్ధం — రెండుకర్షాలు. ౪ తులాలు. మానపరిభాష.

పలాశతరుశోణితం — మోదుగుజిగురు.

పలికాంశం — ఒక పలం పరిమాణం.

పలితం — జుట్టు నెరియడం. తెల్లబడడం.

పవనద్విషం — గుగ్గులు.

పవనాశనాశం — నెమిలి.

పవనేంద్రియుడు — గర్భవికృతివల్ల శుక్రహీనుడైన పురుషుడు. పురుషుడు గర్భంలోవుండగా దుష్టమైన వాయువు శుక్రస్థానం అంతా పాడుచేసి, ఆపురుషుణ్ణి శుక్రహీనుణ్ణి చేస్తుంది. ఆపురుషుడే పవనేంద్రియుడు.

పశుక్రియ — మైధునం.

పశువు — జంతుభేదం. ఇది గ్రామ్యపశువు అనీ, ఆరణ్యపశువు అనీ రెండు విధాలు. ఆవు, గొర్రె, మేక, గుర్రం, కంచరగాడిద, మనిషి, గాడిద — ఇవి గ్రామ్యపశువులు. మహిషం, కోతి, ఎలుగు, సరీసృపం, రురువు, పృషతం, లేళ్లు — ఇవి ఆరణ్యపశువులు.

పాంచప్రసృతికి — నెయ్యి, నూనె, వస, మజ్జ, బియ్యం — ఇవి ఒక్కొక్క ప్రసృతి కలిపి చేసిన పేయ. ఇది స్నేహపానం.

పాండుకర్మ — నల్లనివాళ్ళను తెల్లనివాళ్ళుగా చేసేక్రియ.

పాచకద్రవ్యగణం — ఆమపచనం చేసే ద్రవ్యాలు. అవి — కొండపిండి చెట్టు, మిరియాలు, వాము, సొంటి, కొబ్బరి, చవ్యం, గజపిప్పలి, కర్కాటకశృంగి — ఇత్యాదులు.

పాచనం — ఆమపచనం చేసేది.

పాచనదీపనం — ఆమపచనం చేసి ఆకలి పుట్టించేది. చిత్రమూలం ఈ గుణం కలది.

పాచనౌషధం — ఆమపచనం చేసేది. కాని ఆకలి పుట్టించలేదు. నాగకేసరం గుణం యిది.

పాటనం — ఛేదనం.

పాటవం — పటుత్వం — ఆరోగ్యం.

పాటలోపలం — మాణిక్యం.

పాఠాదశకం — చనుబాలు శోధించే వస్తువులు. అవి — పాఠ, సొంటి, దేవదారు, తుంగముస్తలు, చాగ, తిప్పతీగ, కొడిశపాలవిత్తులు, నేలవేము, కటుకరోహిణి, సుగంధిన్ని.

పాఠాద్వయం — పాఠ, కలిగొట్టున్ను.

పాణి — మానపరిభాష. ఒక కర్షం.

పాణితలం — మానపరిభాష. ఒక కర్షం.

పాణిమానికం — మానపరిభాష. ఒక కర్షం.

పాణీతలం — మానపరిభాష. ఒక కర్షం.

పాతనం — ఊర్ధ్వపాతనం, తిర్యక్పాతనం, అధఃపాతనం అని మూడు రసశుద్ధిక్రియలు.

పాతనయంత్రం — రసశుద్ధిచేసే ఒక యంత్రం.

పాతాళయంత్రం — ఔషధాలు వండే ఒక యంత్రం.

పాత్రం — మానపరిభాష. ఒక ఆఢకం.

పాదచతుష్టయం — ఆయుర్వేద వైద్యానికి వైద్యుడు, ఔషధాది

ద్రవ్యం, ఉపస్థాత (పరిచారకుడు) రోగి అని నాలుగు పాదాలు.

పాదత్రాణం — చెప్పులజోడు.

పాదపోత్పలం — కర్ణికారం.

పాదవల్మీకం — శ్లీపదరోగం.

పాదవిరజ — చర్మంతో చేసిన పాదుక.

పాదశిష్టం — నాలుగోవంతు మిగిలేటట్టు కాచినది.

పాదసుప్తి — పాదాలు ముట్టుకుంటే స్పర్శ తెలియకపోడం.

పాదహీనం — నాలుగోవంతు మరిగిన నీరు.

పాదాభ్యంగం — అరికాళ్ళకు నూనె, నెయ్యి, ఆముదం — వీటిలో ఏదయినా బాగా ఇనికేటట్టు మర్దించుకోడం. దీనివల్ల స్రోతస్సులు మృదుత్వం పొందుతాయి. కఫవాతాలు హరిస్తాయి. ధాతువులకు పుష్టి కలుగుతుంది. కాంతీ, బలమూ కలుగుతాయి. నిద్ర పడుతుంది. పాదచర్మానికి మృదుత్వమున్నూ కలుగుతుంది. అభ్యంగంలో ఇదొక భాగం.

పానకం — చక్కెర, నిమ్మకాయరసం యథోచితంగా నీళ్ళలో కలిపి చేసిన పానద్రవ్యం. నిమ్మకాయకు బదులు మరేదయినా అమ్ల ద్రవ్యం చేర్చుకోవచ్చు.

పానగోష్ఠిక — కల్లుపాక.

పానపాత్ర — సురాపానం చేసే పాత్ర.

పానవణిక్కు — కల్లు అమ్మేవాడు.

పానమాత్ర — సురాపానం మోతాదు. దృష్టి చెడనంత వరకూ, మనస్సు క్షుభితం కానంతవరకూ — ఇది మద్యపానం మోతాదు.

పాపం — పాపకర్మ. కాయికం, వాచికం, మానసికం అని యిది మూడు విధాలు. ఒకరివ్వకుండా చూసిన వస్తువులు దొంగిలించడం, పరహింస, పరస్త్రీసంగమం — ఇవి కాయికాలు. పరుషంగా మాట్లా

డడం, అబద్ధాలాడడం, పైశున్యం, అసంబద్ధాలాపం — ఇవి వాచికాలు. పరద్రవ్యవాంఛ, మనసా ఇతర్లకు కీడు తలపెట్టడం, మొండి పట్టుదల — ఇవి మానసికాలు. మొత్తం పది.

పాపఘ్నం — నువ్వులు.

పాపఘ్ని — తులసిచెట్టు.

పాపోదకం — మలమూత్రాలూ, పురుగులూ ఇలాంటివాటితో నిండి వుండిన జలం.

పాయసం — అంటే క్షీరాన్నం. బియ్యం నేతితో దోరగావేయించి పాలు చక్కెర చేర్చి వండినది.

పారతంత్ర్యం — పరాధీనత.

పార్థివచూర్ణం — ధూళి.

పార్థివ ద్రవ్యాలు — గురు, ఖర, కఠిన, మంద, స్థిర, విశద, సాంద్ర, స్థూల, గంధగుణాలు అధికంగా కలవి.

పార్థివాలు — త్రివిధద్రవ్యాలలో ఒకరకం. అవి - బంగారం, లోహాలు, లోహమలాలు, ఇసుక, సున్నం, మణిశిల, తాళకం, మణులు, ఉప్పు, కావిరాళ్ళు, సౌవీరాంజనం - ఇత్యాదులు.

పాలనం — కొత్తగాఈనిన ఆవుపాలు.

పావనధ్వని — శంఖం.

పాశవపాలనం — గడ్డి.

ప్రాణాభిసరుడు — వైద్యుడు. వెళ్లిపోయే ప్రాణాలు మళ్ళించేవాడు.

పిండిక — గుండ్రముగా ఉండే అరుగు.

పిండిస్వేదం — ఇదే సంకరస్వేదం.

పికానందం — వసంతకాలం.

పికురసం — మద్యం.

పిచ్ఛిలం — జిడ్డుకలది.

పిచ్ఛిలవస్తి — నిరూహావస్తి.
పితృజం — తన శరీరానికి తండ్రివల్ల సంక్రమించినవి. అవి - కేశాలు, మీసాలు, గోళ్ళు, దంతాలు, ఎముకలు, రోమం, స్నాయువులు, ధమనులు — ఇత్యాది.
పితృప్రసువు — సాయంకాలం.
పితృభోజనం — మినుములు.
పిత్తపంచకం — వాచకపిత్తం, రంజకపిత్తం, సాధకపిత్తం, ఆలోచకపిత్తం, భ్రాజకపిత్తం, అని పిత్తం అయిదు రకాలు.
పిత్తవర్గం — పిత్తాలు అంటే చేదుకట్లు. ఇవి అయిదు - చేప, ఆవు, గుర్రం, రురువు, నెమిలి - వీటి చేదుకట్లు.
మతాంతరం:— పంది, మేక, ఎనుము, చేప, నెమిలి వీటిచేదుకట్లు.
పిత్తసంశమనవర్గం — పిత్తశాంతికరద్రవ్యాలు. అవి - చందనం, రక్త చందనం, వట్టివేరు, కురువేరు, మంజిష్ఠ, కాకోళి, నేలగుమ్ముడు, పిల్లితేగలు, నాచు, కలువ, తామరపువ్వులు, నల్లకలువపువ్వులు, అరటి, పద్మబీజాలు, దూర్వలు, చాగ - ఇత్యాదులు.
పిత్తస్థానాలు — చెమట, రసధాతువు, లసీక, ఆమాశయం, - ఇవి పిత్తస్థానాలు. వీటిలో ఆమాశయం ప్రధానస్థానం.
పిప్పలీద్వయం — పిప్పళ్లు, గజపిప్పళ్లున్ను.
పిప్పల్యాదిగణం — ఇదివాతరక్తం హరించి అగ్నిదీప్తి కలిగిస్తుంది. ద్రవ్యాలు - పిప్పళ్లు, పిప్పలిమోడి, చవ్యం, చిత్రమూలం, అల్లం, మిరియాలు, గజపిప్పళ్ళు, రేణుకలు, ఏలకులు, అజామోదం, కొడిశపాలవిత్తులు, పాఠ, జీలకర్ర, ఆవాలు, పెనువేప, ఉమ్మెత్త పండు, ఇంగువ, గంటుభారంగి, చాగ, అతివస, వస, వాయు విడంగాలు, కటుకరోహిణిన్ని.
పిప్పిక — దంతమలం.

పిశితం — మాంసం.

పిశితోదకం — కుంకుమ.

పిష్టసౌరభం — చందనం.

పీయూషం — క్రొత్తగా యీనిన ఆవుపాలు. జున్ను చేసే ముర్రుపాలు.

పుటం — ఔషధాలు వంటచేసే ఒక విధానం. ఈపుటాలు - మహా పుటం, గజపుటం, వరాహపుటం, కుక్కుటపుటం, కపోతపుటం, గోవరపుటం, భాండపుటం - అని యేడు రకాలు.

పుటపాకం — పత్రపుటంతో స్వరసద్రవ్యకల్కం పుటంపెట్టడం. ఔషధ ద్రవ్యం నీటితో మెత్తగా నూరి, ఉండచేసి, దానికి నేరేడాకు లయినా, మర్రిఆకు లయినా చుట్టి దారంతో కట్టి, అప్పుడు దానికి రెండంగుళాల దళసరిగా మట్టిపూసేది. అంటే కవచం యిచ్చేది. తరవాత, ఆమట్టి యెర్రబడేటట్టు పుటంవేసి చల్లారిన తరవాత లోపలి మందు యుక్తిగా తీసుకునేది.

పుటోదకం — కొబ్బరిచెట్టు.

పురాణఘృతం — కుండలో పోసి పది సంవత్సరాల కాలం నిలవచేసిన నెయ్యి. కొందరు ఒక్కసంవత్సరం ఉంచినదిన్నీ పురాణమే అంటారు.

పురాతనధాన్యం — ఏడాది కిందటి పంట.

పురీషనిగ్రహవర్గం — కచోరం, పుష్కరమూలం, రేగువిత్తులు, ములక, వాకుడు, బదనిక, కరక, పిప్పళ్లు, దూలగొండి, కర్కాటకశృంగిన్ని.

పురీషవిరజనీయవర్గం — నేరేడు, అందుగుపట్ట, దూలగొండి, యష్టి మధుకం, బూరుగు, శ్రీవేష్టకం, పాలగుమ్మడు, వేయించిన మట్టి, కలువ, నువ్వులపొడిన్ని.

పురీషసంగ్రహణవర్గం — ప్రేంకణం, సుగంధి, మామిడిజీడి, దుందిలం, లొద్దుగు, బూరుగుబంక, మణుగుదామర, ఆరెపువ్వు, భారంగి, పద్మకేసరాలున్ను.

పురుషత్వం — మైథునసామర్థ్యం.
పురోగతి — కోడి.
పుష్కరవ్యాఘ్రం — గద్ద.
పుష్కరిణి — చిన్న చెరువు - కోనేరు.
పుష్టి — శరీరపుష్టి.
పుష్పఘాతకం — వెదురు.
పుష్పమాసం — వసంతకాలం.
పుష్పసాధారణం — వసంతకాలం.
పుష్పసారాలు — పువ్వులే సారం కల ద్రవ్యాలు. అవి - సంపంగి, మొగిలి, అశోకం, పాదిరి, పొన్న, భుజపత్రి, పొగడ, కురువిందం, జాజి, మల్లె, వావిలి, మొల్ల, మునగ, సదాప, ఏలు, లవంగం, ఆరె, నందివర్ధనం, కలువ, దాసాని, ఇత్యాదులు.
పుష్పహాస — ఋతుమతి అయిన స్త్రీ.
పుష్పాండకం — అన్నం.
పుష్పేంద్రం — బంగారం.
పూగపీఠం — నిష్ఠీవనపాత్ర. పీకిదాని.
పూజాపంచామృతం — పంచామృతాలలో ఇదొకటి. ఇది దేవపూజా కాలంలో వాడేది. ద్రవ్యాలు - నెయ్యి, తేనె, చక్కెర, పెరుగు, పాలున్ను.
పూతీకద్వయం — కరంజద్వయం.
పూత్యండం — కస్తూరిమృగం.
పూర్వకర్మ — రోగోత్పత్తి కాకముందు ఆవిషయమై చేసే చికిత్సా కర్మలు. అవి, పూర్వకర్మ, పశ్చాత్కర్మ, ప్రధానకర్మ అని మూడు. వాటిలో ఇది మొదటిది.
పూర్వరూపం — భావిరోగసూచకం. ఇది సామాన్య పూర్వరూపం, విశేష

పూర్వరూపం అని రెండు విధాలు.

పూర్వాభిభాషి — ఇతరులను కలుసుకున్నప్పుడు, వారిని తానే ముందుగా పలకరించి సంభాషించేవాడు. సభ్యత కిది మంచిగుర్తు. ఎవరి మట్టుకి వారే యీసూత్రం అవలంబించి నడుచుకుంటే సంఘంలో చక్కని మర్యాద ద్యోతకం అవుతుంది. అది జాతి బాగుపడడానికి చాలా ఉపకరిస్తుంది.

పృథివీగుణాలు — అస్థులు, చర్మం, గోళ్ళు, మాంసం, రోమాలున్ను.

పృథుకాలు — అటుకులు.

పృషదాజ్యం — పెరుగు కలిసిన నెయ్యి.

పృష్ఠచక్షువు — పీత - ఎండ్రకాయ.

పృష్ఠదృష్టి — ఎలుగుగొడ్డు.

పృష్ఠశృంగం — అడవిమేక.

పేయం — అష్టవిధ అన్నాలలో ఒకటి. బియ్యం చమురుతో వేయించి నీళ్ళు పోసి వండిన (ఆ మెతుకులతో వున్న) గంజి — చిక్కనిది.

మతాంతరం:— పెరుగుమీది తేటలో బెల్లం కలిపి, అది, నెయ్యి నూనె వస మజ్జ బియ్యమున్ను ఒక్కొక్క ప్రసరం చేర్చివండినది. మరొకపద్ధతి — తాగవలసినది. ఇది ద్రవపదార్థం చతుర్విధాహారాలలో ఇదొకటి.

పేయూషం — క్రొత్తగా యీనిన ఆవు, ఈనినదినం మొదలు ఏడు దినాలలో ఇచ్చే పాలు.

పేశలం — మనోజ్ఞమైన మాట.

పేశీలు — దేహానికి బింకమూ బలమూ కలిగించే మాంసకోశాలకు పేశీలని పేరు.

పైతృకగుణాలు — శిశువులకు తండ్రిగుణాలు కొన్ని సంక్రమిస్తాయి. అవి — వెండ్రుకలు, మీసాలు, శరీరంమీద రోమాలు, ఎముకలు.

గోళ్ళు, దంతాలు, శిరలు, స్నాయువులు, ధమనులు, శుక్రమున్ను.

పైశున్యం — ఇతర్లలో భేదం కలిగించే మాట.

పోత్రాయుధం — పంది.

పౌతవం — పరిమాణం.

పౌత్రికం — పుత్రికలు అనే తేనెటీగలు కూర్చిన తేనె. ఇది నేతిరంగుగా ఉంటుంది.

పౌపికుడు — అప్పాలు చెయ్యడంలో చాలా నేర్పుకలవాడు.

పౌరోగవుడు — వంటయింటి అధిపతి.

పౌష్టికం — పుష్టి చేసే ద్రవ్యం.

ప్రకాండం — కొమ్మలవరకూ ఉండే చెట్టు మాను.

ప్రకాశజ్ఞాత — కోడి.

ప్రకుంచం — మానపరిభాష. ఒక పలం.

ప్రకులం — సుందరమైన దేహం. , పృష్ఠం,

ప్రకృతి — ధాతుసామ్యం. అంటే వాతపిత్తకఫాలూ, ...కోటి. సత్త్వరజస్తమస్సులూ యథార్థంగా వుండడం. ఇ మూపురాలూ, ఇదే ఆరోగ్యం. గా, - పక్కలూ,

పకృతి భోజనం — స్వాభావికాహారం. డలూ మొదలైె

ప్రకృతిగురువులు — కొన్ని పదార్థాలు వంట మొదలైె ...గం. ఇవి కాక వల్ల కాక, సహజసిద్ధంగానే గురువులయి వుంటా యకృత్తు, ప్లీహా, వ్యాపోగుణబహుళాలు. కాలు, వృక్కలు,

ప్రకృతిలఘువులు — పదార్థాలు కొన్ని స్వతస్సిద్ధం వులు, సేవనులు, వుంటాయి. శాలిధాన్యం, అరవై దినాల పంట స్నాయువులు, మాంసం, కుందేలుమాంసం, ఇత్యాదులు — ఇ వాహినులున్ను. బహుళాలు.

ప్రకోపం — వాతాది దోషాలు స్వస్థానాలువిడిచి ఇతర

ప్రక్రియ — చికిత్స. ఒక విధానమున్న.

ప్రచ్ఛర్దనం — వమనం.

ప్రచ్ఛాదనం — ఉత్తరీయం.

ప్రజ — సంతతి.

ప్రజననం — గర్భధారణం.

ప్రజల్పం — అతిగా మాట్లాడడం. ఇదే వాగడం.

ప్రజాత — బాలెంతరాలు.

ప్రజాదానం — వెండి.

ప్రజాహితం — నీరు.

ప్రజ్ఞాపరాధం — అహితసేవనం. అతివ్యవాయం మొదలైనవి. బుద్ధి
ప్రభ్రంశం. దీనివల్లనే రోగకారణాలైన అతియోగ అయోగ మిథ్యా
పేయం — గాలు సంభవిస్తాయి.

నీళ్ళు పోశ్వర్గం — వ్రెరిపాపర, సరస్వతీఆకు, గరిక, తెల్లగరిక,
మతాంజి, తిప్పతీగ, కరక్కాయ, వేము, ముత్తవపులగం,
నెయ్యి నూనె వ్న.

మరొకపద్ధతి —పోయేమార్గం.

లలో ఇదొకటిక్రియ.

పేయూషం — కొత్త.

దినాలలో ఇచ్చేళ్ళు, అద్దం, ఎండ మొదలైనవాటిలో ప్రతిఫలించిన
పేశలం — మనోజ్ఞ

పేశీలు — దేహానికి పినప్రతిజ్ఞ విడిచిపెట్టడం.

పేశీలని పేరు. — ఇది పరిషత్తులలో ఒకవిధం. ఒకపట్టుదల పెట్టుకుని
పైతృకగుణాలు — శంభించిన వాళ్లకూటమి.

అవి — వెంద్రుకలేవస్తి విశేషం. ఇది చిన్ననాటినుంచి ప్రయోగిస్తూ

ప్రతియత్నం — రచన.

ప్రతిరంభం — సంతాపం.

ప్రతిబింబదర్శకం — అద్దం.

ప్రతిసమాధానం — రోగవిముక్తి కలిగించడం.

ప్రతిసారణం — లవణాలతోనూ, కటుచూర్ణాలతోనూ వ్రణాలు ఘర్షించడం.

ప్రతీకారం — చికిత్స.

ప్రతీవాపం — కషాయంలో చూర్ణాదులు కలపడం.

ప్రతుదాలు — ప్రతుదం అంటే పురుగులను పొడుచుకుని తినేవి. వెన్నెలపులుగు, కూతురుగుడంగి, కూకటిముూగ, చిలుక, గోరువంక, ఊరబిచ్చుక, కోయిల, పసరి, గువ్వ, పిచిక - ఇత్యాదులు ప్రతుద పక్షులు.

ప్రత్యంగం — అంగాలూ, అవయవాలూను. శిరస్సు, ఉదరం, పృష్ఠం, నాభి, లలాటం, నాసిక, గడ్డం, వస్తి, కంఠం — ఇవి ఒక్కొక్కటి. చెవులు, నేత్రాలు, ముక్కుపుటాలూ, శంఖాలూ, మూపురాలూ, గండస్థలాలూ, కక్షలూ, స్తనాలూ, వృషణాలూ, పక్కలూ, పిరుదులూ, భుజాలూ, మోకాళ్ళూ, చేతులూ, తొడలూ మొదలైనవి రెండేసి, వేళ్ళు ఇరవై. ఇది ప్రత్యంగ విభాగం. ఇవికాక చర్మం, కలలు, ధాతువులు, మలాలు, దోషాలు, యకృత్తు, ప్లీహా, పుప్ఫుసం, ఉండుకం, హృదయం, ఆశయాలు, అంత్రాలు, వృక్కలు, స్రోతస్సులు, కండరాలు, జాలాలు, కూర్చలు, రజ్జువులు, సేవనులు, సంఘాతాలు, సీమంతాలు, అస్థులు, సంధులు, స్నాయువులు, పేశులు, మర్మలు, శిరలు, ధమనులు, యోగవాహినులున్నూ. వివరాలు అన్యత్రా చూసుకునేది.

ప్రత్యంజనం — కాటుకతో కళ్ళు అలంకరించుకోడం.

ప్రత్యనీకం — ప్రతికూలం. అసాధ్యమున్ను.

ప్రత్యనుయోగం — అనుయోగాని కనుయోగం.

ప్రత్యయం — హేతువు.

ప్రత్యవసానం — భోజనం.

ప్రత్యక్షం — ఇంద్రియగ్రాహ్యం. చాక్షుసాదిభేదంవల్ల అది ఆరువిధాలు. ఇది ఆత్మకూ పంచేంద్రియాలకున్నూ తెలుస్తుంది. సుఖం, దుఃఖం, ఇచ్ఛ, ద్వేషం — ఇత్యాదులు ఆత్మకు కలిగే ప్రత్యక్షాలు. శబ్దాదులు ఇంద్రియ ప్రత్యక్షాలు.

ప్రత్యక్షం — ఇది ప్రమాణచతుష్టయంలో వొకటి. ఆత్మ, ఇంద్రియాలు, మనస్సు — ఇవి మూడున్నూ చేరిక అవుతూ వుండగానే కలిగే బుద్ధి ప్రత్యక్షం. అంటే, ఆత్మ మనస్సుతో కూడి, ఆమనస్సు చక్షుస్సు మొదలైన ఇంద్రియాలను ప్రేరేపిస్తుంది. అవి పదార్థాలతో సంయోగం పొందుతాయి. అది ప్రత్యక్షప్రమాణం.

ప్రత్యాఖ్యేయరోగాలు — ఎంత గొప్పగా చికిత్స చేసినా కుదరవని విడిచిపెట్టతగ్గ వ్యాధులు.

ప్రత్యూషం — ప్రభాతకాలం.

ప్రథమనవనీతం — పశువు ఈనినది మొదలు నూరుదినాల వరకూ వచ్చే వెన్న.

ప్రథమనశ్యం — ఆరంగుళాల పొడుగూ, ఒక చివర రెండు కొమ్ములూ వాటికి రంధ్రాలూ గల ఒక గొట్టంలో సొంటి, వస, పిప్పళ్ళు, మొదలైన తీక్ష్ణద్రవ్యాల చూర్ణం ఒకతులం పోసి అది రెండు ముక్కులతోనూ పీల్చడం. ప్రథమనశ్యం.

ప్రథమమదం — మోతాదుగా మద్యపానం చేస్తే కలిగే మదావస్థలలో ఇది మొదటిది. ఈమదం కలిగేవరకూ మాత్రమే మద్యపానం చెయ్యడం చాలామంచిది. ఇలాచేస్తే బుద్ధి వికసిస్తుంది. స్మృతి-

అంటే జ్ఞాపకశక్తి వృద్ధి అవుతుంది. ప్రీతి కలుగుతుంది. సుఖంగా వుంటుంది. అన్నపానాదులయందూ, నిద్రయందూ ప్రీతి పుట్టిస్తుంది. చదవడానికీ, పాడడానికీ ఉత్సాహం కలిగిస్తుంది. కంఠస్వరం సరిచేస్తుంది. ఇది చాలామంచిది. మనిషికి చాలా మేలుచేసేదిన్ని.

ప్రదీపనం — ఇదొక స్థావరవిషం. ఎర్రగా వుంటుంది. అగ్నిలాగ మెరుస్తుంది. చాలా దారుణ మైనది.

ప్రదేశం — ఒక చోట ఉపయోగించింది కనక మరొకచోటా ఉపయోగిస్తుందన్న సాధనం.

ప్రదేహం — అనులేపనం, అభ్యంగనం మొదలైనవి.

ప్రథమనం — నశ్యవిశేషం.

ప్రప — చలివేంద్ర.

ప్రపాణం — మీది పెదవి.

ప్రపానకం — పానకం.

ప్రపురాతనఘృతం — అతిపురాతనమైన నెయ్యి. ఇది యెర్రగానూ, చల్లగానూ వుంటుంది.

ప్రవాళచందనం — రక్తచందనం.

ప్రభవం — కారణం. జన్మహేతువున్ను.

ప్రభాతం — అంటే ప్రాతఃకాలం. తెల్లవారగానే, తనకు శ్రేయస్సు కావాలని కోరుకునే ప్రతీవాడూ ముందుగా వైద్యుడు, పురోహితుడు, మంత్రి, సిద్ధాంతి — వీరి దర్శనం చేసుకోవాలి.

ప్రభావం — రెండు ద్రవ్యాలు ఒకచోట చేరినప్పుడు, వాటి రసవీర్య విపాకాలు సమానాలే అయినా కృత్యాలు వేరు కావచ్చు. అదీ ప్రభావం.

ప్రభువు — పాదరసం.

ప్రమథనం — విలోడనం.

ప్రమథితం — వెన్న. నీళ్ళు కలియని మజ్జిగ అనిన్ని.

ప్రమథ్య — మంథభేదం.

ప్రమాథి — సూక్ష్మతీక్ష్ణభావాల వల్ల వ్యాపకధర్మం కలది. అంటే, తన వీర్యంవల్ల శరీరంలోవుండే కఫాదిదోషాలను చెవులు, ముక్కులు, కళ్లు, నోరు మొదలైన స్రోతోరంధ్రాలనుంచి బయటికి వెడలించే మిరియాలు, వస — మొదలైనవి ప్రమాథులు.

ప్రమితాశనం — అత్యల్పభోజనం.

ప్రమోహం — మూర్ఛ.

ప్రయోగవస్తి — రసాయనాలూ, వాజీకరౌషధాలూ పుచ్చుకోడానికి ముందుగా చేసుకోవలసిన వస్తికర్మ. ఇది యెనిమిది రకాలు. మొదట ఒక స్నేహవస్తి చెయ్యాలి. తరవాత మూడు నిరూహవస్తులు. చివరికి నాలుగు స్నేహవస్తులున్ను చెయ్యాలి. దీని పేరు ప్రయోగవస్తి.

ప్రరూఢం — జఠరం.

ప్రలీనత — ప్రళయం.

ప్రళయం — ఇంద్రియస్వాపం.

ప్రలాపం — అనర్థకవచనాలు.

ప్రవరసత్వుడు — సత్వవంతుడు. అనగా, ఎంతెంత పీడ కలిగినా ఓర్చుకుంటూ, కంగారుపడకుండా, నిదానంగా వుండగలవాడు.

ప్రవాతం — ప్రబలమైన గాలి.

ప్రవృత్త్యుపరమం — మరణం.

ప్రవేణి — ఆస్తరణం.

ప్రశమం — శాంతి.

ప్రశమనం — శాంతికరం.

ప్రష్ఠౌహి — తొలిచూలి ఆవు.

ప్రసహాలు — ప్రసహం అంటే ఆహారం బలవంతంగా గుంజుకుని భుజించేది. గోవులు, గాడిద, కంచరగాడిద, ఒంటె, గుర్రం, చిరుతపులి, సింహం, ఎలుగుబంటి, కోతి, పిల్లి, పెద్దపులి, తోడేలు, ముంగిస, సివంగి, వరదునక్క, నక్క, డేగ, పాలపిట్ట, వాంతాదం, కాకి, శతఘ్ని, భాసపక్షి, కురరం, (కలహంస) గద్ద, గుడ్లగూబ, నల్లని పిచిక, ధూమిక, మధుహా - ఇవన్నీ ప్రసహాలు.

ప్రసాదనం — అన్నం.

ప్రసాదనగండూషం — ఇదే శమనగండూషం.

ప్రసుప్తి — అతిగాఢనిద్ర.

ప్రసువు - అరటిచెట్టు.

ప్రసూక — గుర్రం.

ప్రసూత — బాలెంతరాలు.

ప్రసృతం — మానపరిభాష. రెండు పలాలు.

ప్రసృతదధి — వస్త్రగాలితం చేసిన పెరుగు.

ప్రసృతి — మానపరిభాష. రెండు పలాలు.

ప్రసేకం — చొంగకారడం.

ప్రస్కందనం — విరేచనం. అతిసారమున్ను.

ప్రస్తరస్వేదం — స్వేదకర్మలలో ఇదొకటి. వరి ధాన్యం అయినా, శాయధాన్యం అయినా వండి, ఆ అన్నం అయినా - వాటితో చేసిన వేసవారం, కృసరం, ఉత్కారిక మొదలైన వాటితో నయినా పురుష ప్రమాణంగా రాతిపలకమీద పరిచి దానిమీద పట్టుబట్ట, కంబళి, ఆముదపాకులు, జిల్లేడాకులు వీటిలో వొకదానితో కప్పి రోగిని శరీరం అంతటా వాతహరతైలం పట్టించి దానిమీద పడుకో బెడితే చెమట బాగా పుడుతుంది. ఇది ప్రస్తరస్వేదం.

ప్రస్తరోద్భూతం — రాత్రిలో పుట్టిన నీరు.

ప్రస్తాన్నం — పాతబియ్యం.

ప్రస్తారం — శయ్య.

ప్రస్థం — మానపరిభాష. రెండు శరావాలు.

ప్రస్ఫోటనం — పచనం.

ప్రస్రవం — పాలు.

ప్రస్రవణజలం — సెలయేటి నీరు.

ప్రస్వేదం — అతిచెమట.

ప్రహానేమి — చంద్రుడు.

ప్రక్షాళనం — కడగడం.

ప్రక్షేపం — కషాయాదులలో చేర్చే చూర్ణాదికం.

ప్రాకృతం — సుఖసాధ్యం.

ప్రాకృతదోషం — ప్రకృతిసంపన్నాలైన వాతాదులు. వర్షశిశిరాలలో వాయువు ప్రకోపిస్తుంది. గ్రీష్మశరత్తులలో పిత్తం ప్రకోపిస్తుంది. హేమంత వసంతాలలో కఫం ప్రకోపిస్తుంది.

ప్రాగ్భక్తం — భోజనానికి ముందుగా చేసే ఘృతపానం.

ప్రాగ్రాటం — పలచని పెరుగు.

ప్రాణం — శరీరంలో పంచవాయువులలో ఇదొకటి. ఇది నోటిలో సంచరిస్తూ వుంటుంది. దేహధారణ కిదే ఆధారం. తిన్న ఆహారాదికం ఇదే లోపల ప్రవేశపెడుతుంది. ఇది దుష్టం అయితే, ఎక్కిళ్లు, శ్వాస మొదలైన వ్యాధులు పుడతాయి.

ప్రాణం — జీవనం.

ప్రాణవాయువు — ఇది హృదయంలో వుండే వాయువు.

ప్రాణసంయమం — శ్వాసనిరోధం. అంటే ఊపిరి బిగపట్టడం.

ప్రాణసద్మం — శరీరం.

ప్రాణహారం — విషం. నాభి మొదలైన విషాలు ప్రాణం హరిస్తాయి.

ఈద్రవ్యాలకు వ్యవాయి, వికాసి, సూక్ష్మం, ఛేదనం, మందకారి, ఉష్ణవీర్యం — ఈ గుణాలున్నాయి. వీటికి యోగవాహిద్రవ్యాలనికూడా పేరు.

ప్రాణాచార్యుడు — చికిత్సకుడు.

ప్రాణాపానీ — అశ్వినీకుమారులు.

ప్రాణాభిసరుడు — శాస్త్రం బాగా చదువుకుని, తెలుసుకుని, చికిత్సలో స్వతంత్రుడూ, నిపుణుడూ అయి, పోతూవున్న రోగి ప్రాణాలు నిలబెట్టే వైద్యుడు.

ప్రాణాయతనాలు — ప్రాణాలకు ముఖ్యమైన స్థానాలు. కణతలు, శిరస్సు, హృదయం, వస్తి, కంఠం, శుక్రం, ఓజస్సు, గుదస్థానం అని యివి పది.

ప్రాణాయామం — ప్రాణవాయునిరోధం.

ప్రాణహిత — చెప్పులు.

ప్రాణైషణ — ఏషణాత్రయంలో ఇదొకటి. వాటిలో మొదటిదిన్నీ. ప్రాణైషణ అంటే ప్రాణరక్షణసాధన అన్నమాట. ప్రాణపరిత్యాగం సంభవిస్తే సకలవ్యాపారాలు నిలిచిపోతాయి. కనక, ప్రతీవాడూ యీవిషయమై బాగా శ్రద్ధపట్టాలి. దీనికి మార్గం — స్వస్థవృత్తం అనుసరించి నడుచుకోడం, వ్యాధి సంభవిస్తే సరి అయిన చికిత్స చేయించుకోడమున్నూ. ఈరెండింటి విషయమూ శ్రద్ధగావుండేవాడు దీర్ఘాయుష్మంతుడై సకలసుఖాలూ అనుభవిస్తాడు.

ప్రాతఃకృత్యం — ప్రాతఃకాలం అనుష్ఠించవలసిన కృత్యాలు.

ప్రాతఃస్నానం — ప్రాతఃకాలంలో చేసే స్నానం. ఇది అవగాహనస్నానం అయివుంటే మంచిది. అంటే నీటిలో మునిగి చేసేస్నానం.

ప్రాతర్భోక్త — కాకి.

ప్రాతిక — వార్ధక్యం.

ప్రాబోధికం — ఉషఃకాలం.

ప్రాయోగికం — ధూమపానాలలో ఇదొకటి. ఇది శమనం. ఇది నిత్యమూ ఆచరించతగ్గది. ఇందులో ఉపయోగించే ధూమవర్తి రేణుకలు, ప్రేంకణం, నల్లజీలకర్ర, నాగకేసరాలు, నఖంచిప్పలు, కురువేరు, చందనం, లవంగపత్రి, లవంగపట్ట, ఏలకులు, వట్టివేళ్లు, పద్మకం, కామంచిగడ్డి, అతిమధురం, జటామాంసి, గుగ్గిలం, అగరు, చెక్కెర, మఱ్ఱిపట్ట, అత్తిపట్ట, రావిపట్ట, జువ్విపట్ట, లొద్దుగుపట్ట, అడవితుంగగడ్డలు, మద్దిపాలు, రాతిపువ్వు, తామరపువ్వులు, నల్ల కలవలు, దేవదారుబంక, అందుగుబంక, గ్రంథిపర్ణం (మాచిపత్రి)- వీటితో తయారుచెయ్యాలి.

ప్రావరణం — ఉన్నిబట్ట.

ప్రావారం — ఉత్తరీయం.

ప్రావృషికం — నెమిలి.

ప్రాశం — అవలేహం.

ప్రాసాదకుక్కుటం — పావురం.

ప్రాస్రవణోదకం — పర్వతాలమీద పుట్టి, పర్వతాలమీదే నిలిచిన నీరు. దీనికి గాలి, వెలుతురు, ఎండ - ఇవి స్వేచ్ఛగా తగులుతూ వుంటాయి. చల్లగానూ, స్వచ్ఛంగానూ, తియ్యగానూ, వుంటుంది. లఘుగుణ విశిష్టం.

ప్రియవాదిని — గోరువంక.

ప్రీణనం — మనఃప్రీతికరం. తృప్తికరమున్న.

ప్రేమపాతనం — కన్నీరు.

ప్రైషం — ఉన్మాదం.

ప్రోఙ్ఛానం — మారణం.

ప్రోచ్ఛనం — లేపనం.

ప్రోల్లాఘితుడు — రోగముక్తుడు.

ప్రోషం — సంతాపం.

ప్రౌఢ — ౩౦-౫౫ సంవత్సరాల మధ్య వయస్సు కల స్త్రీ.

ప్లవగతి — కప్ప.

ప్లవంగమం — కోతి.

ప్లవనం — ఈదడం.

ప్లావగం — కోతి.

ఫణిప్రియం — గాలి.

ఫలకేసరం — కొబ్బరిచెట్టు.

ఫలత్రయం — త్రిఫలాలు.

ఫలపంచామ్లం — నిమ్మ, నారింజ, అమ్లవేతసం, చింతపండు, మాదీఫలమున్ను.

ఫలముండం — కొబ్బరిచెట్టు.

ఫలవర్తి — మలం బయటికి వెడలించడానికి గుదమార్గాన నెయ్యిపూసి ఎక్కించే వత్తి. ఇది బొటనవేలి లావున వుంటుంది.

ఫలవిరేచనం — ద్రాక్షపండు, వాయువిడంగాలు, ఖర్జూరప్పండు, చిట్రేత, రేల, ఉసిరిక, కరక, తానికాయ, కంపిల్లకం, నేపాళం, దోసకాయ, నలిక, పొగడ, వరగోగు - ఇది ఫలవిరేచనవర్గం.

ఫలషాడవం — దానిమ్మ.

ఫలసారాలు — ద్రాక్ష, దానిమ్మ, ఖర్జూరం, అరటి, పనస, మామిడి, తాడి, మారేడు, కొబ్బరి, విరిగిచెట్టు, వెలగ, నారింజ, మాదీఫలం, నిమ్మ, అంబాళం, చారపప్పు, దేవదారు, రేగు, గురివింత, గంగరేగు, తోరణం - ఇవన్నీ ఫలసారాలు.

ఫలామ్లపంచకం — నిమ్మ, నారింజ, అమ్లవేతసం, చింతపండు, మాదీఫలమున్ను.

ఫలాస్థి — కొబ్బరిచెట్టు.

ఫలిని — పళ్లుగలది ఫలిని. వీటిలో తెల్లదింటెన, వాయు విడంగాలు, కరదోస, మంగకాయ, నీటి యష్టిమధుకం, మెట్ట యష్టిమధుకం, నెమిలియడుగు, కానుగు, ఉత్తరేణి, కరక, నల్లదింటెన, శరత్కాలంలో కాసిన మోరటఫలం, కంపిల్లకం, పెద్దరేల, కొడిశపాల, చేదుపుచ్చ, వెర్రిసార, దేవదాళి, చేదుబీర - ఈ పందొమ్మిదీ మిక్కిలి ప్రశస్తాలు.

వీటిలో చేదుపుచ్చకాయ, చేదుసారకాయ, డావరడంగి, చేదుబీర, మంగకాయ, కొడిశపాల, కీరదోస, మోరటఫలం - ఇవి వమనకర్మకూ, ఆస్థాపనానికీ (నిరూహవస్తికీ) ఉపయోగించతగ్గవి.

ఫల్యం — పుష్పం, మొగ్గ.

ఫాంటం — కషాయాలలో ఒకరకం.

ఫాణితం — అర్థావర్తితమైన ఇక్షురసం. అంటే సగంకాచిన చెరుకురసం. దీనినే గోదావరిజిల్లాలో తేనెపానకం అంటారు.

ఫాలం — నూలుబట్ట.

ఫాల్గునప్రియం — శంఖం.

ఫాల్గునానుజం — వసంతర్తువు.

ఫింగకం — మొసలి.

ఫిరంగిణి — ఫరంగిదేశీయ స్త్రీ.

ఫుల్లఫాలం — చేటగాలి.

ఫేరవం — నక్క.

బ

బకదర్శి — పావురం.

బదరత్రయం — పెద్దరేగు, చిన్నరేగు, నక్కరేగు.

బద్ధవిణ్మూత్రం — మలమూత్రబంధం.

బలదీనత — గ్లాని.

బలదేవుడు — వాయువు.

బలవల్లభ — సుర.

బలవ్యాపత్తు — బలక్షయం.

బలహం — కఫం,

బలక్షయం — వాయువు.

బలాత్రయం — శ్వేతబల, పీతబల, నాగబల.

బలాద్వయం — బల, అతిబల.

బలాపంచకం — బల, అతిబల, నాగబల, మహాబల, రాజబల.

బలాదిపంచమూలం — బల, గలిజేరు, ఆముదపువేరు, ముద్గపర్ణి, మాషపర్ణిన్ని.

బలార్థం — దేహార్థబలం. హృదయంలోవున్న వాయువు ముఖానికి వస్తుంది. అంటే నోరు మూసుకోడానికి వీలులేనంత ఆయాసం వస్తుంది. అది అర్థబలస్థితి.

బలాశం — కఫం.

బలాసం — కఫం.

బలి — గంధకం.

బలిచందనం — రక్తచందనం.

బలిపుష్టం — కాకి.

బలిముఖం — వానరం.

బలిష్ఠం — లొట్టిపిట్ట.

బలి — సింహం.

బలీనం — తేలు.

బల్యం — బలకరం.

బల్యవర్గం — బలకర మహాకషాయ వర్గం. ద్రవ్యాలు - పాపరబుడమ,

ఫలిని — పళ్లుగలది ఫలిని. వీటిలో తెల్లదింటెన, వాయు విడంగాలు కరదోస, మంగకాయ, నీటి యష్టిమధుకం, మెట్ట యష్టిమధుకం నెమిలియడుగు, కానుగు, ఉత్తరేణి, కరక, నల్లదింటెన, శరత్కాలంలో కాసిన మోరటఫలం, కంపిల్లకం, పెద్దరేల, కొడిశపాల, చేదుపుచ్చ, వెర్రిసార, దేవదాళి, చేదుబీర - ఈ పందొమ్మిదీ మిక్కిలి ప్రశస్తాలు.

వీటిలో చేదుపుచ్చకాయ, చేదుసారకాయ, డావరడంగి, చేదు బీర, మ్రంగకాయ, కొడిశపాల, కీరదోస, మోరటఫలం - ఇవి వమనకర్మకూ, ఆస్థాపనానికీ (నిరూహావస్తికీ) ఉపయోగించతగ్గవి.

ఫల్యం — పుష్పం, మొగ్గ.

ఫాంటం — కషాయాలలో ఒకరకం.

ఫాణితం — అర్ధావర్తితమైన ఇక్షురసం. అంటే సగంకాచిన చెరుకురసం. దీనినే గోదావరిజిల్లాలో తేనెపానకం అంటారు.

ఫాలం — నూలుబట్ట.

ఫాల్గునప్రియం — శంఖం.

ఫాల్గునానుజం — వసంతర్తువు.

ఫింగకం — మొసలి.

ఫిరంగిణి — ఫరంగిదేశీయ స్త్రీ.

ఫుల్లఫాలం — చేటగాలి.

ఫేరవం — నక్క.

బ

బకదర్శి — పావురం.

బదరత్రయం — పెద్దరేగు, చిన్నరేగు, సక్కరేగు.

బద్ధవిణ్మూత్రం — మలమూత్రబంధం.

బలదీనత — గ్లాని.

బలదేవుడు — వాయువు.

బలవల్లభ — సుర.

బలవ్యాపత్తు — బలక్షయం.

బలహాం — కఫం,

బలక్షయం — వాయువు.

బలాత్రయం — శ్వేతబల, పీతబల, నాగబల.

బలాద్వయం — బల, అతిబల.

బలాపంచకం — బల, అతిబల, నాగబల, మహాబల, రాజబల.

బలాదిపంచమూలం — బల, గలిజేరు, ఆముదపువేరు, ముద్గపర్ణి, మాషపర్ణిన్ని.

బలార్థం — దేహార్థబలం. హృదయంలోవున్న వాయువు ముఖానికి వస్తుంది. అంటే నోరు మూసుకోడానికి వీలులేనంత ఆయాసం వస్తుంది. అది అర్థబలస్థితి.

బలాశం — కఫం.

బలాసం — కఫం.

బలి — గంధకం.

బలిచందనం — రక్తచందనం.

బలిపుష్టం — కాకి.

బలిముఖం — వానరం.

బలిష్ఠం — లొట్టిపిట్ట.

బలి — సింహం.

బలీనం — తేలు.

బల్యం — బలకరం.

బల్యవర్గం — బలకర మహాకషాయ వర్గం. ద్రవ్యాలు - పాపరబుడమ,

ఫలిని — పళ్లుగలది ఫలిని. వీటిలో తెల్లదింటెన, వాయు విడంగాలు, కరదోస, మంగకాయ, నీటి యష్టిమధుకం, మెట్ట యష్టిమధుకం, నెమిలియడుగు, కానుగు, ఉత్తరేణి, కరక, నల్లదింటెన, శరత్కాలంలో కాసిన మోరటఫలం, కంపిల్లకం, పెద్దరేల, కొడిశపాల, చేదుపుచ్చు, వెఱ్ఱిసార, దేవదాళి, చేదుబీర - ఈ పందొమ్మిదీ మిక్కిలి ప్రశస్తాలు.

వీటిలో చేదుపుచ్చకాయ, చేదుసారకాయ, డావరడంగి, చేదుబీర, మ్రంగకాయ, కొడిశపాల, కీరదోస, మోరటఫలం - ఇవి వమనకర్మకూ, ఆస్థాపనానికీ (నిరూహవస్తికీ) ఉపయోగించతగ్గవి.

ఫల్యం — పుష్పం, మొగ్గ.

ఫాంటం — కషాయాలలో ఒకరకం.

ఫాణితం — అర్థావర్తితమైన ఇక్షురసం. అంటే సగంకాచిన చెరుకురసం. దీనినే గోదావరిజిల్లాలో తేనెపానకం అంటారు.

ఫాలం — నూలుబట్ట.

ఫాల్గునప్రియం — శంఖం.

ఫాల్గునానుజం — వసంతర్తువు.

ఫింగకం — మొసలి.

ఫిరంగిణి — ఫరంగిదేశీయ స్త్రీ.

ఫుల్లఫాలం — చేటగాలి.

ఫేరవం — నక్క.

బ

బకదర్శి — పావురం.

బదరత్రయం — పెద్దరేగు, చిన్నరేగు, నక్కరేగు.

బద్ధవిణ్మూత్రం — మలమూత్రబంధం.

బలదీనత — గ్లాని.

బలదేవుడు — వాయువు.

బలవల్లభ — సుర.

బలవ్యాపత్తు — బలక్షయం.

బలహం — కఫం,

బలక్షయం — వాయువు.

బలాత్రయం — శ్వేతబల, పీతబల, నాగబల.

బలాద్వయం — బల, అతిబల.

బలాపంచకం — బల, అతిబల, నాగబల, మహాబల, రాజబల.

బలాదిపంచమూలం — బల, గలిజేరు, ఆముదపువేరు, ముద్గపర్ణి, మాషపర్ణి న్ని.

బలార్థం — దేహార్థబలం. హృదయంలోవున్న వాయువు ముఖానికి వస్తుంది. అంటే నోరు మూసుకోడానికి వీలులేనంత ఆయాసం వస్తుంది. అది అర్థబలస్థితి.

బలాశం — కఫం.

బలాసం — కఫం.

బలి — గంధకం.

బలిచందనం — రక్తచందనం.

బలిపుష్టం — కాకి.

బలిముఖం — వానరం.

బలిష్ఠం — లొట్టిపిట్ట.

బలి — సింహం.

బలీనం — తేలు.

బల్యం — బలకరం.

బల్యవర్గం — బలకర మహాకషాయ వర్గం. ద్రవ్యాలు - పాపరబుడమ,

దూలగొండి, పిల్లి తేగలు, కారుమినుము, పాలగుమ్ముడు, పెన్నేరు, ముయ్యాకుపొన్న, మాంసరోహిణి, చిట్టాముట్టి, పేరాముట్టిన్ని.
బల్యాఖ్యపంచమూలం–బల, పెన్నేరు, మునగకాయ, కొండపిండి, అతిబల.
మతాంతరం:– పసుపు, తిప్పతీగ, నేలగుమ్ముడు, సుగంధి, మేషశృంగి.
బహిఃకుటీచరం – పీత.
బహిఃపరిమార్జనం – తలంటు.
బహిఃపరిమార్జనం – ప్రకారాంతర త్రివిధౌషధాలలో ఇదొకటి. శరీరం పై భాగాన, అభ్యంగం, స్వేదం, ప్రదేహం, పరిషేకం, ఉన్మర్దనం – ఈరూపంగా స్పర్శ కలిగించి వ్యాధి పోగొట్టి ఆరోగ్యం కలిగించేది.
బహిర్మృజ – స్నానాదికంతో సిద్ధించే బహిశ్శుద్ధి.
బహిరింద్రియం – చెవులు, కళ్లు, ముక్కు, నాశిక, నాలుక, చర్మం, చేతులు, పాదాలు, పాయువు, ఉపస్థ – ఇవి.
బహుధ్వజం – పంది.
బహునాడికం – శరీరం.
బహునాదం – శంఖం.
బహుపత్రం – అభ్రకం.
బహుపర్వ – వెదురు.
బహుమంజరి – తులసి.
బహుశత్రువు – పిచిక.
బహ్వపత్యం – కోడి, పంది, ఎలుక.
బాణలవణం – పంచలవణాలు.
బాలుడు – పదహారేళ్ళవయస్సు వచ్చేదాకా.
బాలక్రీడనకం – గవ్వ.
బాలగర్భిణి – మొదటిమాటు గర్భం ధరించిన స్త్రీ.

బాలజీవనం — పాలు.

బాలతంత్రం — కౌమారభృత్యం.

బాలవైద్యుడు — బాలబాలికలకు చికిత్స చేసే వైద్యుడు.

బాహ్యద్రుతి — రససంస్కారాలలో ఒకటి.

బాహ్యరోగాయనం — రక్తాదిశాఖలు, త్వక్కున్ను. వీటిలో వ్యంగం అలజి మొదలైన బాహ్యరోగాలు పుడతాయి.

బిలేశయాలు — బిలంఅంటే కలుగు. కలుగుల్లో నివసించేవి బిలేశయాలు. కప్ప, ఉడుము, పాము, ఏదుపంది - ఇత్యాదులు బిలేశయాలు.

బీజసారాలు — వరిధాన్యం, పెసలు, మినుములు, మొదలైన శింబీ ధాన్యం, చిట్టాముట్టి, పెద్దాముదం, పొన్న, పత్తి, తగిరిస, చార పప్పు, వేప, పొగడ, అవిసి, మునగ, కానుగ, మాల్కంగిని, గచ్చ, తెల్లగంటెన, నల్లగంటెన, మామిడి, జాజికాయ, తక్కోలం, మోదుగు, కుక్కవాయింట, పిప్పలి, మిరియాలు, నురుగుడు, ఓమం, ధనియాలు, ఆవాలు, చిల్లగింజలు, జీడి, జీలకర్ర, కరక, ఉసిరిక, తాడి, బావంచి, ఊడుగు, రేగు, వాయువిడంగాలు - ఇత్యాదులన్నీ బీజాలే (గింజలే) సారంగాకలవి.

బుద్ధితత్వం — ఇదే మహత్తు.

బుద్ధీంద్రియం — జ్ఞానేంద్రియాలు. ఇవి — మనస్సు, చెవులు, కళ్ళు, నాలుక, చర్మం, ముక్కున్ను.

బుభుక్ష — ఆకలి.

బృంహణం — కండపుష్టి కలిగించేది. బలవర్ధనమున్ను.

బృంహణీయవర్గం — కండపుష్టి కలిగించే వస్తువులు. ఇవి - పాలతీగ, చిరుబాల, చిట్టాముట్టి, కాకోళి, క్షీరకాకోళి, బల, పచ్చపువ్వులబల, అడవిపత్తి, తెల్లనేలగుమ్ముడు, పాలగుమ్ముడున్ను.

బృంహణవస్తి — వస్తికర్మలలో ఇదొకటి. నేలతాడి, పల్లేరు, ధూళ

గొండివిత్తులు మొదలైన వీర్యవృద్ధి కరద్రవ్యాలు కషాయం కాచి, అందులో ద్రాక్షపండు మొదలైన మధురద్రవ్యాల కల్కం, నెయ్యి, మాంసరసమున్ను చేర్చి వస్తిప్రయోగం చేసేది.

బృహతీద్వయం — పెద్దములక, వాకుడు.

బృహత్పంచమూలం — బిల్వం, శ్యోనాకం, పాటల, గణికారిక, గంభారిన్ని.

బృహత్యాదివర్గం — పెద్దములక, పుష్కరమూలం, గంటుభారంగి, కచ్చూరాలు, కర్కటకశృంగి, దూలగొండి, కొడిశపాలవిత్తులు, చేదుపొట్ల, కటుకరోహిణిన్ని.

బోధనం — రససంస్కారాలలో వొకటి.

బ్రహ్మచర్యం — అమైథునం. ఉపస్థనిగ్రహాదులు.

బ్రాహ్మముహూర్తం — అరుణోదయకాలం. రాత్రంతా నిద్రపోయి ఇది మేలుకోవలసిన సమయం.

బ్రహ్మరంధ్రం — శిరస్సున మస్తిష్కం పైని వుంటుంది.

బ్రహ్మాంభస్సు — గోమూత్రం.

భ

భక్తం — అన్నం.

భక్తచ్ఛదం — ఆకలి.

భక్తద్వేషం — అరోచకవ్యాధి. అన్నద్వేషం.

భగ్నాస్థిసంధానకరం — వెల్లుల్లి.

భద్రయోగదివసం — పుష్యమీ నక్షత్రయుక్తమైన దినం.

భద్రశ్రియం — శ్వేతచందనం.

భయానకం — పులి.

భయావహం — రాత్రి.

భర్జనం — వేపుడు.

భల్లాతకయూషం — రసాయన ప్రకరణంలోని ఒక యూషం.

భల్లాతకసర్పి — నల్లజీడిగింజలు వేసి కాచిన నెయ్యి. రసాయనవిశేషం.

భల్లాతకక్షీరం — రసాయనవిశేషం.

భషం — కోడి.

భస్మతూలం — మంచు.

భక్ష్యం — అష్టవిధాన్నాలలో నొకటి.

భాండరంజనమృత్తిక — కుండమెరుగుమట్టి.

భాండి — మంగలిపొది.

భాతం — ప్రభాతకాలం.

భానుఫల — అరటిచెట్టు.

భారం — మానపరిభాష. రెండువేల పలాలు.

భారవి — తులసిచెట్టు.

భావన — ద్రవద్రవ్యాలతో ఔషధద్రవ్యం తరుచు తడిపి ఆరబెట్టడం. నూరడం కాదు. ద్రవ్యం అంతా ద్రవంతో కలిసిపోవాలి. పల్చగా అయిపోవాలి; గాని గట్టిగా, వుంటే చాలదు.

భిత్తిఖాతనం — పెద్ద ఎలక.

భిషక్ — వైద్యుడు. ఆయుర్వేదీయమతానుసారం చికిత్స చెయ్యడంలో నిపుణుడు. ఇతను పాదచతుష్టయంలోవాడు. ఇతనికిన్నీ నాలుగు యోగ్యత లుండాలి. అవి - దక్షత్వం. అంటే చికిత్సానైపుణ్యం. తీర్థాత్తశాస్త్రజ్ఞత - అంటే గురువు నాశ్రయించి చదువుకుని సంపాదించిన శాస్త్రజ్ఞానం. దృష్టకర్మ - అంటే గురువూ, వృద్ధ వైద్యులూ నిర్వహించే చికిత్సలు చూసి సంపాదించుకున్న అనుభవ జ్ఞానం. శుచి - అంటే - త్రికరణయూ శుచిగా వుండేవాడు.

భిషగ్జితం — ఔషధం.

భీమనాదం — సింహం.

భీమవిక్రాంతం — ద్రాక్షామద్యం.

భీషణం — పావురం.

భీష్మం — అన్నం.

భుక్తం — భక్షణం, భక్షితమున్న.

భుక్తశేషం — ఉచ్ఛిష్టం.

భుక్తి — ఉపభోగం.

భుగ్నుడు — రోగాదికంతో వంకరటింకర అయినవాడు.

భుజగోపభోజి — నెమిలి.

భుజాకంటం — చేతిగోరు.

భుజిష్యం — రోగం.

భూతగుణం — శబ్దాదులు.

భూతగ్రామం — ప్రాణిసమూహం.

భూతవిద్య — ఆయుర్వేదీయాలైన యెనిమిది తంత్రాలలో వొకటి. దేవగ్రహాలు, అసురగ్రహాలు, గంధర్వగ్రహాలు, యక్షగ్రహాలు, రక్షోగ్రహాలు, పితృగ్రహాలు, పిశాచగ్రహాలు, శాకినీగ్రహాలు, డాకినీగ్రహాలు - మొదలైన గ్రహాలు ఆవేశించినప్పుడు చెయ్య వలసిన శాంతికర్మ. బలిహరణం మొదలైన ఉపశమనోపాయాలు వివరించే భాగం యిది. ఎవరిదగ్గిర అయినా వారికి అసహజాలైన జ్ఞాన విజ్ఞానవాక్చేష్టా బలపౌరుషాలు కనపడ్డప్పుడు భూతావేశం జరిగినట్టు తెలుసుకోవాలి. ఈగ్రహాలు ౧౮ రకాలు. శుక్లపక్షంలో పాడ్యమి, త్రయోదశి-ఈతిథులలో దేవగ్రహాలు ఆవహిస్తాయి. శుద్ధత్రయోదశి, కృష్ణచతుర్దశి - ఈతిథులలో అసురగ్రహాలు, ద్వాదశి చతుర్దశులలో గంధర్వగ్రహాలు, పంచమినాడునాగగ్రహాలు, శుద్ధసప్తమి, ఏకాదశులు కుబేరగ్రహాలు, శుక్లపంచమి, అష్టమి, పౌర్ణమి, ఈతిథులలో బ్రహ్మరాక్షసగ్రహాలు, కృష్ణనవమిద్వాదశులు రక్షోగ్రహాలు,

పిశాచగ్రహాలు, దర్శ అమావాస్య, అష్టమి నవములు పితృగ్రహాలు, సాధారణంగా సంధ్యాకాలాలలో ఆవహిస్తాయి.

భూతాత్మ — శరీరం.

భూతాది — త్రివిధ అహంకారాలలో ఇదొకటి. ఇది తామసం.

భూధరయంత్రం — ఔషధ పాకాల కుపయోగించే యంత్రాలలో ఇదొకటి. రసపూర్ణమైన మూషకు సంధిబంధనంచేసి ఇసుకతో నిండిన బానకు మధ్యగావుంచి ఇనకమీద పిడకలు వేసి పుటం పెట్టాలి. ఇదే భూధరయంత్రం.

భూమిలాభం — మృత్యువు.

భూమిలేపనం — గోమయం.

భూరిమాయ — నక్క.

భూస్వేదం — స్వేదకర్మలలో ఇదొకటి. అశ్మఘనస్వేదానికి రాతిపలక వుండాలి. దీనికి చదునైన భూమి వుండాలి. ఇంతే భేదం. తక్కిన దంతా అశ్మఘనస్వేదవిధిగానే జరిగించాలి. రాతిపలకమీద కాక, ఇది, భూమిమీద జరిగించేది కనక దీనికి భూస్వేదం అనిపేరు.

భృంగవాంతం — తేనె.

భృష్టం — వేయించినది.

భృష్టతండులాన్నం — వేయించిన బియ్యంతో వండిన అన్నం.

భేడాచార్యుడు — భేడసంహిత రచించిన ఆచార్యుడు.

భేదనం — ఇంగువ.

భేదనకం — జీలకర్ర.

భేదనీయవర్గం — తెగడ, జిల్లేడు, ఆముదపుచెట్టు, పొత్తిదుంప, దంతి, చిత్రమూలం, కానుగు, తెల్లదింటెన, కటుకరోహిణి, కంకుష్ఠమున్నూ.

భేదనౌషధం — ప్రవాహంగావెళ్లే మలమూత్రాదులూ, మలాదులతో బంధించబడివుండే ఆహారపదార్థాలూ కూడా అధోభాగానికి చేర్చి

బయటికి వెళ్ళించేది భేదనం. కటుకరోహిణి ఇత్యాదులు ఈ పనిచేస్తాయి.

భేషజం — ఔషధం - ఇది రెండురకాలు. ఆరోగ్యవంతునకు ఓజస్సు వృద్ధిచేసే దొకటి. వ్యాధిగ్రస్తునకు ఆరోగ్యంకలిగించే దిందొకటిన్ని.

భేషజాంగం — అనుపానం.

భైషజం — ఔషధం.

భోగం — సంపూర్ణాహారం.

భోగగృహం — వాసగృహం.

భోగావాసం — వాసగృహం.

భోజనం — అన్నాదికం. వివరాలకు ఆహారం చూసుకునేది. భోజనం చేశాక నూరడుగులయినా సంచరించాలి. తరవాత ఎడమప్రక్కగా పడుకోవాలి.

భోజనపాత్ర — భోజనంచేసే పాత్ర. బంగారం, వెండి – వీటితో చేయించుకోవాలి.

భోజనమాత్ర — మాత్రఅంటే పరిమాణం. ఇదే మోతాదు. దేనికయినా మోతాదు ఉండాలి. భోజనానికి తప్పకుండా వుండాలి. చతుర్విధాహారాలూ ఎంత మోతాదుగా తింటే సూర్యోదయ కాలానికి చక్కగా జీర్ణంఅవుతాయో అదీ భోజనమాత్ర. ఇది జఠరాగ్ని బలం అనుసరించి వుంటుంది. ఎవరికివారికే ఇదిప్రత్యేకం. స్వయం గ్రాహ్యమున్న. సామాన్యవిధి మాత్రం ఒకటి నిష్కర్షగా చెప్ప వచ్చు. అన్నాశయం నాలుగుభాగాలు చేసుకునేది. రెండుభాగాలు ఘనపదార్థంతోనూ, ఒక భాగం ద్రవపదార్థంతోనూ నింపుకునేది. నాలుగోభాగం కాళీగా వుంచుకోవాలి. ఇది చక్కని భోజనమాత్ర.

భోజ్యం — అష్టవిధ అన్నాలలోనొకటి.

భోజ్యసంభవం — శరీరంలో వుండే రసధాతువు.

భౌమజలం — నేలమీాదిజలం. ఇదిజాంగలమనీ, ఆనూపమనీ రెండురకాలు.
భ్రమ — చక్రంమీాదకూచుని గిరగిర తిరిగిపోతున్నట్టనిపించేమనోవికారం.
భ్రమణం — పర్యటనం - తిరగడం.
భ్రమత్కుటి — గడ్డిగాదరలతో చేసిన గొడుగు.
భ్రమి — మూర్ఛ.
భ్రాంతి — భ్రమ.
భ్రాజకం — ఇదొకపిత్తం. ఇది చర్మంలో వుంటుంది. చర్మానికి నిగనిగ పుట్టిస్తుంది - అభ్యంగం మొదలైనవి దీనికి పోషకాలు.
భ్రామరం — తుమ్మెదలు కూర్చిన తేనె.
భ్రామితుడు — రోగి.
భ్రాష్ట్రం — వేయించే పాత్ర.
భ్రూణం — గర్భస్థపిండం.

మ

మంగల్యం — పెరుగు. పుల్లనిపెరుగు.
మంగళప్రద — పసుపు.
మండం — అన్నంవండి మెతుకులు తీసివేసిన గంజి.
మండయంత్రం — అన్నం.
మండయంతి — స్త్రీ.
మండలాగ్రం — అరంగుళాల పరిమితిగల ఒక శస్త్రవిశేషం.
మంథజం — నవనీతం. వెన్న.
మంథనం — కవ్వం.
మందోష్ణం — గోరువెచ్చన.
మకరందం — తేనె.
మక్కులం — శిలాజిత్తు.

మఘం — ఔషధం.
మఘోని — తూర్పుదిక్కు.
మజ్జకృత్తు — ఎముక.
మజ్జనం — మునిగి స్నానంచెయ్యడం.
మజ్జసముద్భవం — శుక్రం.
మజ్జారసం — శుక్రం.
మతివిభ్రంశం — మతివైపరీత్యం.
మతివిభ్రాంతి — ఉన్మాదం.
మత్కరణం — దేహం.
మత్తకాశిని — ఉత్తమస్త్రీ.
మత్తా — మద్యం.
మథితం — నీరుకలియని పెరుగు. వస్త్రగాలితం చేసినది.
మదకారి — తమోగుణ ప్రధానమై బుద్ధిలోపం కలిగించే మద్యం మొదలైనవి.
మదగమనం — మహిషం.
మదనకాకురవం — పావురం.
మదనపాఠకం — కోకిల.
మదనమృగం — కస్తూరిమృగం.
మదయిత్నువు — మద్యం.
మదరాగం — కోడి.
మదస్థానం — కల్లుతాగే చోటు.
మదాంబరం — మత్తేభం.
మదారం — పంది.
మదాలాపి — కోకిల.
మదిర — మద్యసామాన్యం.

మదిష్ఠ — మద్యం.
మదోదగ్ర — స్త్రీ.
మద్యం — మత్తు కలిగించే ద్రవ్యం. గౌడి, మాధ్వి, పైష్టి అని యిది మూడు విధాలు. ఇవన్నీ పుల్లనివి. ఇవి అనేకవిధాలుగా తయారు చేస్తారు. వీటి కంతులేదు.
మద్యనిత్యుడు — నిత్యమూ మద్యపానం చేసేవాడు.
మద్యమదం — కల్లు. సారాయి, బ్రాంది మొదలైనవి తాగడంవల్ల కలిగే మత్తు.
మద్యశ్రేష్ఠం — ద్రాక్షాసుర.
మద్యోత్తమం — ద్రాక్షసుర.
మధు — తేనె. మాక్షికం, భ్రామరం, క్షౌద్రం, పౌత్తికం, ఛాత్రకం, అర్ఘ్యం, ఔద్దాలికం, దాలకం - అని యిది యెనిమిది రకాలు. అప్పటి కప్పుడు తీసిన తేనె రసాయనం.
మధుకంఠం — కోకిల.
మధుకాశ్రయం — మైనం.
మధుకోదకం — యష్టిమధుకం వేసి కాచిన నీళ్ళు.
మధుకోశం — తేనెపట్టు.
మధుగాయనం — కోకిల.
మధుఘోషం — కోకిల.
మధుతైలవస్తి — నిరూహావస్తి విశేషం.
మధుత్రయం — మూడు మధురద్రవ్యాలు. అవి - నెయ్యి, తేనె, చక్కెర.
మధుమాధ్వీకం — ఇప్పపువ్వుతో వండి తయారుచేసిన మద్యం.
మధురం — తీపి. షడ్రసాలలో ఇదొకటి. ఇది పరితోషం, తృప్తి, ఆహ్లాదం, ముఖావలేపం కలిగిస్తుంది. రసం, రక్తం, మాంసం, మేదస్సు, అస్థి - వీటిని వృద్ధిచేస్తుంది. స్నిగ్ధం. గురువు. శీతం.

ధాతువర్ధనం. ఆయుర్బలవర్ణకారి. కంఠ్యం. సంధానకారి. దీని విపాకమున్నూ మధురమే. ఇది కేశవర్ధకం. కాని మిక్కిలిగా పుచ్చుకుంటే ప్రమేహం, జడత్వం కలిగిస్తుంది.

మధురగణం — ఇదే కాకోల్యాదిగణం. కాకోళి, క్షీరకాకోళి, జీవకం, ఋషభకం, ముద్గపర్ణి, మాషపర్ణి, మేద, మహామేద, గుడూచి, కర్కాటకశృంగి, తవాక్షీరి, పద్మకం, ప్రపౌండరీకం, ఋద్ధి, వృద్ధి, ద్రాక్ష, జీవంతి, యష్టిమధుకమున్నూ.

మధురజీవకాదివర్గం — జీవకం, ఋషభకం, మేద, మహామేద, ఋద్ధి, వృద్ధి, కాకోళి, క్షీరకాకోళి, మాషపర్ణి, ముద్గపర్ణి, జీవంతి, యష్టిమధుకమున్నూ.

మధురజీవనీయం — జీవకం, ఋషభకం, మేద, మహామేద, కాకోళి, క్షీరకాకోళి, యష్టిమధుకం, జీవంతిన్నీ.

మధురత్రయం — నెయ్యి, చక్కెర, తేనె.

మధురత్రిఫల — ద్రాక్ష, పెగ్గుమ్మడు, ఖర్జూరమున్నూ.

మధురస్కంధం — ఆరు రకాల ఆస్థాపనలలో మధురవర్గీయ ద్రవ్యాలతో చేసిన ఆస్థాపనవిశేషం.

మధురాకరం — చెరుకు.

మధురాదిఫలత్రయం — ద్రాక్ష, పెగ్గుమ్మడు, ఖర్జూరమున్నూ.

మధురాలాప — గోరువంక.

మధురౌషధం — మధురగణం.

మధుశుక్తం — నిమ్మపళ్ళ రసం ఒకప్రస్థం, తేనె ఒక కుడవం, పిప్పలి చూర్ణం ఒక పలం - ఇవి ఒకకుండలో కలిపి చీలయిచ్చి ఒక్కనెల దినాలు ధాన్యరాశిలోవుంచి, తీసి వడబోసుకునేది. మధుసూక్తమున్నూ ఇదే.

మధుశేషం — మైనం.

మధుసంధానం — మద్యం.

మధుసంభవం — మైనం.

మధుసిక్థకం — మైనం.

మధుసూదనం — తుమ్మెద.

మధుస్వరం — కోకిల.

మధూకపర్ణసాహస్రి — తులసిచెట్టు.

మధూచ్ఛిష్టం — మైనం.

మధ్యం — శమనధూమపానవిశేషం.

మధ్యందినం — మధ్యాహ్నం.

మధ్యపంచమూలకం — బల, గలిజేరు. ఆముదపుచెట్టు, శాలిపర్ణి, పృశ్నిపర్ణి.

మధ్యపాకం — తైలాదులు వండేటప్పుడు రావలసిన పాకం యిది. ఇది నాతిమృదువు. ఖరం కానిదిన్ని.

మధ్యమరోగాలు — రాజయక్ష్మ, పక్షవధ, అర్దితవాతం, శిరోరోగాలు, సంధిశూల, అస్థిశూల, త్రికశూల, ఇత్యాది రోగాలు. ఇవి శిరస్సు, హృదయం, వస్తి, మర్మలు, అస్థిసంధులు, సిరలు, స్నాయువులు, కండరాలు, ధమనులు - వీటిలో పుడతాయి.

మధ్విజ — మద్యం.

మనోదోషాలు — రజోగుణం, తమోగుణమున్ను.

మనోరథం — ఇచ్ఛ.

మనోవిభ్రమం — చిత్తవిభ్రమం.

మన్మనం — గద్గదధ్వని.

మయూరచటకం — కోడి.

మయూరటభావన — నాలుగు పలాల రసంతో చేసే భావన.

మయూరాలాసకం — వర్షాకాలం.

మయూరాక్షేపియంత్రం — మద్యం తయారుచేసే ఒకయంత్రం.

మరకతం — అయిదు రకాల మహారత్నాలలో ఒకటి.

మరణం — శరీరప్రాణి వియోగం.

మరణం — వసనాభి.

మరీచి — మానపరిభాష. ఆరు వంశీలయెత్తు.

మరీచిక — ఎండమావులు.

మరుత్కారం — అపానవాయువు.

మరుద్వాహం — పొగ.

మరుద్వీపం — లొట్టిపిట్ట.

మరుభూమి — నిర్జలభూమి.

మర్కటాస్యం —రాగి.

మర్దనం — రససంస్కారాలలో ఒకటి.

మర్దనం — శరీరం పట్టించుకోడం.

మర్దనకం — నూనె.

మర్మచ్ఛేదం — మర్మవ్యధనం.

మర్మస్థానం — జీవస్థానం. ఈప్రదేశాన దెబ్బతగిలితే ప్రాణం పోతుంది. ఇలాంటి స్థానాలు శరీరంలో చాలా వున్నాయి. భ్రూమధ్యం, కంఠం, గళం, శంఖం, కటీకం, పృష్ఠం, గ్రీవం, గుదం, అండం, పదయుగం, పాణియుగం, అస్థిసంధులు - ఇత్యాదులు.

మర్మలు — శరీరంలో మాంసం, సిరలు, స్నాయువులు, అస్థులు, సంధులు - వీటికి పరస్పరం సంబంధం కలిగించేవి మర్మలు. అవి మాంసమర్మలు, సిరామర్మలు, స్నాయుమర్మలు, అస్థిమర్మలు, సంధిమర్మలు - అని అయిదు విధాలు. మర్మల మొత్తం సంఖ్య ౧౦౭. వీటిలో ప్రాణాలు సంచరిస్తూ వుంటాయి.

మర్మాస్థిసంధులు — రోగమార్గాలు మూడింటిలో ఇవి ఒకటి. వస్తి,

హృదయం, శిరస్సు మొదలైనవి మర్మాలు. కీళ్లు, స్నాయువులు, కండరాలున్ను అస్థిసంధులు. ఆ మర్మాలూ, యీఅస్థిసంధులూ కలిసి రోగాలకు రెండో మార్గం.

మర్యాద — హద్దు.

మర్శ్యప్రతిమర్శనస్యాలు — ఇవి చమురుతో చేసే నశ్యకర్మలు. అయితే, చమురు ప్రమాణంలో వుండే భేదంవల్ల మర్శం అనీ, ప్రతిమర్శం అనీ ఇది రెండువిధాలు.

మలపాకం — దోషపాకం.

మలప్రవర్తినీవర్తి — గుదస్థానంలో నెయ్యి పూసి, అందులో ఎక్కించే వర్తి. ఇది బొటనవేలు లావున వుంటుంది. దీంతో విరేచనం అవుతుంది.

మలరోధనం — బలబంధం.

మలవేగం — అతిసారం.

మలాయనం — మలద్వారం.

మలిష్ఠ — ఋతుమతి అయివుండిన స్త్రీ.

మస్తకస్నేహం — మస్తిష్కం.

మస్తు — తక్రం చూడు.

మహత్తత్వం — బుద్ధితత్వం.

మహత్తు — ఇది సత్వరజస్తమోగుణాత్మకం. అవ్యక్తంవల్ల పుట్టినది. బుద్ధితత్వమనిన్నీ దీనికి పేరు.

మహత్తు — శరీరధారకాలైన పది ధమనులు ఇక్కడ కలిసివున్నాయి.

మహాకపిత్థం — మారేడుచెట్టు.

మహాకషాయాలు — ఇవి యాభై. వివరాలు ౧ జీవనీయం - ప్రాణధారణ కుపకరించేది. ౨ బృంహణీయం - శరీరానికి బలమూ పుష్టీకలిగించేది. 3 లేఖనీయం - శరీరం కృశింపజేసేది. ౪ భేదనీయం - గట్టిపడిన

మలాదులు భేదించేది. ౫ సంధానీయం - విరిగిన యెముకలు అతి
కించేది. ౬ దీపనీయం - జఠరాగ్ని పెంచి ఆకలి వృద్ధిచేసేది.
౭ బల్యం - బలకరం. ౮ వర్ణ్యం - శరీరానికి వర్చస్సు కలిగించేది.
౯ కంఠ్యం - కంఠానికి మంచిది. ౧౦ హృద్యం - హృదయానికి
మేలుచేస్తుంది. ౧౧ తృప్తిఘ్నం - కఫం పెరిగితే అప్పుడు భోజనం
చేసినట్లెప్పుడూ తృప్తిగా వుంటుంది. క్రమంగా అది వ్యాధిగా
పరిణమిస్తుంది. ఈకషాయం అలాంటి కఫం కరిగించేసి బుభుక్ష
కలిగిస్తుంది. ౧౨ అర్శోఘ్నం - మూలశంక పోగొట్టేది.
౧౩ కుష్ఠఘ్నం - కుష్ఠువ్యాధి పోగొడుతుంది. ౧౪ కండూఘ్నం -
దురదలు పోగొట్టేది. ౧౫ క్రిమిఘ్నం - క్రిములు హరించేది.
౧౬ విషఘ్నం - విషాలువిరిచేసేది. ౧౭ స్తన్యజననం - బిడ్డల తల్లు
లకు చనుబాలు వృద్ధిచేసేది. ౧౮ స్తన్యశోధనం - చనుబాలలో
వుండే సకలదోషాలూ హరించేది. ౧౯ శుక్రజననం - పురుషులకు
శుక్రం వృద్ధిచేసేది. ౨౦ శుక్రశోధనం - శుక్రంలోవుండే సకల
దోషాలూ హరించేది. ౨౧ స్నేహనోపగం - ఘృతాదిస్నేహ
ద్రవ్యాలలో కలిసి స్నేహక్రియ కుపయోగించేది. ౨౨ స్వేదో
పగం - స్వేదకర్మ కనుకూలించేది. ౨౩ వమనోపగం - వమనకర్మ
కుపయోగించేది. ౨౪ విరేచనోపగం - విరేచనకర్మ కుపయో
గించేది. ౨౫ ఆస్థాపనోపగం - ఆస్థాపనవస్తి కుపయోగపడేది.
౨౬ అనువాసనోపగం - అనువాసనవస్తి కుపకరించేది. ౨౭ శిరో
విరేచనోపగం - శిరోవిరేచనకర్మ కుపయోగించేది. ౨౮ ఛర్ది
నిగ్రహణం - వాంతులు నిలిపేది. ౨౯ తృష్ణానిగ్రహం - దప్పిక
తగ్గించేది. ౩౦ హిక్కానిగ్రహం - ఎక్కిళ్ళు కట్టేది. ౩౧ పురీష
సంగ్రహణీయం - మలబంధం కలిగించేది. ౩౨ పురీషవిరజనీయం -
పురీషదోషాలు తగ్గించేది. ౩౩ మూత్రసంగ్రహణీయం - అతిమూత్రం

కట్టేది. ౩౪ మూత్రవిరజనీయం - మూత్రదోషాలు తగ్గించేది. ౩౫ మూత్రవిరేచనీయం - మూత్రం ధారాళంగా జారీఅయేటట్టు చేసేది. ౩౬ కాసహారం - దగ్గు తగ్గించేది. ౩౭ శ్వాసహారం - శ్వాస హరించేది. ౩౮ శోథహారం - ఉబ్బు తగ్గించేది. ౩౯ జ్వరహారం - జ్వరం కట్టేది. ౪౦ శ్రమహారం - శ్రమ తగ్గించేది. ౪౧ దాహప్రశమనం - మంటలూ తాపమూ పోగొట్టేది. ౪౨ శీతప్రశమనం - చలి తగ్గించేది. ౪౩ ఉదర్దప్రశమనం - ఉదర్దవ్యాధి పోగొట్టేది. ౪౪ అంగమర్ద ప్రశమనం - శరీరంలో కలిగే రకరకాల నొప్పులు హరించేది. ౪౫ శూలప్రశమనం - శూలరోగం హరించేది. ౪౬ శోణితస్థాపనం - చెడ్డరక్తం పోగొట్టి శుద్ధరక్తం పుట్టించేది. ౪౭ వేదనాస్థాపనం - శరీరంలో ఏభాగాన అయినా వేదనసంభవిస్తే అది తగ్గించేది. ౪౮ సంజ్ఞాస్థాపనం - స్మృతి, జ్ఞానమూ మంచిస్థితిలో వుంచేది. ౪౯ ప్రజాస్థాపనం - స్త్రీ పురుషుల శుక్రార్తవ దోషాలన్నీ పోగొట్టి సంతానం కలిగించి నిలిపేది. ౫౦ వయస్థాపనం — ముదిమి రాకుండా నిలిపేది. శరీరదార్ఢ్యమున్ను నిలిపేది. వీటిలో ప్రతీదాన్లోనూ పదేసి ద్రవ్యాలు పడతాయి.

మహాకాంత — పృథివి.

మహాగ్రీవం — లొట్టిపిట్ట.

మహాఘృతం — నూటపదకొండు సంవత్సరాలనాటి నెయ్యి.

మహాచ్ఛాయం — మఱ్ఱిచెట్టు.

మహాతేజం — పాదరసం.

మహాత్రిఫల — కరక తాడి ఉసిరికలు.

మహాద్రుమం — రావిచెట్టు.

మహాధనం — బంగారం.

మహానసం — వంటిల్లు. ఔషధాలువండే యిల్లు.

మహానసాధ్యక్షుడు — వంటవాళ్ళమీాది అధికారి.

మహానసికవోఢ — రాజుగారి పాకశాల అధికారి.

మహానాదం — శంఖం.

మహానిద్ర — మరణం.

మహానేమి — కాకి.

మహాపంచమూలం — మారేడు, నెల్లి, శ్యోనాకం, పాటల, గణికారిక.

మహాపంచవిషం — శృంగివిషం, కాలకూటవిషం, ముస్తకవిషం, వత్సనాభివిషం, సక్తుకవిషమున్ను.

మహాపుటం — ఔషధాలవంటలో ఇదొకరకం. నాలుగుమూరల వెడల్పు, పొడుగు, లోతున్నుగల గోతిలో వెయ్యిపిడకలతో వేసేపుటం.

మహాభూతాలు — జగత్తుకంతకి కారణాలైన మహాభూతాలు అయిదు. అవి - పృథివి, జలం, తేజస్సు, వాయువు, ఆకాశమున్ను.

మహామాంసం — నరాదిమాంసం.

మహామృగాలు — పంది, ఎనుబోతు, జింకపోతు, నల్లనిచారలు తెల్లని మచ్చలున్నుగల దుప్పి, రోహితం, ఏనుగు, పెద్ద చమరీమృగం, చమరీమృగం, ఖడ్గమృగం, గవయం - ఇత్యాదులు.

మహారత్నం — మౌక్తిక, హీరక, వైడూర్య, పద్మరాగ, గోమేదక, పుష్యరాగ, మరకత, ప్రవాళ, నీలాలు.

మహారవం — కప్ప.

మహారసం — కాంజికం.

మహారసాలు — పాదరసం, అభ్రకం, ఇంగిలీకం, వైక్రాంతం, స్వర్ణమాక్షికం, తారమాక్షికం. శంఖం, కాంతలోహమున్ను.

మహార్ద్రం — సొంటి.

మహాలోభం — కాకి.

మహావిలం — అంతఃకరణం.

మహావిషాలు — శృంగి, కాలకూటం, ముస్తకం, వత్సనాభం, సక్తుక మున్నూ.

మహావిహంగం — గరుడపక్షి.

మహాసుఖం — మైథునం.

మహాసుగంధం — కుంకుమపువ్వు, అగురుచెక్క, పచ్చకర్పూరం, కస్తూరి, చందనమున్నూ.

మహాసూక్ష్మ — ఇసుక.

మహాస్నానీయపంచవిధకషాయద్రవ్యాలు — నేరేడు, బూరుగు, బల, పొగడ, రేగున్నూ.

మహాస్నేహం — చమురు దినుసు లన్నిటిలోనూ నెయ్యి, నువ్వుల నూనె, వస, మజ్జ - ఇవి చాలా మంచివి. అంచేతనే వీటికి మహాస్నేహా లని పేరు.

మహాద్రవం — ధూళి.

మహౌషధం — సొంటి.

మక్షికామలం — మైనం.

మక్షికావాంతం — తేనె.

మాణవకుడు — ఏడేళ్ల పిల్లవాడు.

మాతృగుణాలు — శిశువులకు తల్లిగుణాలు కొన్ని సంభవిస్తాయి. అవి - మాంసం, రక్తం, మేదస్సు, మజ్జ, హృదయం, నాభి, యకృత్తు, ప్లీహ, అంత్రాలు, గుదం - ఇత్యాది మృదుపదార్థాలు.

మాత్ర — అంటే పరిమాణం. మోతాదు. ఆహారవిహారాల కిది మిక్కిలీ జాగ్రత్తగా చూసుకోవాలి. లేకపోతే ఆరోగ్యం చెడు తుంది. ఔషధం విషయంలో యిది మరీ ముఖ్యం. కొద్దిపాటి నీళ్లతో దావాగ్నివంటిదాన్ని ఆర్పలేము. అలాగే ఔషధమాత్ర తక్కువయితే వ్యాధి కుదరదు. నీ రెక్కువయితే సస్యం చెడిపోతుంది.

అలాగ ఔషధమాత్ర ఎక్కువ అయినా రోగికి అపాయమే. ఈ మోతాదు నిర్ణయించడంలో కూడా వైద్యునకు మిక్కిలి ప్రజ్ఞ వుండాలి. ఔషధమాత్ర ముఖ్యంగా వయస్సు, బలం, అవస్థ వీటిని బట్టి నిర్ణయం కావాలి. ఆహారం విషయమై యిది సర్వాగ్రహ రూపమాత్ర, పరిగ్రహరూపమాత్ర అని రెండు విధాలు.

మాత్రాకాలం — పురుషుడు తనచేతిని తన మోకాలి చుట్టూ ఒక్క మాటు తిప్పడానికి పట్టేకాలం. ఇది రెప్పపాటులో జరిగిపోతుంది.

మాత్రావస్తి — హ్రస్వమాత్రతో - ఒకటిన్నర పలాల పరిమాణంగల స్నేహంతో చేసే వస్తి.

మాధుతైలికవస్తి — ఆముదపు వేళ్ళ కషాయం ఎనిమిది పలాలు, తేనె నాలుగు పలాలు, నూనె నాలుగు పలాలు, సదాప అరపలం, సైంధవలవణం అరపలం - ఇవన్నీ కలిపి కవ్వంతో చిలికి వస్తిక ప్రయోగం చేసేది. ఇది మాధుతైలికవస్తి.

మానం — పరిమాణం. ఔషధాలు చెయ్యడానికీ వాడడానికీ కూడా మానం మిక్కిలీ అగత్యం. ఇది కాళింగం అనీ, మాగధం అనీ రెండు విధాలు. వీటిలో మాగధం శ్రేష్ఠం.

మానకం — మానపరిభాష. ఒక శరావం.

మానభాండం — కొలపాత్ర.

మానవకోత్తముడు — శిశువు.

మానసికరోగాలు — కామక్రోధాదులూ, వాటివల్ల కలిగినవిన్నీ.

మానికం — మానపరిభాష. ఎనిమిది పలాలు.

మానుషి — మూడు రకాల చికిత్సలలో ఇదొకటి. ఓషధులలో (షడ్రసాలతో) చేసేది మానుషి. కలియుగంలో ఇదే ఉత్తమం.

మాయువు — చేదుకట్టు.

మారకవర్గం — పాదరసం మర్దించే ద్రవ్యాల వర్గం.

మార్జాలకం — పిల్లి.

మారణం — ధాతువులను మృతిపొందించడం. అంటే భస్మం చెయ్యడం.

మారారినారీరజస్సు — గంధకం.

మార్గవిశోధనం — మూత్ర పురీషాలు బంధించివున్నప్పుడు తన్మార్గాలు శోధించడం.

మార్జనం — కడగడం. తుడవడమున్నూ.

మార్జారకంఠం — నెమిలి.

మార్జారిక — కస్తూరి.

మార్త్తికం — మృణ్మయం.

మార్ద్వీకం — ద్రాక్షమద్యం.

మార్ష్టి — తైలమర్దనం.

మాలతీజాతం — వెలిగారం.

మతంగమం — ఏనుగు.

మితాశనం — పరిమితాహారం.

మిత్రపంచకం — నెయ్యి, తేనె, గురివింతగింజ, వెలిగారం, గుగ్గిలమున్నూ.

మిథ్యాచారం — శాస్త్రోక్తమైన మార్గం విడిచి సంచరించడం.

మిథ్యామతి — భ్రమ.

మిథ్యాయుక్తం — అశాస్త్రీయంగా ప్రయోగించినది.

మిథ్యాయోగం — రూపాదుల విరుద్ధయోగం. వేగధారణాదికం శారీరమిథ్యాయోగం. పరుషవచనాదికం వాఙ్మిథ్యాయోగం. దుర్గంధాఘ్రాణాదికం ఘ్రాణమిథ్యాయోగం. ఉరుము మొదలైనవి అతిగా వినడం శబ్దమిథ్యాయోగం — ఇత్యాదులు. రోగకారణాలు మూడింటిలో ఇదొకటి.

మిథ్యావిహారం — బలవంతులతో విరోధం ఇత్యాది.

మిథ్యాహారం — అనుచితాహారం. సాత్మ్యవిపరీతమైన ఆహారం.

మిథ్యాపచారం — ఎదురుగాలిలో తిరగడం వంటి అనుచిత ప్రవర్తన.

మిష్టం — మధురసం.

మిష్టరసం — మధురపాకరసవద్ద్రవ్యం.

మిష్టాన్నం — పరమాన్నం ఇత్యాది మధురాన్నం.

మీరం — పానీయం.

మీలనం — కళ్ళు మూసుకోడం.

ముండనం — తల గొరిగించడం.

ముకుళం — కొద్దిగా వికసించిన పూమొగ్గ.

ముక్తచండ — చింతచెట్టు.

ముక్తచక్షువు — సింహం.

ముక్తసారం — అరటిచెట్టు.

ముఖచీరం — నాలుక.

ముఖజం — దంతం.

ముఖదూషి — వెల్లుల్లి.

ముఖధావనం — ముఖప్రక్షాళనం.

ముఖపూరణం — గండూషం.

ముఖప్రక్షాళనం — చన్నీళ్లతో మొగం కడుక్కోడం.

ముఖభూషణం — తాంబూలం.

ముఖలాంగలం — పంది.

ముఖవల్లభం — దానిమ్మచెట్టు.

ముఖస్రావం — చొంగ.

ముఖామ్త్రం — పీత.

ముఖ్యధాతువు — బంగారం.

ముఖ్యలవణం — సైంధవలవణం.

ముద్గభుక్కు — గుర్రం.

ముద్గమోదకం — పక్వాన్నాలలో ఒకరకం.

ముద్రణి — లక్క.

ముద్రిక — ఛేదనభేదనాల కుపయోగించే సదంగుళాల శస్త్రం.

మునిధాన్యం — నీవారధాన్యం.

మునిపిత్తలం — రాగి.

మునిభేషజం — కరక్కాయ.

మునిభోజనం — చామలు.

మునిశస్త్రం — శ్వేతదర్భ.

ముమూర్ష — మరణేచ్ఛ.

ముమూర్షువు — మరణోన్ముఖుడు.

మురజఫలం — పనసపండు.

మూర్ఛిణి — కుంపటి.

ముష్కకాదివర్గం — ముష్కక స్నుగ్వారా ద్వీపి పలాశ ధవ శింశపాలు.

ముష్టం — మర్దించబడ్డది.

ముష్టింధయుడు — బాలుడు.

ముస్తద్వయం — నాగరముస్త, కైవర్తముస్త.

ముస్తాదిగణం — తుంగముస్తలు, పర్పాటకం, వట్టివేరు, దేవదారు, సొంటి, కరకతాడిఉసిరికలు, దూలగొండి, నీలిక, కంపిల్లకం, తెగడ, నేలవేము, పాఠ, బల, కటుకరోహిణి, యష్టిమధుకం, పిప్పలి మోడిన్ని.

మతాంతరం:— ముస్తలు, పసుపు, మానుపసుపు, కరకతాడి ఉసిరికలు, చెంగల్వకోష్ఠు, హైమవతి, వస, పాఠ, కటుక రోహిణి, శార్ఙ్గష్ట, అతివస, ద్రావిడి, జీడిగింజ, చిత్రమూలమున్ను.

ముహుర్ముహువు — ఔషధం పుచ్చుకోవలసిన కాలాలలో ఇదొకటి. అంటే, చాలామాట్లు ఔషధం పుచ్చుకోడం.

ముహూర్తం — రెండు గడియల కాలం.

మూఢం — మూర్ఖ.

మూఢపరిషత్తు — పరిషత్తులలో ఇదొక రకం. మూఢులంతా చేరి తీర్చిన సభ. అక్కడ పట్టుదలలే ప్రధానంగా వుంటాయి. కనక, తరుచు అధర్మమే అక్కడ జయం పొందుతూ వుంటుంది. ధర్మం నెగ్గడమున్నూ, వుంటుంది; కాని అరుదు.

మూత్రం — ఆహారంయొక్క సారహీన మలద్రవ్యం.

మూత్రదశకం — పదిరకాల మూత్రాలు. ఏనుగు, మేషం, లొట్టిపిట్ట, ఆవు, మేక, మహిషం, గుర్రం, గాడిద, నరమూత్రాలు.

మూత్రపంచకం — అయిదు రకాల మూత్రాలు. ఆవు, మేక, మేషం, మహిషం, గాడిద - వీటి మూత్రాలు.

మూత్రపరీక్ష — మూత్రం రంగునుబట్టి వాతాదిదోషాలను నిర్ణయించే ఉపాయం. వాతాధిక్యంలో మూత్రం పాండురంగా వుంటుంది. పిత్తాధిక్యంలో ఎర్రగానూ, నల్లగానూ (మిశ్రమం) - వుంటుంది. కఫాధిక్యంలో తెల్లగానూ, నురగతోనూ వుంటుంది.

మూత్రపుటం — అంటే వస్తి. మూత్రపుతిత్తి.

మూత్రలం — మూత్రకారి.

మూత్రవర్గం — మూత్రదశకం. లేక - గొర్రె, మేక, ఆవు, ఎనుము, ఏనుగు, ఒంటె, గుర్రం, గాడిద - వీటిమూత్రం. దీనికి మూత్రాష్టక మనిన్నీ పేరు.

మూత్రవహానాడి — ఆమాశయం నుంచి వస్తిలోకి మూత్రం తీసుకు వెళ్ళేనాడి.

మూత్రవిరజనీయవర్గం — తామరపువ్వు, నల్లకలువ, నల్లతామరపువ్వు, తెల్లకలువ, సౌగంధికం, తెల్లతామర, నూరురేకుల తామరపువ్వు, యష్టిమధుకం, ప్రేంకణం, ఆరెపువ్వున్నూ.

మూత్రవిరేచనీయవర్గం — బదనిక, పల్లేరు, అవిసి, పొన్నతిరుగుడుచెట్టు, కొండపిండివేళ్ళు, దర్భ, కుశ, రెల్లు, కిక్కిసగడ్డి, కామంచికసవున్ను.

మూత్రసంగ్రహణీయవర్గం — నేరేడు, మామిడి, జువ్వి, మర్రి, కొండ మామిడి, మేడి, రావి - వీట్టిపట్టలు, జీడిగింజలు, చంద్ర, ఆరెపువ్వున్ను.

మూత్రాష్టకం — ఎనిమిదిరకాల మూత్రాలు, ఆవు, మేక, గొర్రె, మహిషం, గుర్రం, గాడిద, లొట్టిపిట్ట, ఏనుగు వీటిమూత్రాలు.

మూర్ఛ — సకలవిధాలా జ్ఞానం నశించడం.

మూర్ఛనం — రససంస్కారాలలో వొకటి.

మూర్తి — శరీరం.

మూర్ధకర్ణి — గొడుగు.

మూర్ధపుష్పం — దిరిసెనచెట్టు.

మూర్ధవేష్టనం — తలపాగా.

మూలత్వక్సారాలు — వేరుపట్ట వాడవలసిన ద్రవ్యాలు. తెగడ, ర్నాస్న, చిత్రమూలం, నీల—

మూలప్రకృతి — దీనికే అవ్యక్తం అనిపేరు. ఇది సర్వభూతోత్పత్తికి కారణం. దీనికి మాత్రం కారణం లేదు. సత్వరజస్తమోగుణాత్మకం. ౧ అవ్యక్తం. ౨ మహత్తు, ౩ అహంకారం, ౪ పృథివి. ౫ అప్పు, ౬ తేజస్సు, ౭ వాయువు, ౮ ఆకాశం అని యిది యెనిమిది విధాలు. స్థావరజంగమాత్మకసకలప్రపంచోత్పత్తికిన్నీ ఇది హేతువు.

మూలవిరేచనం — విరేచనకరాలైన తెగడ మొదలైనవాటి వేళ్ళు. ఇవి — సప్తల, శంఖిని, దంతి, ద్రవంతి, గిరికర్ణిక, తెగడ, శ్యామ, ఉదకర్యా, ప్రకర్య, క్షీరిణి, ఛగలాండి, గవాక్షి, కుచాక్షి, మసూరవిదల.

మూలవిషం — స్థావరవిషాశ్రయాలైన కరవీరం మొదలైనవి.

మూలసారాలు — ములక, చిన్నములక, ముయ్యాకుపొన్న, కోల

పొన్న, బల, అతిబల, నాగబల, మహాబల, రాజబల, వాయింట, చిర్రి, నీరుగొబ్బి, ఉప్పి, తెల్లగలిజేరు, ఎర్రగలిజేరు, సదాప, కురువేరు, వట్టివేరు, దూలగొండి, ఆదొండ, పొద్దుతిరుగుడు, చిరుబొద్ది, గోరింట, తెగడ - వీటి వేళ్ళు వాడాలి.

మూలిని — మూలాలు (వేళ్లు) వాడవలసినది మూలిని. వీటిలో యీకింద చెప్పేవి మిక్కిలీ ప్రశస్తాలు. కొండాముదపుచెట్టు, వస, నల్ల తెగడ, తెల్ల తెగడ, వృద్ధదారు, సంబరేణు, తెల్లదింటెన, నల్లదింటెన, చేదుపుచ్చ, మాల్కంగిని, దొండ, శణపుష్పి, విషాణిక (పిన్న పాల) వాయింట, ద్రవంతి (ఎలుకచెవి ఆకు), పాలచెట్టున్ను. వీటిలో శణపుష్పి, దొండ, వస - ఇవి వమనకర్మకు ప్రశస్తాలు. తెల్ల తెగడ, మాల్కంగిని - ఇవి శిరోవిరేచనకరాలు. తక్కిన పదకొండున్ను విరేచనకర్మకు మిక్కిలీ ప్రశస్తాలు.

మూష — లోహాలు కరిగించడాని కుపయోగించే పాత్ర. శరావసంపుటమున్ను.

మూషకద్వయం — హ్రస్వదీర్ఘమూషాకర్ణీ ద్వయం.

మృగచర్మజం — జవ్వాజి.

మృగాలు — హరిణం (ఇర్రి) ఏణం (నల్ల నియిర్రి) కురంగం (లేడి) ఋక్షం (ఎలుగుగొడ్డు) గోకర్ణం (కణుసు) మృగమాతృకం (జింక) శశం (కుందేలు) శంబరం (ఎర్రజింక) చారుష్కం, శరభం, కాలపుచ్ఛం, పొడలయిర్రి - మొదలైనవి.

మృగదంశకం — కుక్క.

మృగధూర్తకం — నక్క.

మృగనాభి — కస్తూరి.

మృగయువు — నక్క.

మృగాంకం — పచ్చకర్పూరం.

మృగాంతకం — చిరుతపులి.

మృగారాతి — కుక్క.

మృగేంద్రకటిలోద్భూతం — సింహం కాటులో వున్న విషం.

మృతకాంతకం — నక్క.

మృతమత్తం — నక్క.

మృతవత్స — బిడ్డలు బతకని తల్లి.

మృత్కాంస్యం — మూకుడు.

మృత్య — పెద్దపులి.

మృత్యునాశకం — పాదరసం.

మృత్యుభృత్యం — రోగం.

మృత్యువు — ప్రాణికి ౧౦౧ మృత్యువులు ఎల్లప్పుడూ సన్నిహితాలై వుంటాయి. వాటిలో వొకటి కాలమృత్యువు. ఇది తప్పించడం ఎవరికీ సాధ్యం కాదు. తక్కినవి అకాలమృత్యువులు. ఇవి ఔషధాదులవల్ల తొలగిపోతాయి. సమర్థుడైన వైద్యుడులభించాలి, అంతే.

మృదంగఫలం — మద్దెలవంటి పళ్ళు గలది. పనసచెట్టు.

మృదుకర్మ — గట్టిదానిని మెత్తబరచడం.

మృదుకోష్ఠం — స్వల్ప ఔషధంతో విరేచనం అయ్యే మలబంధవ్యాధి.

మృదుగమన — ఏనుగు.

మృదుపుష్పం — దిరిసెనచెట్టు.

మృదులోమకం — కుందేలు.

మృష్టం — ఆస్వాదించతగ్గది.

మేఘకఫం — వడగళ్ళు.

మేఘనాదానులాసకం — ఉరుము విని నృత్యం చేసే నెమిలి.

మేఘప్రసవం — నీరు.

మేఘభూతి — వజ్రం.

మేఘాస్థి — వడగళ్ళు.

మేచకాంజనం — కృష్ణాంజనం.

మేదస్సారం — మేదస్సు ఎక్కువగా గలవానికి ఐశ్వర్యమూ సుఖోప భోగాలూ అధికంగా వుంటాయి.

మేదస్సు — శరీరంలో వుండే చతుర్థధాతువు. ఇదే మాంససారం.

మేదాద్వయం — మేద, మహామేద.

మేధ — ధారణశక్తి.

మేధావి — మద్యం.

మేధ్యం — మేధస్సు (మేధాశక్తి) వృద్ధిచేసేది.

మేరుపాదజం — వెండి.

మేహఘ్ని — పసుపు.

మైత్రం — మలమూత్రాలు విడిచిపెట్టడం.

మైత్రకర్మ — మలమూత్రనిరోధం పోగొట్టే చికిత్స.

మైత్రి — మిత్రత. సకలప్రాణులయెడలా ఆత్మసద్భావం.

మైరేయం — ఇదొక మద్యం. ఆరెపువ్వు, బెల్లం, బియ్యం మొదలైన వాటితో తయారు చేసేది.

మోదం — సువాసన.

మోహం — విపరీతజ్ఞానం.

మౌహూర్తికుడు — జ్యోతిశ్శాస్త్రవేత్త.

మ్రక్షణం — నూనె నెయ్యి - వీటితో తలంటుకోడం.

మ్లేచ్ఛముఖం — రాగి.

య

యజ్ఞపశువు — గుర్రం.

యజ్ఞభూషణం — తెల్లదర్భ.

యజ్ఞసూత్రం — యజ్ఞోపవీతం.

యతి — అవిసెచెట్టు.

యథేష్టచారి — స్వేచ్ఛాసంచారి. నీతినియమాలు లేనివాడు.

యంత్రం — శల్యాలు తీయడానికి ఉపయోగించే స్వస్తికాదికం. ఇది నూటొక్కరకాలు.

యమం — ఇంద్రియ నిగ్రహం.

యమకం — యుగ్మం. నెయ్యి నూనె.

యమకస్నేహం — నెయ్యి, మజ్జ (మూలుగు) వస (క్రొవ్వు) తైలం - ఈ చమురు దినుసులలో ఏ రెండయినా కలిస్తే యమకస్నేహం అనిపించుకుంటుంది.

యమచించ — మిక్కిలీ పులుపుగల చింతపండు.

యమదూతకం — కాకి.

యమదూతిక — చింతచెట్టు.

యమానీద్వయం — వాము, అడవివామున్నూ.

యవనప్రియం — మిరియాలు.

యవనభోజనం — మిరియాలు.

యవమండం — యవలతో చేసిన మండం. వాట్యమండం అనిన్నీ దీనికిపేరు.

యవాగువు — చాలా మెతుకులతో వున్న గంజి.

యశోదం — పాదరసం.

యష్టికాభ్రామణం — నీరు చల్లపరిచే ఉపాయం.

యక్షకర్దమం — ఇది ఒక సుగంధానులేపనం. సమభాగాలుగా పచ్చ కర్పూరం, అగురు, కస్తూరి, కక్కోలం - వీటితో తయారుచేసేది. దీనికి మహాసుగంధం అనిన్నీ పేరు.

యక్షావాసం — మర్రిచెట్టు.

యక్ష్మఘ్ని — ద్రాక్షపండు.

యాతన — అతితీవ్రమైన వేదన.

యాతయాముడు — వృద్ధుడు.

యాపనవస్తి — నిరూహవస్తిభేదం. తేనె, నెయ్యి, పాలు, నూనె - ఇవి ఒక్కొక్కటి రెండేసిపలాలు. బోడతరం, సైంధవలవణం - ఇవి ఒక్కొక్కటి ఒక్కొక్కకర్షం. వీటితో చేసేది యిది. ఇది ఉత్తర వస్తికి సంబంధించినది. దీపనవస్తి అనిన్నీ దీనికి పేరు.

యాప్యం — కష్టసాధ్యవ్యాధి. ప్రాణహాని చెయ్యదు. కాని బతికివుండి నంతకాలమూ పీడిస్తూనే వుంటుంది.

యాభం — మైథునం.

యామం — దినంలో ఎనిమిదోవంతు కాలం.

యామఘోషం — కోడి.

యామనాది — కోడి.

యామ్యం — చందనం.

యామ్య — రాత్రి.

యుక్తరథం — నిరూహవస్తిభేదం - ఆముదపు వేళ్ళకషాయంలో తేనె, నెయ్యి, సైంధవలవణం, వస, పిప్పళ్లు, సమభాగాలుగా గ్రహించి చూర్ణించి కలిపి వస్తిప్రయోగం చేసేది.

యుక్తి — అనేకాలైన ఉపపత్తులతో ఊహించేది యుక్తిప్రమాణం. దుక్కి, నీరు, విత్తనం, ఋతువు - ఇవి చక్కగా సమకూరితే సస్యం పుట్టి ఫలిస్తుంది అనేది దీని కుదాహరణం.

యుక్తికృతబలం — త్రివిధబలాలలో యిదొకటి. వ్యాయామం మొదలైన శరీరచేష్టలకూ, నెయ్యీ, మాంసమూ మొదలైన మంచి ఆహారపదార్థాలకూ కలిగే సమ్యగ్యోగంవల్ల సిద్ధించే బలం యిది. అంటే ఆహార విహారాదులవల్ల యుక్తిగా సంపాదించుకునేది.

యుక్తివ్యపాశ్రయం — త్రివిధౌషధాలలో ఇదొకటి. ఆహారవిహారాలు,

ఔషధాలు - ఇవి లెస్సగా ఉపయోగించుకోడం.

యుగ్మాంజనం — అంజనద్వయం. స్రోతోంజనం, సౌవీరాంజనమున్నూ.

యుతం — నాలుగు హస్తాలు.

యుద్ధసారం — అశ్వం.

యువతి — రజస్వల అయిన స్త్రీ.

యువకుడు — ౧౬. - ౭౦ ఏళ్ల వయస్సుగల పురుషుడు. బాల్యావస్థ దాటినవాడు.

యువానపిడక — యౌవనం మూలంగా మొగాన అంకురించే మొటిమలు.

యువావస్థ — యౌవనం.

యూషం — ముద్గాదుల రసం.

యోగం — ఔషధం.

యోగవస్తి — వస్తికర్మలలో ఇదొకరకం. మొత్తం యెనిమిది మాట్లు మొదట ఒక స్నేహవస్తి, తరవాత మూడు నిరూహవస్తులు, వాటి తరవాత మూడు స్నేహవస్తులు, చివరికి ఒక స్నేహవస్తి. ఈయెనిమిదీ కలిపి చేసినచికిత్సకు యోగవస్తి అనిపేరు.

యోగవాహి — ప్రతీద్రవ్యానికీ ఏవోకొన్ని గుణాలున్నాయి. అయితే తేనె, అశ్వగంధ మొదలైనకొన్ని ద్రవ్యాలు ఏవస్తువులతోకలుస్తాయో ఆవస్తువుల గుణాలున్నూ చేస్తాయి. యోగవాహిత్వం అంటే యిది.

యౌవనం — ౧౬ ఏళ్ళదాకా కైశోరం. ఆపైని యౌవనం.

ర

రంగక్షారం — టంకణం (వెలిగారం).

రంజకం — ఇదొకపిత్తం. అంటే జఠరాగ్ని. ఇది యకృత్తుకూ ప్లీహకూ మధ్యగా వుంటుంది. అదే తెల్లని ఆహారరసం ఎర్రగా మార్చి రక్తంగా చేస్తుంది.

రంజనగణం — రంజనద్రవ్య సముదాయం - అంటే రంగుకలిగించే వస్తువులు. అవి - పసుపు, మానుపసుపు, కవిరి, రక్తచందనం, నీలిని, కుసుంభపుష్పం, మంజిష్ఠ, లక్క, మోదుగుపువ్వున్ను.

రంధనం — వంట.

రక్తం — శరీరంలోవుండే రెండోధాతువు.

రక్తగ్రీవం — పావురం.

రక్తజిహ్వా — సింహం.

రక్తపల్లవం — అశోకవృక్షం.

రక్తపాయి — నల్లి.

రక్తపాయిని — జలగ.

రక్తపారదం — ఇంగిలీకం.

రక్తపాషాణం — గిరిమృత్తిక.

రక్తఫలం — మర్రిచెట్టు.

రక్తబభ్రువు — ప్రాణాలు తీసే ఎర్రతేలు - ఇది చాలాపెద్దది.

రక్తమోక్షణం — శరీరంలో రక్తం యెక్కువగావుంటే అనేక రోగాలు పుడతాయి. అంచేత జెలగలు మొదలైన సాధనాలతో రక్తం తీస్తారు. అది యిది.

రక్తవర్గం — ఎర్రనివస్తువులు. దానిమ్మపువ్వు, మోదుగుపువ్వు, లక్క, పసుపు, మానుపసుపు, కుసుంభపువ్వు, మంజిష్ఠ, మంకెనపువ్వున్ను.

రక్తవాలుకం — సిందూరం.

రక్తసువు — శరీరంలోవుండే రసధాతువు.

రక్తాధారం — చర్మం.

రక్తావసేచనం — రక్తమోక్షణం.

రక్తి — మానపరిభాష. ఎనిమిది ఆవాల యెత్తు.

రజనీజలం — మంచు.

రజనీద్వయం — పసుపు, మానుపసుపు.

రజస్సారథి — వాయువు.

రజస్వలానియమాలు — ఋతుమతి అయిన స్త్రీ. ఆమూడు దినాలూ దర్భశయ్యమీద పరుండాలి. దోసిటితోనో, మూకుటితోనో, ఆకులోనో నెయ్యి, పాలు — వీటితో అన్నం తినాలి. ఆమూడు దినాలూ భర్తను చూడగూడదు.

రతిచర్య — స్త్రీసేవ.

రతిరథం — గోరు.

రత్నజాతి — రత్నాలలో నాలుగు జాతు లున్నాయి. అవి బ్రాహ్మణ క్షత్రియవైశ్యశూద్రజాతులు. తెల్లనివి బ్రాహ్మణజాతివి. ఎర్రనివి క్షత్రియజాతివి. నల్లనివి వైశ్యజాతివి. పచ్చనివి శూద్రజాతివి.

రదాయుధం — పంది.

రభసం — పౌర్వాపర్యవిచారం.

రవినామకం — రాగి.

రసం — అన్నరసం.

రసం — మధురాదిరసా లొరింటియందున్నూ వ్యాపించివుండి, నాలుకతో మాత్రం గ్రహించతగ్గ రుచివిశేషం రసం.

రసకృత్యాలు — మధురామ్లలవణరసాలు, వాతం తగ్గిస్తాయి. కటుతిక్త కషాయరసాలు వాతం పెంచుతాయి. కషాయమధురతిక్త రసాలు పిత్తం తగ్గిస్తాయి. అమ్లలవణకటురసాలు పిత్తం పెంచుతాయి. కషాయకటుతిక్తరసాలు శ్లేష్మం తగ్గిస్తాయి. అమ్లలవణ మధురరసాలు శ్లేష్మం పెంచుతాయి.

రసక్రియ — కషాయాలు మళ్ళీ కాచి గట్టిపరచడం. లేహ్యమున్ను.

రసగుణాలు — శిశువులకు రసగుణాలు కొన్ని సంక్రమిస్తాయి. అవి బలం, వృద్ధి, కాంతి, అస్థిహాని, ఇత్యాదులు.

రసఘ్నం — టంకణం.

రసచాతుర్విధ్యం — రసం నాలుగు విధాలని ఒకమతం. అవి — ౧ హితకరమైన స్వాదువు. ౨ అహితకరమైన స్వాదువు. ౩ హితకరమైన అస్వాదువు. ౪ అహితకరమైన అస్వాదువు, అని. ఇది కౌశికగోత్రోద్భవుడైన హిరణ్యాక్షుని మతం.

రసజ్ఞ — నాలుక.

రసజ్యేష్ఠం — మధురరసం.

రసతేజం — రక్తం.

రసత్రైవిధ్యం — మౌద్గల్యుని మతంలో రసం మూడు విధాలు. అవి - ౧ ఛేదనీయం. ౨ ఉపశమనీయం. ౩ సాధారణమున్ను.

రసద్వైవిధ్యం — శాకుంతేయుని మతంలో ఛేదనీయం, ఉపశమనీయం అని రసం రెండువిధాలు. ఛేదనం శరీరానికి కార్శ్యం కలిగిస్తుంది. అంచేత, దానికి, అపతర్పణీయం అనిన్నీ పేరు. ఉపశమనీయం శరీరానికి బలమూ, పుష్టీ కలిగిస్తుంది. అంచేత, దానికి, బృంహణీయం అనిన్నీ పేరు.

రసనాపదం — నితంబం.

రసనేంద్రియం — జిహ్వ. (నాలుక)

రసపంచవిధత్వం — ౧ భౌమం, ౨ ఔదకం, ౩ ఆగ్నేయం, ౪ వాయవీయం, ౫ ఆంతరిక్షం అని రసం అయిదు విధాలు. ఇది భరద్వాజుని మతం. ఇతనికి కుమారశిరుడని మారుపేరు.

రసఫలం — కొబ్బరిచెట్టు.

రసభవం — రక్తం.

రసమైత్రి — మధురామ్లం, లవణామ్లం, కటుతిక్తకం, కటులవణం, తిక్తలవణమున్ను.

రసలలన — జిహ్వ.

రసవతి — పాకశాల.

రసవిరోధం — తిక్తమధురాలు. లవణమధురాలు. కటుమధురాలు. ఇత్యాదిగా ఊహించుకునేది.

రసశోణితసంభవం — మాంసం.

రసషడ్విధత్వం — ౧ గురువు, ౨ లఘువు, ౩ శీతం, ౪ ఉష్ణం, ౫ స్నిగ్ధం, ౬ రూక్షం, - అని రసం ఆరు విధాలు. ఇది రాజర్షి అయిన వార్యోవిదుని మతం.

రససంరక్షణం — పాదరసానికి - శోధన, మూర్ఛన, బంధన, మారణ రూప మైన కర్మచతుష్టయం.

రససప్తవిధత్వం — ౧ మధురం (తీపి) ౨ అమ్లం (పులుపు) ౩ లవణం (ఉప్పు) ౪ కటు (కారం) ౫ తిక్తం (చేదు) ౬ కషాయం (వగరు) ౭ క్షారం (ఘాటుగా తీవ్రంగా వుండేది) అని రసం ఏడువిధాలు. ఇది విదేహదేశాధిపతి అయిన నిమి మతం.

రసాంజనం — నాలుగు రకాల అంజనాలలోనూ వొకటి.

రసాదానం — రసశోషణం.

రసాధికం — టంకణక్షారం (వెలిగారం).

రసానురసాలు — ద్రవ్యం పచ్చిగా వున్నా, ఎండివున్నా, చప్పరించినా, నమలినా ఏరుచి స్ఫుటంగా కనబడుతుందో అది రసం, అంతస్ఫుటంగా కనబడక కార్యంవల్ల తెలుసుకోవలసిన ట్లుండేది అనురసం.

రసాయనం — ముసలితనమూ వ్యాధులూ రాకుండా చేసి ఆయుర్దాయం పెంచే ఔషధం రసాయనం. ఇది లేహ్యం, గుటిక, చూర్ణం, రసౌషధాలు - ఇత్యాది అనేకరూపాలుగా వుంటుంది.

రసాయనవరం — వెల్లుల్లి.

రసాయనశ్రేష్ఠం — పాదరసం.

రసాలోల — జిహ్వ.

రసాష్టకం — మహారసాలు ఎనిమిది. అవి - పాదరసం, ఇంగిలీకం, అభ్రకం, కాంతలోహం, విమలం, మాక్షికం, వైక్రాంతం, శంఖమున్ను.

రసాష్టవిధత్వం — ధామార్గవు డనే బడిశుడు రసాలు ఎనిమిది అని చెప్పాడు. అవి - మధురం, అమ్లం, లవణం, కటు, తిక్తం, కషాయం, క్షారం, అవ్యక్తమున్ను.

రసాసంఖ్యేయత్వం — ఆశ్రయం, గుణం, కర్మ, సంస్వాదవిశేషం - ఇవి లెక్కలేనన్ని విధాలు కనక, రసాలు అసంఖ్యాకా లని బాహ్లీక దేశీయవైద్యుడు కాంకాయనుడు చెప్పాడు.

రసైకవిధత్వం — రసం వొక్కటే అనీ, అది ఉదకమే అనీ భద్రకాప్యుడు చెప్పాడు.

రసోదరం — ఇంగిలీకం.

రసోపలం — ముత్యం.

రస్యం — మాంసధాతువు.

రాక — రజస్వల అయిన కన్య.

రాక — పౌర్ణమి.

రాగపాడబం — ఇదొక ఖాద్యద్రవ్యం. పచ్చిమామిడికాయ పెచ్చు తీసి, ముక్కలు చేసి, నేతిలో దోరవేయించి, పంచదార పాకంలో మిరియాలు, ఏలకులు, పచ్చకర్పూరం చూర్ణించి కలిపి, వేపిన మామిడికాయముక్కలతో కలిపి నేతితో మాగిన కుండలో భద్రపరుచుకునేది. ఇది పుష్టికరం. బల్యం. పిత్తం, వాతరక్తం, అరుచి పోగొడుతుంది.

రాగషాడవం — పెసరకట్టులో దానిమ్మరసం, ద్రాక్షపళ్ళు చేర్చినది.

రాజపత్ని — ఇత్తడి.

రాజపూజ్యం — బంగారం.

రాజభోగ్యం — జాపత్రి.

రాజయోగ్యం — చందనం.

రాజలక్ష్మి — అరటిచెట్టు.

రాజవల్లి — కాకర.

రాజవాహం — గుర్రం.

రాజవైద్యుడు — రోగకారణమూ, రోగలక్షణమూ బాగా తెలిసి రోగాలు తగ్గించడంలోనూ, రోగాలు మళ్ళీ రాకుండా చెయ్యడం లోనూ మిక్కిలీ సమర్థుడైన చికిత్సకుడు.

రాజసగుణాలు — దుఃఖించడం, సంచరించే స్వభావం, అధైర్యం, అహంకారం, అబద్ధమాడడం, నిర్దయ, దంభం, అభిమానం, అహర్షం, కామం, క్రోధమున్నూ రాజసగుణాలు.

రాజసారసం — నెమిలి.

రాజస్కంధం — గుర్రం.

రాజార్హం — అగురుచెక్క.

రాత్రి — ఇది నిద్రించవలసిన సమయం. ఊర్ధ్వజత్రువ్యాధు లుండినా, లేఖనౌషధాలూ, బృంహణౌషధాలూ, పాచనౌషధాలూ, శమనౌషధాలూ పుచ్చుకోవలసివుండినా ఇది అందుకు మంచిసమయం.

రాత్రిజాగరదం — దోమ.

రాత్రిపుష్పం — కలువ.

రాత్రిహాసం — తెల్లకలువ.

రామావక్షోజోపమం — చక్రవాకం.

రామావామాంఘ్రిఘాతకం — అశోకవృక్షం.

రాశి — మానపరిభాష. ఒకద్రోణం.

రాహుచ్ఛత్రం — అల్లం.

రాహూచ్ఛిష్టం — వెల్లుల్లి.

రాక్షసభోజనం — మాంసం.

రుక్క — సురావిశ్లేషం.

రుచ్యం — రుచికరం.

రుజాకరమర్మలు — శరీరంలో మర్మలలో ఇదొకరకం. అవి - గుల్ఫాలు, మణిబంధాలు, కూర్పశిరస్సులున్నూ. వీటిమీద దెబ్బలు తగిలితే అనేకవిధాల వ్యాధులు సంభవిస్తాయి.

రుద్రరేతస్సు — పాదరసం.

రుధిరం — కుంకుమ.

రుధిరాశయం — యకృత్తు.

రుమాభవం — రుమానదిలోపుట్టిన ఉప్పు. ఇదే శాంభరలవణం.

రూషణం — రజోగుణం.

రేకం — విరేచనం.

రేచనీయం — విరేచనకారి.

రేచనౌషధం — పక్వంగావున్నా అపక్వంగావున్నా మలాదు లన్నీ ద్రవరూపం కలిగించి బయటికి వెడలించేది రేచనం. తెగడ మొదలైనవి ఈపని చేస్తాయి.

రోగఘ్నం — ఔషధం.

రోగజ్ఞుడు — వైద్యుడు.

రోగద్వైవిధ్యం — నిజరోగాలు, ఆగంతుకరోగాలు అని రోగాలు రెండు రకాలు.

రోగపతి — జ్వరం.

రోగభూమి — శరీరం.

రోగభేదాలు — రోగం సాధ్యం అసాధ్యం అని రెండు విధాలు. వీటిలో సాధ్యం - సుసాధ్యం (సుళువుగా తగ్గిపోయేది.) కృచ్ఛ్రసాధ్యం (కష్ట సాధ్యం - దీర్ఘవ్యాధిన్ని) అని రెండువిధాలు. అసాధ్యంకూడా యాప్యం అనుపక్రమం అని రెండు విధాలు.

రోగమార్గం — శాఖలు, మర్మాస్థిసంధులు, కోష్ఠం - అని మూడున్న విధాలు.

రోగలక్షణం — రోగం తెలిపే గుర్తు.

రోగవిజ్ఞానం — అంటే రోగనిర్ణయపద్ధతి. ఇది దర్శనస్పర్శన ప్రశ్నలు అనే మూడు ఉపాయాలతో తెలుసుకోవచ్చును. దర్శనం అంటే జిహ్వా మూత్రం - ఇత్యాదులు చూడడం. స్పర్శనం అంటే నాడీ పరీక్ష. ప్రశ్న అంటే రకరకాలుగా అడిగి కష్టసుఖాలూ వాటి వివరాలూ తెలుసుకోడం.

రోగశాంతకుడు — చికిత్సకుడు.

రోగహం — ఔషధం.

రోగహరద్రవ్యం — మధురాదిరోగనాశకద్రవ్యం.

రోగహారి — వైద్యుడు.

రోగహేతువు — రోగకారణం.

రోగాధిష్ఠానం — శరీరం, మనస్సు అని రోగాధిష్ఠానం రెండువిధాలు.

రోగి — వ్యాధిగ్రస్తుడు. ఇతనికి నాలుగు లక్షణాలుండాలి. అవి - ఆఢ్యత, భిషగ్వశ్యత, జ్ఞాపకత్వం, సత్వమున్నూ.

రోగోదకం — మలినంగానూ, దుర్గంధంగానూ వుండి రోగాలు పుట్టడానికి కారణం అయిన నీరు.

రోచకద్వయం — అంటే లవణద్వయం. బిడాలవణం, సైంధవలవణమున్నూ.

రోచనం — రుచికరం.

రోపణం — (వ్రణాలు, గాయాలు) మాన్పేది.

రోపణగండూషం — మధురకటు రసాలూ, ఉష్ణాలూ అయిన కషాయాదులు పుక్కిలించడం. ఇది వ్రణరోపణం చేస్తుంది.

రోమకర్ణం — కుందేలు.

రోమకేసరం — చామరం.
రోమగుచ్ఛం — చామరం.
రోమతక్షురి — అరోమస్త్రీ.
రోమద్వీపం — కృమి.
రోమభూమి — చర్మం.
రోమవికారం — రోమాంచం. గగుర్పాటు.
రోహణం — శుక్రం.
రౌద్రం — ఎండ.
రౌక్షం — రూక్షత.
రౌక్ష్యం — వాయుగుణభూయిష్ఠత్వం. స్నేహరాహిత్యమున్నూ.

ల

లంఘనం — లఘుభోజనం - అంటే కొద్దిగా భుజించడం.
లంఘనం — ఉపవాసం. పస్తు.
లంబకం — కఫం.
లఘువు — తేలిక అయినది. సులభంగా జీర్ణం అయేది.
లఘుకామం — మేక.
లఘుత్రిఫలాలు — పెగ్గుమ్మడు, ఖర్జూరవు పండు, చిట్టీతపండున్నూ.
లఘుపంచమూలం — శాలిపర్ణి, పృశ్నిపర్ణి, పెద్దములక, వాకుడు, పల్లేరున్నూ. ఇదే స్వల్పపంచమూలం.
లఘుపుటం — ఇదే కపోతపుటం.
లఘుహస్తుడు — త్వరగా పని చేసేవాడు.
లతాజిహ్వం — పాము.
లతాతరువు — తాడిచెట్టు.
లతామణి — పగడం.

లలజిహ్వాం — లొట్టిపిట్ట.
లలాటరేఖ — ఇది దీర్ఘజీవితసూచకం. నొసట వుంటుంది.
లవణం — క్షారరసంగల ద్రవ్యం. ఇది అయిదు రకాలనీ, ఆరు రకాలనీ, తొమ్మిది రకాలనీ మూడుపక్షా లున్నాయి. అయిదు రకాలు - సౌవర్చలం, సైంధవం, బిడాలవణం. ఉద్భిదలవణం, సాముద్రలవణ మున్ను. తొమ్మిది రకాలు - సైంధవలవణం, సౌవర్చలవణం, కాచ లవణం, బిడాలవణం, గాఢలవణం, సాముద్రలవణం, ద్రోణేయ లవణం, ఊషరలవణం, రోమకలవణమున్ను. ఆరు రకాలు - సాముద్రలవణం, సైంధవలవణం, బిడాలవణం, రోమకలవణం, సౌవర్చలవణం, చుల్లికాలవణమున్ను. వీటిలో సైంధవలవణం ఎరుపు తెలుపు రంగులతో రెండు రకాలు. గాఢలవణం శాంభర దేశప్రసిద్ధం.
లవణత్రయం — బిడాలవణం, సైంధవలవణం, రుచకలవణమున్ను.
లవణద్వయం — సౌవర్చలవణం, సైంధవలవణమున్ను.
లవణనిత్యుడు — ఎప్పుడూ లవణరసం ఎక్కువగా ఆస్వాదించే స్వభావం కలవాడు.
లవణయంత్రం — ఔషధాలు వండే యంత్రాలలో ఇదొకటి. సికతా యంత్రంలో యిసకపోసేటట్టు దీల్లో ఉప్పుపోస్తారు.
లవణవర్గం — అంటే లవణాల సమూహం. సాముద్రలవణం, సైంధవ లవణం, బిడాలవణం, సౌవర్చలవణం. రోమకలవణమున్ను.
లవణోత్తమం — సైంధవలవణం.
లక్ష్మీగృహం — ఎర్రకలువ.
లక్ష్మీపుత్రం — గుర్రం.
లాఘవం — లఘుత్వం, ఆరోగ్యమున్ను.
లాజతర్పణం — పేలాలపిండితో తృప్తికలిగించడం.

లాజపేయ — పేలాలతో చేసిన పేయ.
లాజభక్తం — పేలపిండితో చేసిన భోజ్యం.
లాజమండం — పేలాల మండం.
లాలన — గర్భిణీదోహదం.
లాల — చొంగ.
లాక్షాదివర్గం — లక్క, రేవతకం, కొడిశ, కరవీర, కాయఫలం, పసుపు, మానుపసుపు, వేప, సప్తపర్ణి, మాలతి, కానుగ.
లిప్తాస్యత — ముఖానికి శ్లేష్మలిప్తత.
లులాయకాంత — గేదె.
లుషభం — మత్తేభం.
లేఖనం — లేఖనౌషధం. అగ్నివాయుగుణభూయిష్ఠం.
లేఖనవస్తి — వస్తికర్మలో యిదొకరకం. త్రిఫలాకషాయంలో గోమూత్రం, తేనె, యవక్షారం, ఊషకాదిగణచూర్ణమున్నూ కలిపి వస్తిప్రయోగం చేసేది.
లేఖనీయవర్గం — ముస్తలు, చెంగల్వకోష్ఠు, పసుపు, మానుపసుపు, వస, అతివస. కటుకరోహిణి, చిత్రమూలం, చిరిబిల్వం. హైమవతిన్ని.
మతాంతరం:— తుంగగడ్డలు, చెంగల్వకోష్ఠు, పసుపు, మాను పసుపు, వస, అతివస, కటుకరోహిణి, చిత్రమూలం, తెల్లనివస.
లేఖనౌషధం — శరీరంలో దుష్టాలయి వుండే వాతాదిదోషాలనూ, ధాతువులనూ, మలాదులనూ, శుష్కింపజేసి శాంతిపరిచేది. తేనె, వేడినీరు, వస - ఇత్యాదులు ఈపనిచేస్తాయి.
లేపనం — చందనాదులు పూసుకోడం. ఇది దోషఘ్నం, విషఘ్నం, వర్ణ్యం అని మూడువిధాలు. ఆలేపం, ప్రదేహం అని మరో రెండు విధాలున్నూ.
లేలిహం — పురీషంలోపుట్టే క్రిమివిశేషం.

లేహనం — చప్పరించడం.
లేహ్యం — అష్టవిధాన్నాలలో వొకటి.
లోకతుషారం — పచ్చకర్పూరం.
లోచనహిత — కుళుత్థాంజనం.
లోఠనం — ఇటూ అటూ పొర్లడం.
లోభనం — మాంసం.
లోమకర్ణం — కుందేలు.
లోమహర్షణం — గగుర్పాటు.
లోల — జిహ్వ.
లోహద్రావి — టంకణక్షారం.
లోహనిర్యాసం — మాండూరం.
లోహపంచకం — స్వర్ణం, రౌప్యం, తామ్రం, వంగం, సీసమున్ను.
లోహితాననం — ముంగిస.

వ

వక్త్రఖురం — దంతం.
వక్త్రభేది — చేదురసం.
వచనం — సొంటి.
వచావర్గం — వస, తుంగముస్తలు, దేవదారు, సొంటి, అతివస.
వచోగృహం — శ్రవణేంద్రియం - చెవి.
వజ్రదంతం — పంది.
వజ్రమూష — ఊకబూడిద రెండుభాగాలు. పుట్టమన్ను ఒకభాగం. మాండూరం ఒకభాగం. తెల్లరాతిచూర్ణం ఒకభాగం. నరకేశాలు ఒకభాగం. ఇవన్నీ కలిపి మేకపాలతో ఉడికించి రెండు జాములు నూరి గుండ్రంగా — గోస్తనాకారంగా — పొడుగ్గా — రెండు

మూకుళ్లు చేసి ఎండించి ఒకదాన్లో రసం పోసి రెండోమూకుడు బోర్లించి చీల యిచ్చేది. ఇదీ వజ్రమూష.

వజ్రరదం — పంది.

వజ్రాభ్రకం — ఇది కాటుకలాగ మిక్కిలీ నల్లగా వుంటుంది. నిప్పులో వేస్తే వికృతి పొందుతుంది.

వత్సరాంతకం — ఫాల్గునమాసం.

వధూటశయనం — వాతాయనం. కిటికీ.

వనపుష్పోత్సవం — మామిడిచెట్టు.

వనభూషణ — కోకిల.

వనరాట్టు — మర్రిచెట్టు.

వనలక్ష్మి — అరటిచెట్టు.

వనశోభనం — తామరపువ్వు.

వనస్పతి — పూత లేకుండా కాసే మేడి, పనస మొదలైన వృక్షాలు.

వపుర్వీర్యం — శుక్రధాతువు.

వమనవ్యాపత్తు — సరిగా వాంతి కాకపోతే తటస్థించే ఆధ్మానం మొదలైన వికారాలు.

వమనోపగవర్గం — తేనె, యష్టిమధుకం, తెల్లపువ్వుల దేవకాంచనం, ఎర్రపువ్వుల దేవకాంచనం, కడిమి, నీటిప్రబ్బలి, దొండ, జనుము, జిల్లేడు, ఉత్తరేణిన్ని.

వమనౌషధం — పక్వం కాకుండా వుండే పిత్తమూ, కఫమూ హృదయ స్థానంలో అడ్డగించి వాటిని ద్రవరూపంగా బలాత్కారంగా నోటి నుంచి బయలువెడలించేది. మ్రంగకాయ మొదలైనవి ఈపని చేస్తాయి.

వయస్సంస్థాపని — సరస్వతీ తీగ.

వయస్కయనీక్షీరం — దూడపెరిగిన ఆవుపాలు.

వయస్థాపనవర్గం — తిప్పతీగ, కరక్కాయలు, ఉసిరిక, నన్నారాస్న, దుంపరాస్న, పాలకూర, పిల్లిపీచర, సరస్వతీఆకు, ముయ్యాకు పొన్న, గలిజేరున్ను.

వరటీవాంతం — తేనె.

వరండ — గోరువంక.

వరఫలం — కొబ్బరిచెట్టు.

వరార్థకం — కుంకుమపువ్వు, చందనం, కురువేరు సమభాగాలుగా కలిపితే వరార్థకం అనిపేరు.

వరాహపుటం — ఘనమూరగోతిలో పుటం పెట్టడమే వరాహ పుటం.

వరుణాదిగణం — ఉలిమిరి, నీలిగోరింట, పచ్చగోరింట, పిల్లితేగలు, చిత్రమూలం, మోరటం, మారేడు, ఋషభకం, వాకుడు, పెద్ద ములక, కానుగు, జయాద్వయం, మునగ, దర్భ, హింతాళమున్ను.

వరూథం — చర్మం.

వరేణ్యం — కుంకుమ.

వర్చోభేది — విరేచనకారి.

వర్ణమాతృక — వాగ్దేవత.

వర్ణవిలాసిని — పసుపు.

వర్ణ్యవర్గం — చందనం, సురపొన్న, పద్మకం, వట్టివేరు, అతిమధురం, మంజిష్ఠ, సుగంధిపాల, క్షీరకాకోళి, తెల్లగరుక, పచ్చగరుక.

వర్షకేతువు — ఎర్రగలిజేరు.

వర్షవరుడు — నపుంసకుడు.

వర్షాఘోషం — పెద్దకప్ప.

వర్షామదం — నెమిలి.

వర్షాంభఃపారణవ్రతం — చక్రవాకం.

వర్షావసానం — శరత్కాలం.

వల్లం — మానపరిభాష. మూడు రక్తుల యెత్తు.

వల్లి — చెట్లమీద పాకి గాలికికదలే ద్రాక్షతీగ మొదలైనవి.

వల్లీపంచమూలం — తిప్పతీగ, మేషశృంగి, సుగంధి, నేలగుమ్ముడు, పసుపున్నూ. ఇదే లతాపంచమూలం.

వళిత్రయం — మలద్వారానవుండే మూడువళులు. వీటికి ప్రవాహిని, సంవరణి, విసర్జని అని పేరు.

వశీకరణం — మణిమంత్రౌషధాలతో వశ్యంచేసుకోడం.

వశ్యాత్మ — ఇంద్రియాలను వశ్యంచేసుకున్నవాడు.

వసంతఘోష — కోకిల.

వసంతద్రూత — మామిడిచెట్టు.

వసంతమండనం — సిందూరం.

వష్కయనీక్షీరం — దూడ బాగాపెరిగిన తరవాత ఆవుఇచ్చేపాలు.

వష్కరాటిక — తేలు.

వస్తి — వస్తి అంటే మూత్రాశయం. ఇది శరీరాంతర్భాగం. ఇది గాక-వస్తిఅంటే తోలుతిత్తి. దానితో చేస్తారుకనక దీనికి వస్తిఅని పేరు. ఇది వస్తికర్మ కుపయోగించే సాధనం. అనువాసనవస్తి, నిరూహవస్తి అని వస్తికర్మ రెండువిధాలు. వీటిలో - చమురులతో చేసేది అనువాసనవస్తి. దీనికే మాత్రావస్తి అనిన్నీ పేరు. కషాయాలు, పాలు, తైలాలు - వీటితోచేసేది నిరూహవస్తి, ఇదే ఆస్థాపనవస్తి. దోషాలను స్వస్థానంలో చేర్చేదికనక దీనికి ఆస్థాపనం అనిపేరు. అనేక కారణాలవల్ల నిరూహవస్తి అనేకరకాలు. రకరకాల ద్రవ్య సంయోగంవల్ల ఈవస్తికర్మ సంగ్రహం, శోధనం, శమనం చేస్తుంది. శుక్రం క్షీణించినవారికి వీర్యవృద్ధి కలిగిస్తుంది. చిక్కిపోయిన వారికి పుష్టికలిగిస్తుంది. స్థూలదేహులను చిక్కిస్తుంది. నేత్రాలకు ప్రీణనం కలిగిస్తుంది. వలీపలితాలు పోగొడుతుంది. వయస్సు నిలుపుతుంది.

శరీరానికి రంగు, వర్చస్సు, బలం, ఆరోగ్యం కలిగిస్తుంది. ఆయు ర్వృద్ధిన్ని కలిగిస్తుంది.

వస్తికర్మ — వస్తిప్రయోగం. వస్తిఅంటే మూత్రపుతిత్తి. మేక, గొర్రె, బర్రె మొదలైన జంతువుల మూత్రాశయాలతో గుదమార్గాన కషాయాదులు ఎక్కించే కర్మకనక దీనికి వస్తికర్మ అని పేరు. ఇదే యిప్పుడు పింగాణీ గొట్టాలతో చేస్తున్నారు.

వస్తిద్రవ్యాలు — పాదిరి, కూరనెల్లి, మారేడు, నక్కతోకపొన్న, కోలపొన్న, వాకుడు, చిట్టాముట్టి, పల్లేరు, మునక, ఆముదపుచెట్టు, గలిజేరు, యవలు, ఉలవలు, రేగుపళ్లు, తిప్పతీగ, మంగకాయ, మోదుగు, కామంచికసువు, స్నేహద్రవ్యాలు, లవణాలు - ఇవన్నీ ఆస్థాపన (నిరూహ) వస్తికర్మ కుపయోగించతగ్గవి.

వహ్నిభోగ్యం — నెయ్యి.

వహ్నిమారకం — నీరు.

వక్షోజోపమం — చక్రవాకం.

వాక్యదోషం — న్యూనార్థకం, అధికార్థకం, అపార్థకం, విరుద్ధార్థకం ఇత్యాదులు.

వాగ్దలం — పెదవులు.

వాగ్విలాసి — పావురం.

వాజం — అన్నం - జలం - శుక్రమున్ను.

వాజిభక్షం — సెనగలు.

వాజీకరం — శుక్రవృద్ధీ, సంభోగశక్తీ కలిగించే క్రియ. గుర్రంలాగ సంభోగంచేసే శక్తి పురుషునకు కలిగించేది వాజీకరం. పురుషుడు ఈచికిత్స చాలా శ్రద్ధగా చేసుకోవాలి. అలా అయితేనే అతను ధర్మార్థకామాలూ, రతిసుఖమూ అనుభవించగలడు. దీనివల్లనే సత్పుత్రులు కలుగుతారు.

వాతం — పంచభూతాలలో నాలుగోది.

వాతకర్మ — అపానవాయువు విడిచిపెట్టడం.

వాతకేతువు — ధూళి.

వాతప్రమి — గుఱ్ఱం.

వాతమృగం — అతివడిగా పరుగెత్తే లేడి.

వాతలం — వాతకరం.

వాతలం — సెనగలు.

వాతశీర్షం — పురుషులకు వస్తిస్థానమూ, స్త్రీలకు గర్భస్థానమున్ను.

వాతసంగం — వాయురోధం.

వాతసారం — మారేడుచెట్టు.

వాతస్థానాలు — వస్తి (మూత్రాశయం), పక్వాశయం, కటి, తొడలు, పాదాలు, ఎముకలు, - ఇవి వాతస్థానాలు. వీటిలో పక్వాశయం వాతానికి ముఖ్యస్థానం. ప్రాణాపానవ్యానాదివాతాలకు వేర్వేరు స్థానా లున్నాయి.

వాతాతపికం — రసాయనసేవన విధులలో ఇదొకటి. రెండోది కుటీప్రావేశికం.

వాతానులోమనం — వాతానికి అనులోమగతి కలిగించేది.

వాతామోద — కస్తూరి.

వాతాయనం — గుఱ్ఱం.

వాతాయువు — లేడి.

వాతికషండుడు — వాతవికారాలవల్ల వృషణాలు లేకుండా పుట్టినవాడు.

వాత్సీపుత్రుడు — నాపితుడు.

వాదం — శాస్త్రీయంగా చర్చచెయ్యడం. ఇది జల్పం అనీ, వితండం అనీ రెండు విధాలు. ఒక పక్షం అనుసరించి చేసేది జల్పం. జల్పానికి వ్యతిరేకం వితండం.

వాదమర్యాద — వాదం చేసేటప్పుడు చూసుకోవలసిన హద్దులు. ఇది వాచ్యం, ఇది అవాచ్యం, ఇది ఓటమి - ఇత్యాదులు.

వాదరం — నూలుబట్ట.

వానస్పత్యాలు — ముందు పూసి, తరవాత కాసి ఫలించే మామిడిచెట్టు మొదలైనవి.

వాపం — ముండనం.

వాపి — సరోవరం. రాళ్లతో నైనా, ఇటుకలతో నైనా నూయిలాగ గోడలు కట్టినది. దీనికి మెట్లున్నూ వుంటాయి. ఇందులోని జలమే వాప్యం.

వాప్యక్షీరం — సముద్రలవణం.

వామదృక్కు — స్త్రీ.

వామస్కంధం — పంది.

వామాంఘ్రిఘాతనం — అశోకవృక్షం.

వాయవ్యద్రవ్యాలు — లఘు శీత రూక్ష ఖర విశద సూక్ష్మ స్పర్శగుణ బహుళాలైన ద్రవ్యాలు.

వాయసోలిక — కాకోళి.

వాయుగండం — అజీర్ణం.

వాయుపంచకం — ప్రాణం, ఉదానం, వ్యానం, సమానం, అపానమున్ను.

వాయుఫలం — వడగళ్ళు.

వాయువాహం — పొగ.

వాయువ్యవస్థ — ఋతుభేదం అనుసరించిన వాయువ్యవస్థ. వసంతంలో దక్షిణవాయువు, వర్షాకాలంలో పశ్చిమవాయువు, శరత్కాలంలో ఉత్తరవాయువు, హేమంతశిశిరాలలో తూర్పువాయువు.

వారం — మద్యపాత్ర.

వారణవల్లభ — అరటిచెట్టు.

వారాహపుటం — పుటాలలో ఇదొకటి.

వారాహపుటభావన — ఎనిమిది పలాల ద్రవ ద్రవ్యంతో చేసేభావన.

వారికఫం — సముద్రఫేనం.

వారికర్పూరం — చేపలలో ఇదొకరకం.

వారికృమి — జలగ.

వారిచరవర్గం — జలచరపక్షుల సమూహం.

వారిచామరం — నాచు.

వారితరం — వట్టివేరు.

వారితరం — భస్మపరీక్షలలో ఇదొకటి. మెత్తని భస్మం నీటిమీద వేస్తే మునిగిపోకూడదు. అలా అయితే భస్మం సిద్ధం అయినట్టు.

వారిప్రసాదనం — ఇండుపుకాయ.

వారిమానం — కషాయాదులు కాచుకునేటప్పుడు చేర్చుకోవలసిన జలపరిమాణం.

వారిశయాలు — అంటే నీటిలో నివసించే ప్రాణికోటి. చేపలు, రోహిత్యాలు, పాఠీనం (చాలా దంతా లుండే చేప) తాబేలు, కారు మొసలి, పీత, ముత్యపుచిప్ప, శంఖం, నీటిపిల్లి (నీటిముంగిస) కప్ప చిప్ప, శఫరి (ఎగిరేచేప), వర్మి (ఇదొక జాతి చేప), చంద్రిక (ఇది మరొకజాతి చేప) మొసలి, శింశుమారం, తిమింగిలం, రాజి, చిలిచిమం - ఇవన్నీ వారిశయాలు.

వారిసాత్మ్యం — పాలు.

వారుణి — మద్యం.

వారుణీయంత్రం — మద్యం తయారుచేసే యంత్రం.

వార్జం — తామరపువ్వు.

వార్తం — ఆరోగ్యం.

వార్దలం — దుర్దినం.

వార్షిల — వడగళ్ళు.

వార్షలిక — అనేకరంధ్రాలు గల మట్టికుండ. ఇది పరిషేకస్వేదకర్మ కుపయోగించేది.

వాలుకాయంత్రం — ఔషధాలు వండే యంత్రాలలో ఇదొకటి. ఇది తెలియనివారు లేరు. అయితే, ఇటీవలివారు పూర్ణచంద్రోదయం మొదలైనవి వంటచేసేటప్పుడు దాకలో యిసకకు బదులు పెంకు ముక్కలు పోస్తున్నారు.

వాలుకాస్వేదం — వేడి యిసకతో చెమట పట్టించడం.

వాసగృహం — గృహమధ్యం.

వాసయోగం — సున్నం.

వాసిష్టం — రక్తం.

వాహం — మానపరిభాష. ద్రోణి.

వికం — అప్పుడు ఈనిన ఆవుపాలు. ఇదే ముర్రుపాలు.

వికరం — రోగం.

వికారం — ధాతువైషమ్యం. అంటే, వాతపిత్తకఫాలు ఎచ్చుతక్కువలుగా వుండడం. రసరక్తాదులు, సత్వరజస్తమోగుణాలున్ను ఎచ్చుతక్కువలుగా వుండడం. ఇదే వ్యాధి.

వికాలం — సాయంత్రం.

వికాశి — తద్గుణ విశిష్ట ద్రవ్యం. సంధిబంధాలు శిథిలంచేసేది వికాశి. అంటే, శరీరంలోని కీళ్లు సడలించి ధాతువులవల్ల ఓజస్సు వృద్ధి పొందించేది.

వికూణిక — ముక్కు.

వికృతి — వికారం. రోగం.

వికృష్టకాలం — చాలా దూరపు కాలం.

విక్రియ — వికారం.

విఘసం — భోజనం.
విఘ్నప్రియం — యవలతో చేసిన యవాగువు.
విచేష్టనం — విరుద్ధచేష్ట.
విచ్ఛర్దిక — వమనం.
విచ్ఛిత్తి — కషాయం.
విదారిగంధాదిగణం — శాలిపర్ణి, నేలగుమ్ముడు, సహదేవ, నాగబల, పల్లేరు, పృశ్నిపర్ణి, పిల్లితేగలు, పాలసుగంధి, నల్లసుగంధి, జీవకం, ఋషభకం, మహాసహా, క్షుద్రసహా, గోరింట, వాకుడు, పెద్దములక, గలిజేరు, ఆముదపువేరు, హంసపాది, దూలగొండిన్ని.
విదారీద్వయం — గుమ్ముడు, నేలగుమ్ముడు.
విదాహి — అతిదాహజనకవస్తువు.
విద్యాధరయంత్రం — ఔషధాలు వంటచేసే యంత్రాలలో యిదొకటి. ముఖ్యంగా యిది రససంస్కారాని కుపయోగిస్తుంది. ఒక కుండలో పాదరసం పోసి, దానిమీద మరొకుండ ఊర్ధ్వముఖంగా వుంచి, పైదాని అడుగూ కిందిదాని మూతీ కలిసినచోట చీలయిచ్చి పైకుండలో చల్లని నీరు పోసి, కిందికుండ పొయిమీద ఉంచి అయిదు ఝాములు కింద మంటబెట్టి సాంగశీతలం అయిన తరవాత తీసుకునేది.
విద్యుత్ప్రియం — కంచు.
విధాత — మద్యం.
విధానం — వ్యవస్థ.
వినమనం — వంచడం.
వినసుడు — ముక్కిడి.
వినాశోన్ముఖం — పక్వం.
వినిపాతం — దైవాదివ్యసనం.

విపర్యయం — వ్యతిక్రమం.

విపాకం — భక్షించిన ద్రవ్యం జీర్ణం అయేటప్పుడు పొందే పరిణామం. ఇది మధురవిపాకం, అమ్లవిపాకం, కటువిపాకం అని మూడువిధాలు.

విపులరసం — చెరుకు.

విపులస్రవ — కలబంద.

విప్రకృష్టం — దూరం.

విప్రతిపత్తి — ప్రాతికూల్యం.

విప్రత్యయం — కార్యాకార్యాల్లోనూ, హితాహితాల్లోనూ, శుభాశుభాల్లోనూ విపరీతమైన అభినివేశం.

విఫల — మొగిలిచెట్టు.

విభావరి — పసుపు.

విభావరీయుగం — పసుపు, మానుపసుపు.

విమానం — గుర్రం.

విరజ — విగతార్తవ.

విరుద్ధం — దేశకాల ప్రకృతిసంయోగ విపరీతం.

విరుద్ధాశనం — విరుద్ధవస్తువులు ఏకకాలంలో భుజించడం.

విరుద్ధద్రవ్యాలు — కొన్ని ద్రవ్యాలుకలిపి భుజిస్తే రసరక్తాది ధాతువులను చెరిచి ఆరోగ్యం భంగపరుస్తాయి. అవి గుణవిరుద్ధాలు, సంయోగ విరుద్ధాలు, సంస్కారవిరుద్ధాలు, దేశవిరుద్ధాలు, కాలవిరుద్ధాలు, మాత్రావిరుద్ధాలు, స్వభావవిరుద్ధాలు. అని అనేక రకాలు.

విరేచనం — విరేచన ద్రవ్యాలన్నీ భూజల గుణభూయిష్ఠాలు. భూజలాలు గురుత్వంవల్ల కిందికివెళ్ళేవి. తెగడ, నేపాళం - ఇత్యాదులు విరేచనకరాలు. విరేచనౌషధం పాలు, రసం, కల్కం,కషాయం, శృతశీతం, చూర్ణం - అని ఆరురకాలు. ఇవి ఉత్తరోత్తరాలు లఘువులు.

విరేచనద్రవ్యాలు — తెగడ, కరకతాడి ఉసిరికలు, నేపాళపుగింజలు,

నీలి, కానుగు, వస, కంపిల్లకం, వెర్రిపుచ్చ, చిన్నపాల, తీగకానుగు, గోగు, రేల, ద్రాక్ష, కొండాముదం, నీటిప్రబ్బలి - ఇవన్నీ విరేచన ద్రవ్యాలు. వీటిలో తెగడ శ్రేష్ఠం.

విరేచనాశ్రయాలు — విరేచనకర ద్రవ్యాల పాలు, పట్ట, వేరు, ఆకు, పువ్వు, కాయలున్ను.

విరేచనోపగవర్గం — ద్రాక్షపండు, పెద్దనుమ్మడు, చిట్టీత, కరక, ఉసిరిక, తాడికాయ, పెద్దరేగు, పిన్నరేగు, కోలరేగు, రేగు, గోగున్ను.

విలాసిని — పసుపు.

విలేపి — యవాగువులలో ఒకరకం. కొంచెం మెతుకులుండి, గంజి యెక్కువగా వుండేది.

విలోడితం — నాలుగోవంతు నీరుచేర్చి మథించిన తక్రం.

వివర్ధనం — నెయ్యి.

వివాహకాలం — పురుషునకు వివాహవయస్సు ౨౫ సంవత్సరాలు. స్త్రీకి ౧౨. ఈ లోపున వివాహం చెయ్యకూడదు.

వివిధాయువులు — ౧ సుఖాయువు, ౨ అసుఖాయువు, 3 హితాయువు, ౪ అహితాయువు - అని ఆయువు నాలుగు విధాలు.

విశల్యఘ్నమర్మలు — ఉత్క్షేపాలు రెండు, స్థపని ఒకటి - ఈమూడూ విశల్యఘ్నమర్మలు. వీటిమీద దెబ్బతగిలితే శల్యాలకు అపాయం.

విశేషగుణాలు — ఆకాశమూ, వాయువూ, అగ్ని, జలమూ, పృథివీ-వరాసగా యీ అయిదు భూతాలనూ ప్రధానంగా ఆశ్రయించి వుండే శబ్దమూ, స్పర్శమూ, రూపమూ, రసమూ, గంధమూ - ఇవి విశేషగుణాలు.

విశేషరసాలు — రసం అంటే నాలుకతో గ్రహించతగ్గ రుచి. అందులో భేదాలున్నాయి. అవి మధురం (తీపి) అమ్లం (పులుపు) లవణం (ఉప్పు) కటు (కారం) తిక్తం (చేదు) కషాయం (వగరు) అని ఆరువిధాలు.

విశోధనీబీజం — నేపాళాలు.

విశ్రామం — విశ్రమించడం. అలసట తీర్చుకోడం.

విశ్వాకద్రువు — వేటలో నేర్పు గల కుక్క.

విశ్వగ్వాయువు — సుడిగాలి.

విశ్వామిత్రప్రియం — కొబ్బరిచెట్టు.

విషఘ్నవర్గం — పసుపు, మంజిష్ఠ, సన్నరాస్న, చిన్నఏలకులు, నల్ల తెగడ, చందనం, చిల్లగింజలు, దిరిసెన, వావిలి, విరిగిచెట్టునున్న.

విషదంశం — పిల్లి.

విషమగ్రాహి — ఏకదేశగ్రాహి.

విషమభోజనం — ఎచ్చుతక్కువలుగా భుజించడం.

విషమవేగం — న్యూనాధిక వేగం.

విషమాగ్ని — సమంగా లేని జఠరాగ్ని.

విషమాశనం — అకాలంలో ఎక్కువగా అయినా, తక్కువగా అయినా భుజించడం.

విష్కలనం — భోజనం.

విష్కిరాలు — లావుకపిట్ట, వర్తికపిట్ట, వార్తీకపిట్ట, రక్తవర్త్మకం, కుక్కుభపక్షి, కపింజలం, ఉపచక్రం, చకోరం, కురుబాహువు, తీతువుపిట్ట, కృకరం, నెమిలి, కోడి, వాలుకొంగ, బెగ్గురుపక్షి, గిరివర్తికం, శారపదం, ఇంద్రాభం, ఆడహంసలు, ఇవి వికిరపక్షులు. వికిరం అంటే మట్టీ, పెంటలూ గోళ్ళతో చిమ్మి వాటిలో వుండే పురుగులను భక్షించడం.

విష్ణుపదం — ఆకాశం.

విష్ణుప్రియ — తులసిచెట్టు.

విష్ణువల్లభ — తులసిచెట్టు.

విసర్గకాలం — అనగా దక్షిణాయనం. ఈకాలంలో సూర్యుడు బల్ల

హీనుడూ, చంద్రుడు బలవంతుడూ అయి వుంటారు. అందువల్ల ప్రాణికోటికి దినదినమూ బలంయెక్కువ అవుతుంది. ఇది విసర్గకాలం.

విస్రావణం — వ్రణవేదన తగ్గడానికీ, ఆ వ్రణం పెరిగి చితకడానికీ చేసే చికిత్సావిశేషం.

వీరుత్తు — చెట్లమీద పాకి గాలికి కదిలే ద్రాక్ష మొదలైన తీగలు.

వీర్యం — ఇది ఉష్ణం, శీతం అని రెండు విధాలు. ద్రవ్యాలలో శీత వీర్యాలు కొన్ని ఉష్ణవీర్యాలు కొన్నిన్ని.

వృథార్తవ — గొడ్రాలు.

వృద్ధ — ౫౦ యేళ్ళు దాటిన స్త్రీ. వృద్ధ సురతోత్సవవర్జిత. సంభోగం విషయమై బాల ప్రాణదాత్రి. తరుణి ప్రాణధారిణి. ప్రౌఢ ముసలితనం కలిగిస్తుంది. వృద్ధ మరణమే కలిగిస్తుంది.

వృషస్యంతి — అతి కాముకురాలు.

వృష్యం — మనస్సునకు హర్షమూ, ఆరోగ్యవంతునకు ఓజస్సూ కలిగించేది. వీర్యవృద్ధికరం అన్నమాట.

వృక్షాయుర్వేదం — చెట్లు నాటడం, పెంచడం ఇత్యాదులు వివరించే శాస్త్రం. వాటికి కలిగే రోగాలు నివారించే ప్రక్రియలు కలదిన్ని. ఇది అగ్నిపురాణాంతర్గతం.

వేగధారణం — మలం, మూత్రం, అపానవాతం, తుమ్ము, దగ్గు, నిద్ర, ఆకలి, ఆవులింత, వాంతి, రేతస్సు - ఇత్యాదుల వేగం అడ్డగించడం. ఇది మంచిదికాదు. వీటిలో ఒక్కొక్కటి నిగ్రహిస్తే ఒక్కొక్క వ్యాధి అంకురిస్తుంది.

వేగనిరోధం — వేగధారణం.

వేగోదీరణం — బలవంతాన మలమూత్రాదులు విడవడం. వాంతి చేసుకోడం. ఇత్యాదులు. ఇదిన్నీ ఆరోగ్యభంగకరమే.

వేతసపత్రికం — వ్యధనార్థమైన శస్త్రవిశేషం.

వేదనాస్థాపనవర్గం — ఏపిచెట్టు, కాయఫలం, కడిమిచెట్టు, తామరగడ్డ, కలవపువ్వు, బూరుగుబంక, దిరిసెనపట్ట, సీతిప్రబ్బలి, కూతురుబుడమ, అశోకమున్ను.

వేదిని — చర్మం. ఇది అయిదోపొర. వ్రీహిలో అయిదోవంతు దళసరిగా ఉంటుంది. కుష్ఠు, విసర్పి - ఇత్యాది వ్యాధులకు స్థానం.

వేసవారం — సొంటి, మిరియాలు, పిప్పళ్లు, ధనియాలు, జీలకర్ర, దానిమ్మ, మోడి — ఇవన్నీ చేరి వేసవారం.

వేసవారగణం — జీలకర్ర, మిరియాలు, సొంటి, గ్రంథికం, ధనియాలు, పసుపు, పిప్పళ్ళు, దానిమ్మబెరడున్ను.

వైకల్యకరమర్మలు — లోహితాక్షాలు, జానువులు, ఊరువులు, కూర్చాలు, విటపాలు, కూర్పరాలు, కుకుందరాలు, కక్షధరాలు, విధురాలు, కృకాటికలు, అంసాలు, అంసఫలకాలు, అని యివి నలభైనాలుగు. వీటిమీద దెబ్బతగిలితే అంగవైకల్యం ఏర్పడుతుంది.

వైకారికం — త్రివిధ అహంకారాలలో ఇదొకటి. ఇది సాత్వికం.

వైతంసికుడు — మాంసం అమ్మేవాడు.

వైతరణవస్తి — నిరూహవస్తులలో ఇదొకటి.

వైదలవర్గం — పప్పు ధాన్యాలు. పెసలు, అడవి పెసలు, బటాణీలు, మసుర, సెనగలు, మినుములు, కందులు మొదలైనవి.

వైద్యకం — అష్టాంగ చికిత్సా శాస్త్రం. వైద్యుని వృత్తిన్ని.

వైద్యుడు — ఆయుర్వేదం క్షుణ్ణంగా తెలుసుకుని, చికిత్సా నైపుణ్యం అలవరచుకొన్నవాడు. వైద్యుడు, వేదవేదాంగాలూ, ధర్మశాస్త్రాలున్నూ కూడా చదువుకోవాలి.

వైద్యకవృత్తులు — అంటే వైద్యున కుండవలసిన ముఖ్య లక్షణాలు. ఇవి నాలుగు. ౧ మైత్రి. ౨ కారుణ్యం. 3 ప్రీతి. ౪ ఉపేక్ష. మైత్రి అంటే రోగి యెడల మిత్రభావం. కారుణ్యం అంటే రోగా

లంటే బాధపడుతున్న రోగులకు సుఖం కలిగించాలన్న దయ. ప్రీతి అంటే సాధ్యవ్యాధులకు చికిత్స చెయ్యాలనే ఇచ్ఛ. ఉపేక్ష అంటే అసాధ్యవ్యాధులు విడిచిపెట్టడం.

వైద్యప్రశ్నలు — ఒక వైద్యుడు మరో వైద్యుణ్ణి కలుసుకున్నప్పుడు, అతని శక్తిసామర్థ్యాలు తెలుసుకోవాలంటే వెంటనే అడగవలసిన ప్రశ్నలు. అవి ఎనిమిది. ౧ తంత్రం అంటే యేమిటి? ౨ తంత్రార్థం యెట్టిది? 3 స్థానాలేమిటి? ౪ స్థానార్థా లెలాంటివి? ౫ అధ్యాయా లేమిటి? ౬ అధ్యాయార్థా లెలాంటివి? ౭ ప్రశ్న లేమిటి? ౮ ప్రశ్నార్థా లెలాటివి? అని.

వైద్యమాని — ఏమీ తెలియకపోయినా తాను వైద్యుడ ననుకుంటూ గర్వించి తిరిగేవాడు.

వైద్యవృత్తులు — వైద్యక వృత్తులు.

వ్యజనం — వీవన.

వ్యంజనం — పప్పు, కూరలు మొదలైనవి.

వ్యతిక్రమం — క్రమవిపర్యయం.

వ్యవసాయం — నిశ్చయబుద్ధి.

వ్యవాయం — స్త్రీసేవ. సంభోగం.

వ్యవాయి — వ్యాపించే స్వభావంగలది.

వ్యవాయ్యౌషధం — ముందు శరీరం అంతా వ్యాపించి తరవాత పక్వం అవుతుంది. ఇది వ్యవాయి. గంజాయి, నల్లమందు మొదలైనవి యీ పని చేస్తాయి.

వ్యాఖ్యానం — గూఢార్థాలు స్పష్టం చెయ్యడం.

వ్యాఘ్రీయుగం — వాకుడు, పెద్దములక.

వ్యాధి — జబ్బు. ఇది శారీర, ఆగంతు, మానస, స్వాభావిక భేదంతో నాలుగు విధాలు. అభిఘాత జన్యాలు ఆగంతుకాలు. అన్నపాన

మూలాలు శారీరికాలు. ఇవి వాతాది వైషమ్య మూలాలున్ను, క్రోధం, ఇచ్ఛ, ద్వేషం ఇత్యాదుల వల్ల వచ్చేవి మానసికాలు. క్షుత్పిపాసాదికాలు స్వాభావికాలు. ఈవ్యాధులు ఏడు. ౧ ఆదిబల ప్రవృత్తాలు, ౨ జన్మబలప్రవృత్తాలు, ౩ దోషబల ప్రవృత్తాలు, ౪ సంఘాతబల ప్రవృత్తాలు, ౫ కాలబల ప్రవృత్తాలు, ౬ దైవ బల ప్రవృత్తాలు, ౭ స్వభావబల ప్రవృత్తాలున్ను. హేతువు, సంప్రాప్తి, పూర్వరూపం, లక్షణం, ఉపశయం అనే అయిదు ఉపాయాలతో రోగం తెలుసుకోవచ్చు.

వ్యానవాయువు — శరీరంలో వుండే పంచవాయువులలోను ఒకటి. ఇది శరీరం అంతటా చరిస్తూవుంటుంది.

వ్యాపాదం — ద్రోహచింత.

వ్యామం — చేతులు అడ్డంగాచాపితే - వాటి మధ్య ఉండే అంతరం వ్యామం.

వ్యాయామం — వేగకృద్వ్యాపారం.

వ్రణలక్షణం — ఇవి అయిదు. గంధం, వర్ణం, స్రావం, వేదనం, ఆకృతిఅని.

వ్రణస్థానం — అంటే కురుపులు బయలుదేరే స్థానాలు. ఇవి - చర్మం, మాంసం, శిరలు, స్నాయువులు, ఎముకలు, కీళ్ళు, కోష్ఠం, మర్మ స్థానమున్ను.

వ్రణస్రావం — కురుపులు చితికి స్రవించే ద్రవద్రవ్యం. ఇది పధ్నాలుగు రకాలు. లసీక, జలం, చీము, రక్తం - ఇత్యాదులు.

వ్రణోపక్రమం — వ్రణచికిత్స, అపతర్పణం, ఆలేపం, పరిషేకం, అభ్యంగం, స్వేదం, ఉపనాహం, పాచనం, విస్రావనం, స్నేహం, వమనం, విరేచనం, ఛేదనం, భేదనం, దారణం, లేఖనం, ఏషణం, ఆహరణం, వ్యధనం, సీవనం, సంధానం, పీడనం, శోణితాస్థాపనం, నిర్వాపణం, ఉత్కారిక, కషాయం, వర్తి, కల్కం, ఘృతం, తైలం,

రసక్రియ, అవచూర్ణనం, ప్రధూపనం, ఉత్సాదనం, అవగాహనం, మృదుకర్మ, దారుణకర్మ, క్షారకర్మ, అగ్నికర్మ, కృష్ణకర్మ, పాండు కర్మ, ప్రతిసారణం, రోమసంజననం, లోమాపహరణం, వస్తికర్మ, ఉత్తర వస్తికర్మ, బంధం, పత్రదానం, కృమిఘ్నం, బృంహణం, విషఘ్నం, శిరోవిరేచనం, నస్యం, కవలగ్రహం, ధారణం, ధూమం - ఇత్యాదిగా ఇది అరవై విధాలు.

వ్రతం — కోరిక నెరవేర్చుకోడానికి పట్టే నియమం.

వ్రతాదేశం — ఉపనయనం.

శ

శంకరస్వేదం — ఆమవాతహర మైన స్వేదవిశేషం.

శంభోఃకంఠవిభూషణం — విషం.

శకునిప్రప — పక్షులు నీరు తాగడానికి ఏర్పరచిన స్థలం. తొట్టి మొదలైనవి.

శక్రమూర్ధ — పుట్ట.

శతపత్రిక — నూరు రేకులుగల పువ్వు. చేమంతిపువ్వు.

శతాయుష్కుడు — మనుష్యుడు.

శతావర్యాదిపంచమూలం — పిల్లితేగలు, నేలగుమ్మడు, జీవంతి, క్షీర కాకోళి, జీవకమున్ను.

శతాహ్వాద్వయం — సోపు, పెద్దజీలకర్ర.

శబ్దగ్రహం — చెవి.

శబ్దాధిష్ఠానం — చెవి.

శమం — మనస్థైర్యం.

శమనం — త్రిదోషాలకూ సమత్వం కలిగించేది. సంశమనం చూడు.

శమనగండూషం — మధురాలూ, శీతలాలూ అయిన కషాయాదులు

ఫుక్కిలించడం. ఇది పిత్తం ప్రకోపించి వున్నప్పుడు చెయ్యతగ్గది.

శమనవస్తి — క్రౌంకణం, యష్టిమధుకం, తుంగగడ్డలు, రసాంజనం - ఇవి సమభాగాలుగా గ్రహించి పాలతో మెత్తగా నూరి వస్తి ప్రయోగం చేసేది. ఇది దోషాలను శమింపచేస్తుంది; కనక శమనవస్తి.

శమనసప్తకం — వాతాదిదోషాలను లోపలే వుంచి, సమంగా వుంటే ఏమీ చెయ్యక, ఎచ్చుతక్కువలుగా వుంటే అన్నిటినీ సమస్థితికి తేపడం శమనం. ఇది పాచనం, దీపనం, క్షున్నిగ్రహం, తృష్ణానిగ్రహం, వ్యాయామం, ఆతపం, మారుతం — అని ఏడు విధాలు.

శరజం — వెన్న. అప్పుడు కాచిన నెయ్యిన్ని.

శరదుదాశయం — శరత్కాలిక సరోవరం.

శరాదిపంచమూలం — రెల్లు, చెరుకు, దర్భ, కాశ, శాలిధాన్యం - వీటి వేళ్లు.

శరావం — మానపరిభాష. ఎనిమిది పలాలు.

శరీరం — దేహం. శిథిలం అయేది శరీరం. ఇది పంచభూత వికారాత్మకమూ, చేతనాధిష్ఠానమూ, ఆత్మకు భోగగృహమున్ను. శరీరస్థితి ననుసరించి ఎనిమిది రకాల పురుషులు నిందితులు. వారు - ౧ బాగా పొడగరి. ౨ మిక్కిలీ పొట్టివాడు. ౩ అతిలోముడు. ౪ అలోముడు. ౫ కారునలుపువాడు. ౬ సున్నంపూసినట్టుచాలా తెల్లగా వుండేవాడు. ౭ పోణకబుట్టలాగ చాలా లావుగా వుండేవాడు. ౮ పూతికపుల్లలాగ మిక్కిలీ సన్నంగా వుండేవాడున్ను.

శరీరదోషాలు — వాతం, పిత్తం, కఫమును.

శరీరవిచయం — శారీరవిజ్ఞానం.

శరీరావరణం — చర్మం.

శరీరాస్థి — కంకాళం.

శరీరోప స్తంభం — శరీరం ధరించే స్తంభం. ఇది ఆహారం, నిద్ర, బ్రహ్మచర్యం అని మూడు విధాలు.

శర్కరోదకం — చక్కెరతో పానకం చేసేది. అందులో యుక్తప్రమాణంగా ఏలకులు, లవంగాలు, మిరియాలు, పచ్చకర్పూరం - ఇవి చూర్ణించి కలిపేది. ఇది శర్కరోదకం. ఇది శుక్రలం, బల్యం, శీతలం, రుచ్యం, లఘువు, వాతపిత్త తృష్ణాశమనం, రక్తదోషహరమున్ను. వాంతి, మూర్ఛ, దాహం, ఇవి హరిస్తుంది.

శర్వరీద్వయం — పసుపు, మానుపసుపు.

శలాక — కళ్ళలో కాటుక పెట్టుకునే సాధనం.

శశిపర్ణ — పొట్లతీగ.

శశిరేఖ — తిప్పతీగ.

శస్త్రం — దుష్టాంగాలు ఖండించడాని కుపయోగించే కత్తి. ఇది - మండలాగ్రం, కరపత్రం, వృద్ధిపత్రం, నఖశస్త్రం, ముద్రిక, ఉత్పల పత్రం, అర్ధదారం, సూచి, కుశపత్రం, శరారీముఖం, ఆటీముఖం, అంతర్ముఖం, త్రికూర్చకం, కుఠారిక, వ్రీహిముఖం, ఆరాముఖం, వేతసపత్రం, బడిశం, దంతశంకు, ఏషణి - అని ఇరవై రకాలు. ఇవి ఛేదం మొదలైన ఎనిమిది రకాల కర్మ కుపయోగిస్తాయి. ఆ కర్మలు - ఛేదనం, లేఖనం, భేదనం, విస్రావణం, వ్యధనం, ఆహరణం, ఏషణం ఆనులోమ్యం, అని యెనిమిది. సుగ్రహం, సులోహం, సుధారం, సురూపత - ఇవి శస్త్రగుణాలు. వక్రత, కుంఠత, ఖండత, ఖరధారత, అతిస్థూలత, అతిదీర్ఘత, అతిహ్రస్వత - ఇవి శస్త్రదోషాలు. మాసూరి, అర్ధమాసూరి; కైశికి, అర్ధకైశికి - ఇవి నాలుగూ శస్త్ర ధార (పదును) భేదాలు. ఇవి నూరేరాళ్ళు మినుముల రంగుగల నల్లరాయి, శాల్మలీఫలకం అనేదిన్ని. ఇవి క్షారం, ఉదకం, తైలం వీటితో నూరేది.

శస్త్రకర్మ — ఇది ఛేద్యం, భేద్యం, వేధ్యం, ఏష్యం, ఆహార్యం, విస్రావ్యం, సీవ్యం, లేఖ్యం - అని యెనిమిది విధాలు.

శస్త్రప్రణిధానం — ప్రకారాంతర త్రివిధౌషధాలలో ఇదొకటి.

శాకం — కూర. పత్రం, పుష్పం, ఫలం, కాడ, దుంప, సంస్వేదజం — అని యివి ఆరు విధాలు. పత్రం, పుష్పం, ఫలం, దుంప - అని అత్రి నాలుగువిధాలన్నాడు.

శాకటీనం — మానపరిభాష. ౨౦ తులాలు. అంటే ౨౦౦౦ పలాలు. అంటే బండిబరువు.

శాకయోగ్యం — ధనియాలు.

శాకాంగం — మిరియాలు.

శాణం — మానపరిభాష. నాలుగు మాషాల యెత్తు.

శాతపత్రకం — వెన్నెల.

శాపటికం — నెమిలి.

శాయిక — నిద్ర.

శారదికం — శరత్కాలీనరోగం.

శారిబాదిగణం — సుగంధి, వట్టివేళ్లు, పెగ్గుమ్ముడు, చంపనం. రక్తచందనం, యష్టిమధుకం, ఖర్జూరమున్ను.

శారిబాద్వయం — శ్యామ, అసంత.

శాలాక్యం — ఆయుర్వేదీయతంత్రా లెనిమిదింటిలో ఇదొకటి. ఊర్ధ్వజత్రురోగాలు - అంటే శిరోరోగాలు, నేత్రరోగాలు, కర్ణరోగాలు, భ్రూ, శంఖ, కంఠ, మన్యలయందు పుట్టే వ్యాధులూ తగ్గించే నాసావర్తి, అంజనం, అభ్యంగం, ముఖగండూషం - మొదలైన చికిత్సాప్రక్రియలు వివరించే అధ్యాయం.

శికతావలంబనం — నీరు చల్లబరిచే ఉపాయం.

శిఖరిణి — ఇదొక సంధానవిశేషం. పెరుగు ౩౨ పలాలు. కలకండ

ా పలాలు. మిరియాలు, దాల్చిని, ఏలకులు - ఇవి అరపలం చొప్పున. తేనె, నెయ్యి - ఇవి పావుపలం చొప్పున. ద్రవ్యాలన్నీ చూర్ణించి, వస్త్రగాలితమున్ను చేసుకుని పెరుగు, తేనె, నెయ్యి - వీటిలో కలిపి పచ్చకర్పూరంతో పరిమళింపచేసుకుని, కుండతో నీడలో ఉంచాలి. ఇది అనేకరకాలుగా వుంది.

శిఖావృక్షం — దీపపుశమ్మా.

శిఖిధ్వజం — పొగ.

శిరఃఫలం — కొబ్బరిచెట్టు.

శిరోవిరేచనం — నశ్యద్రవ్యం.

శిరోవిరేచనద్రవ్యాలు — ఉత్తరేణిబియ్యం, పిప్పళ్లు, మిరియాలు, వాయువిడంగాలు, మునగవిత్తులు, ఆవాలు, తుమికివిత్తులు, జీలకర్ర, వాయింటవిత్తులు, పరగోగుగింజలు, ఏలకులు, రేణుకలు, నల్లజీలకర్ర, సిన్నయేలకులు, తులసివిత్తులు, తెల్లదింటెన, నల్లతులసి, అడవితులసి, దిరిసెనగింజలు, ఉల్లిపాయలు, పసుపు, మానుపసుపు, సైంధవలవణం, సముద్రలవణం, మాల్కంగిని, సొంటిన్ని.

శిరోవిరేచనధూమం — తెల్లదింటెన, మాల్కంగిని, హరిదళం, మణిశిల, అగరు, లవంగపత్రి మొదలైన సుగంధద్రవ్యాలతో చేసిన ధూమవర్తి. ఇది ధూమయంత్రంలోవుంచి నిప్పు ముట్టించి పొగపీల్చేది.

శిరోవిరేచననశ్యం — శిరస్సున వుండే దోషాలు బయటికి వెడలిస్తుంది కనక శిరోవిరేచననశ్యం అనిపేరు. సొంటి మొదలైన తీక్ష్ణద్రవ్యాలు, కల్కమూ కషాయమూ చేసి వాటితో చేసే నశ్యకర్మ యిది. ఇదే అవపీడననశ్యం.

శిరోవిరేచనీయవర్గం — మాల్కంగిని, క్షువకం, మిరియాలు, పిప్పళ్ళు, వాయువిడంగాలు, మునగ, ఆవాలు, ఉత్తరేణిబియ్యం, తెల్లదింటెన, నల్లదింటెన —

శిలాపట్టం — సన్నికల్లు.
శివతేజం — పాదరసం.
శివద్రుమం — మారేడుచెట్టు.
శివద్విష్ట — మొగిలిచెట్టు.
శివధూపం — మహిషాక్షిగుగ్గులు.
శివశితం — కఫం.
శివాప్రియం — మేక.
శివాలయం — ఎర్రతులసిచెట్టు.
శిశిరద్వయం — చందనం, రక్తచందనమున్ను.
శిశుప్రియం — బెల్లం.
శీతకషాయం — రాత్రి ఆరుపలాల జలంలో ఒకపలం చూర్ణంకలిపి ఉంచితే తెల్లవారేటప్పటికి ఆద్రవ్యంలో వుండేశక్తి అంతా ఆ జలానికి సంక్రమిస్తుంది. అప్పుడు తేరిన నీరు తీసుకునేది. ఇదే శీత కషాయం.
శీతకుంభం — కరవీరవృక్షం.
శీతగంధం — శ్రీఖండచందనం.
శీతచంపకం — అద్దం.
శీతప్రశమనవర్గం — గ్రంథితగరం, అగురుచెక్క, ధనియాలు, సొంటి, వాము, వస, వాకుడు, కూరనెల్లి, దుందిలం, పిప్పళ్లున్ను.
శీతవీర్యం — చలవచేసే ద్రవ్యం.
శీతీకరణం — ద్రవద్రవ్యానికి మిక్కిలీ శీతలత్వం కలిగించే ఉపాయం. ఇది ౧ ప్రవాతస్థాపనం. ౨ ఉదకప్రక్షేపణం, ౩ యష్టికాభ్రామణం, ౪ వ్యజనం, ౫ వాలుకాప్రక్షేపణం, ౬ శిక్యావలంబనం అని అనేకవిధాలు.
శీతోత్తమం — నీరు.

శీధువు — మద్యం.

శుకవల్లభం — దానిమ్మచెట్టు.

శుక్రం — పురుషుల వీర్యం. ఇది మజ్జాసారం. రసాదిధాతువులు పిత్తతాపంవల్ల పాచితాలై ఒక్క నెల దినాలకు శుక్రత్వం పొందుతాయి. దీనివల్ల గర్భోత్పాదనం.

శుక్రజననవర్గం — జీవకం, ఋషభకం, కాకోళి, క్షీరకాకోళి, అడవి పెసర, కారుమినుము, మేద, పిల్లిపీచర, జటామాంసి, కర్కాటక శృంగిన్ని.

శుక్రభుక్కు — నెమిలి.

శుక్రలం — శుక్రవృద్ధిచేసే ద్రవ్యం.

శుక్రదోషాలు — ఇవి ఎనిమిది. ౧ తను (స్వల్పంగావుండడం) ౨ శుష్కం (ఎండిపోడం) ౩ ఫేనిలం (నురుగుతో వుండడం) ౪ అశ్వేతం (తెల్లగా వుండకపోడం) ౫ పూతి (దుర్వాసనగా వుండడం) ౬ అతిపిచ్ఛిలం (మిక్కిలీ జిగటగా వుండడం) ౭ అన్యధాతూపవాతం (ఇతర ధాతువులతో కలిసివుండడం) ౮ అవసాది (నీటిలో మునిగిపోడం).

శుక్రశోధనవర్గం — చెంగల్వకోష్టు, కూతురుబుడమ, కాయఫలం, సముద్రపునురుగు, కడిమి బంక, చెరుకు, గాలిమిడి, నీరుగొబ్బి, వకపుష్పం, వట్టివేళ్లున్ను.

శుక్రవహాస్రోతస్సు — శుక్రనాడి. దీనిమూలం వృషణాలూ, మేఢ్రమున్ను.

శుక్రసంగం — శుక్రావరోధం.

శుక్లోపల — చక్కెర.

శుద్ధాంతపాలకుడు — నపుంసకుడు.

శుద్ధార్తవం — ఆర్తవం అంటే స్త్రీల ఋతురక్తం. అది కుందేటి రక్తంలాగాని, లక్కలాగాని, ఎర్రగావుండి, బట్టకురంగు అంట

కుండా వుంటే అదిశుద్ధంగా వుందని తెలుసుకోవాలి.

శుష్కార్ద్రం — సొంటి.

శూద్రప్రియం — వెల్లుల్లి.

శూర్పం — మానపరిభాష - రెండు ద్రోణాలు.

శూలప్రశమనవర్గం — పిప్పళ్లు, పిప్పలిమోడి, చవ్యం, చిత్రమూలం, మిరియాలు, వాము, వాయింట, జీలకర్ర, సముద్రపు నురుగున్నూ.

శృంగయంత్రం — రక్తమోక్షణం చేసే సాధనం. ఇది కొమ్ములతో చేస్తారు.

శృతశీతజలం — కాగి చల్లారిన నీరు.

శైత్యం — శీతలత్వం.

శైలనిర్యాసం — శిలాజిత్తు.

శైవం — ఉమ్మెత్త చెట్టు.

శోణితసంభవం — మాంసం.

శోణితస్థాపనవర్గం — తేనె, యష్టిమధుకం, కుంకుమపువ్వు, బూరుగుబంక, కుండపెంకు, లొద్దుగు, గైరికం, ప్రేంకణం, చక్కెర, వరిపేలాలున్నూ.

శోధనం — సంశోధనౌషధం చూడు.

శోధనగండూషం — కట్వామ్లరసాలు కలవీ, ఉష్ణాలూ అయిన కషాయాదులు పుక్కిలించడం. ఇది కఫం ప్రకోపించినప్పుడు చెయ్యతగ్గది.

శోధనపంచకం — వాతాది దోషాలు బయటికి వెడలించడం శోధనం. ఇది నిరూహం, వమనం, కాయవిరేచనం, శిరోవిరేచనం, రక్తమోచనం అని అయిదు విధాలు.

శోధనీబీజం — నేపాళాలు.

శోధనవస్తి — తెగడ మొదలైన విరేచనకర ద్రవ్యాలు కషాయం కాచి, అందులో ఆ ద్రవ్యాల కల్కం, చమురు, సైంధవలవణం, కలుపు

కుని కవ్వంతో చిలికి దానితో వస్తిప్రయోగం చేసేది. ఇది శోధనవస్తి.

శోధనవృక్షాలు — ఇవి ఆరు. వీటిలో జెముడు, జిల్లేడు, అశ్మంతకం - ఈ మూడున్నూ ఒకవర్గం. అశ్మంతకం వమనకర్మకూ, జెముడు పాలు విరేచనకర్మకూ, జిల్లేడుపాలు వమనవిరేచనకర్మలకూ ఉపయోగించతగ్గవి. నెమిలియడుగుచెట్టు, మునగచెట్టు, లొద్దుగుచెట్టు - ఈ మూడున్నూ మరొకవర్గం. వీటిలో, నెమిలియడుగు (కానుగు) లొద్దుకు పట్టలు విరేచనకర్మ కుపయోగించతగ్గవి. మునగపట్ట విసర్పం, శోథ, అర్శస్సు, కుష్ఠు, విద్రధి, గండమాల, అలజి - వీటికి ఉపయోగించతగ్గది. మొత్తం యీ ఆరూ శోధనవృక్షాలు.

శౌచవిధి — మూత్రపురీషోత్సర్గాదికం. దినచర్యకు సంబంధించినది.

శ్మశ్రు — పురుషుని మొగాన ఉండే మీసాలు. ఇవి తీసివేసుకోడం పౌష్టికం, బల్యం, ఆయుష్యం, శౌచం, రూపవైభవమున్ను.

శ్మశ్రుముఖి — మీసాలుగల ఆడది.

శ్మశ్రుశేఖరం — కొబ్బరిచెట్టు.

శ్యామ — నడివయస్సులోఉన్న స్త్రీ.

శ్యామకంఠం — నెమిలి.

శ్యామాదివర్గం — శ్యామ, మహాశ్యామ, తెగడ, నేపాళాలు, శంఖిని, తిల్వకం, కంపిల్లం, కరంభకం, క్రముకం, పుత్రశ్రేణి, గవాక్షి, కరంజ ద్వయం, రాజవృక్షం, గుడూచి, సప్తల, ఛాగలాంత్రి, సుధ, సువర్ణక్షీరిన్ని. ఈ వర్గం గుల్మం, ఆనాహం, ఉదావర్తం - ఇవి పోగొడుతుంది.

శ్రమహరవర్గం — ద్రాక్షపండు, ఖర్జూరం, చారపప్పు, రేగుపండు, దానిమ్మపండు, బ్రహ్మమేడి, చిట్టీతపండు, చెరుకు, యవలు, షష్టికధాన్యమున్ను.

శ్రవణవిభ్రమం — ఒకటి మరొకటిగా వినడం.
శ్రావణీద్వయం — బోడతరం, పెద్దబోడతరమున్ను.
శ్రీఘనం — పెరుగు.
శ్రీపుత్రం — గుర్రం.
శ్రీపుష్పం — లవంగాలు.
శ్రీభ్రాత — గుర్రం.
శ్రీవృక్షం — అశ్వత్థవృక్షం.
శ్రేష్ఠం — ఆవుపాలు.
శ్లక్ష్ణం — మెత్తనిది.
శ్లేష్మం — శరీరంలో వుండే త్రిదోషాలలో వొకటి. ఇది మాధుర్య, గౌరవ, శైత్య, పైచ్ఛిల్య గుణయుక్తం. దీనికి సమానయోని మధురరసం. దీనికి స్థానం ఆమాశయం.
శ్లేష్మపంచకం — ఆలంబకం, క్లేదకం, బోధకం, తర్పకం, శ్లేషకం అని కఫం అయిదు రకాలు.
శ్లేష్మలం — శ్లేష్మకారి.
శ్లేష్మస్థానాలు — వక్షస్థలం, శిరస్సు, కంఠం, కీళ్ళు, ఆమాశయం, మేదస్సు - ఇవి కఫస్థానాలు. వీటిలో రొమ్ము ప్రధానస్థానం.
శ్వధూర్తం — నక్క.
శ్వానకం — కుక్క.
శ్వయథుహరవర్గం — పాదిరి, కూరనెల్లి, దుందిలం, మారేడు, నేల గుమ్మడు, వాకుడు, ములక, కోలపొన్న, ముయ్యాకు పొన్న, పల్లేరున్ను.
శ్వాసహరవర్గం — కచ్చూరాలు, పుష్కరమూలం, అమ్లవేతసం, ఏల కులు, ఇంగువ, అగురు, తులసి, నేలవుసిరిక, పాలకూర, చంద్ర చెట్టున్ను.

శ్వాసహేతి — నిద్ర.
శ్వేతటంకణం — పటిక.

ష

షట్కం (కటుషట్కం) — సొంటి, పిప్పలి, మిరియాలు, చవ్యం, చిత్రమూలం, పిప్పలిమూలమున్ను.

షడంగాలు — మొత్తంశరీరంఅంతా ఆరుభాగాలు. ఆభాగాలే అంగాలు. అవి - రెండు చేతులూ, రెండుకాళ్లూ, మధ్యమూ, శిరస్సున్ను.

షడూషణం — మిరియాలు, పిప్పళ్లు, పిప్పలిమోడి. చవ్యం, చిత్రమూలం, సొంటిన్ని.

షడ్రసాలు — తీపి, పులుపు, ఉప్పు, చేదు, కారం, వగరున్ను. (మధురామ్ల లవణ కటు తిక్త కషాయాలు)

షళ్లవణం — ఆరు లవణాలు. కాచలవణం, సైంధవలవణం, సాముద్రలవణం, బిడాలవణం. సౌవర్చలవణం, మృల్లవణమున్ను.

షాడవం — మధురామ్ల రససంయోగవిశేషం.

షోడశావర్తం — శంఖం.

షోడశిక — మానపరిభాష. ఒక పలం. ౪ తులాలు.

స

సంకరస్వేదం — స్వేదకర్మలలో ఇదొకటి. పిండస్వేదంలో చెప్పిన ఔషధం ముద్ద వస్త్రంలోవుంచి అయినా, ప్రత్యేకంగా అయినా, రోగికి దానితో కాపడంపెట్టి చెమట పట్టించడం. ఇదే సంకరస్వేదం.

సంక్రామికరోగం — అంటురోగం. కుష్టు, జ్వరం, శోష, నేత్రాభిష్యందం, ఔపసర్గికరోగాలు అంటురోగాలు. ఈ రోగాలు కలవారితో మాట్లాడినా, శరీరస్పర్శ తగిలినా, నిట్టూర్పు తగిలినా, కలిసి

భోజనం చేసినా, కలిసిపడుకున్నా, కలిసి కూచున్నా, వారి బట్టలు కట్టుకున్నా, వారు ధరించిన పూలమాలలు ధరించినా, వారు పూసుకున్న అనులేపనాలు పూసుకున్నా యీవ్యాధు అంటు కుంటాయి.

సంఘాతబలప్రవృత్తం — ఆధిభౌతిక, ఆగంతుక రోగవిశేషాలు.

సంచరం — శరీరం.

సంచారిక — ఘ్రాణం.

సంజీవనం — పాలు.

సంజ్ఞాస్థాపనవర్గం — ఇంగువ, కైడర్యం, నల్లతుమ్మ, వస, గడ్డిదవనం, వల్లారాకు, తెల్లగరిక, జటామాంసి, గుగ్గిలం, అశోకరోహిణిన్ని.

సంతర్పణం — ద్రాక్షపండు, దానిమ్మగింజలు, ఖర్జూరపండు, అరటి పండు, చక్కెర, పేలపిండి, తేనె, నెయ్యి - ఇవి కలిపిన ముద్ద. ఇది సంతర్పణం.

సంతర్పణం — బృంహణం.

సందుష్టభోజనం — సంయోగ విరుద్ధభోజనం.

సంధానం — మద్యం.

సంధానీయవర్గం — యష్టిమధుకం, తిప్పతీగ, కోలపొన్న, పాఠ, మణుగుదామర, బూరుగుజిగురు, ఆరెపువ్వు, లొద్దుగుచెక్క, శ్రేంకణం, కాయఫలమున్ను.

సంధులు — చేతులూ, కాళ్ళూ మొదలయిన అంగాలూ, వేళ్ళు మొదలైన ప్రత్యంగాలూ కలిసిన స్థలాలు సంధులు. కీళ్ళు అంటే యివే. వీటిలో కఫం చేరివుంటుంది. ఆముదం, గ్రీజు మొదలైన చమురు పదార్థాలవల్ల బండిచక్రాలలాగ ఈ కఫంవల్లనే బాధ లేకుండా కీళ్లు ఆడుతూ వుంటాయి.

సంప్రయోగం — మైథునం.

సంప్రాప్తి — రోగానికి సంబంధించిన సన్నికృష్టకారణం.
సంభిన్నాలాపం — అసంబద్ధంగా మాటలాడడం.
సంయమనం — నిరోధం.
సంయోగవిరుద్ధం — కలిస్తే విషమించే వస్తువులు. పాలు మాంసం ఇత్యాది.
సంలయం — నిద్ర.
సంవహనం — శరీరమర్దనం.
సంవాహం — శరీరమార్జనం.
సంవిత్తి — చేతనం.
సంవృతకోష్ఠం — బద్ధకోష్ఠం.
సంవేశం — నిద్ర.
సంవేశకుడు — పక్కలు పరిచేవాడు.
సంవేశనం — అనియతశయనస్థానం.
సంశమనం — కుపితవాతపిత్తకఫాలు సమస్థాయికి తెచ్చేది.
సంశమనౌషధం — తిప్పతీగ - ఇత్యాదికం.
సంశయశమహేతువు — సంశయచ్ఛేదనహేతువు.
సంశోధనం — శరీరంలో వుండే దోషాలు శోధించేది.
సంశోధనౌషధం — వాతాదులతో కలిసి స్వస్థానంలోవుండే మల సంచయం అంతా అక్కణ్ణుంచి కదిలించి నోటినుంచీ గుదస్థానంనుంచీ బయటికి వెడలించేది. దేవదాళీఫలం మొదలైనవి ఈపనిచేస్తాయి.
సంశ్యానం — చలివల్ల ముడుచుకున్నది.
సంసర్గం — వాతపిత్త కఫాలలో ఏరెండో ప్రకోపించడం-లేక క్షీణించడం.
సంస్థానం — వ్యక్తీభూత పూర్వరూపం.
సంసర్గ రసభేదాలు — రసాలు ఆరు. అవి మధురం, అమ్లం, లవణం, కటుకం, తిక్తం, కషాయమున్నూ. ఇలాగ విడిగాగాక, ఇవి, రెండేసి,

మూడేసి, నాలుగేసి, అయిదేసి, ఆరున్నూ కలిసి వుంటాయి. మొత్తం ౬౩ భేదాలు.

వీటివివరాలు.

ద్విరస సంయోగ భేదాలు. ఇవి ౧౫.

౧ మధురామ్లం.
౨ మధుర లవణం.
౩ మధుర కటుకం.
౪ మధురతిక్తం.
౫ మధుర కషాయం.
౬ అమ్ల లవణం.
౭ అమ్లకటుకం.
౮ అమ్లతిక్తం.
౯ అమ్లకషాయం.
౧౦ లవణకటుకం.
౧౧ లవణతిక్తం.
౧౨ లవణకషాయం.
౧౩ కటుతిక్తం.
౧౪ కటుకషాయం.
౧౫ తిక్తకషాయం.

త్రిరస సంసర్గభేదాలు. ౨౦.

౧౬ మధురామ్లలవణం.
౧౭ మధురామ్లకటుకం.
౧౮ మధురామ్లతిక్తం.
౧౯ మధురామ్ల కషాయం.
౨౦ మధురలవణ కటుకం.
౨౧ మధురలవణతిక్తం.
౨౨ మధురలవణ కషాయం.
౨౩ మధురకటుతిక్తం.
౨౪ మధురకటు కషాయం.
౨౫ మధురతిక్త కషాయం.
౨౬ అమ్లలవణ కటుకం.
౨౭ అమ్లలవణ తిక్తం.
౨౮ అమ్లలవణ కషాయం.
౨౯ అమ్లకటుతిక్తం.
౩౦ అమ్లకటుకషాయం.
౩౧ అమ్లతిక్త కషాయం.
౩౨ లవణ కటుతిక్తం.
౩౩ లవణకటు కషాయం.
౩౪ లవణతిక్తకషాయం.
౩౫ కటు తిక్తకషాయం.

రసచతుష్క సంసర్గభేదాలు. ౧౫.

౩౬ మధురామ్ల లవణకటుకం.
౩౭ మధురామ్ల లవణతిక్తం.
౩౮ మధురామ్ల లవణకషాయం.
౩౯ మధురామ్ల కటుతిక్తం.
౪౦ మధురామ్ల కటుకషాయం.

౪౧ మధురామ్ల తిక్తకషాయం.
౪౨ మధురలవణ కటుతిక్తం.
౪౩ మధురలవణ కటుకషాయం.
౪౪ మధురలవణతిక్త కషాయం.
౪౫ మధురకటుతిక్త కషాయం.
౪౬ అమ్లలవణ కటుతిక్తం.
౪౭ అమ్లలవణ కటుకషాయం.
౪౮ అమ్లలవణ తిక్త కషాయం.
౪౯ అమ్లకటుతిక్త కషాయం.
౫౦ లవణకటుతిక్త కషాయం.

పంచరస సంసర్గ భేదాలు. ౬

౫౧ అమ్లలవణ కటుతిక్తకషాయం.
౫౨ మధురలవణ కటుతిక్తకషాయం.
౫౩ మధురామ్ల కటుతిక్తకషాయం.
౫౪ మధురామ్ల లవణతిక్తకషాయం.
౫౫ మధురామ్ల లవణకటుకషాయం.
౫౬ మధురామ్ల లవణకటుతిక్తం.

ఏకరసభేదాలు. ౬.

౫౭ మధురం.
౫౮ అమ్లం.
౫౯ లవణం.
౬౦ కటుకం.
౬౧ తిక్తం.
౬౨ కషాయం.

షడ్రస సంసర్గభేదం. ౧
౬౩ మధురామ్ల లవణ కటుతిక్త కషాయం.

పైని చెప్పినట్టు ద్విరసత్రిరసాదిభేదాలు యాభైయేడు విధాలు. ఔషధకల్పనం మాత్రం ఏకరసాలు ఆరూ చేరి అరవైమూడువిధాలు. ఇది స్వస్థ పరిపాలనకు, ఆతుర రక్షణకు హితమైన చికిత్సా ప్రయోగంకోసం ఋషులు నిర్ణయించినది.

స్తంభనౌషధం — రౌక్ష్యగుణం, శీతవీర్యం, కషాయరసం, లఘుపాకం - ఈ లక్షణా లుండి వాతంచేసే ఔషధాలు స్తంభనౌషధాలు. కొడిశపాల, దుండిగం, మొదలైనవి ఈపనిచేస్తాయి.

స్రంసనం — విరేచనం.

స్రంసనౌషధం — భుజించిన ఆహారం పక్వం చెయ్యక, మల మూత్ర వాతాదులు తమతమ స్థానాలలో చేరకుండా కిందిభాగానికి చేర్చి బయటికి వెడలించేది స్రంసనం. రేలగుజ్జు మొదలైనవి ఈపనిచేస్తాయి.

సకృత్ప్రజ — కాకి.

సకృత్ఫల — అరటిచెట్టు.

సకృద్గర్భం — కంచరగాడిద.

సగ్ధి — సహభోజనం.

సత్వక్కులు — పొట్టుతో వాడవలసినవి. పెసలు కందులు మొదలైనవి. కట్టుచేసేటప్పు డివి పొట్టుతో కలిపే వాడాలి.

సత్వావజయం — త్రివిధౌషధాలలో వొకటి. మనస్సును లొంగదీసుకుని అహితాలైన ఆహారవిహారాదులు వర్జించడం.

సత్వాదిస్థానం — హృదయం.

సత్యకర్మ — మారేడుచెట్టు.

సత్యవాక్కు — కాకి.

సదాగతి శత్రువు — ఆముదపుచెట్టు.

సదాపుష్పం — కొబ్బరిచెట్టు.

సద్యఃప్రాణకరం — ఇవి ఆరు. 1 అప్పటికు చంపిన మృగాల మాంసం. 2 నవాన్నం. 3 బాలాసంగమం. 4 పాలతో భోజనం చెయ్యడం. 5 నెయ్యి. 6 స్నానం.

సద్యఃప్రాణహారం — ఇవి ఆరు. 1. పాసిపోయిన మాంసం. 2. వృద్ధస్త్రీ సంగమం. 3. బాలార్కసేవ. 4. లేగడిపెరుగు. 5. ప్రాతఃకాల మైథునం. 6. ప్రాతఃకాలనిద్ర.

సద్యఃప్రాణహారమర్మాలు — శృంగాటకాలు, అధిపతి, శంఖాలు, కంఠ సిరలు, గుదం, హృదయం, వస్తి, నాభి — అని యివి పందొమ్మిది. వీటిమీద దెబ్బతగిలితే వెంటనే ప్రాణం పోతుంది.

సద్యఃప్రీణనం — ఆహారం.

సద్యోబలకరం — పాలు. ముందు పాలు పుచ్చుకుని తరవాత సంభోగం చెయ్యాలి. సంభోగం చేసి . మళ్ళీ వెంటనే పాలు పుచ్చుకోవాలి. ఏమంటే? పాలు సద్యోబలకరం. అంటే కంఠం దిగేటప్పటికే బలం కలిగిస్తుంది.

సద్యోబలహారం — స్త్రీ. స్త్రీసంభోగంవల్ల వెంటనే బలం తగ్గిపోతుంది. కనక, సంభోగానంతరం వెంటనే పాలు పుచ్చుకోవాలి.

సద్యోవ్రణం — అంటే అప్పటికప్పుడు కలిగిన గాయం. రకరకాల ఆకారాలూ, రకరకాల వాదరలూ గల ఆయుధాలతో రకరకాల స్థలాలలో కలిగే గాయాలు సద్యోవ్రణాలు. ఇవి - ఛిన్నం, భిన్నం, విద్ధం, క్షతం, పిచ్చితం, ఘృష్టం అని ఆరు విధాలు. మతాంతరంలో యీ సద్యోవ్రణం - ఘృష్టం, అవకృత్తం, విచ్ఛిన్నం, ప్రవిలంబితం, పాతితం, విద్ధం, భిన్నం, విదలితం అని ఎనిమిది విధాలు.

సద్యస్స్నేహాలు — మాంసరసం, స్నేహపేయ, తిలచూర్ణం, కృసరం, క్షీరపేయ, సరం, పేయ — ఇవి సద్యస్స్నేహాలు. ఉప్పు కలిసిన

నెయ్యి, నూనె, మజ్జ, వస - ఇవన్నీ, సప్తస్నేహాలు. ఇవి సేవించిన వెంటనే స్నిగ్ధత్వం కలిగిస్తాయి.

సన్నికృష్టం — దగ్గరది.

సన్నిపాతం — త్రిదోషాలూ ప్రకోపించిగాని, క్షీణించిగాని వుండటం.

సప్తధాతువు — శరీరస్థరసాదిధాతువులు. ఇవి - రసం, రక్తం, మాంసం, మేదస్సు, అస్థి, మజ్జ, శుక్రం - అని ఏడు.

సప్తరక్తం — శరీరం బయటగల ఎర్రని అవయవాలు ఏడు. ఇవి — అపాంగం, జిహ్వ, ఓష్టం, గోళ్ళు, అరిచెయ్యి, దవడ, అరి పాదమున్నూ. ఇది సాముద్రికానికి సంబంధించిన సూత్రం.

సప్తత్వక్కులు — మనుష్యుల శరీరచర్మం ఏడు విధాలు. అంటే ఏడు పొరలుగా వుంటుంది. అవి - అవభాసిని, లోహిత, శ్వేత, తామ్ర, వేదిని, రోహిణి, మాంసధర - అని.

సమక్వాథం — ఎనిమిదో వంతు మిగిలేటట్టు కాచిన కషాయం.

సమత్రయం — కరక్కాయ, సొంటి, బెల్లం — ఇవి సమ భాగాలుగా గ్రహించినది.

సమత్రితయం — పై -

సమత్రయి — పై -

సమదోషత్రయం — వాతపిత్త కఫాల సమస్థితి.

సమప్రకృతి — వాతపిత్త కఫాలు సమస్థితిలో వున్న పురుషుడు. అతను మిశ్రవర్ణంగా వుంటాడు. దీప్తగాత్రుడూ, గంభీరుడూ, ధీరుడూ, అతివిదీర్ణ రోముడూ, స్త్రీజనప్రియుడూ, భారవహుడూ, అతి నిద్రుడూ, భోగపురుషుడున్నూ, అయివుంటాడు.

సమవాయం — అపృథగ్భావం. అంటే కలిసివుండడం.

సమశనం — హితాహిత ద్రవ్యాలు కలిపి, కొంచెంతక్కువగా తినడం.

సమానం — శరీరంలో వుండే పంచవాయువులలోనూ ఇదొకటి. దీని

స్థానం పచ్యమానాహారాశయం.

సమాలంభం — కుంకుమాది లేపనం.

సమాలంభనం — కషాయం.

సమీరణ — ఇది స్త్రీల గర్భాశయంలో వుండే వొకనాడి. ఇది ప్రధాన మైనదే; కాని దీని ముఖాన పడిన పురుష వీర్యం నిష్ఫలం అవుతుంది.

సముత్థానం — వ్యాధినిర్ణయం.

సముద్గిరణం — వమనం.

సముద్రగృహం — జలయంత్రం వుండే ఇల్లు.

సముద్రనవనీతం — అమృతం.

సముద్రాంతం — జాజికాయ.

సమూహక్షారం — సర్వక్షారాల సమూహం. ఇది మలశోధక క్షార ద్రవ్యం.

సమ్యక్షారం — టంకణక్షారం.

సరజం — హైయంగవీనం. వెన్న.

సర్గం — మిక్కిలీ దుఃఖనివృత్తి రూపమైన సుఖం.

సర్పదష్టకం — పాముకాటు. ఇది నాలుగు విధాలు. ౧ సర్పితం, ౨ రదితం. ౩ నిర్విషం. ౪ సర్పాంగాభిహతం. వాగ్భటుడు, ఇది, తుండాహతం, వ్యాలీఢం, వ్యాలుప్తం, దంష్ట్రకం, దష్టనిపీడితం, అని అయిదురకాలన్నాడు. వీటిలో మొదటి రెండున్నూ నిర్విషాలు. దష్టనిపీడితం అసాధ్యం. వ్యాలుప్తం కృచ్ఛసాధ్యం.

సర్పప్రియం — చందనవృక్షం.

సర్పభుక్కు — నెమిలి.

సర్పిర్గర్భం — వెన్న.

సర్వగం — ఆత్మ.

సర్వగంధం — దాల్చినిచెక్క, ఏలకులు, ఆకుపత్రికం, నాగకేసరాలు, పచ్చకర్పూరం, కంకోలం, అగురుచెక్క, సిహ్వాకం, లవంగాలు — వీటి సమవాయం.

సర్వగ్రహరూపమాత్ర — ఆహారమాత్రలో ఇదొకరకం. అన్నం, కూరలు, పచ్చళ్ళు, పులుసు, మజ్జిగ మొదలైన ఆహారపదార్థాలు షడ్రసయుక్తా లయి వుంటాయి. అవన్నీ కలసిన మొత్తం ఆహారం మోతాదు సర్వగ్రహరూపమాత్ర.

సర్వతోముఖం — జలం.

సర్వధాతుకం — రాగి.

సర్వపాచకం — టంకణక్షారం.

సర్వభక్ష్య — మేక.

సర్వమూల్యం — గవ్వ.

సర్వరసం — లవణం.

సర్వరసోత్తమం — లవణం.

సర్వలోహం — రాగి.

సర్వసాధనం — స్వర్ణం.

సర్వస్నేహం — నెయ్యి, నూనె, వస, మజ్జ.

సర్వస్నేహోత్తమాలు — చమురు లన్నిటిలోనూ నెయ్యి, నూనె, వస మజ్జ - ఇవి ఉత్తమాలు. వీటిలో మళ్ళీ, నెయ్యి సర్వోత్తమం.

సర్వహితం — మిరియాలు.

సర్వక్షారం — సురేకారం.

సర్వాంగసారాలు — కలబంద, పొట్ల, పిప్పలిమూలం, నేలవేము, కటుక రోహిణి, చవ్యం, చిట్టీత, గరుక, గొంతెమగోరు, పులిచింత, పాదిరి — ఇత్యాదులు సర్వాంగసారాలు. గోఫణిక,

సర్వామ్లం — సకల ప్రశస్త అమ్లరసాలు. ఇవి — కాంజికం, సుర

ం.

సౌవీరకం, పెరుగుమీది తేట - ఇత్యాదులు.

సర్వౌషధికం — చెంగల్వకోష్టు, జటామాంసి, పసుపు, మానుపసుపు, మరువకం, శిలాజిత్తు, సంపంగి, వస, పచ్చకర్పూరం, తుంగగడ్డలున్నూ.

సవర్ణకరణం — గాయాలూ కురుపులూ మానినచోట మచ్చ యేర్పడుతుంది. అది పోగొట్టి, ఆస్థలం దేహవర్ణంతో సరిచేసే ప్రక్రియ.

ససత్వ — గర్భవతి.

సహాచరద్వయం — సల్లముఖులుగోరింట, పచ్చముఖులుగోరింట.

సహజరసం — స్వరసం.

సహజబలం — త్రివిధబలాలలో ఇదొకటి. కొందరికి శరీరబలమూ, బుద్ధిబలమూ పుట్టింది మొదలు సహజంగానే వుంటుంది. ఇది సహజబలం.

సహస్రధౌతం — వెయ్యిమార్లు కడిగిన నెయ్యి మొదలైనవి.

సహస్రవీర్యం — అనేకశక్తులు కలది.

సహోద్వయం — ముద్గపర్ణి, మాషపర్ణి.

సాంధ్యకుసుమం — త్రిసంధ్యలయందున్ను వికసించి వుండేపువ్వు.

సాగరగామిని — చిన్నఏలకులు.

సాగ్నికస్వేదకర్మలు — అగ్నిసంపర్కం లేకుండా స్వేదం కలిగించే ప్రక్రియలు. సంకరాది పదమూడు స్వేదకర్మలూ సాగ్నికస్వేదకర్మలే.

సాత్మ్యం — ఏవస్తువు భుజిస్తే ఎవనికి సుఖం కలుగుతుందో అది వానికి సాత్మ్యం. ఈ సాత్మ్యం చేష్టాఖ్యం, ఆహారాఖ్యం అని రెండు విధాలు. చేష్టాఖ్యం కాయ వాఙ్మనోభేదాలతో మూడు విధాలు. ఆహారాఖ్యం షడ్రసాలనూ పట్టి ఆరువిధాలు. ఈసాత్మ్యం ప్రవరం అవరం మధ్యమం అని మళ్ళీ మూడు విధాలు. సర్వరసం ప్రవరం. ఏకరసం అవరం. మధ్యం మధ్యమం.

సత్సాత్మ్యగుణాలు — శిశువులకు కలిగే గుణాలలో కొన్ని సాత్మ్యంవల్ల సత్, కలుగుతాయి. అవి బాహువీర్యం, ఆరోగ్యం, బలం, వర్ణం మేధాశక్తి

ఇత్యాదులు.

సాత్వికగుణాలు — క్రూరకర్మలు చెయ్యకపోవడం, సంవిభాగరుచిత, ఓర్పు, సత్యం, ధర్మం, ఆస్తిక్యం, జ్ఞానం, బుద్ధి, మేధ, స్మృతి, ధృతి, అనభిషంగమున్నూ.

సాధకం — పిత్తాలలో ఇదొకటి. ఇది బుద్ధిధృతికరం. హృదయంలో వుండే అగ్నికిన్నీ సాధకం అని పేరుంది. దీనివల్లనే మనోభిలాషలు అంటే కోరిక లేర్పడుతూ వుంటాయి.

సాధారణదేశం — జాంగల, ఆనూప - ఉభయలక్షణాలున్నూ కల దేశం.

సాధారణమృగం — జాంగలదేశాలలోనూ, ఆనూపదేశాలలోనూ కూడా సంచరించే మృగాలు.

సాధువృత్తం — హితాహారవిహారరూపం.

సాధ్యరోగం — చికిత్సకు లొంగే వ్యాధి. ఇద[illegible]సాధ్యం కృచ్ఛ్రసాధ్యం అని రెండు విధాలు. కొద్దికాలంలో సుల[illegible]గా తగ్గేది సుసాధ్యం. చాలాకాలానికి కష్టంమీద తగ్గేది కృచ్ఛ్రసాధ్యం.

సానుబాధనం — కాలాంతర ప్రాణహారం.

సాన్నాయ్యం — నెయ్యి.

సామత్రయం — కరక్కాయ, సొంటి, తిప్పతీగ.

సామాన్యగుణాలు — పృథివ్యాది పంచభూతాలకూ సామాన్యాలు కావడంవల్ల గురు లఘు శీత ఉష్ణ స్నిగ్ధ మంద తీక్ష్ణ స్థిర సర మృదు కఠిన విశద పిచ్ఛిల శ్లక్ష్ణ ఖర స్థూల సూక్ష్మ సాంద్ర విశద ఈ ఇరవయ్యీ సామాన్యగుణాలు.

సాముద్రోదకం — వెండిపాత్రలో మంచి బియ్యపుఅన్నం వుంచి దాని మీద ఏనీళ్ళు పోస్తే వివర్ణమై అది చెడిపోతుందో అది సాముద్రోదకం. ఈనీరు ఒక్క ఆశ్వయుజమాసంలో తప్ప తక్కిన మాసాలలో పుచ్చుకోగూడదు.

సాయంత్రభోజనం — అంటే సాయంకాలం భోజనం చేసే సమయం. ఇది రెండో భోజనసమయం. ఉదానవాతం ప్రకోపించి ఉండి స్వర భంగాదికం కలిగిస్తే యీసమయంలో చేసే భోజనంలో ముద్దముద్దకీ ఔషధం పుచ్చుకోవాలి. ప్రాణవాతం ప్రకోపించివుంటే భోజనం కాగానే మందు పుచ్చుకోవాలి.

సాయోద్భిదుర — సాయంకాలం వికసించే మల్లె మొదలైన పువ్వు.

సారం — దేహాంతర్గతమైన స్థిరపదార్థం. త్వక్కు, రక్తం, మాంసం, మేదస్సు, అస్థి, మజ్జ, శుక్రం, సత్వం — అని యెనిమిది విధాలు.

సారజం — నవనీతం.

సారణ — రససంస్కారాలలో వొకటి. రసశోధన కుపయోగించే ఒక యంత్రమున్ను.

సారవర్గం — క్షీరవృక్షాలు.

సారసారాలు — ఇప్ప, చందనం, రక్తచందనం, నేరేడు, దేవదారు, చండ్ర, వేగిస, వేప — ఇత్యాదులు చేవ మాత్రమే వాడాలి.

సారసోదకం — నదినుంచి అయినా, పర్వతంనుంచి అయినా నీరు ప్రవహించి, అది ఒకచోట నిలిచివుండి, కలవలు తామరపువ్వులు మొదలైనవాటితో నిండివుండేది సరస్సు. అందులోని జలం సారసోదకం.

సావర్ణ్యలక్ష్యం — చర్మం.

సావిత్రం — గర్భం.

సాహసం — బలవంతులను ఎదిరించడం — ఇత్యాది.

సిందూరతిలకి — స్త్రీ.

సింధులవణం — సముద్రలవణం.

సింధూపలం — సైంధవలవణం.

సింహావిక్రాంతం — గుర్రం.

సికతిలం — ఇసుక ఎక్కువగావుండే ప్రదేశం.

సితరాగం — వెండి.

సితాగ్రం — ముల్లు.

సితాత్రయం — మూడు రకాల చక్కెర. ౧ గుడోత్పన్న, ౨ హిమోత్పన్న, 3 మధుర — అని.

సితాసితం — తెలుపూ నలుపూ కలిసిన రంగు.

సితోదర — గవ్వలలో ఒకరకం.

సిద్ధధాతువు — పాదరసం.

సిద్ధసలిలం — కాంజికం.

సిద్ధవస్తి — మారేడు, దుందిలం, గుమ్ముడు, కూరనెల్లి, పాదిరి - వీటి కషాయంలో నూనె, పిప్పలిచూర్ణం, తేనె, సైంధవ లవణం, యష్టిమధుకం - ఇవి కలిపి ప్రయోగించేది.

సిద్ధాంతం — నిర్ణయం. పరీక్షకులు బహువిధాల పరీక్షించి హేతువాదంతో స్థిరపరిచినది. ఇది సర్వతంత్ర సిద్ధాంతం, ప్రతితంత్ర సిద్ధాంతం, అధికరణసిద్ధాంతం, అభ్యుపగమ సిద్ధాంతం — అని నాలుగు విధాలు.

సిద్ధార్థ యుగ్మం — తెల్లఆవాలు, పచ్చఆవాలున్ను.

సిద్ధోదకం — కాంజికం.

సిరలు — దోషాలకూ ధాతువులకూ మార్గాలయి సంధులను బంధించి ఉంచేవి సిరలు.

సీద్యం — ఆలస్యం.

సీవనం — శస్త్రకర్మ చేసినచోట కుట్టడం. ఇది వేల్లితం, గోఫణిక, తున్నసీవని, ఋజుగ్రంధి - అని నాలుగు రకాలు.

సుక్తం — ఇది కందాదులతో తయారుచేసిన సంధాన విశేషం.

సుఖాంబువు — వేడి నీళ్ళు.

సుగంధత్రయం — చందనం, కురువేరు, నాగకేసరం.

సుగంధత్రిఫల — జాజికాయ, లవంగాలు, ఏలకులున్ను — మతాంతర సుగంధత్రిఫల - పోకచెక్క, జాజికాయ, లవంగాలున్ను. దీనికే మూడోత్రిఫలం అనిపేరు.

సుగంధపంచకం — కంకోలం, పోకకాయ, లవంగాలు, జాజి కాః పచ్చకర్పూరమున్ను.

సుగంధషట్కం — జాజికాయ, కంకోలం, లవంగం, కురువేరు, చెక్క, పచ్చకర్పూరమున్ను.

సుగంధామలకగణం — ఉసిరికపప్పు, దాల్చిని చెక్క, చెంగల్వకో జటామాంసి, వస, పసుపు, శైలేయం, చందనం, మురామః పచ్చకర్పూరం, తుంగముస్తలున్ను.

సుదధి — వెలగపండు.

సుదంతిక — ఆవు.

సుధాంశురత్నం — ముత్యం.

సుధాపాణి — ధన్వంతరి.

సుధాసూతి — పద్మం.

సుధోద్భవుడు — ధన్వంతరి.

సునంద — శిశువులను పీడించే ఒక గ్రహం. ఇది రెండోనాః రెండోమాసానగాని, రెండోయేట గాని శిశువులను పట్టి దాంతో జ్వరం, కళ్లు తెరవకపోడం, ఇత్యాదిబాధలు సంః

సునాదం — శంఖం.

సుప్తజనం — అర్ధరాత్రి.

సుప్తజ్ఞానం — స్వప్నం.

సుప్తి — నిద్ర, స్పర్శజ్ఞానం లేకపోడం.

సుప్రతిభ — మద్యం.